ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

శుక్రవారము, ఆగస్టు 18, 2006

**12 వ శా. స. VII స. వాల్యూం -- VI నంబరు --2**

శక సంవత్సరము - 1928, శ్రావణం - 27

## FRIDAY, THE 18th AUGUST, 2006

### 12 L.A. VII S. VOL-- VI No. - 2

27 **- Sravan, 1928 - S.E.**

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | ః | శ్రీ కె. ఆర్. సురేష్ రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | ః | శ్రీ యు . పురుషోత్తమ రెడ్డి<br>శ్రీ బి. వేదవ్యాస్<br>డా. (శ్రీమతి) జి. కుతూహలమ్మ<br>శ్రీ నాదెండ్ల మనోహర్<br>శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | ః | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శులు | ః | శ్రీ ఎస్. రాజ సదారామ్<br>శ్రీ యు. జగదీశ్వర్ |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీ ఎన్. అంజయ్య<br>శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం. పాండురంగాచార్య |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ ఎం.వి.వి.సత్యానందం<br>శ్రీ పి. సీతారాములు<br>శ్రీ కె.ఎ.నర్సింహరాజు<br>శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ పి. సత్యనారాయణ<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోసు<br>శ్రీ కె. తులసీరాం<br>శ్రీ డి. సత్యనారాయణ<br>శ్రీ ఎ. రామిరెడ్డి<br>శ్రీమతి వి. గిరిజా సుందరి<br>శ్రీ ఎస్ . జయరాం |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్ |

--------

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

( పన్నెండవ శాసనసభ)

( ఏడవ సమావేశము : రెండవ రోజు )

శుక్రవారము, ఆగస్టు **18, 2006**

సభ ఉ. గం. **8.30** లకు ప్రారంభమైనది

( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

# విషయ సూచిక


1. సభా కార్యక్రమము

   వాయిదా తీర్మానముల గురించి

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వా(గూప సమాధానములు (అనుబంధము –1)
3. సభాసమక్షంలో ఉంచిన పత్రములు
4. సభా సమక్షంలో పెట్టిన పత్రములు
5. ప్రభుత్వ బిల్లు

   2006, ఆంధ్రప్రదేశ్ అబ్కారీ (సవరణ) బిల్లు (ప్రతిపాదించబడినది)

6. సభా కార్యక్రమము
7. లఘుచర్చ

   రాష్ట్రంలో ఇటీవల సంభవించిన వరదలు–సహాయ పునరావాస చర్యల గురించి

8. ప్రకటన
9. లఘుచర్చ

   రాష్ట్రంలో ఇటీవల సంభవించిన వరదలు–సహాయ పునరావాస చర్యల గురించి(కొనసాగింపు)

10. అనధికార తీర్మానములు

    1. " నిర్మాణ రంగంలో పని చేస్తున్న కార్మికుల సంక్షేమాన్ని పెంపొందించుటకు, 1996 భారత ప్రభుత్వ భవన, ఇతర నిర్మాణ కార్మికుల ( రెగ్యులేషన్ ఆఫ్ ఎంప్లాయిమెంటు అండ్ కండిషన్స్ ఆఫ్ సర్వీస్) చట్టం క్రింద బోర్డును ఏర్పాటు చేయుటకు ఒక సమగ్ర శాసనాన్ని చేయాలని ఈ సభ ప్రభుత్వానికి సిఫారసు చేస్తున్నది."
    2. " రాష్ట్ర అవతరణ స్వర్ణోత్సవాలను దృష్టిలో వుంచుకుని రెమిషన్ కాలంతో కలుపుకుని 01-11-2006 తేదీ నాటికి ఐదు సంవత్సరాల కారాగార వాస శిక్షను పూర్తి చేసుకున్న జీవిత ఖైదీలకు గత ప్రభుత్వాలు అనుసరించిన విధానాలకు అనుగుణంగా క్షమాభిక్షను ప్రసాదించాలని ఈ సభ తీర్మానిస్తున్నది."
    3. " పిల్ల లందరికీ నిర్బంధ విద్యను సమర్ధవంతంగా అమలు చేసేందుకు ప్రస్తుతమున్న బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనా చట్టాన్ని అమలు పరచేందుకు తక్షణం చర్యలు తీసుకోవాలని, పిల్లలను పనిలో పెట్టుకోవడంపై ఉన్న నిషేధాన్ని అమలు చేయుటకు ముందస్తు చర్యలు తీసుకోవాలని ఈ సభ ప్రభుత్వానికి సిఫారసు చేస్తున్నది."
    4. " రాష్ట్రంలో కాంట్రాక్టు పద్ధతిపై పని చేస్తున్న ఉపాధ్యాయుల, ప్రభుత్వ రంగ సంస్థలన్నింటిలోను పని చేస్తున్న కార్మికులు, సిబ్బంది సర్వీసులను క్రమబద్ధీకరించాలని ఈ సభ ప్రభుత్వానికి సిఫారసు చేస్తున్నది."
    5. " పిల్ల లందరికీ నిర్బంధ విద్యను సమర్ధవంతంగా అమలు చేసేందుకు ప్రస్తుతం ఉన్న బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనా చట్టాన్ని అమలు పరచేందుకు తక్షణం చర్యలు తీసుకోవాలని, పిల్లలను పనిలో పెట్టుకోవడంపై ఉన్న నిషేధాన్ని అమలు చేయుటకు ముం దస్తు చర్యలు తీసుకోవాలని ఈ సభ ప్రభుత్వానికి సిఫారసు చేస్తున్నది."

2. లఘుచర్చ

   రాష్ట్రంలో ఇటీవల సంభవించిన వరదలు–సహాయ పునరావాస చర్యల గురించి (కొనసాగింపు)


----------

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానముల గురించి

MR. SPEAKER: Adjournment Motions have been received today. One Adjournment Motion given notice of by Dr. G. Vijayarama Rao and others regarding implementation of GO.610 is disallowed.

Another Adjournment Motion given notice of by Sri G.Kishan Reddy garu regarding failure of the Government in taking preventive and curative measures for the viral and chikun gunya fevers is disallowed.

The other Adjournment Motion given notice of by Sri Komireddi Ramulu garu regarding establishment of Supreme Court Bench at Hyderabad and Sub Court at Metpalli is disallowed.

And the final Adjournment Motion given notice of by Sri L. Raja Rao garu regarding the loss of life, property and crops due to the recent cyclone in the State and the failure of the Government in providing relief and rehabilitation is disallowed.

All these Adjournment Motions are disallowed because నిన్న బిఏసిలో తీసుకున్న నిర్ణయం ప్రకారం ఈ ఇష్యూస్ అన్నింటిని మనం ఈ సెషన్ లోపలే టేకప్ చేయడం జరుగుతుంది. Already we have decided yesterday. BAC has been very clear to discuss all the issues - Floods, Drought, Acquisition of lands, Minority Welfare, Implementation of GO.610, Chikun Gunya Fever. All these are the important issues.

డా.ఎన్. జనార్ధన రెడ్డి (నాగర్‌కర్నూల్): ఇవన్నీ వస్తాయా సార్? ఒక్కటైనా వస్తుందా?

మిస్టర్ స్పీకర్ : ఈ ఇష్యూలన్నింటిని చర్చించడానికి నిన్న మనం బిఏసిలో నిర్ణయం తీసుకున్నాము...

(ప్రతిపక్ష సభ్యుల నుండి అంతరాయం )

డా.ఎన్. జనార్దన రెడ్డి : మీరు హామి ఇవ్వండి.

శ్రీ ఎం.ఏ. గఫూర్ (కర్నూలు) : మీరు ఒక్కొక్క ఇష్యూ తీసుకుని ఏ రోజుకారోజు క్లోజ్ చేసేయండి....

MR. SPEAKER: I am coming to that. When the Speaker is trying to bring certain issues before the House, if you have anything more to add, you will be permitted. ఇప్పుడు చెప్పిన ఇష్యూలన్నింటిని కూడా ఈ సెషన్‌లోనే డిస్కస్ చేయాలని నిన్న మనం నిర్ణయం తీసుకున్నాము. దాని ప్రకారం ఈ రోజు ఫ్లడ్ ఇష్యూ తీసుకోవాలనుకున్నాము. Question Hour will be closed by 09.30. Immediately we will take up Floods. ఫ్లడ్స్ చాలా ఇంపార్టెంట్ ఇష్యూ. దానిపైన చాలా మంది సభ్యులు మాట్లాడుతారు. కాబట్టి, we have decided to extend time also beyond 09.30. Let us immediately take up Question Hour. Thereafter Floods will be taken up and next subject will be taken up as decided in the BAC.

డా.ఎన్. జనార్దన రెడ్డి : ఒక్కొక్క రోజు ఒక్కొక్క ఇష్యూ తీసుకోండి.

మిస్టర్ స్పీకర్ : నేనూ అదే చెప్పాను. Did I say anything different? I had clarified. Time will be extended. Let us try to close the issue today.

శ్రీ ఎం.ఏ.గఫూర్ : ఒకే అంశాన్ని వారం రోజులు కంటిన్యూ చేస్తున్నారు. అలా కాకుండా ఫ్లడ్స్ ఇష్యూని ఈరోజే కంప్లీట్ చేయండి.

మిస్టర్ స్పీకర్ : ప్రతి అంశానికి - every discussion will have specific time. దాని లోపల ప్రతి పొలిటికల్ పార్టీకి టైమ్ అలాట్ చేస్తుంటాము. ఆ ప్రకారంగా కేటాయించిన సమయం లోపల మీరు డిస్కస్ చేసి, క్లోజ్ చేయాలి. Now the issues are very clear.

డా. జి. విజయరామారావు (స్టేషన్ ఘనపూర్): సార్, 610 జి.ఓ. ఇష్యూ ఉంది. దానిని మీరు చదవలేదు.

మిస్టర్ స్పీకర్ : 610 జి.ఓ. అవసరం లేదని ఎవరూ అనడం లేదు. అందుకనే దానిని కూడా టేకప్ చేద్దాము.

డా.జి.విజయరామారావు : ఈ సభలో రెండున్నర సంవత్సరాలు పాటు చర్చించినా, 610 జి.ఓ. అమలుకు నోచుకోలేదు. ప్రతి సమావేశంలో చర్చిస్తూనే ఉన్నాము. అనేకమార్లు హామీల వర్షం కురిపించారు.

మిస్టర్ స్పీకర్ : విజయరామారావుగారూ మీరు వినాలి. బిఏసిలో తీసుకున్న నిర్ణయాలను తెలుపుతూ ఈ రోజు అజెండా సర్క్యులేట్ చేయడమయింది. ఆ కాపీలను చూడండి. All the issues are there. Kindly understand now.

(ఈ దశలో 610 జి.ఓ.ను తక్షణం అమలుచేయాలంటూ టి.ఆర్.ఎస్. పార్టీకి చెందిన గౌ.సభ్యులు ప్లకార్డులు ప్రదర్శించసాగారు)

ఏయే అంశాలు టేకప్ చేయడమవుతుందో చదివి వినిపించాను. దాంట్లో 610 జి.ఓ.ఇష్యూ కూడా ఉంది. అదే విధంగా మిగతా ఇష్యూస్‌ను ఎప్పుడెప్పుడో ఏ విధంగా టేకప్ చేయాలో, ఏ విధంగా పూర్తి చేయాలో మీకు సలహా ఇచ్చాను. Now you have to co-operate with the Chair.

(అంతరాయం )

I have made it very clear. I will extend the time.

డా.జి. విజయరామారావు : గతంలో అనేకమార్లు చర్చించాను.

MR. SPEAKER: I am assuring you to be taken up.

డా.జి. విజయరామారావు : ఎన్నిమార్లు సభలో చర్చించినా ఏ మాత్రం కదలిక కనిపించడం లేదు. జి.ఓ.లపైనా జి.ఓ.లు ఇస్తున్నారు. ఇష్యూ చేసిన జి.ఓ.లను రద్దు చేస్తూ కొత్త జి.ఓ.లు తీసుకుని వస్తున్నారు. జి.ఓ.ను ఆమోదించే చిత్తశుద్ధి ప్రభుత్వానికి కనిపించడం లేదు.

(ఈ దశలో శ్రీ ఎ.గోవిందనాయక్ వెల్ దగ్గరకు వచ్చారు )

శ్రీ ఎ. గోవింద నాయక్ (ఖానాపూర్) : ఇన్ని సంవత్సరాల నుండి ప్రభుత్వం ఏమి చేస్తోంది సార్? అందుకే వెంటనే ఇంప్లిమెంట్ చేయమని అడుగుతున్నాము.

మిస్టర్ స్పీకర్ : బిఏసిలో తీసుకున్న నిర్ణయాలు ఏమిటో మీకు సర్క్యులేట్ చేశాము. దాంట్లో 610 జి.ఓ. ఇష్యూ కూడా ఉంది.

(610 జి.ఓ.ను తక్షణమే అమలు చేయాలంటూ టి.ఆర్.ఎస్. పార్టీకి చెందిన గౌ.సభ్యులు నినాదాలివ్వసాగారు)

మీరు దయచేసి అజెండా కాపీ చూడండి. అజెండా చూడకుండా మాట్లాడితే ఎట్లా? మీరు లేవనెత్తిన అంశాన్ని చర్చించేందుకు గాను ఆల్‌రెడీ లిస్టులో ఉంది.

(నినాదాలు కొనసాగింపు )

డా.జి. విజయరామారావు : రెండున్నర సంవత్సరాల నుండి చర్చిస్తూనే ఉన్నాము. కాని ఏమి లాభం?

MR. SPEAKER: I am very clear. ఇప్పుడు చాలా స్పష్టంగా మీకు చెప్పడం జరిగింది. మీరు లేవనెత్తిన అంశం చర్చించడానికి గాను లిస్టులో చేర్చడమయింది. ఇంకా దానిపై మీకు అనుమానాలు ఎందుకు? That is already in the List.

(వెల్ దగ్గర నిలబడి శ్రీ ఎ. గోవింద నాయక్ ఇంకా అంతరాయం కొనసాగిస్తూనే ఉన్నారు )

ఈ సెషన్‌లో ఏమేమి చర్చించాలో నిన్న బిఏసిలో నిర్ణయం తీసుకోవడమయింది. వాటిని హౌజ్‌లో చదివి వినిపించాను. మీరందరూ సహకరిస్తే, ఒక సబ్జెక్టు తరువాత ఒక సబ్జెక్టు తీసుకోవడం జరుగుతుంది. తొమ్మిదన్నరకు - By 09.30 sharp the Question Hour will be closed. Immediately after Zero Hour, Floods will be taken up.

(610 జి.ఓ. అమలు చేయాలంటూ టిఆర్ఎస్ పార్టీ సభ్యుల నుండి నినాదాలు )

శ్రీ ఏ.గోవింద నాయక్ : మీరు జస్టిస్ చేయాలి సార్.

మిస్టర్ స్పీకర్ : ఈ రోజు అజెండా కాపీ చూడండి. You please go back. You can't get into the Well.

(శ్రీ ఏ. గోవి ంద నాయక్ తిరిగి తమ స్థానం వద్దకు వెళ్లిపోయారు )

శ్రీ నాయని నరసింహారెడ్డి (ముషీరాబాద్) : మీరే దయచేసి ఒక డేట్ చెప్పండి.

మిస్టర్ స్పీకర్ : నరసింహారెడ్డిగారూ, మీ అడ్జర్న్‌మెంట్ మోషన్ డిస్‌అలౌ చేశాను. అయితే మీరు లేవనెత్తిన అంశం ఆల్‌రెడీ లిస్టు అయి ఉంది. అది చదివి వినిపించాను. బిఏసిలో తీసుకున్న నిర్ణయాలేమిటో,అందులో ఏయే సబ్జక్టుకు ప్రాధాన్యత ఇవ్వాలో అదంతా లిస్టులో ఉంది. ఒక సబ్జెక్టు తర్వాత ఇంకొక సబ్జెక్టు తీసుకుని క్లోజ్ చేయాలంటే, you have to cooperate, otherwise, we cannot go on.

శ్రీ నాయని నరసింహారెడ్డి : బిఏసిలోనే మేము అడిగాము.

మిస్టర్ స్పీకర్ : అందుకే లిస్టు చూడండి. నోటీసు మీ టేబుల్ మీద ఉంది. చదవండి.

డా.జి. విజయరామారావు : రెండున్నర సంవత్సరాలుగా చర్చిస్తూనే ఉన్నాము. మరో రెండున్నర సంవత్సరాలు కూడా 610 జి.ఓ. మీద చర్చను కొనసాగించదలచుకున్నారా?

మిస్టర్ స్పీకర్ : ఆ సబ్జెక్టు వచ్చినపుడు మీ అభిప్రాయాలు చెప్పండి. When the matter comes up for discussion, you express your views. తొమ్మిదన్నరకల్లా క్వశ్చన్ అవర్ క్లోజ్ అవుతుంది.

(టి.ఆర్.ఎస్. పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

ప్రశ్నోత్తరాలు చాలా ఇంపార్టెంట్. గౌ.సభ్యులకు సంబంధించిన అనేక సబ్జెక్ట్సు ఉన్నాయి. You will be losing Question Hour.

డా.జి. విజయరామారావు : ఈ ఇష్యూని రెండున్నర సంవత్సరాల నుండి చర్చిస్తూనే ఉన్నాము. చర్చలు తప్ప, ఫలితం కనపడటం లేదు. ఫలితం లేనప్పుడు చర్చలు ఎందుకు? అనేక సంవత్సరాలు ఇదే హౌజ్‌లో ఈ అంశాన్ని లేవనెత్తాము.

MR. SPEAKER: In the best possible way, I am trying to help you. ఈ సబ్జెక్టును మీరు చర్చించడానికి స్కోప్ ఉంది. అందుకే నిన్న బిఏసిలో తీసుకున్న నిర్ణయం మేరకు అజెండాలో పెట్టడమయింది. అజెండా ప్రకారం మీ సబ్జెక్టు చర్చకు వచ్చినపుడు, మీ మీ అభిప్రాయాలు చెప్పండి.
ఉ 8.40

ఈ విధంగా జరిగితే what can I do? I make it abundantly clear every day. ఈ రోజు ఒక అంశం టేకప్ చేస్తామని అన్నాం. అది లిస్టు కాకపోతే అడగండి. It is already listed. ఇంకా మీకు ఇంపార్టెంట్ అయితే we will try to take it up early.

డా. జి. విజయ రామారావు : రెండున్నర సంవత్సరాల నుంచి చర్చ చేశాం. ఇంకా రెండున్నర సంవత్సరాలుంది.

మిస్టర్ స్పీకర్ : 610 జీవో మీద మీకు చర్చ కావాలా వద్దా? కావాలంటే నన్ను కలవండి. I will allot time for you.

( గౌ. సభ్యులు శ్రీ నాయని నరసింహా రెడ్డి నుంచి అంతరాయం)

ఏ విధంగా చర్చించాలో కావాలంటే నేను సలహా చెబుతాను. I will advise you how to take it up for discussion.

డా. జి. విజయ రామారావు : ఇన్ని సంవత్సరాలలో ఎన్ని సార్లు చర్చించారు?

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, నిన్నటి రోజున బి.ఎ.సి.లో తమ అధ్యక్షతన ఒక అంగీకారానికి రావడం జరిగింది. క్వశ్చన్ అవర్ నడుపుకుని, తర్వాత ప్రాధాన్యతలను బట్టి ఏఏ అంశాలు ఏ క్రమంలో చేపట్టాలనేది నిన్నటి సమావేశంలో ఒక అంగీకారానికి వచ్చినట్టు విన్నాం. ఆ అంగీకారాన్ని గౌరవించుకుంటే, దయచేసి, సమయాన్ని సరైన రీతిలో వినియోగించుకోగలుగుతాము. నిన్న ఒక రోజు కోల్పోయాము. మరొక రోజు మరల ఈ అంశం అని, ఆ అంశం అని, లోపల మాట్లాడుకుని ఒక అంగీకారానికి వచ్చేక కూడ, నా అపీల్ ఏమిటంటే, ఆ నిర్ణయానికి దయచేసి కట్టుబడి చర్చలు జరుపుకుందాము.

వారు ఒకటి అంటున్నారు, ఎంతకాలం చర్చలు జరుపుకుంటామని. శాసన సభలు సమావేశం కావాలని మనమూ, ప్రజలు కూడా కోరుకుంటున్నాము. ప్రజలను తక్షణమే ఇబ్బంది పెడుతున్న సమస్యలు, ప్రాధాన్యతలు అనేకం ఉన్నాయి. 610 జీవో మీద గాని, మరొక అంశం మీద గాని ఇది అప్రధానమని చెప్పి, చర్చించకూడదన్నది ప్రభుత్వ ఉద్దేశ్యం కాదు. మేము చర్చలకు సిద్ధం. అయితే చర్చలు జరుగుతూనే ఉన్నాయి. 2000 వ సంవత్సరం నుంచి 6 ఏళ్లలో ఇది తేలలేదని అంటున్నారు. కాదనడం లేదు. అది కూడా చర్చల సందర్భంలో ప్రస్తావించండి. అదెట్లా జరిగిందో ప్రస్తావించండి. గవర్నమెంటు వైపు నుంచి మా వద్ద ఉన్న సమాచారం, తీసుకున్న చర్యలు, ఇటీవల ప్రత్యేక శ్రద్ధ తీసుకుని చేపట్టిన కార్యక్రమాలు వివరించడానికి ప్రయత్నం చేస్తాము. ఆ సందర్భంలో ఇది జరగలేదు, ఇలా జాప్యం జరుగుతోంది అనేది చెబితే, ' ఓకే ' మాట్లాడండి. కాదనడం లేదు. మనకున్న అమూల్యమైన సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని నా అపీల్. అందరూ ఒక అంగీకారానికి వచ్చిన అంశాలను చర్చించుకుంటే ప్రజలు హర్షిస్తారు. లేకపోతే, మమ్మల్ని, మిమ్మల్ని, వారినీ వీరినీ అని కాదు, మొత్తం సభలో వాళ్లు ఈ రకంగా సమయాన్ని వృధా చేస్తున్నట్లు భావిస్తారు.

ప్రజలను వేధిస్తున్న సమస్యల గురించి, అనేక మంది యువ శాసన సభ్యులు వారి వారి నియోజక వర్గాలలో వారి అనుభవాలను చెప్పాలని అనుకుంటున్నారు. మొన్న సంభవించిన వరదల బీభత్సం గురించి, అధిక వర్షాల గురించి ప్రస్తావన చేసి, ప్రభుత్వం ఇచ్చిన సహాయమే కాక ఇంకేమైనా మన ఎమ్మెల్యేలు, ప్రతినిధులు మాట్లాడతారని, ప్రభుత్వం ఏమి జవాబు చెబుతుందోనని కూడా వారు ఎదురు చూస్తున్నారు. కనుక నా వినయపూర్వకమైన అపీల్ ఏమిటంటే, 610 జీవో గురించి చర్చించడానికి నిన్న మీరు ఏర్పాట్లు చేశారు, దురదృష్టవశాత్తూ అప్పుడు నేను లేను.

( గౌ. సభ్యులు శ్రీ నాయని నరసింహా రెడ్డి నుంచి అంతరాయం)

శ్రీ నాయని నరసింహా రెడ్డిః చర్చ ఎందుకండీ ఇంక........?

(అంతరాయం)

శ్రీ కె.రోశయ్యః అధ్యక్షా, గౌరవ సభ్యులు నరసింహారెడ్డి గారు చర్చ అక్కర్లేదని అంటున్నారు. ఓకే. చర్చ అక్కర లేదంటే అభ్యంతరం ఏముంది? 610 జీవో గురించి చర్చ అక్కరలేదని అంటే తమరు దానిని పక్కన బెట్టి, మిగతావి తీసుకోండి.

MR. SPEAKER: He has made it very clear. విజయరామారావు గారూ, మినిస్టరు గారి ఇన్‌టెన్షన్ మీరు వినండి. ఆ అంశం చర్చకు వచ్చినపుడు ఆ సమయంలో మీ అభిప్రాయం తెలపండి అని చెప్పారు.

( ఈ దశలో గౌ.సభ్యులు శ్రీ నాయని నరసింహా రెడ్డి, వారి వెంట టి.ఆర్.ఎస్.కు చెందిన సభ్యులు స్పీకరు పోడియం వద్దకు వెళ్లారు.)

(అంతరాయం)

శ్రీ నాయని నరసింహా రెడ్డి : ఇన్‌సల్ట్ చేస్తున్నావా నువ్వు?

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, దయచేసి, వారు వాడే పదాలు కొంచెం సభామర్యాదలను దృష్టిలో పెట్టుకుని మాట్లాడాలి. నాకు సభను గాని, ఏ ఒక్కరినీ గాని కించపరచే ఉద్దేశ్యం లేదు. నిన్న ఒక ఒప్పందానికి వచ్చేక, దానికి భిన్నంగా ప్రవరిస్తూ, సభా గౌరవాన్ని ఎవరు చెడగొడుతున్నారో ఆలోచించాలి.

(At this juncture, all the MLAs belonging to TRS rushed to the Podium demanding to take up discussion on 610 GO immediately)

MR. SPEAKER: You have to go back to your seats. మీరు ఈ విధంగా డీవియేట్ కావడం బాగుండదు. చర్చ జరుగుతోంది. చర్చలో మీరు మాట్లాడేది చెప్పండి.

శ్రీ కె. రోశయ్య : నేను మాట్లాడిన పదాలలో ఏవైనా తప్పులంటే, విజయ రామారావు గారూ, చెప్పండి. వారన్నారు, చర్చ అక్కరలేదని. అక్కర లేకపోతే దానిని పక్కన బెట్టి, మిగతావి తీసుకోమని చెప్పాను. అది కూడా తప్పేనా అధ్యక్షా? వారు మాట్లాడిన దానిని పునశ్చరణ చేసి, అక్కరలేదని అంటే, మరొక రకంగా పరిష్కారం కోరుతున్నారని ...

శ్రీ నాయని నరసింహారెడ్డి : వ్యంగ్యం.

శ్రీ కె. రోశయ్య : వ్యంగ్యమా? అయ్యా, మీకు నమస్కారం. నాకు తెలియదు మరి. బహుశా మీ అంత గొంతు నాకు లేకపోవచ్చును గానీ, సభా మర్యాదలు మీ కంటే నాకు ఎక్కువ తెలుసు. ఏది పడితే అది మాట్లాడటం, పోడియంలోకి పోవడం నేనింకా నేర్చుకోలేదు.

MR. SPEAKER: Vijayarama Rao garu, asked your Members to get back to their seats. I request all of you to resume your seats. దయచేసి అర్థం చేసుకోండి. The matter is very clear. 610 జీవో గురించి చర్చిద్దాము. చర్చల సమయంలో మీ అభ్యంతరాలు మాట్లాడండి. చర్చించడానికి సమయం కేటాయించాను. సహకరించండి.

( 610 జీవో పై చర్చించాలని పోడియం వద్దకు చేరిన గౌ.సభ్యులు నినాదాలు ఇవ్వసాగారు)
సమయం కేటాయించాను. మీరు సహకరించండి. లేకపోతే వరదలపై చర్చించాలని మనం నిర్ణయించాము. నిన్న మీరు కూడా చెప్పారు. వరదల తర్వాత ఏఏ సబ్జెక్ట్సు ఉన్నాయనేది నేను చెప్పడం జరిగింది. ఆ సబ్జెక్టులు కాదు, మా సబ్జెక్టే ముందుకు రావాలీ అంటే, మీరు నా ఛాంబరులో కలవండి. ఏ పద్ధతిలో ఇమీడియెట్‌గా మాట్లాడటానికి అవకాశం ఉందో నేను చెబుతానని చెప్పాను. మీరు వినాలి. This is not proper. ఈ సబ్జెక్టు చర్చకు వస్తుంది. ఈ రోజు అజెండా ఉంది. ఏ రోజు వస్తుందో ఆ డేట్ చెప్పమంటే ఎట్లా? మనం తీసుకున్న నిర్ణయం మనమే పాటించకపోతే ఎట్లా? We have taken a decision in the BAC. మీ ఫ్లోర్ లీడరు వచ్చారు. ఏ ఏ సబ్జెక్టులు తీసుకోవాలనేది నిర్ణయం చేసుకున్నాం. నిన్న తీసుకున్న నిర్ణయం ఈ రోజు పాటించకపోతే, ఏ సబ్జెక్టు ఎప్పుడు వస్తుందనేది నేను ఎట్లా చెబుతాను? Unless you cooperate, it will not be possible. మీరు పోయి మీ సీట్లలో కూర్చోండి. When the matter comes up you have to express your view, not this way. ఈ రోజు ఎజెండా చూడండి ఏం ఉందో. రెండవ రోజు ఈ పరిస్థితి ఉంటే ఎట్లా? It cannot be done like this. Unless all of you cooperate, it will not be possible. మీ ఫ్లోర్ లీడర్సును అడగండి, నిన్న మీటింగులో కూర్చుని డిసైడ్ చేశాము. ఈ రోజు అజెండాలో ఉందా లేదా? ఈ విధంగా అల్లరి చేస్తే సమయం పోతోంది.
ఉ.8.50

మళ్లీ సబ్జెక్ట్ రావడం లేదంటే what can I do?

(అంతరాయం)

That may be ignored. Vijayarama Rao garu, I have made it very clear. 610 జి.ఓ గురించి ఈరోజు అజెండాలో ఉంది. వరదల గురించి ఈరోజు చర్చిద్దామని అనుకున్నాము.

(" రోశయ్య గారు క్షమాపణ చెప్పాలి " అంటూ టి.ఆర్.ఎస్ పార్టీకి చెందిన శాసనసభ్యులు పోడియం వద్ద నుండి నినాదాలు చెయ్యసాగారు)

MR. SPEAKER: Please go back to your seats.

(Continued interruptions)
The House is adjourned for 10 minutes.
(The House then adjourned at 8.51 AM)

## ( సభ తిరిగి ఉదయం 9.35 గంటలకు సమావేశమైనది )
## ( మిస్టర్ స్పీకర్ అధ్యక్ష స్థానం వహించారు )

( సభ సమావేశమవగానే టి.ఆర్.ఎస్., తెలుగు దేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

డా. జి.విజయ రామారావు : 610 జి.ఒ. మీద డిస్కషన్ ఎప్పుడు అలౌ చేస్తున్నారు సర్ ?

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

(అనుబంధము -1)

మిస్టర్ స్పీకర్ : ఏ ఫార్మ్‌లో టేకప్ చేయాలనేది మీతో మాట్లాడి వచ్చే కొద్ది రోజులలో టేకప్ చేద్దాము. All the questions are deemed to have been answered. All the Papers are deemed to have been laid on the Table. All the Papers are deemed to have been placed on the Table.

## సభా సమక్షంలో ఉంచిన పత్రములు

1. A copy of the Revised Common Building Rules, 2006 issued in G.O.Ms.No.86, Municipal Administration and Urban Development (M) Department, dated 3rd March, 2006, as required under Section 585 (3) of the Hyderabad Municipal Corporation Act, 1958 and Section 58 (3) of the Andhra Pradesh Urban Areas (Development) Act, 1975,

2. A copy of the Audit Report on the Accounts of the Visakhapatnam Urban Development Authority for the year 2001-2002, as required under Section 24 (4) of the Andhra Pradesh Urban Areas (Development) Act, 1975 along with reasons for delay and

3. A copy of the 29th Annual Report of the Andhra Pradesh State Film Television and Theatre Development Corporation Limited for the year 2003-2004, in compliance with Section 619-A of the Companies Act, 1956.

## సభా సమక్షంలో పెట్టిన పత్రములు

A copy of the report on the decisions of the Business Advisory Committee taken at its meeting held on 17th August, 2006.

Now, we will straightaway take up short discussion on floods.

( తెలుగుదేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

One minute. Please take your seats. One Bill has to be introduced.

## ప్రభుత్వ బిల్లు

## 2006, ఆంధ్రప్రదేశ్ అబ్కారీ (సవరణ)బిల్లు

(ప్రతిపాదించబడినది)

SRI KONATHALA RAMAKRISHNA, MINISTER FOR COMMERCIAL TAXES, PROHIBITION AND EXCISE, LAW AND COURTS: Speaker Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Excise (Amendment) Bill, 2006.

MR. SPEAKER: Motion moved. The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Excise (Amendment) Bill, 2006.

(PAUSE)

The Motion was carried and the Bill was introduced.

## సభా కార్యక్రమము

డా. ఎన్.జనార్ధన రెడ్డి ః సర్, కడప స్పెషల్ మెన్షన్‌కు అవకాశం ఇవ్వండి.

MR. SPEAKER: We have decided that from 8.30 a.m. to 9.30 a.m., it is question hour. But unfortunately, things did not go the way we planned. We will straightaway take up discussion on floods. ఇప్పుడు వరదలపై చర్చ, నథింగ్ ఎల్స్.

( తిరిగి అంతరాయం )

I have already informed your party Members. We will take it up. Kindly cooperate. You will be allowed. On the next working day, we will take it up. ఈ రోజు వరదలపై చర్చ. కైండ్లీ కోపరేట్.

డా. ఎన్.జనార్ధన రెడ్డి ః సర్, చాలా విలువైన కలపను స్మగుల్ చేస్తున్నారు. అందుచేత దాని గురించి మాట్లాడాలి.

MR. SPEAKER: We will take it up on the next working day. But today, straightaway, we are taking up discussion on floods.

డా. ఎన్.జనార్ధన రెడ్డి ః సర్, కడప సబ్జక్ట్‌పై స్పెషల్ మెన్షన్‌కు ఒక్క అవకాశం ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్ ః నెక్స్ట్ వర్కింగ్ డే నాడు వచ్చేలా చూద్దాము. నేను వారికి కూడా చెబుతాను.

డా. ఎన్.జనార్ధన రెడ్డి ః సర్, సోమవారం నాడు వచ్చేలా చూడండి.

## లఘుచర్చ

## రాష్ట్రంలో ఇటీవల సంభవించిన వరదలు-సహాయ పునరావాస చర్యల గురించి

మిస్టర్ స్పీకర్ ః నౌ డిస్కషన్ ఆన్ ఫ్లడ్స్. ఇప్పుడు ఇంచుమించు 9.40 అయింది. We will start the discussion. మనం ఒక టైమ్ లిమిట్ పెట్టుకుని, ఆ టైమ్‌లో అన్ని పార్టీల వారూ వారి వారి అభిప్రాయాలు చెప్పిన తరువాత, మినిస్టర్ రిప్లయ్ చెబుతారు. మినిస్టర్ రిప్లయ్ అయిన తరువాత మీరు క్లారిఫికేషన్స్ అడగవచ్చు. Then, we will close this issue. I request all the Members to kindly cooperate.

మీరు మాట్లాడేటపుడు మీకు అలాట్ అయిన సమయంలో పూర్తి చేస్తే, ఈ అంశం పూర్తి చేయడానికి అవకాశం వుంటుంది. ఎవరెవరికి ఎంతెంత సమయం ఇవ్వబడిందో, ఆ బ్రేకప్ మీకు వినిపిస్తాను. I will give the break up. We can continue till 1.30 p.m. and after that we can have the reply by the Minister. After the reply by the Minister, మళ్లీ మీరు క్లారిఫికేషన్స్ తీసుకోవచ్చు. We have to close it by 3.00 p.m. outer limit. I request all the Members to kindly cooperate.

SRI KOMIREDDY RAMULU (Metpally): What is the break up?

MR. SPEAKER: While the break up will be worked out in the next few minutes..... I will read out the break up also.

The Discussion will go on for four hours. In the four hours, the Congress Party will get 120 minutes, the TDP will get 45 minutes, TRS-20 minutes, CPM-10 minutes, CPI (M) - 10 minutes, AIMIM- 10 minutes, BJP- 5 minutes, JD-5 minutes, BSP- 5 minutes, SP - 5 minutes, Independents-5 minutes. All put together, it comes to 4 hours.
ఉ.9.40

ఈ చర్చ వరద మీద ఉంది కాబట్టి అందరు సభ్యులు మాట్లాడాలి కాబట్టి, Members from the flood affected areas should be given time. Any way, the option is given to the Floor Leaders.

శ్రీ పి. కేశవ్ (ఉరవకొండ): 120 నిమిషాలలో 40 నిమిషాలు మాకు కేటాయించడం బాగా లేదు. గత 5 సంవత్సరాల సాంప్రదాయం చూడండి.

MR. SPEAKER : I have included even the Minister's reply.

డా నాగం జనార్ధనరెడ్డి: గతంలో లిమిట్స్ ఉన్నాయా?

మిస్టర్ స్పీకర్: సమయం గురించి చెప్పాను. దయచేసి అడ్జస్ట్ అవడానికి ప్రయత్నం చేయండి. వారికి కేటాయించిన 120 నిమిషాలు మినిస్టర్‌గారి సమాధానంతో కలిపి.

SRI P. KESHAV : We own a major responsibility. మాకు ఎక్కువ సమయం కావాలి.

శ్రీ జి. కిషన్ రెడ్డి (హిమాయత్‌నగర్): పోస్ట్‌పోన్ చేసిన ప్రశ్న ఉంది కదా?

MR. SPEAKER : Whoever have sought postponement of questions, they are postponed. The rest are deemed answers.

శ్రీ పి. కేశవ్: టైమ్ ఫ్రేమ్ చేసిన దానిని దృష్టిలో పెట్టుకొని అడుగుతున్నాను. అపోజిషన్ పార్టీగా మాకు బాధ్యతలు ఎక్కువగా ఉంటాయి కదా?

MR. SPEAKER : Ministers' reply will be 30 minutes and the remaining time will go to Congress Party.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు (కుప్పం) : అధ్యక్షా, రాష్ట్రంలో ఇటీవల వరదలు చాలా తీవ్రంగా వచ్చాయి. ఇటీవల కాలంలో ఎప్పుడూ ఇంత పెద్ద ఎత్తున ఇలా రా లేదు. 1986లో గోదావరిలో ఇదే విధంగా వరదలు రావడం జరిగింది. దాని తరువాత ఇంత పెద్ద ఎత్తున రావడం ఇది రెండవ సారి. 1996లో సైక్లోన్ వచ్చి హరికేన్‌గా పెద్ద బీభత్సాన్ని సృష్టించింది. ఈ సంవత్సరం 9 జిల్లాల్లో వరదల వల్ల చాలా వరకు నష్టపోవడం జరిగింది. ఒక్కసారి పరిశీలించినట్లయితే జూలై 6వ తేదీ నుండి 25వ తేదీ వరకు వర్షాలు పడకుండా పోవడం, అప్పుడే వర్షాలు 266 మి.మీ, పడవలసి వస్తే 168 మి.మీ. పడడం, ఖరీఫ్‌లో కంటింజెన్సీ ప్లాన్ ఆలోచన ఉన్నప్పుడు ఈ వరదలు రావడం జరిగింది. ఆ విధంగా వచ్చి పెద్ద ఎత్తున నష్టం వాటిల్లింది. తరువాత 5 వతేదీ చూస్తే రెండు జిల్లాల్లో మాత్రం వర్షం సాధారణంకన్నా ఎక్కువ రావడం, 5 జిల్లాల్లో సాధారణంకన్నా కొంచెం ఎక్కువ రావడం, 12 జిల్లాల్లో సాధారణంకన్నా తక్కువ రావడం, చిత్తూరు, కడపలలో ఇంకా కొన్ని చోట్ల మైనస్ ఇప్పటికీ ఉంది. వాతావరణం ఏ విధంగా ఉందో చూస్తే, కొన్ని ప్రాంతాలలో వరదలు, కొన్ని ప్రాంతాలలో కరువు ఉండి, ఈ విధంగా ఇబ్బందులు వస్తున్నాయి. ఈ వరదలు వచ్చినప్పుడు ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి సమాచారం ఇవ్వడం జరిగింది. హెచ్చరికలు చేస్తున్నాము. ఆగస్టు 2న విశాఖ తుఫాను హెచ్చరిక కేంద్రం బంగాళాఖాతంలో అల్పపీడనం వస్తుందని చెప్పడం, ఆ విధంగా 24 గంటలూ కోస్తా తీరం అంతా 45, 50 కి.మీ రావడం, శ్రీకాకుళం, విశాఖపట్టణంలో ఎక్కువగా వర్షాలు కురుస్తాయని చెప్పడం, ఆ విధంగా పెద్ద ఎత్తున వర్షాలుపడి అనేక విధాలుగా నష్టపడే పరిస్థితి వచ్చింది. జూలై3న శ్రీకాకుళంలో వరదలు వచ్చాయి. అంటే రెండవ సారి ఈ నెలలో ఈ వరదలు రావడం జరిగింది. ఇవన్నీ చూస్తే ముఖ్యంగా శ్రీకాకుళంలోచూసినట్లయితే జూలై 3వ తేదీ వరదల వల్ల వంశధార, నాగావళి వద్ద బ్రీచస్ పడ్డాయి. ఆ రోజే వాటిని క్లోజ్ చేసి ఉంటే మళ్లీ బ్రీచస్ పడే పరిస్థితి వచ్చేది కాదు. కొంతవరకూ వరదలను నివారించేవారము. ఆ విధంగా వంశధారకి శ్రీముఖలింగంవద్ద బ్రిడ్జ్ బ్రీచ్ పడడం, ఇంకా చాలా చోట్ల బ్రీచస్ పడడం జరిగింది. జూలై నెల వర్షాకాలం. ఈ వర్షాకాలంలో ఒక బ్రీచ్ పడినప్పుడు అది క్లోజ్ చేయకపోతే మళ్లీ వరద వచ్చినప్పుడు, ఏ విధంగా ఇబ్బంది వస్తుందనడానికి శ్రీకాకుళం జిల్లా ఒక ఉదాహరణ. నాగావళి, వంశధార రెండిటికి బ్రీచస్ రావడం వల్ల జూలైలో వేసుకున్న నారుమళ్లు పోయాయి. మళ్లీ వరదల వల్ల మళ్లీ నష్టపోవడం జరిగింది. రెండవసారి కూడా నారుమళ్లన్నీ కొట్టుకుపోయాయి. ఆ విధంగా రైతాంగం రెండుసార్లు నారుమళ్లు వేసుకోవడం, రెండు సార్లు కూడా నష్టపోవడం జరిగింది. ఈ వరదల వల్ల శ్రీకాకుళం, విజయనగరాలలో పెద్ద ఎత్తున చెఱువులన్నీ గండ్లుపడ్డాయి. శ్రీకాకుళం జిల్లాలో 3,476 విజయనగం జిల్లాలో దాదాపు 2,000 వరకు చెఱువులకు గండ్లు పడ్డాయి. ఆ విధంగా విపరీతమైన నష్టం వాటిల్లింది. రెండు జిల్లాల్లోనూ పంటలు

తీవ్రంగా నష్టపోయాయి. శ్రీకాకుళం జిల్లాలో నష్టాన్ని పూర్తిగా బేరీజు వేసినట్లయితే రు.400 కోట్ల వరకు ఉంటుంది. ఆ జిల్లాలో వర్షం 47 సెం. మీ. వరకూ నమోదు అయింది. విజయనగరం జిల్లాలో అదే విధంగా జరగడం వల్ల కూడా బాగా నష్టం వాటిల్లింది. గుమ్మలక్ష్మీపురంలో వనకబడి గ్రామంపై కొండ చెరియలు విరిగి పడడంతో 11 మంది మృతి చెందారు. 4 మంది గాయపడ్డారు. గ్రామం గ్రామం బయటకు వెళ్లడం జరిగింది. ఇప్పటికి కూడా ఒకటి, రెండు మృతదేహాలను తీయలేదు. ఆ విధమైన పరిస్థితి ఉంది. అరకులోయ, కోడిపుంజుల వలసలో మొత్తం 21 మంది మృతి చెందారు. 12 మంది గల్లంతు అయ్యారు. 20 మంది తీవ్రంగా దెబ్బతిన్నారు. ఇప్పటికీ కొన్ని మృతదేహాలను తీయలేదు. ఇటువంటి పరిస్థితి ఏర్పడింది. మరొక ప్రక్క చూస్తే ఉభయ గోదావరి, ఖమ్మం, ఉత్తర తెలంగాణాలో అన్ని చోట్లా వరదలు రావడం వల్ల చాలావరకు ఇబ్బంది ఏర్పడింది. దీనిని ప్రభుత్వం ఆలోచన చేయవలసి అవసరం ఉంది. ఎప్పుడు వరదలు వచ్చినా ప్రభుత్వం అప్రమత్తంగా ఉండవలసిన అవసరం ఉంది. గోదావరి, కృష్ణాలలో ముఖ్యంగా గోదావరికి ప్రతి సంవత్సరం వరదలు కొంతవరకూ రావడం, ఒక్కోసారి ఉధృతంగా వచ్చే పరిస్థితి ఉంది. అలాంటప్పుడు చాలావరకు జాగ్రత్తగా ఉండవలసిన అవసరం ఉంది. గోదావరిలో వెల్ఎస్టాబ్లిష్డ్ నార్మ్స్, మాన్యుల్ ఉంది.ఎక్కడెక్కడ వర్షాలు పడుతున్నాయి. ఏ విధంగా వాటర్ ఫ్లో ఉంది,ఏది ఎక్కడ రీచ్ అవుతుంది, ఎక్కడ వరదలు వస్తాయనేది వెల్ ఎస్టాబ్లిష్డ్ నార్మ్స్ ఉన్నాయి. అవన్నీ ప్రభుత్వం ముందుగా ఫాలో అయితే చాలావరకూ నష్టాన్ని అరికట్టేవారము. అది కూడా సరిగ్గా చేయలేదు. ఇబ్బందులు వచ్చాయి. వరదలు దారుణంగా వచ్చాయి. అప్పుడు 8 రోజులూ నేను తిరిగాను. అన్ని జిల్లాల్లో శ్రీకాకుళం, విజయనగరం, తూర్పు, పశ్చిమ గోదావరి , ఖమ్మం, వరంగల్, ఆదిలాబాద్, నిజామాబాద్‌లలోతిరిగాను. ఎక్కడయితే మరీ ఎక్కువగా ఉందో, అక్కడ రెండవసారి కూడా వెళ్లడం జరిగింది. తూర్పుగోదావరి, ఖమ్మం జిల్లాలో రెండవసారి కూడా వెళ్లాను. అక్కడంతా వరి నారుమళ్లంతా పూర్తిగా పోయాయి. పొలాల్లో పూర్తిగా నీరు పెట్టేసి మొత్తం కుళ్లిపోయాయి. పత్తి, వరి, వాణిజ్యపంటలు, సోయాబీన్స్ మొదలైన పంటలన్నీ చాలా వరకూ కుళ్లిపోయాయి. పెద్ద ఎత్తున వర్షాలు పడడంవల్ల 10, 20 అడుగుల వరకూ నీరు ఉండడంవల్ల దాదాపు నాలుగైదు రోజులు నీరు అలాగే ఉండడంవల్ల నారుమళ్లన్నీ పూర్తిగా పోయాయి. పంటలన్నీ పూర్తిగా దెబ్బతిన్నాయి.

ఉ.9.50

చెరకు తోటలు కూడా పూర్తిగా దెబ్బతిన్నాయి. ఈ వరదల వల్ల రైతాంగం పూర్తిగా దెబ్బతింది. పేదవారి బ్రతుకు దర్భరంగా తయారైంది. ఇళ్లపై వరకు నీరు రావడం వల్ల గ్రామాలకు గ్రామాలు కొట్టుకు పోయాయి. ఇళ్లలో ఉన్న వస్తువులు పూర్తిగా కొట్టుకుపోయాయి. చాలా మంది కట్టు బట్టలతో రోడ్లపైకి, అడవుల్లోకి వెళ్లి పోయారు. ఈ వరదల వల్ల భద్రాచలం, బూర్గంపహాడ్, పోలవరం, దేవీపట్నం, ఆదిలాబాద్ జిల్లాలోని గిరిజన ప్రాంతాలు ఎక్కువగా దెబ్బతిన్నాయి. అపారనష్టం వాటిల్లింది. ప్రజలు ఇళ్లపైకప్పులపై నాలుగైదు రోజులపాటు ఉన్న పరిస్థితులను చూస్తే హృదయం తరుక్కుపోతోంది. వీరికి అతిసార వ్యాధి, జ్వరాలు వస్తున్నాయి.

గుమ్మలక్ష్మీపురం, వనకాపిడి గ్రామంలో 11 మంది చనిపోయారు. అందులో ఐదుగురి శవాలను బయటకు తీశారు, మిగిలిన ఆరుగురి శవాలను బయటకు తీయలేకపోయారు. ఇటువంటి సంఘటన అక్కడ జరిగిన తరువాత, అక్కడి ప్రజలు ఆ గ్రామంలో ఉండలేక వేరే గ్రామాలకు పారిపోయారు. ఈ విషయాలన్నింటిని ప్రభుత్వం ఆలోచించాలి. చనిపోయిన వారి కుటుంబాలకు మీరు ఎక్స్‌గ్రేషియా క్రింద

రూ.50వేలను ప్రకటించారు. ముఖ్యమంత్రి గారిచే ఇప్పించి ఇక మా పని అయిపోయిందని చేతులు దులుపు కొన్నారు. ప్రభుత్వం అన్ని కోణాల్లో ఆలోచించి ఏ విధంగా ఇంత అపార నష్టం జరిగింది వంటి విషయాలను పరిశీలించాలి. కాని, ఇటువంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా ఉండాలంటే తీసుకోవాల్సిన చర్యలేమిటనే అంశాలపై ఆలోచించిన దాఖలాలు కనిపించడం లేదు.

అరకు వ్యాలీ దగ్గర ఉన్న కోడిపుంజుల వలస దగ్గర, 43 గిరిజన ఇళ్లపై కొండచరియలు విరిగి పడ్డాయి. 19 మంది కనిపించకుండా పోయారు. 15 మంది శవాలు బయట పడ్డాయి. నలుగురి శవాలను తీయలేకపోయారు. 19 మందిలో నలుగురు పిల్లలు ఉన్నారని తెలియజేస్తున్నాను. పిల్లలకు 'ఆపద్బంధు' పథకం వర్తించదని చెప్పి, రూ.50వేలు ఎక్స్‌గ్రేషియా క్రింద ఇస్తామని చెప్పి, అక్కడ కూడా పునరావాసం కల్పించలేకపోయారు. అక్కడ పడిఉన్న శవాలను తీయడానికి కుడా అధికారులు రెండు రోజులైనా రాకపోతే గ్రామస్తులే తీసివేశారు. ఇటువంటి హృదయ విదారక సంఘనలు అక్కడ జరిగాయి.

అయినపల్లి మండలంలోని సానిపల్లి లంకలో నలుగురి ప్రాణాలను కాపాడడానికి వెళ్లిన సత్యనారాయణ అనే వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. నేను ఆ గ్రామానికి వెళ్లి చూసి వచ్చాను. ఆ గ్రామంలో గండిపడే ప్రమాదం ఉందని, రిపేర్స్ చేయించమని ఆ గ్రామ ప్రజలు 9 గంటలకు ముందు అధికారులకు సమాచారం ఇచ్చినప్పటికి అధికారులు పట్టించుకోలేదు. అనంతరం అక్కడ గండి పడి, ఉధృతంగా నీరు రావడం వల్ల నలుగురు కొట్టుకు పోతుంటే మరువాడ సత్యనారాయణ అనే వ్యక్తి వారిని కాపాడడానికివెళ్లి ఆ వరదలో ఆయన కొట్టుకుపోయి చనిపోయాడు.

ఇక నిజామాబాద్ జిల్లాలో ని సంఘటన లు ఎంత హృదయ విదారకంగా ఉన్నాయో చెపుతాను. గాలిరాజు, అతని భార్య ముగ్గురు పిల్లలు వరదలో చిక్కుకొని పోతే, వరద నుండి బయట పడలేని చివరి పరిస్థితిలో ఆయన ఎటూ నేను కొట్టుకుపోతున్నాను, ఈ పిల్లల్ని కాపాడమని చెప్పి, భార్యను బయటకు పంపించి వేసి ఆయన ఆ వరదలో కొట్టుకు పోయాడంటే ఎంతటి హృదయ విదారక సంఘటనో ఒక పర్యాయం మీరు ఆలోచించాల్సిన పని ఉందని తెలియజేస్తున్నాను. ఈ సంఘటనలో తండ్రి, ఇద్దరు పిల్లలు కొట్టుకు పోయారు. తల్లి మాత్రం మిగిలింది.

వెస్ట్‌గోదావరి జిల్లాలోని పోలవరం దగ్గర సింగనపల్లి గ్రామం ఉంది. నేను ఈ ప్రాంతంలో కూడా పర్యటించాను. అక్కడ వరదలు వచ్చాయి. అక్కడ ఉన్న రెసిడెన్షియల్ స్కూల్‌లో సుమారు 200 మంది పిల్లలు స్కూల్ బిల్డింగ్‌పైకి ఎక్కి రెండు, మూడు రోజులు ఉంటే, ఆ ప్రాంతానికి అధికారులు ఎవరూ రాకపోతే, అక్కడ పనిచేసే ఒక వ్యక్తి ఎమ్.ఆర్.ఓ.కి వైర్‌లెస్ లో కాపాడమని చెప్పినా అసలు అధికారుల నుండి రెస్పాన్సే లేదు. రెస్పాన్స్ లేకపోతే అక్కడ ఉన్న మిడియం రాజు, ముచ్చిన రామ్మోహన రావులు నాటు పడవ తీసుకొని పోలవరం వెళ్లారు. వారు ఆ వరదలో కొట్టుకు పాయారు. కానీ ఎమ్.ఆర్.ఓ. మాత్రం రాలేదు. ఫైనల్‌గా అక్కడ స్కూల్లో చదువుకొంటున్న పిల్లలు ఒక పడవ తీసుకొని వెళ్లి ఆ స్కూల్ పైన ఉన్న పిల్లల్ని రక్షించి అడవిలో వదిలిపెట్టిన పరిస్థితులు ఉన్నాయని తెలియజేస్తున్నాను.

అలమూరు మండలంలో బడుగువారి లంకలో, దాసె సోమయ్య అతని కుటుంబం వరదలో చిక్కుకుపోయారు. ఆ వరద వల్ల అతను చనిపోయాడు. ఆయనను కాల్చడానికి కూడా వీల్లేని విధంగా

ఊరంతా నీటితో నిండి ఉంది. వారికి ఏమి చేయాలో తోచక ఆయన మృత దేహాన్ని గోదారిలో వదలి వేసిన పరిస్థితి అక్కడ ఏర్పడింది.

కోనసీమలో 16 మండలాల్లోని, 180 గ్రామాలు మొత్తం నీటితో నిండిపోయాయి. నేను ఆ ప్రాంతాలను సందర్శించి చాలా ఇళ్లను చూశాను. ప్రజలతో మాట్లాడితే, వారు హృదయ విదారకంగా రోదిస్తూ, వారి వారి ఇళ్లు పడిపోయాయని, గోడలు కూలి పోతున్నాయని, ఇళ్లన్నీ జలమయమై వస్తువులన్నీ కొట్టుకు పోయాయని చెప్పారు. చేనేత కార్మికుల ఇళ్లల్లో మగ్గాలు పెట్టుకొన్న దగ్గర నీళ్లు వచ్చాయి. అన్ని పాడైపోయాయి. వారు ఎక్కడ ఉండాలో కూడా తెలియని దిక్కులేని పరిస్థితి ఆయా ప్రాంతాల్లో ఉంది. గోడలు ఎప్పుడు పడిపోతాయో కుడా తెలియని పరిస్థితిలో వారు దిక్కు తోచక బ్రతుకు వెళ్లదీస్తున్నారని తెలియజేస్తున్నాను.

పశ్చిమ గోదావరి జిల్లాలోని తూటిగుంట గ్రామంలోని కొందరు గిరిజనులు వరదలకు గురి కావడం జరిగింది. ఆ గ్రామాన్ని సందర్శించడానికి ప్రెస్ వారు వెళ్లారు. అక్కడ రత్నం అనే 5వ తరగతి చదువుతున్న అమ్మాయి తీవ్ర జ్వరంతో బాధ పడుతుంటే, వైద్యం నిమిత్తం బోట్‌లో తీసుకువెళ్లాల్సిందిగా గ్రామస్తులు ప్రెస్ వారిని అభ్యర్థించారు. మార్గ మధ్యంలోనే ఆ అమ్మాయి చనిపోయింది. చనిపోయినప్పుడు ఆ గ్రామస్థులు చెప్పింది ఆమె తల్లి రమణమ్మకూడా జ్వరంతో బాధ పడుతోందని ఆమెను కూడా ఆసుపత్రిలో చేర్పించమని కోరారు. ఆమెను ఆసుపత్రిలో చేర్చారు. నేను భద్రాచలంలో పర్యటించిన సందర్భంలో, ఆ గ్రామానికి వెళితే అక్కడి గ్రామస్తులంతా భోరున ఏడ్చారు. నేను అక్కడకు చేరుకొనే గంట ముందు ఆమెకు దహన సంస్కారాలు చేశారు. ఆ అమ్మాయి తల్లికి సరైన ట్రీట్‌మెంట్ ఆసుపత్రిలో ఇవ్వలేదు. 'రత్నం' దహన సంస్కారాలకు కూడా ఆ అమ్మాయి తల్లిని పంపించడానికి కనీసం బోట్‌ని కూడా ఇవ్వకుండా ఆలస్యం చేశారు. ఇంతటి దారణం జరిగిందని ఊరంతా కంట తడిపెట్టుకొని భోరు భోరున విలపిస్తూ నాకు చెప్పడం జరిగిందని తెలియజేస్తున్నాను. నాలుగు రోజుల పాటు కురిసిన వర్షాల వల్ల ఏజన్సీ ప్రాంతంలోని వారంతా అడవుల్లోకి వెళ్లిపోయారు. వారికి ఆహారం లేదు. ఆహార పొట్లాలు అందలేదు. నీరు లేదు. పసి పిల్లలకు పాలు లేకపోతే కొందరు తల్లులు చెట్టు వేర్లనుండి వచ్చే పాలను పట్టినటువంటి పరిస్థితులు ఉన్నాయంటే అక్కడి పరిస్థితులు ఎంత దారుణంగా ఉన్నాయో తెలుసుకోవాలని కోరుతున్నాను.

ఖమ్మం జిల్లాలోని దుమ్ముగూడెంలోని బండారు గూడెంకి చెందిన తాటి రామయ్య అయితే ప్రత్తి, వరి, కంది పంటలను వేసుకొన్నాడు. అవి గోదావరిలో మునిగిపోతే భరించలేక హార్ట్ అటాక్ వచ్చి చనిపోయాడు. ఇటువంటి సంఘటనలు చాలా జరిగాయి. నేను 8 రోజుల పాటు అనేక గ్రామాల్లో పర్యటించాను. ప్రజల దగ్గరకు వెళ్లి వారి పరిస్థితులను తెలుసుకొన్నాను. ఏజన్సీ ఏరియాలోని కొన్ని ప్రాంతాలు కూడా చూసి వచ్చాను. అక్కడి పరిస్థితులు హృదయవిదారకంగా ఉన్నాయి. మనసున్న ప్రతి వారికి బాధపెట్టే పరిస్థితులు ఉన్నాయి. ఈ ప్రాంతాల పరిస్థితులపై ప్రభుత్వం ఆలోచించాలని కోరుతున్నాను.

ఏడుకొండలు అనే వ్యక్తి భార్య ఇద్దరు పిల్లలతో భద్రాచలం గోదావరి వడ్డున, రామాలయం దగ్గర చిన్న పూరి గుడిసెలో ఉన్నాడు. నేను ఆయన ఇంటికి వెళ్లి వచ్చాను. గోదావరికి వరదవస్తే , అధికారులు వెంటనే ఆయనను పిలిచి 'సరస్వతి శిశు మందిర్‌లో రెండు వందల మంది చిక్కుకొని ఉన్నారని, వారిని కాపాడడానికి వెంటనే బయలుదేరాలని' అడిగారు. ఆయనకు పడవ కూడా ఇచ్చారు. ఆయన పడవలో వెళ్లి, రెండు వందల

మందిని కాపాడి భద్రాచలం జూనియర్ కాలేజీలో పెట్టాడు. చివరకు ఇంకెవరైనా మిగిలి ఉన్నారేమో అని చూసి రావడానికి మరో మారు వెళ్లాడు. దారిలో విద్యుత్ తీగ తగిలి అక్కడికక్కడే ఆయన మరణించాడు. సుభాష్ నగర్‌లో 8వ తేదీని అతని మృతదేహం లభ్యమయింది. రెండు వందల మంది ప్రాణాలు కాపాడిన అతనికి ప్రభుత్వం ఇచ్చిన బహుమానం ఏమంటే కేవలదం పది వేల రూపాయలు.
ఉ10.00

నేను ఏమంటున్నానంటే, ఇది పేపర్లో వచ్చింది. పేపర్లో వచ్చినప్పుడు ప్రభుత్వం స్పందించవలసిన అవసరం ఉంది. అయినప్పటికీ ప్రభుత్వం స్పందించలేదు. నేను అక్కడికి పోతే అక్కడ ప్రజలు భోరుభోరున ఏడుస్తూ నాకు చెప్పడం జరిగింది. అప్పుడు మా పార్టీపరంగా రూ. 25 వేలు ఆర్థిక సహాయం చేసి , గవర్నమెంటుతో మాట్లాడతానని చెప్పడం జరిగింది. నేను ఎందుకు ఈ సంఘటన చెప్పానంటే, మొత్తం బాధ్యత మనం వహించాలి. వరదలు వచ్చాయి, అంటే ఆ వరద ప్రాంతాలు చాలా భయంకరంగా చాలా బాధాకరంగా తయారయ్యాయి. అక్కడ ప్రజలు ఎంతో ఇబ్బంది పడ్డారు. ఒకటి రెండు రోజులు అక్కడికి ఎవరూ వెళ్లలేదు. నేను అమలాపురం మూడవ రోజునో, నాల్గవ రోజునో వెళ్లాను. ముమ్మిడివరానికి ఎవరూ పోలేదు. ఎమ్మార్వో కూడా రీచ్ కాలేదు. ఆ విధంగా చాలా గ్రామాలలో అధికారులు, అనధికారులు ఎవరూ పోలేదు.

నేను ప్రభుత్వాన్ని అడిగేది ఏమంటే, ఇలాంటి సంఘటనలు వస్తాయని మనకు ముందుగానే తెలుసు. ఎందుకంటే, వర్షాలు పడినపుడు ఇప్పుడున్న సాంకేతిక పరిజ్ఞానం మూలంగా ఎప్పుడు వర్షాలు వస్తాయో మనకు తెలుసు. ముందుగా హెచ్చరికలు వస్తున్నాయి. వర్షం ఎంత పడుతుందో మనకు తెలుసు. ఈ విధంగా ఎంత వర్షం ఎక్కడ ఏ క్యాచ్‌మెంట్ ఏరియాలో పడే అవకాశం ఉందో మనకు తెలుసు. ఈ రోజు ఒకసారి ఈ విషయం ఆలోచిస్తే, గోదావరికి వెల్ ఎస్టాబ్లిష్ నారమ్సు ఉన్నాయి. ప్రతి సంవత్సరం మనం మీటింగ్సు పెట్టుకుంటున్నాము. వర్షాలు వస్తే ఏం జాగ్రత్తలు తీసుకోవాలని రిహార్సల్సు చేస్తున్నాము. ఈ సంవత్సరం కూడా మనం ఆ గట్లు తిరిగి ఎక్కడెక్కడ బలహీనంగా ఉన్నాయో వాటిని స్ట్రెంగ్దెన్ చేయాల్సిన అవసరం ఉంది. ఆ విధంగా చేయాలంటే, ఏం చర్యలు తీసుకోవాలో, టెంపరరీగా ఏం చేయాలో ఆలోచించాలి. ఒకవేళ వరద ఎక్కువ అయితే, కనీసం శ్యాండ్ బ్యాగ్స్ పెట్టుకుని, గట్లను ప్రొటెక్టు చేసుకోవాలి.

ఈ సంవత్సరం దురదృష్టం ఏమిటంటే, వర్షాల గురించి హెచ్చరికలు వచ్చాయి. మూడవ, నాల్గవ తేదీలలో ప్రెస్ కాన్ఫరెన్సు పెట్టి, ఆర్మీ, నేవీలను పిలవాలని, చాలా సీరియస్‌గా ఉందని చెప్పాము. తుఫాను హెచ్చరికలు చేయాలని చాలా జాగ్రత్తగా ఉండాలని మీరు అక్కడి వారిని కాపాడాలని చెప్పడం జరిగింది. చాలా సీరియస్‌గా ఉండి, జాగ్రత్తగా ఉండి, అక్కడి వాళ్లను కాపాడాలని చెప్పాము. అయితే ఈ సంవత్సరం అక్కడ ఇరిగేషనులో గాని, రెవెన్యూలో గాని సమన్వయం లోపించింది. ఎందుకంటే, నారమ్సు లో కూడా మహారాష్ట్రలో నీళ్లు పడినపుడు శ్రీరాంసాగరుకి ఎప్పుడు వస్తుంది? ఎన్ని గంటలకు వస్తుంది? అక్కడ నుంచి భద్రాచలానికి ఎన్ని గంటలకు వస్తుంది? అక్కడ నుంచి గోదావరి ధవళేశ్వరానికి ఎన్ని గంటలకు వస్తుంది అనే నారమ్సు ఉన్నాయి. ఈ నారమ్సు చాలా క్లియర్‌గా ఉన్నాయి. అక్కడ ఎంత వాటర్ వస్తుంది? ఎంత ఫ్లో ఉంటుంది? మొత్తం మొదటి రెండు, మూడు హెచ్చరికలు ఇస్తున్నాము. కాని ఈ సంవత్సరం సి.డబ్ల్యు.సి. గాని, ఇరిగేషను డిపార్టుమెంటు గాని, దీనిని పట్టించుకున్న పాపాన పోలేదు. అదే విధంగా భారీ వర్షాలపై ప్రభుత్వానికి ఒక అంచనా లేదు. ముందు జాగ్రత్త చర్యలు ఏమీ తీసుకోలేదు. ఎక్కడా వరద వస్తుందని ముందుగా చెప్పిన

పాపాన పోలేదు. భద్రాచలం ఏరియాలో అటవీ ప్రాంతంలో ఉన్న వారికి రాత్రి ఒంటిగంట మూడు గంటలకు వరద వస్తే ఉన్నపళంగా వాళ్లు బయలుదేరి, ప్రక్కన ఉన్న గుట్ట పైకి పోవడం జరిగింది. ఎక్కడా కూడా ముందుగా హెచ్చరికలు చేయలేదు. రాత్రి వరదలు రావడంతో ప్రజలు చాలా ఇబ్బందులు పడ్డారు. డే టైములో వచ్చినపుడు అప్పటికప్పుడు పరుగెత్తి పైకి వెళ్లారు. ఎవరూ కూడా ఏ వస్తువులనూ తీసుకువెళ్లలేకపోయారు. దీని వల్ల విపరీతమైన నష్టం జరిగింది.

నేను కూనవరంలో చూసిన పరిస్థితి ఏమిటంటే, గేదెలన్నీ అక్కడ కొట్టుకుపోయాయి. అదే విధంగా భద్రాచలంలో కింద చూసినట్లయితే, పశువులు, ఆవులు, మేకలు ఇవన్నీ పెద్ద ఎత్తున పోవడం జరిగింది. అదే విధంగా మీరు ముందుగా హెచ్చరిక చేసిఉన్నట్లయితే, తప్పకుండా అక్కడి వారు సురక్షిత ప్రాంతాలకు పోయి ఉండే వారు. ఇంత ప్రాబ్లెం ఉండేది కాదు. ఇప్పుడు వారు కట్టుబట్టలతో వస్తువులు ఏవీ తీసుకోకుండా వెళ్లవలసిన పరిస్థితి వచ్చింది. ఆ విధంగా చాలా ఇబ్బందుల పాలయ్యారు. నేను ఎందుకంటున్నానంటే, మనం ఒక విషయం గుర్తు పెట్టుకోవాలి. ఒక్కోసారి ప్రకృతి మన మీద దయ చూపనపుడు రాబోయే పరిస్థితులను గుర్తించి, కనీసం మనం సమర్థవంతంగా పని చేసినట్లయితే కొంతవరకూ ప్రాణనష్టం, ఆస్తి నష్టం నివారించే పరిస్థితి ఉండేది. అలాంటిది ఇక్కడెక్కడా జరిగినట్లు కనిపించలేదు.

నేను అడుగుతున్నాను. మీరు గోదావరి ప్రాంతంలో పెట్రోలింగ్ ఎందుకు పెట్టలేకపోయారని. ఆ ప్రాంతంలో ప్రజలకు ఎందుకు హెచ్చరిక చేయలేకపోయారు? ఎమ్మార్వోలను ఆర్డీవోలను అక్కడకు పంపించి, ఆ ప్రాంత ప్రజలను ఎందుకు సురక్షిత ప్రాంతాలకు తరలించలేకపోయారు? గోదావరి గట్లు గండ్లు ఎక్కడ పడతాయో అక్కడ ఇసుక బస్తాలు ఎందుకు పెట్టలేకపోయారు? కొత్త పేటలో ఈ విధంగా గ్రామస్థులు బ్రీచ్ అయ్యేచోట సిమెంటు బస్తాలు పెట్టుకుని, బ్రీచ్ పడకుండా కాపాడుకోగలిగారు. ఎక్కడ బ్రీచ్ పడుతుందో నన్న సమాచారం ఇచ్చినా వాళ్లు ఆ విధంగా కాపాడుకోవడానికి యాక్టు చేయడం జరిగేది.

ధవళేశ్వరం వద్ద ఈ సారి మెయింటెనెన్సు సరిగా లేదు. మనం చూసినట్లయితే అక్కడ 167 గేట్లున్నాయి. అందులో 37 గేట్లు పని చేయలేదు. మనం ఎప్పుడైతే 37 గేట్లు లిఫ్టు చేయవలసి వచ్చిందో అప్పుడు అవి పని చేయకపోవడం మూలంగా ఆ వాటర్ కూడా వెనుకకు పోయింది. ఈ విధంగా బ్రీచెస్ పెరిగే పరిస్థితి వచ్చింది. ఆ విధంగా కూడా బాగా దెబ్బ తినడం జరిగింది.

ఎస్ఆర్ఎస్పిలో మామూలు కంటే వర్షం పైన ఎంత పడిందో, ఏ క్యాచ్‌మెంటు ఏరియాలో పడిందో ఎప్పుడు ఎంత వాటర్ వస్తుంది అన్న ఎసెస్‌మెంటు తీసుకోవలసి ఉంటుంది. ముందుగా వాటర్ రిలీజ్ చేస్తారు. ఈ సారి ఎస్ఆర్ఎస్పిలో ఈ విధంగా అవగాహన లేదు. అందువల్ల నీళ్లు వదలినపుడు కూడా నీరు ఎదురుకొట్టింది. ప్రక్కన ఉన్న నదులు పొంగడంతో ఇవన్నీ కూడా కలిసి ఈ బీభత్సం కలగడానికి అవకాశం వచ్చింది. వీటన్నిటినీ చూసినట్లయితే, ఇక్కడంతా చాలా దారుణంగా పరిస్థితులు జరిగేయి. మనం చాలా వరకూ ఫెయిల్ అయ్యాము. ఈ విధంగా చాలా వరకు మనం దెబ్బ తిన్నాము, చాలా నష్టం కలిగిందని మీకు తెలియజేసుకుంటున్నాను. ఈ విధంగా పెద్ద ఎత్తున నష్టం వచ్చింది.

రెండు విషయాలను మనం సభలో ఆలోచించాలి. నేను ఎవరినో క్రిటిసైజ్ చేయడానికి చెప్పడం లేదు. మనమందరం ఆత్మవిమర్శ చేసుకోవాలి. ఇదే అడ్మినిస్ట్రేషను 1986లో పని చేశారు. 1996లో కూడా పని

చేశారు. 1999లో కూడా చేశారు. వేరే రాష్ట్రంలో వర్షాలు పడుతున్నాయంటే, మన రాష్ట్రంలో శ్రీకాకుళంలో వరదలు వచ్చే అవకాశం ఉందని, సైక్లోన్ వస్తుందని భావించినపుడు అప్పుడు మనకు సైక్లోన్ రాకపోవడంతో పై ప్రాంతం ఒరిస్సాలో సైక్లోన్ రావడంతో ఈ అడ్మినిస్ట్రేషను అక్కడకు పోయి, ఆల్ ఇండియా లెవెల్లో బ్రహ్మాండంగా పని చేసిందని అప్రీసియేషను వచ్చింది. అంటే ఈ 1986 , 96, 99 లలో ఇదే అడ్మినిస్ట్రేషను చక్కగా పని చేసింది. పేరు తెచ్చుకున్నది.

ఈ సారి మన రాష్ట్రంలో ఈ ఎడ్మినిస్ట్రేషన్ సరిగా పని చేయలేకపోయారని ప్రతిచోటా, సర్వత్రా విమర్శలు వస్తున్నాయి. దీనికి కారణం ఏమిటో ప్రభుత్వం చెప్పాలి. నిజానికి ప్రభుత్వం సరైన సమయంలో అవసరమైన చర్యలు తీసుకోలేదు. ఆ విధంగా మనం మొత్తం ఫెయిల్ అయ్యాము. వంశధారలో గండిపడినప్పుడు మీరు ఏమి చర్యలు తీసుకోలేకపోయారు? అందుమూలంగా ఎన్నో గ్రామాలు వరద ముంపుకు గురయ్యాయి. మళ్లీ రెండవ సారి వరద వచ్చింది. అదే గండి ద్వారా మరలా అనేక గ్రామాలు ముంపుకు గురయ్యాయి. రైతులకు, పేద వారికి మళ్లీ చాలా నష్టం కలిగింది. దానికి మనం బాధ్యత వహించి ఏ విధంగా చర్యలు తీసుకోవాలో ఆలోచించవలసి ఉంది. ఆ పాంతాలకు నేను వెళ్లినప్పుడు అక్కడి వారు భోరు భోరున విలపించారు. చాలా బాధపడ్డారు. ఈ విధంగా ఎందుకు జరిగిందని నేను మిమ్మల్ని అడుగుతున్నాను. ఇంతవరకూ వారిని ఎందుకు ఆదుకోలేదని నేను అడుగుతున్నాను. ఆ విధంగా ఆదుకోని సందర్భాలు చాలా ఉన్నాయి. ఆదుకున్న సందర్భాలు చాలా తక్కువ ఉన్నాయని తెలియజేసుకుంటున్నాను.

భద్రాచలం ప్రాంతంలో హెలికాప్టర్సును తీసుకు వెళ్లారు. కాని వాటిని తీసుకు వెళ్లిన తర్వాత కూడా అవి ఫ్యూయల్ లేకుండా ఐడిల్‌గా ఉన్నాయి. అదే విధంగా భద్రాచలంలో నేవీ హెలికాప్టర్స్ వెళ్లాయి. అయినా వాటికీ ఫ్యూయల్ రీఫిల్ లేకపోవడంతో పని చేయకుండా ఉండి పోవలసి వచ్చింది. కూనవరం, చింతూరు,దుమ్ముగూడెం ప్రాంతాలలో 20 లాంచీలకూ పెట్రో డీజిల్ లేక, దానిని రీ ఫిల్ చేయకుండా ఉండటంతో ఆ లాంచీలు ఐడిల్‌గా ఉన్నాయి. పరిస్థితులు ఎంత దారుణంగా ఉన్నాయో ఒకసారి మీరు ఆలోచించాల్సి ఉంది. వరదల సమయంలో మామూలుగా ఫండమెంటల్‌గా కొన్ని ప్రిన్సిపల్స్‌ను వారు ఫాలో కావాల్సి ఉంటుంది. సాధారణంగా హెలికాప్టర్సు ద్వారా ఫుడ్ ప్యాకెట్సును ఆయా వరద బాధిత ప్రాంతాలలో పంచాల్సి ఉంటుంది. ఆ పాకెట్సులో ఫుడ్ చెడిపోకుండా ఉండే పదార్థాలను ఇవ్వాలి. అయితే ఈ సారి అక్కడ పెరుగన్నం ఫుడ్ ప్యాకెట్సును వాడటం జరిగింది. అది కుడా వేడిగా ఉండే అన్నంలో పెరుగు వేసి కలపడం జరిగింది. దానిని పంచడానికి తీసుకుపోవడం జరిగింది. అది చెడిపోవడం జరిగింది. అక్కడ ఇచ్చిన ఆ ప్యాకెట్సు భయంకరంగా చెడిపోవడం , విపరీతమైన చెడు వాసన రావడం జరిగింది. నేను అక్కడికి పోయినప్పుడు ఆ చెడిపోయిన, వాసన వచ్చిన ప్యాకెట్సును నాకు ప్రజలు చూపించడం జరిగింది. అటు వంటి ఫుడ్‌ను మనుషులు ఎవరైనా తినగలరా అని వారు నాకు చూపారు. అక్కడి పరిస్థితులు అవి.
ఉ.10.10

అది కూడా ఫుడ్ ప్యాకెట్సు అన్ని ............ నేను ఇంకా ఎవర్నీ విమర్శించడం లేదు, వాస్తవాలు చెబుతున్నాను.

మిస్టర్ స్పీకర్: మంత్రిగారు ఈ పాయింట్సు అన్నిటికి రిప్లయిలోచెబుతారు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, మామూలుగా అయితే హెలీకాప్టర్ వాడినప్పుడు దానికి ఒక పద్ధతి వుంది. ఎక్కువ సమయం వుండే ఫుడ్ పులిహోరా, బ్రెడ్, బిస్కెట్సు, ఇలాంటివి అన్నీ డంపు చేసే అవకాశాలు వుంటాయి. ఆ విధంగా కాకుండా సరాసరి పెరుగు అన్నం, బిర్యాని పెట్టారు. ఇవి అన్నీ పై నుంచి విసిరి వేశారు. మాములుగా ఒక తాడు కట్టి దాని ద్వారా పైనుంచి వదిలి పెడతారు. మనం ఈరోజుల్లో పై నుంచి మనిషుల్ని లిఫ్టు చేశాము. మనుష్యుల్ని లిఫ్టు చేసినప్పుడు హెలికాప్టర్ ఆగుతుంది దారం కట్టి వదిలి పెడితే క్రింది వరకు వస్తాయి. రోడ్ల మీద పడి ఉన్న అన్నం చూపించారు. పేపర్లో ఫొటోలతోసహా వచ్చాయి. 4,5 రోజులు బోజనం చేయలేదు కాబట్టి ఆ అన్నం కోసం కూడా పోటీపడిన సందర్భాలు ఉన్నాయి. ఇంత జరిగింది ప్రభుత్వం కూడా ఆలోచించాలి. కొత్తగా ఎన్నికైన సర్పంచులు ఉన్నారు, వాళ్లకి డబ్బులు కాని బియ్యం కాని ఇస్తే వాళ్లు అన్నం వండి పెట్టే పరిస్థితి వుండేది. వాళ్లని ఎవర్ని ఉపయోగించుకోలేదు. ఎక్కడ చూసిన అరకొర సహాయం చేయడం, ఫుడ్ ప్యాకెట్సు కూడా సరిగా పెట్టకుండా పోవడం ఇలాంటి ఇబ్బందులు చాలా వచ్చాయి. ఇళ్ల చుట్టుతా నీళ్లు ఉన్నాయి పాములు వస్తాయని చాలావరకు భయపడిపోయి ఇళ్లపైన ప్రజలు ఉండడం, రాత్రి అంతా మేల్కొని గడిపారు. అక్కడ అడవి వుంటే అటు,ఇటు పారిపోయిన పరిస్థితి కూడా వచ్చింది. ఇదే కాకుండా నేను భద్రాచలంలో చూసినప్పుడు చాలా మంది పేద వాళ్లు క్యాంపుల్లో వుంటే అక్కడ జ్వరాలు వ చ్చి చాలా బాధపడతా వుంటే వాళ్లను పరామర్శించిన వాళ్లు లేరు. డాక్టర్సును కూడా సరిగా పంపించలేకపోయారు. ఆ విధంగా చాలా వరకు ఇబ్బందులు వచ్చాయి. ఒక ప్రక్క ఆకలి కేకలు ఇంకో ప్రక్క అంటు రోగాలు ఈ విధంగా పునరావాస కేంద్రాలలో సరిగా మనం చూసుకోలేకపోయాము. నిన్న , మొన్న కూడా నేను చూశాను చాల మంది ఇళ్లు కొట్టుకుపోయాయి. నేను కూనవరంలో చూశాను ఇళ్లు పడిపోయాయి, ఇళ్లు పడిపోవడమే కాదు 3,4 అడుగుల ఒండ్రు మట్టి పెట్టింది ఒండ్రు మట్టి తీయాలంటే ఒక్కొక ఇంటికి నాలుగయిదు వందలు రూపాయలు ఖర్చు పెట్టారు. 5,6 రోజులు బయట వుండి నేరుగా ఇంటికి వచ్చారు. పూరి ఇండ్లు పూర్తిగా పడిపాయాయి, బిల్డింగ్స్ వుంటే ఆ ఇండ్లలో కూడా ఒండ్రు మట్టి పట్టింది, నాలుగయిదు వేల రూపాయలు ఖర్చు పెట్టారు. కొన్ని చోట్ల పొట్లం విప్పితే పురుగులు కూడా రావడం, ఆ విధంగా పాచిపోయిన పులిహోరా, బిర్యాని ఇలాంటివి కొన్ని ఇచ్చారు. పేపర్లో వచ్చింది నేను చెప్పనక్కరలేదు. నేను స్వయంగా 8 రోజులు తిరిగి నాకళ్లతో చూశాను, మీరు ఎవరు చేయలేదు, తిరగలేదు కాబట్టి వాళ్ల బాధలు, కష్టాలు తెలియవు . మీరు హైద్రాబాదులో కూర్చొనంతమాత్రాన మీకు తెలిసే పరిస్థితి కూడా లేదు. ఏ నాయకుడు ఎన్ని రోజులు తిరిగారో ప్రజలకు తెలిసిందే. నేను 4వ రోజు ముమ్మడివరం పోతే కుండలు, పాత్రలు పట్టుకొని మాకు నీళ్లు ఇప్పించమని బాధ పడే పరిస్థితి వస్తే ఎవరికైనా బాధరాదా? చుట్టుతా నీళ్లు ఉన్నాయి త్రాగే దానికి గుక్కెడు నీళ్లు ఇవ్వమని అక్కడ బాధ పడతా వుంటే, మీరు ఇక్కడ కూర్చొని మేము అంతా బ్రహ్మాండంగా చేశామని చెప్పుకుంటున్నారు. నేను పోయిన తరువాత నీళ్లు వచ్చారు తప్ప ఎవరు ఆ ప్రాంతాలకు కూడా రాలేదు. తరువాత కూడా పోలేదు. మీరు ఒకసారి ఆలోచించండి, నేను రాజ కీయం చేయకూడదు అనే ఉద్దేశ్యంతో 3వ,4వ తారీఖున ప్రెస్ కాన్ఫరెన్సు పెట్టి ప్రభుత్వానికి అపీలు చేస్తూ మీరు అనుకున్నంత తక్కువగా వరదలు రాలేదు పెద్ద ఎత్తున వచ్చాయని, మేము కూడా పూర్తిగా సహకరిస్తామని నేవీని పిలవండి తగిన చర్యలు తీసుకోమని అపీలు చేశాము. నేను 2 రోజులు పోలేదు 2 రోజులు తరువాత శ్రీకాకుళం, విజయనగరం చూశాను తరువాత తూర్పు గోదావరి వచ్చాము. ఆ రోజు సోనియాగాంధీ కూడా వచ్చారు. నేను పో తే అప్పటికి మంత్రులు, ఎంఆర్ఒలు కూడా గ్రామాలకు వెళ్లలేదు. ఆ విధంగా వాళ్లు డైరక్షన్ మిస్ అయ్యారు, ఎందుకు పోలేదో మీరు ఆలోచించవలసిన అవసరం వున్నది. మీరు ఇక్కడ నా మీద అరవ వచ్చు ప్రజల దగ్గరకు పోయి అరవలేరు, వాస్తవాలను ఎవరు కనుమరుగు చేయలేరు.

రిలీఫ్ మంత్రిగారు ఏఏ జిల్లాలు తిరిగారు? రిలీఫ్ మీ దగ్గర ఉన్నప్పుడు జిల్లాలో తిరిగి లీడర్ షిప్ ఇచ్చి ఎక్కడైనా అవకతవకలు జరుగుతావుంటే దానిని స్ట్రీమ్‌లైన్‌చేసి అక్కడ అందుబాటులో లేకపోతే అక్కడ మీరు యాక్షన్ తీసుకోవలసిందిపోయి, మీరు ఎక్కడా తిరిగి రాకపోతే, హైదరాబాదులో కూర్చొంటే ఏ విధంగా జరుగుతుందో మీరు ఆలోచించవలసిన అవసరం వున్నది. అగ్రికల్చర్ మంత్రిగారు మీద నాకు వ్యతిరేకత కాదు. వర్షాలు పడిన వెంటనే ఆయన ఒక స్టేట్‌మెంటు ఇచ్చారు. ఈ వర్షాల వల్ల వ్యవసాయానికి ఏ మాత్రం నష్టం లేదు ఒక విధంగా చెప్పాలంటే వ్యవసాయానికి లాభం అని చెప్పి వ్యవసాయ మంత్రిగారు మాట్లాడారు. ఎప్పుడు అయితే ఆ మాట మాట్లాడారో అది నాన్ సీరియస్‌గా రాంగ్ సిగ్నిల్స్ వెళ్లాయి. మంత్రిగారు కాని ముఖ్యమంత్రిగారు కాని ఇలాంటి విపత్తు వచ్చినప్పుడు ఒక డైరక్షన్ ఇచ్చి అక్కడ నుంచి ప్రజలయొక్క బాధలు తప్పించాలి, తగ్గించాలి వరదలు ఒకొక్కసారి వస్తాయి, వరదలు వచ్చినప్పుడు ప్రభుత్వం సమర్ధవంతంగా పని చేయగలిగామా, బాదితుల్ని ఆదుకోగలిగామా అనేది చాలా ముఖ్యం . మీరు చేసిన పని ఏమిటి? ఈ రోజు మీరు చూస్తే రిలీఫ్ మంత్రిగారు,అగ్రిల్చర్ మంత్రిగారు వీళ్లు ఇద్దరే మెయిన్. వ్యవసాయ మంత్రిగారు ఏమి స్టేట్‌మెంటు ఇచ్చారు. వ్యవసాయానికి నష్టం లేదు ఒక విధంగా చెప్పాలంటే వ్యవసాయానికి లాభం అని ఒక స్టేట్‌మెంటు ఇచ్చి ఆస్ట్రేలియా వెళ్లిపోయారు. దీనిని బట్టి ఎంతవరకు మీరు బాధ్యత తీసుకున్నారు. మాములు అప్పుడు పోతే మేము అబ్జక్షన్ చేయడం లేదు. ప్రజలు బాధలో ఉన్నప్పుడు మీరు విదేశీ యాత్రచేస్తే what is the message that you are givingj? మీ యొక్క స్పందన ఏమిటి? మీరు ఆ మాట మాట్లాడినప్పుడు క్రింద వరకు ఎలాంటి మెసేజ్ పోతుందో మీరు ఆలోచించవలసిన అవసరం ఉన్నది. విజయనగరం, ఇన్‌చార్జ్ మంత్రి ఒక వారం తరువాత వెళ్లారు. ఆ జిల్లామంత్రిగారు ఒక రెండురోజులు ఉన్నారు. తూర్పు గోదావరి జిల్లాలో ఇన్‌చార్జ్ మంత్రి 4 రోజుల తరువాత వెళ్లారు. అదిలాబాదు జిల్లా మంత్రి రెండు గంటలు ఆయన నియోజకవర్గంలో గడిపి తిరిగి వచ్చారు. ఆ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి ఒక వారం తరువాత వెళ్లారు. ముఖ్యమంత్రిగారిని నేను అడుగుతున్నాను, వారు శ్రీకాకుళం వెళ్లి రెవ్యూ చేశారు. బాదితులను పరామర్శించలేదు. రెవ్యూలకే పరిమితమయ్యారు.

ఉ.10.20

మనకు వీడియో కాన్ఫరెన్స్, టెలికాన్ఫరెన్స్ సౌకర్యం ఉంది. హైదరాబాద్‌నుండే వీటిని చేయవచ్చు. కాని మీరు అక్కడకు వెళ్లినప్పుడు కూడా కనీసం ఫీల్డ్‌కుపోలేదు. ఈవిధంగా చేయటంవలన మీరు ఏవిధమైన డైరెక్షన్ ఇచ్చారో ఒక్కసారి ఆలోచించాలి. మీరు డైరెక్షన్ మిస్ అయ్యారు, ప్రజలవద్దకు పోలేకపోయారు. అక్కడ ఏమి జరుగుతోందో అనే అవగాహనలేకుండా, ఏమేమి జరిగాయి అక్కడ ఎంత ఇబ్బంది వచ్చిందనే ఆలోచనలేకుండా దెబ్బతినే పరిస్థితి వచ్చింది. ఎప్పుడైతే లీడర్‌షిప్ ఇవ్వవలసిన వ్యక్తులు, డైరెక్షన్ ఇవ్వవలసిన ముఖ్య మంత్రి, మంత్రులు డైరెక్షన్ ఇవ్వలేకపోయారో అప్పుడే క్రిందివరకు అంతా డైల్యూట్ అయిపోయింది. ప్రజల బాధలు పెరిగాయి. కాని పట్టించుకునేవారు తక్కువయ్యారు. ఆవిధంగా చాలా ఇబ్బందులయ్యాయి. మన వద్ద కేంద్రమంత్రులు 10 మంది ఉన్నారు. వారేమి చేయగలిగారు? ఏమైనా చేయగలిగారా?

మిస్టర్ స్పీకర్: 40 నిమిషాలు అయినది. I request you to conclude. Forty five minutes is allotted to you. It is already forty minutes.

శ్రీ పి. కేశవ్: ఇర్రిలవెంట్‌గా ఏమైనా మాట్లాడుతున్నారా సర్?

MR. SPEAKER: I am talking about the time not about irrelevancy.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: మీరు ఎప్పుడు కూర్చోమంటే అప్పుడు కూర్చుంటాను. నేను 8 రోజులు తిరిగాను. నేను కూడా బ్రీఫ్‌గానే చెప్పాలని అనుకుంటున్నాను. మీరు కూర్చోమంటే కూర్చుని బయట చెప్పుకోమంటే చెబుతాను.

మిస్టర్ స్పీకర్: చంద్రబాబునాయుడుగారూ, నా ఉద్దేశ్యం ఏమంటే ఫ్లడ్స్‌పైన జరుపుతున్న ఈ చర్చకు కొంత సమయం అనేది నిర్ణయించుకున్నాము. మనమే ఆ నిర్ణయం తీసుకున్నాము, బి.ఎ.సి.లో నిర్ణయం తీసుకున్నాము. If you want more time, you can have it.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: బి.ఎ.సి.లో మేము చెప్పిందేమంటే గంట, రెండు గంటలు ఎక్కువ సమయం అయినప్పటికీ సాయంత్రానికైనా పూర్తిచేయమన్నాముగాని 3 గంటలకే పూర్తిచేయమని మేము కోర లేదు. ఏ రోజుకు ఆ రోజు పూర్తిచేయండి. రాత్రి 12 గంటలవరకు కూడా గతంలో చర్చించాము. రోడ్ల మీద ప్రజలు బాధపడుతుంటే మనం ఇంకొక గంట, రెండు గంటలు ఎక్కువ సమయం తీసుకుంటే నష్టంలేదు. మాట్లాడేవారిని మాట్లాడనీయండి. సొంత జిల్లాలకు మంత్రులు రాలేకపోయారు, వచ్చినా ప్రజలను పలకరించ లేకపోయారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం, యు.పి.ఎ. ప్రభుత్వం అధికారంలో ఉన్నది. కేంద్రంనుండి ఎక్కువ రిలీఫ్ తెప్పించటంలో వారు ఫెయిల్ అయ్యారు. ఏమీ మాట్లాడలేకపోయారు. సోనియాగాంధీగారు వచ్చినప్పుడు వారితో వచ్చి వారితో వెళ్లిపోయారు తప్ప విడిగా వెళ్లి తిరగటం, ప్రజల కష్టాలు చూడటం, వారి బాధలు చూడటం, వారిని ఓదార్చటం ఎక్కడా జరగలేదని మనవిచేస్తున్నాను. పార్లమెంట్‌లో తెలుగుదేశంపార్టీ ఇష్యూని రెయిజ్ చేసినప్పుడు దానిని అడ్డుకునే ప్రయత్నంచేశారు తప్ప మా రాష్ట్రంలో ఎక్కువ నష్టం జరిగింది, సహాయం చేయండని చెప్పలేకపోయారు.

శ్రీ కొమిరెడ్డి రాములు: రాష్ట్రానికి భారీ నష్టం జరిగింది కాబట్టి ఎక్కువ నిధులు ఇవ్వాలని కేశవరావు గారు పార్లమెంట్‌లో ప్రస్తావించారా, లేదా? ఎందుకు మిస్‌లీడ్ చేస్తున్నారు?

MR. SPEAKER: Let him complete. మీకు కూడా మాట్లాడటానికి అవకాశం వస్తుంది, అప్పుడు మీరు మాట్లాడండి. Please resume your seat. You will be given an opportunity.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: ఈవిధంగా ప్రజలు 5, 6 రోజులు చాలా అవస్థలు పడ్డారు. కొన్నిచోట్ల వారం, పది రోజులు కూడా ఇబ్బందులుపడ్డారు. ఇంటికి వచ్చి చూస్తే సర్వస్వం కోల్పోయారు. ఎవరు ఆదుకో లేదనే బాధలో ఉన్నారు. మంత్రులు, ఎమ్.ఎల్.ఎ.లు వెళ్లినప్పుడు గట్టిగా అడిగారు. అప్పుడు మనం వారిని కన్విన్స్ చేయాలి, ఓదార్చాలి, వారి బాధలు అర్థంచేసుకోవాలి. ఆవిధంగా అర్థంచేసుకోకుండా ఎదురుదాడి చేయటం చాలా బాధాకరం. ఒక ఎమ్.ఎల్.ఎ. అయితే చిందులు వేయటం, దూషించటం, చూసుకుందాం రా అని అనటం, అక్కడే ఉన్న మంత్రి పట్టుకున్నా వినకుండా ముందుకువెళ్లి కొట్టే ప్రయత్నం చేయటం బాధాకరం. ఇంకొక ఎమ్.ఎల్.ఎ. లాఠీఛార్జ్ చేయమని ఆర్డర్ చేయటం జరిగింది. మీరేమి చేయబోతున్నారని మమ్మల్ని కూడా అడిగారు. మనందరం ఓపికతో ఉండి వారిని కన్విన్స్ చేయాలి.

పేదవారికోసం అన్నీ చేస్తున్నామనే ఈ ప్రభుత్వం ఈనాడు ఒక్కసారి ఆలోచించుకోవాలి. జి.ఓ.లు ఇష్యూ చేశారు. ఈ జి.ఓ.లు ఎప్పుడు ఇష్యూ చేశారంటే ఒకటి 1-8-05 తేదీనాడు, మరొకటి 4-8-06 నాడు ఇష్యూ చేశారు. ఇచ్చే రిలీఫ్‌ను తక్కువ చేస్తూ జి.ఓ.లు ఇష్యూ చేశారు. మంత్రిగారు చూసుకోవాలి,

"In the G.O. 3rd read above, orders were issued for relief assistance for clothing and utensil for a family Rs.500/- each." జి.ఓ.నంబర్.3 ఇచ్చి దాని ప్రకారం ఇవన్నీ తగ్గించేశారు. ఇంకొక జి.ఓ.లో ఇళ్లకు ఇచ్చే రిలీఫ్‌ను తగ్గించేశారు. "In the circumstances stated above Government decided to enhance the scale of relief in partial modification of the orders issued in the G.O.2nd read above as follows:" ఇంతకుముందు రూ.1500 ఉంటే దానిని రూ.1200కు తగ్గించేశారు. ఇది వాస్తవం కాదా? ఈవిధంగా ఎందుకు చేయవలసి వచ్చింది? పార్షియల్ డ్యామేజ్‌కు రూ.1000 ఇస్తుంటే దానిని రూ.750కి తగ్గించారా, లేదా? ఈ రెండూ మరలా రివైజ్ చేస్తూ 13-8-06లో మేమందరం రియాక్ట్ అయిన తరువాత, క్రిటిసైజ్ చేసిన తరువాత మరలా వాటిని రూ.2,000 మరియు రూ.1200గా చేసిన మాట వాస్తవమా, కాదా? పేదవారికి ఇచ్చేవి తగ్గించారు, కోటీశ్వరులకు ఇచ్చేవి మీ ఇష్టప్రకారం ఇచ్చారు. తగ్గించిన తరువాత రియాక్షన్ వస్తే జి.ఓ. ఇచ్చారు. ఆ జి.ఓ. ప్రకారం పెంచారు. అది కూడా కేవలం హౌసెస్‌కు మాత్రమే పెంచారు, మిగిలినవాటికి పెంచలేదు.

రిలీఫ్ విషయంలో బయట రాష్ట్రాలతో పోలిస్తే ఇక్కడకు, బయటకు చాలా డిఫరెన్స్ ఉన్నది. మహారాష్ట్రలో చూస్తే పర్సన్‌కు రూ.1000 ఇచ్చారు. అదేవిధంగా 20 కిలోల బియ్యం, 10 కిలోల జోవార్, 10 కిలోల కిరోసిన్ ఇచ్చారు. కాని మనం 20 కిలోల బియ్యం, 5 లీటర్ల కిరోసిన్ మాత్రమే ఇచ్చాము. మేము ఆరోజు ఏవైతే ఇచ్చామో అవే ఇచ్చారు తప్ప ఒక్క రూపాయి కూడా ఎక్కువ ఇవ్వటంలేదు. ఆరోజు బియ్యం 25 కిలోలు ఇస్తే ఈరోజు దాంట్లో 5 కిలోలు తగ్గించారు తప్ప మీరు క్రొత్తగా ఇచ్చింది ఏమీలేదు.

మహారాష్ట్రలో ఒక్కొక్క ఫ్యామిలీకి రూ.5000 చొప్పున హెల్ప్ చేశారు. ఫ్యామిలీలోని ఈచ్ మెంబర్‌కు రూ.1000 చొప్పున ఆ ఫ్యామిలీలో 5 మెంబర్స్ ఉంటే రూ.5000 ఇచ్చారు. ఇక్కడ మాత్రం ఇంటికి రూ.1500, ఇండివిడ్యువల్‌కు రూ.1000 చొప్పున రూ.2,500 మాత్రమే ఇచ్చారు. ప్రక్కన ఉన్న చత్తీస్‌గడ్‌లో కూలిపోయిన ఇంటికి రూ.10,000 ఇస్తుంటే ఇక్కడ రూ.2,000 మాత్రమే ఇస్తున్నారు. వస్త్రాలకు వారు రూ.1000 ఇస్తే మనం రూ.500 ఇస్తున్నాము. వంటపాత్రలకు వారు రూ.1,000 ఇస్తే మనం రూ.500 ఇస్తున్నాము. పాక్షికంగా కూలిన ఇళ్లకు వారు రూ.6,000 ఇస్తే మనం రూ.1,200 ఇస్తున్నాము. చుట్టూ నీరు వచ్చిన చోట కూడా మీరు బియ్యం ఇవ్వకూడదని అనుకున్నారు. కాని ఒత్తిడి రావటం వలన అటువంటివారికి కూడా 20 కిలోల బియ్యం ఇచ్చారు. అదే ఆ రాష్ట్రంలో అయితే రూ.2,400 ఆర్థిక సహాయం చేశారు. అక్కడ వరదల్లో గేదె కొట్టుకుపోతే రూ.4,125, మేకకు రూ.400, కడకు కోడి కొట్టుకుపోయినప్పటికీ రూ.40 చొప్పున ఆర్థిక సహాయం చేశారు.

ఉ.10.30

అధ్యక్షా, ఆ విధంగా అక్కడ చేస్తే మనం దానికి అనుగుణంగా చేయలేకపోయాము. ఆ విధంగా కూడా మనం సరిగా అనుకున్నంతగా చేయలేకపోతున్నాము. అదేమాదిరిగా ఈ రోజున రిలీఫ్‌లో అయితే అనుకున్నంత చేయలేకపోవడం జరిగింది. సోనియా గాంధి గారు వచ్చినప్పుడు మేం మంచి జరుగుతుందని అనుకున్నాము. కాని వారు వచ్చినప్పుడైతే చాలా తక్కువ టైం అధ్యక్షా......... ఆ విధంగా 45 నిమిషాలైతే ఐదు నిమిషాలు ఫోటో ఎగ్జిబిషన్ చూడడం, విలేఖరులతో ఐదు నిమిషాలు మాట్లాడడం జరిగితే పదహైదు నిమిషాలే వీళ్లను పరామర్శించారు ేది అధ్యక్షా........ ఎవరైనా లీడర్స్ వచ్చినప్పుడు ఎవరైతే రియల్ గా బాధితులున్నారో , ఎవరి దగ్గరకు పోతే మనకు వాస్తవాలు తెలుస్తాయో దాని వల్ల ఎక్కువ లాభాలు వచ్చే పరిస్థితి వస్తుంది. ఎలా అంటే భద్రాచలం కాని అదేమాదిరిగా ఇంకొక పక్క అమలాపురం కాని రావడం, వెళ్లిపోవడం,

అది కూడా ఓన్లీ టౌన్లోని బాధితులతో మాట్లాడడం, ఎక్కడ కూడా ఫీల్డ్ ఇన్‌స్పెక్షన్ చేసే పరిస్థితి లేకుండా పోయింది. ఇంకోపక్క ఆ రోజయితే నేను అక్కడే వున్నాను. నేను కూడా బాధితులను పరామర్శించాలనుకున్నాను. ఉదయం ఏడు గంటలకు మేం పోతామని చెప్పాం. ఆ రోజు పోలీసులు చెప్పింది. ఎస్ పి జి వాళ్లు తీసుకున్నారు, మీరు పోవడానికి లేదని. ఆ విధంగా చెప్పినప్పుడు మేమనుకున్నాం .... ఐదారు గంటల ముందు పోదామని లేదా ఐదారు గంటల తరువాత వచ్చి పరామర్శిస్తామంటే కాదు పోవడానికే వీల్లేదంటే మేము దానిని కూడా రాజకీయం చేయడం ఇష్టం లేకుండా మేం వేరే ప్రాంతాలకు వెళ్లి బాధితులను పరామర్శించి తిరిగి వచ్చాం . తరువాత ఆ రోజు కూడా మేం ప్రధానమంత్రి గారు రావాలని కోరుకున్నాం . ప్రధానమంత్రి గారు వచ్చారు11వ తారీఖున. వారు వచ్చి ఏరియల్ సర్వే అన్నారు. గుజరాత్ చూశారు. మహారాష్ట్ర చూశారు. ఆంధ్రప్రదేశ్‌కీ వచ్చారు. ఏరియల్ సర్వే జరిగింది. ఏర్‌పోర్టుకి వచ్చారు. ఏర్‌పోర్టుకి వస్తే ఐదు నిమిషాలు మాత్రమే ప్రెస్ కాన్ఫరెన్స్ పెట్టారు. మూడు నిమిషాలో, నాలుగు నిమిషాలో పొలిటికల్ పార్టీస్‌కి ఇచ్చారు. మేం కూడా వెళ్లి రెప్రజెంటేషన్ చేశాం. రెప్రజెంటేషన్ చేస్తే మనకు రు. 400 కోట్లు ఇస్తామని చెప్పారు. మళ్లా ఆ రోజే క్లారిఫికేషన్ వచ్చింది. రు. 400 కోట్లలో రు. 200 కోట్లు మాత్రమే గవర్నమెంట్ ఆఫ్ ఇండియా అసిస్టెన్స్ ఇస్తున్నాం, రు. 200 కోట్లు మనకు ఇవ్వవలసిన దానిలో అడ్వాన్స్‌గా ఇస్తున్నామని. అంటే ఇంకొక నెలకో, రెన్నెళ్లకో డబ్బులు వస్తాయో అవి అడ్వాన్స్‌గా ఇస్తామని చెప్పారు తప్ప ప్రత్యేకంగా ఇచ్చింది ఏమీ లేదు. ఆ విధంగా ప్రధానమంత్రి గారు వచ్చినా, సోనియా గాంధి గారు వచ్చినా చూశారు, వెళ్లారు తప్ప మనకు ఒరిగిందేమీ లేదు. మన కంటే కూడా మహారాష్ట్ర చూస్తే బాంబేలో వరదలొస్తే వెయ్యి కోట్లిచ్చారు. కర్నాటకలో రు. 500 కోట్లిచ్చారు. మనకిచ్చింది రు. 200 కోట్లు మాత్రమే ఇవ్వడం జరిగింది. ఇంత పెద్ద నష్టం జరిగిన తరువాత రెండువందల కోట్లు ఏ మూలకు సరిపోతాయో మీరొకసారి ఆలోచించాలి. రెండో విషయం ...... ప్రభుత్వం ఇది సీరియస్‌గా ఆలోచించాల్సిన అవసరముంది. వీళ్లు అడిగిన నష్టం రు. 1014 కోట్లు. నేనడుగుతున్నాను ప్రభుత్వాన్ని మీరు ఈ విధంగా రెప్రజెంటేషన్ చేస్తే ఆర్థిక సహాయం ఏ విధంగా వస్తుంది? వరద నష్టాలకు సంబంధించిన నోట్ ఈ రోజు మార్నింగే ఇచ్చారు. మేం పూర్తిగా చదువలేకపోయాం. కాని వాళ్లిచ్చినమెమోరాండంలో చదివితే వీళ్లిచ్చిన నష్టం వివరాలు చూస్తే దానిలో నష్టం రు. 1435 కోట్లని ఇచ్చారు. కాని వీళ్లు కేంద్రానికి రెప్రజెంటేషన్ ఇస్తూ నష్టాలకు సంబంధించినఎస్టిమేట్స్ రు. 1014 కోట్లు అని ఇచ్చారు. మామూలుగా మనం కొంచెం ఎక్కువగానే రఫ్‌గా ప్రొజెక్షన్ చేసి ఫైనల్‌గా ఎస్టిమేట్స్ అన్నీ లాస్ట్‌కు పంపిస్తామని మనం చెబుతాం. కాని దానికి కూడా భిన్నంగా ఈ రోజు వీళ్లిచ్చే పరిస్థితి వచ్చింది. ఆ విధంగా మనకు ఎంత నష్టం జరిగిందో దానిని కూడా సరిగా ప్రొజెక్ట్ చేయలేకపోయారంటే మీరు ఎంతవరకు జస్టిస్ చేశారో ఒకసారి ఆలోచించాలి. మంత్రి గారు ఫస్ట్ డే అన్నారు వ్యవసాయానికి మేలని. మీరు కూడా మెమోరాండం ఇచ్చారు. మెమోరాండంలో తక్కువ చూపించారు. ఆ విధంగా తక్కువ చూపించినప్పుడు ఏ విధంగా ఉపయోగపడుతుందో మీరు ఒకసారి ఆలోచించాల్సిన అవసరముందని నేను తెలియజేసుకుంటున్నాను. నష్టం మొత్తం కూడా సరిగా ప్రొజెక్ట్ చేసుకోలేకపోయాం. సరిగా ప్రొజెక్ట్ చేసుకోలేకపోయాం కాబట్టి మనకు ప్రాబ్లం వచ్చింది. రేపు కూడా మనకు వచ్చే డబ్బు తగ్గిపోతుంది. మామూలుగా గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మనం ఎస్టిమేట్స్ ఇచ్చినప్పుడు రెప్రజెంటేషన్స్‌ని బేస్ చేసుకొని ఇస్తారు. మీరు తక్కువ అడిగినప్పుడు వాళ్లు ఇంకా తగ్గిస్తారు తప్ప వారు దాని కంటే ఎక్కువ ఇచ్చే అవకాశం రాదు. ఆ విధంగా రాష్ట్రానికి న్యాయంగా రావలసిన అసిస్టెన్స్ కూడా రాకుండా పోవడానికి మీరు, మీ అధికారులు తయారు చేసిన ఎస్టిమేట్సే కారణం దానికి బాధ్యత వహించవలసింది ప్రభుత్వమే అని నా ఉద్దేశం. ఎంతో పెద్దయెత్తున నష్టం జరిగింది. నేను ఎన్నో ఇళ్లు చూశాను. ప్రతి ఒక్క గ్రామంలో ఇళ్లన్నీ పడిపోయాయి. అదే మాదిరిగా గోడలన్నీ కూలిపోయాయి. అదేవిధంగా పశు సంపదకు బాగా నష్టం జరిగింది. పశువులు పూర్తిగా పోయాయి. మైనర్ ఇరిగేషన్ ట్యాంక్స్

చాల వరకు పోయాయి. రోడ్స్ చాలా బ్రీచ్ అయ్యాయి. ఇవన్నీ చూస్తే వీళ్లిచ్చిన రు. 1435 కోట్లు నష్టం అంచనాలు ఏ మాత్రం కరెక్ట్ కాదని నా అభిప్రాయం. నేను తిరిగిన ప్రతి ఒక్క గ్రామంలో కూడా ప్రజల ఇబ్బందులు గమనించాను. ఒక గ్రామంలో బియ్యం కాని, కిరసనాయిల్ కాని ఇచ్చారు. అది కూడా కొన్ని గ్రామాలలో 20 కేజీల బియ్యం ఇచ్చారు. కొన్ని గ్రామలాలలో 15 కేజీలిచ్చారు. కొన్ని గ్రామాలలో 12 కేజీలిచ్చారు. ఇక కిరసనాయిల్ అయితే కొన్ని గ్రామాలలో రెండు నుండి ఐదు లీటర్లిచ్చారు. దేవీపట్నం మండలం మొత్తం కారుచీకటిగా వుంటే రాత్రులు వాళ్లు కట్టెలు పెట్టుకొని మంటవేసుకునే పరిస్థితి వచ్చింది. అక్కడ లైటింగ్ కూడా లేదు. నేను పోయిన రోజున కిరసనాయిల్ కూడా ఇవ్వలేకపోయారు. మీ దగ్గర కిరసనాయిల్ కూడా షార్టేజ్ వుంది. మీ దగ్గర కిరసనాయిల్ షార్టేజ్ వుంటే ఎందుకు మీరు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుండి తెప్పించుకొని ఇవ్వలేకపోయారని అడుగుతున్నాను. పక్కన చత్తీస్‌గఢ్‌లో కిరసనాయిల్, ఉప్పు కూడా ఏర్ లిఫ్ట్ చేశారు. ఆ విధంగా వారు హెలికాప్టర్‌లో ఉప్పు, కిరసనాయిల్ సప్లై చేశారు. కనీసం పది రోజులైన తరువాత కూడా మీరు కిరసనాయిల్ ఇవ్వలేకపోతుంటే వాళ్లు ఏ విధంగా జీవించాలో ఆలోచించాల్సిన అవసరముంది. ఇంకొకపక్కన ఈ రోజు ఇవన్నీ చూసినప్పుడు కంపారిజన్ గురించి చెబుతాను. ఆ రోజు నేను పెనుగంగ దగ్గరకు వెళ్లాను. ఒకపక్కన మహరాష్ట్ర, మన పక్కన జైనథ్ సాంఘ్వి వస్తుంది. పక్కనే పిప్పల్ కోట మహరాష్ట్రలో వస్తుంది. ఈ రెండింటికి నేను పోయిచూసినప్పుడు వూరివారు చెప్పింది ఏమిటంటే ఏటి ఒడ్డున వారున్నారు. ఏటిపక్కన మేమున్నాం. మమ్మల్ని పట్టించుకునే నాథుడే లేడు. వాళ్లను మాత్రం అన్నివిధాలుగా ఆదుకున్నారని చెప్పారు. అది కాకుండా అది జిల్లా హెడ్‌క్వార్టర్ క్రిందికి వచ్చే కాన్‌స్టిట్యుయన్సీ ఆదిలాబాద్. అలాంటి చోట కూడా మనం ఇవ్వలేకపోయామంటే ఆలోచించండి. ఐదవ తారీఖున శనివారం నీటి పరిమాణం చాలా బాగా పెరిగింది. ఆ పక్కన మాత్రం ఇమ్మీడియట్‌గా అప్రమత్తమయ్యారు. అరుణావతి, ఆదాని, పోస్ రిజర్వాయర్స్ నుండి ఫ్లడ్స్ వస్తున్నాయని అప్రమత్తమై వారందరిని కూడా ఒక సేఫ్టీ ప్లేస్‌లో వూరంతా ఖాళీ చేయించి ఒక సిమెంట్ గోడ వుంటే అక్కడ పెట్టించారు. మంత్రులు వచ్చారు. ముఖ్యమంత్రి వచ్చారు. ఒక్కొక్కరికి వెయ్యి చొప్పున ఒక్కొక్క కుటుంబానికి ఐదు వేల రూపాయలు ఇచ్చారు. నేను అడుగుతున్నాను. ఇన్ని రోజులైంది. ఇక్కడి వాళ్లు ఎన్నో బాధలు పడ్డారు. ఆ క్యాంపుల నుంచి ఇంటికివచ్చారు. అడవుల నుంచిఇంటికి వచ్చారు. మొన్నటివరకు నేను జిల్లాలన్నీ తిరిగేవరకు, మొన్న అసెంబ్లీ ప్రారంభమయ్యే నాటికి కూడా ఒక్క రూపాయి ఆర్థిక సహాయం మీరు ఎక్కడా చేయలేదు.

(కాంగ్రెస్ సభ్యులు శ్రీ ఎన్.దివాకర్ రావు గారి నుండి అభ్యంతరాలు)

మొదలుపెట్టారు అధ్యక్షా, ఆ రోజు సంఘటన జరిగింది నాలుగవ తారీఖున. ఈ రోజు 18వ తారీఖులో వున్నాము.

మిస్టర్ స్పీకర్ః దివాకర్ రావు గారూ, మీరు తరువాత మాట్లాడుదురు. వారిని కంప్లీట్ చేయనివ్వండి. చంద్రబాబు నాయుడు గారూ, ప్లీజ్ కంప్లీట్ నౌ. ఆల్‌మోస్ట్ వన్ అవర్ అయింది. ప్లీజ్ కంప్లీట్.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడుః అదేమాదిరిగా నాలుగవ తారీఖున సంఘటన జరిగితే వారం రోజులు అడవుల్లో, క్యాంపుల్లో ఎక్కడెక్కడో పోయి ఇంటికి వస్తే,. కట్టుబట్టలతో వెళ్లిన వారు ఇంటికి వస్తే, వచ్చిన తరువాత మీరు కనీసం ఏ మాత్రం సహాయం చేయలేదు. ఒట్టి బియ్యం ఇస్తే ఏం వండుకుని తింటారని అడుగుతున్నాను. పాత్రలు పోయాయి. బట్టలు పోయాయి. కనీసం వారం రోజులు ఏ చీర అయితే

కట్టుకున్నారో ఆ చీరతోనే కనీసం స్నానాలు కూడా చేయకుండా వున్నారు. అలాంటి వ్యక్తులకు ఏ వెయ్యో, రెండు వేలో ఇవ్వాలన్న ఆలోచన మీకు రాకపోతేఎట్లా?

(ఇప్పుడిస్తున్నారు కదా అని అధికార పక్షం నుంచి వినిపించింది)

ఇప్పుడిస్తున్నామంటే, ఏ సమయంలో ఇవ్వాలో ఆ సమయంలో ఇస్తే బాగుండేది. వారికి ఉపయోగపడేది. ఈ విషయం మీరు అప్పుడే ఎందుకు ఆలోచించలేకపోయారు? ఆ విధంగా అసెంబ్లీ ప్రారంభమయ్యేనాటికి కూడా ఒక్క నయాపైస మీరు ఇవ్వలేదు. ఇక్కడ మాట్లాడుతున్నారు. ఎన్యూమరేషన్ ఇప్పుడు స్టార్ట్ చేశారు. ఆ విధంగా అనేక విధాలుగా వారు ఇబ్బందులపాలయ్యారు. అంతే కాకుండా......

మిస్టర్ స్పీకర్ః ఇటీజ్ అబౌట్ వన్ అవర్..... చంద్రబాబు నాయుడు గారూ, ప్లీజ్‌కంప్లీట్ నౌ, 45 మినిట్స్ అనుకున్నాము. కాని వన్ అవర్ అయిపోయింది. ప్లీజ్ కంప్లీట్ నౌ........

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడుః ఈ రోజు కూడా ఇవన్నీ ఇట్లున్నాయి, ముఖ్యమంత్రి గారు చేసిన పని చూస్తే అధ్యక్షా, ఒకసారి ఫీడ్‌బ్యాక్ చూస్తే ఒకపక్కన వరదల్లో బాధితులు బాధపడుతూ వుంటే, ఒకపక్కన తిండి లేకుండా ఆరోగ్యం దెబ్బతిని, ఇంకొకపక్కన సర్వస్వం పోగొట్టుకొని, పంట పొలాలు పోయి, ఏ పంట పెట్టాలి, ఏ విధంగా చేయాలి అని బాధ పడుతూ వుంటే, ఇక్కడ ఒక మీటింగ్ పెట్టుకొని అపోజిషన్ పార్టీస్‌ను ఏ విధంగా అటాక్ చేయాలి, అసెంబ్లీలో ఏ విధంగా దీనిని డీల్ చేయాలి, ఏ విధంగా మనం ఎదుర్కోవాలి, ఏ విధంగా ఎదురుదాడి చేయాలని ముఖ్యమంత్రి గారు మాట్లాడేపరిస్థితికి వస్తే ఏ విధంగా వుందో మీరే ఆలోచించండి అధ్యక్షా, ఇవన్నీ కూడా మనం చూస్తే, అధ్యక్షా, మేము అనుకున్నాం, ఈ అసెంబ్లీ సమావేశాల్లో మనముందుకు వచ్చే క్వశ్చన్ అవర్ కాకుండా అవసరమైతే దాని కంటే ముందుగానే దీనిపైనే చర్చించాలని అనుకుంటే అ విధంగా చర్చించేపరిస్థితి లేదు.

ఉ.10.40

/అంతరాయం/

ఇలాంటివన్నీ జరిగాయి. వీటిలో కూడా వివక్షత చూపిస్తున్నారు. గోదావరి వరద వచ్చినప్పుడు కమ్యూనిస్టు పార్టీవారా? తెలుగుదేశం పార్టీ వారా? కాంగ్రెసు పార్టీ వారా? అని చూడకుండా మేము సహాయం చేశాము. ఇరిగేషన్ మినిస్టరుగారు కూడా సాయంలో వివక్షత నిజమని ఒప్పుకున్నారు. నేను ఏ రూటులో వెళుతున్నానో ఆ రూటులో బియ్యం, కిరోసిన్ డిస్ట్రిబ్యూషన్ చేయడం జరిగింది. మంత్రులు చాలావరకు............

( శ్రీ ఎన్.దివాకర్‌రావుగారి నుండి అంతరాయం)

ప్రజలు అంతా బాధతో కోపంగా ఉన్నారు. రెవిన్యూ మినిస్టరు గారు వారి నియోజక వర్గానికి వెళితే అక్కడ ప్రజలు ఇదా రావడం ఇప్పుడు వచ్చారా? మేము బ్రతికి ఉన్నామా లేదా? అని చూడడానికి వచ్చారా అని అడిగే పరిస్థితి ఉంది. అమలాపురం వెళ్లి అక్కడ భోజనం చేయకుండా, రాజమండ్రి నుండి ఫుడ్ తెప్పించుకొని తిన్న సందర్భాలున్నాయి. ఇక్కడే ఉండి తినవచ్చు కాని అక్కడే తింటే ప్రజలలో ఎంత రియాక్షన్ ఉంటుందోనని వారలా చేశారు. నేను ఏ వ్యక్తుల గురించి చెప్పడం లేదు. అక్కడ జరిగిన వాస్తవాలు చెబుతున్నాను. ప్రజల మనోభావాలు మీ దృష్టికి తెస్తున్నాను. ఒకరిద్దరు కనిపించకుండా పోతే ప్రజలు ఏ విధంగా బాధపడ్డారో చూశారు. కొన్ని గ్రామాలు చాలా దారుణంగా ఉన్నాయి. అంతా బురద, ఇండ్లు పడిపోయాయి. ఇండ్లలో ఉండడానికి అవకాశం లేదు. మేమింకా రిలీఫ్ క్యాంపుల్లో నాలుగైదు

రోజులుంటామని అంటే వారిని బైఫోర్సు అక్కడి నుండి పంపించారు. నేను చూశాను. అటువంటి గ్రామాలు చాలా ఉన్నాయి. ఆ విధంగా .......

(అంతరాయం)

వెస్ట్ గోదావరి జిల్లాలో పది వేల మంది క్యాంప్సుకు వచ్చారు. ఆరువేల మంది శిబిరాలలో ఉన్నారు. ప్రజలు ఇంకా రెండు, మూడు రోజులుంటామంటే కూడా పంపించిన సందర్భాలున్నాయి. పోలవరం, ఆచంట, ఎలమంచిలి మండలాలలో గ్రామాలున్నాయి. ఖమ్మం సుబాష్‌నగర్ మొదలైన కాలనీలలో పునరావాస కేంద్రాలలో ఉంటామంటే ప్రజలను బైఫోర్స్ పంపించారు. ఆ విధంగా ఒకటి రెండు చోట్ల కాదు చాలా చోట్ల పంపించారు. ఇది వాస్తవము. ముమ్మడివరం మండలంలో కొత్తలంక గ్రామంలో ఐదు వేల మంది పాపులేషన్ ఉంది. అక్కడ వారికి ఒక్క ఆహార పొట్లం కూడా ఇవ్వలేదు. కనీసం త్రాగునీరు కూడా ఇవ్వలేదు. వారు చేసిన పాపమేమిటంటే అక్కడ ఎమ్‌పి తెలుగుదేశం పార్టీవారు, పంచాయితీ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ సర్పంచ్ గెలిచారు. అందువల్ల వారికి సహాయం చేయడానికి రెఫ్యూజ్ చేశారు. ఆదిలాబాద్‌లో చెరువుకు ఆనుకొని ఉన్న ప్రాంతాలలో 50 ఇళ్లు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. అక్కడ శాంతాబాయి అనే మహిళ ఆహార పొట్లం కోసం వేరే ఊరికి వెళితే అక్కడ ఆమెను నీవు తెలుగుదేశం పార్టీకి చెందినదానివి కాబట్టి నీకు ఇవ్వమని పంపించారు. ఇవన్నీ మా లీడర్సు పంపించారు, మీ లీడర్సు పంపలేదని ఇష్టం వచ్చినట్లు మాట్లాడారు. చాలా గ్రామాలలో ఇటువంటి సంఘటనలు జరిగాయి. తెలుగుదేశం పార్టీ కూడా కొంతవరకు సహాయం చేసింది. కొన్ని గ్రామాలలో బియ్యం –ఐదు కేజీలు, పప్పు దాన్యాలు– అరకేజి, చింతపండు –250గ్రాములు, బట్టలు, పాత్రలు, దుప్పట్లు ఇచ్చాము. గ్రామాలలో దెబ్బతిన్న వారందరికీ ఇచ్చాము. మేము తెలుగుదేశం పార్టీ అని, కాంగ్రెసు పార్టీ అని వివక్షత చూపించలేదు. మేము ఒక ట్రస్టు ద్వారా చేశాము. గవర్నమెంటులో ఉండి మీ పాలసీ ఏమిటో గుర్తు పెట్టుకోవాలి. తూర్పుగోదావరి జిల్లాలో నలబై ట్రక్కు ఆహారదాన్యాలు పంపించాము. తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, ఖమ్మం, ఆదిలాబాదు, నిజామాబాదు, శ్రీకాకుళం జిల్లాలలో కొంతవరకు మేము కూడా సహాయం చేశాము. మేమెక్కడా రాజకీయ వివక్షత చూపించలేదు. ఒక పద్ధతి ప్రకారం వెళ్లాము. గవర్నమెంటులో బాధ్యత గల వ్యక్తులుగా ఉండి కాంగ్రెసు పార్టీ, తెలుగుదేశం పార్టీ అని వివక్షత చూపించారంటే ఏమనాలో అర్థం కావడం లేదు. అలా జరగకుండా చూడవలసిన బాధ్యత మీ ప్రభుత్వంపై ఉంది. నాకు చాలామంది పిర్యాదులు చేశారు. రాజకీయం చేయకూడదని గమ్మున ఉన్నాను. మీరు యూనిఫార్మ్‌గా రిలీఫ్ డిస్ట్రిబ్యూట్ చేశారా? బియ్యం, కిరసనాయిలు, ఆర్థిక సహాయం యూనిఫార్మ్‌గా ఇచ్చారా? ఒక గ్రామంలో రు.2500, ఒక గ్రామంలో రు.2000, మరొక గ్రామంలో రు.750 ఇచ్చారు. ఏమిటింత దారుణమంటే ఊరికే ఇస్తున్నాము, ఇష్టం ఉంటే తీసుకోండని కసిరిన సందర్భాలు చాలా ఉన్నాయి. ఆ విధంగా చాలా గ్రామాలలో జరిగింది. ఎంత రిలీఫ్ ఇస్తున్నారో గవర్నమెంట్‌కు క్లారిటీ ఉందా? మీరు కొన్ని గ్రామాలలో ఇంటికి రు.1500 నుండి రు.1200, రు.1000 నుండి రు.750లు అలా తగ్గించి కొంతమందికి ఇవ్వడం జరిగింది. వారికి మరల ఇవ్వబోతున్నారా? పేపర్‌లో వచ్చిందని కాదు, చాలా గ్రామాలలో జరిగింది. మీ లీడర్సు కూర్చుని లిస్టు తయారుచేస్తే పరిస్థితి వచ్చింది. తూర్పుగోదావరి జిల్లాలో ఆహార పొట్లాల గురించి టూర్‌లో కంప్లైంట్ చేశారు. అక్కడ 22 లక్షల ఆహార పొట్లాలు ఇచ్చామని వ్రాశారు. పోటీపడి కాంట్రాక్టు తీసుకున్నారని చెప్పారు. 300 గ్రామాలలో రు.10 నుండి రు.12 లు ఛార్జ్ చేశారని చెప్పారు. వేరే చారిటీ క్రింద ఇచ్చినవాటిని మీ లెక్కలలో వ్రాసుకోవడం చాలా జరిగాయని ఆరోపణలు వచ్చాయి. వీటిని కంట్రోల్ చేయడానికి మీ ప్రభుత్వం ఏమి చేసింది? ఎలా చేస్తారు?

ఆహార పొట్లాలలో మానిప్యులేషన్ జరిగే పరిస్థితి వస్తే ఇండ్లు, పొలాలకు సంబంధించి సహాయం చేసే వాటిలో ఎలా ఉంటుందో ఊహించుకోవచ్చు. నేను వెళ్లినప్పుడు ఒక్కఊరికి కూడా వ్యవసాయాధికారులు రాలేదు. ఎంత నష్టం జరిగిందో ఆలోచించలేదు. ఇసుక మేటలుపెట్టిన వాటి లిస్టు తీసుకున్న పాపాన పోలేదు.

ఉ. 1 0.50

రైతులు, అధికారులు వస్తారని వెయిట్ చేసి విసుగు చెందారు. ఇళ్లు అన్నీ డ్యామేజ్ అయ్యాయి. ఇవన్నీ ఒక పద్ధతి ప్రకారం చెయ్యాలి. మహారాష్ట్రలో వరదలు వచ్చినప్పుడు, ఏడు రోజులలో రిలీఫ్ కంప్లీట్ చెయ్యమని చెప్పారు. ఈరోజు పద్దెనిమిదవ తేది. వరదలు వచ్చి సుమారు పదిహేను రోజులు అయ్యింది. ఎన్ని ఇళ్లు పోయాయి, ఏ ఊరిలో ఎంత పొలం పోయింది అనే విషయాలు మీరిచ్చిన లిస్ట్‌లో చూశాము. ఆ లిస్ట్ అంతా వృధా మాదిరి లిస్ట్ తప్ప అందులో వాస్తవాలు లేవు. ఆ లిస్ట్‌ని మేము చదివాము. That is not correct. ఈనెల పధ్నాలుగో తేదీ వరకు అగ్రికల్చర్ ఆఫీసర్స్ వెళ్లలేదు. రెండు రోజులలో ఆ లిస్ట్‌ని తయారు చేశారు. అది కూడా ఒక రూంలో కూర్చొని తయారు చేశారు. జరిగిన నష్టం అపారం. ప్రజలు విపరీతంగా నష్టపోయారు. వారు చాలా బాధపడ్డారు. వారికి సహాయం చెయ్యడంలో ప్రభుత్వం ఫెయిల్ అయ్యింది. ప్రభుత్వం ఒక పద్ధతి ప్రకారం వెళ్లి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదు. అనుకున్న విధంగా ప్రభుత్వం చెయ్యలేకపోయింది. అందుకే ఇవన్నీ వచ్చాయి. తెలుగుదేశం పార్టీ పరంగా కొన్ని డిమాండ్స్ పెడుతున్నాము. ప్రజల ఇబ్బందులను, నష్టాలను చూశాము. పేదవాళ్లు, రైతులు, చేతివృత్తుల వారిని లిబరల్‌గా ఆదుకోవడం మన కర్తవ్యం. ఈ నష్టాలన్నీ కూడా మనం సృష్టించిన నష్టాలే! ఆ రోజు ముందే జాగ్రత్త పడి ఉంటే కొంతవరకు నష్టాలు తగ్గించుకునే పరిస్థితి ఉండేది. అది చెయ్యలేకపోయారు. వారిని ఆదుకోవడంలో ప్రభుత్వం ఫెయిల్ అయ్యింది. వాళ్లు మళ్లీ మనుషులుగా బ్రతకడం కోసం ప్రభుత్వం సహాయం చెయ్యవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఈ డిమాండ్స్ ప్రభుత్వం ముందు పెడుతున్నాము. దీనిని జాతీయ విపత్తుగా గవర్నమెంట్ డిక్లేర్ చేసి, గవర్నమెంట్ ఆఫ్ ఇండియాపై ఒత్తిడి తెచ్చి ఎక్కువ ఫండ్స్ రాబట్టే ప్రయత్నం చెయ్యాలని, ఒక తీర్మానం పెడితే పూర్తిగా సహకరిస్తామని మనవి చేస్తున్నాను. అధ్యక్షా, కేంద్రబృందం రాష్ట్రానికి వచ్చింది. వాళ్లు బ్రీఫింగ్ చేసుకోకుండా జిల్లాలకు వెళ్లారు. వారికి ప్రాపర్‌గా బ్రీఫింగ్ ఇచ్చి ఎక్కువ ఫండ్స్ రాబట్టడం కోసం ప్రయత్నించాలని మనవి చేస్తున్నాను. ఎవరైతే చనిపోయారో వారికి మూడు లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని మేము డిమాండ్ చేస్తున్నాము. 1996లో మేము లక్షా యాభై వేల రూపాయలు ఇచ్చాము. ఇప్పుడు 2006వ సంవత్సరంలో ఉన్నాము. ముఖ్యమంత్రి గారు ఎక్కడికి వెళ్లినా రెండు వరాలు ఇస్తారు. వరదలలో చనిపోయిన వారికి, యాక్సిడెంట్స్‌లో చనిపోయిన వారికి ఆపద్బంధు పథకం క్రింద యాభై వేల రూపాయలు ఇస్తామని చెబుతున్నారు. అది ఆటోమ్యాటిక్‌గా వస్తుంది. అది ఆయన ఎక్స్‌ట్రాగా ఇచ్చేది కాదు. నేచురల్ కెలామిటీ ఫండ్ నుండి, సి.యం రిలీఫ్ ఫండ్ నుండి ఒక లక్ష రూపాయలు ఇవ్వొచ్చు కదా. కాబట్టి వారికి ఎక్స్‌గ్రేషియా మూడు లక్షల రూపాయలు ఇవ్వాలని, నూట యాభై మంది చనిపోయారు, మూడు లక్షల రూపాయలు ఇస్తే, మొత్తం నాలుగు కోట్ల రూపాయల కంటే ఎక్కువ కాదని, మూడు లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా తప్పనిసరిగా ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము. పంటలు దెబ్బతిన్న ప్రాంతాలను పూర్తిగా రిస్టోర్ చెయ్యాలని, రుణ పరిమితిని పెంచాలని, వడ్డీ మాఫీ చెయ్యాలని కోరుతున్నాము. ఈ రిలీఫ్ ఎప్పటిదో ఇస్తున్నారు. దానిని బాగా పెంచాలి. రైతులు ఎంత ఇన్వెస్ట్ చేస్తున్నారో దాంట్లో సగం అయినా ఇవ్వాలని కోరుతున్నాము. జొన్న, సజ్జలకు హెక్టారుకు మూడు వేల రూపాయలు, మొక్కజొన్న, పొద్దుతిరుగుడు, సోయాబీన్‌లకు హెక్టారుకు నాలుగు వేల రూపాయలు, వరి, పత్తి, వేరుశెనగ, కూరగాయల పంటలకు

హెక్టారుకు నాలుగు వేల రూపాయలు, పండ్ల తోటలైన మామిడి, నిమ్మ, సపోటలకు అయిదు వేల రూపాయలు, అరటితోటకు పది వేల రూపాయలు, పొగాకుకు అయిదు వేల రూపాయలు, ధనియాల తోటకు నాలుగు వేల రూపాయలు, తమలపాకు తోట సెంట్‌కు రెండు వందల యాభై రూపాయలు,ఆర్థిక సహాయం చెయ్యమని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము. రైతులు పూర్తిగా దెబ్బతిన్నారు. నేను చెప్పింది కూడా కన్జర్వేటివ్‌గా చెప్పాను. అది ఇచ్చినా కూడా రైతుకు గిట్టుబాటు కాదు. ఎకరం వరి పొలానికి ఎనిమిది వేల రూపాయలు, సోయాబీన్‌కి ఎనిమిది వేల రూపాయలు, చెరకుకు ఇంకా ఎక్కువ ఖర్చుపెట్టారు. ఈ విధంగా ఖర్చు పెట్టారు. నేను చెప్పింది మినిమమ్ స్కేల్. అది ఇవ్వవలసిందిగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను. పంటలన్నీ దెబ్బతిన్నాయి. విత్తనాల కోసం గిరిజనులకు వంద శాతం సబ్సిడీ ఇవ్వాలని, ఇతరులకు తొంభై శాతం సబ్సిడీ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాము. మంత్రి గారు యాభై శాతం పెంచామని చెబుతున్నారు. మాకిచ్చిన నోట్‌లో చూస్తే 33 పర్సెంట్ ఉంది. కాబట్టి మేము అడిగిన ప్రకారం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాము. అదే మాదిరిగా ఇప్పుడు పధ్నాలుగు పంటలకు మాత్రమే బీమా ఉంది. ఆ విధంగా కాకుండా వాణిజ్య పంటలను, హార్టికల్చర్‌ను కూడా తీసుకురావాలి. గ్రామాన్ని ఒక యూనిట్‌గా తీసుకొని చెయ్యాలి. అదే విధంగా వరద వల్ల దెబ్బతిన్న భూములను కల్టివేషన్‌కి అనుకూలంగా చెయ్యవలసిన అవసరం ఉంది. పూర్తిగా దెబ్బతిన్న ఇళ్లకు రెండు వేల రూపాయలు ఇస్తామంటున్నారు, మూడు వేల రూపాయలు ఇవ్వాలని మేము రిక్వస్ట్ చేస్తున్నాము. పాక్షికంగా దెబ్బతిన్న ఇళ్లకు పదిహేను వందల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాము. మాములుగా ఎక్కడ ఇళ్లు పోయిన ఐ.ఎ.వై క్రింద ఇవ్వాలి. ఈ సంవత్సరం వచ్చిన నిధులను డైవర్ట్ చెయ్యకుండా, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుండి ఎక్కువ నిధులు తెప్పించి వారికి ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నాము. గిరిజన ప్రాంతాలలో చాలా ఇళ్లు పోయాయి. పోలవరంలో , దేవిపట్నంలో అక్కడ ఇళ్లు కోల్పోయిన వారికి ఐ.ఎ.వై క్రింద ఇవ్వాలని కోరుతున్నాము. ఇరవై రోజుల నుండి ఎంప్లాయిమెంట్ లేదు. ఆ విధంగా ఆలోచించినప్పుడు బాధితులందరికీ నలభై కేజీల బియ్యం, పది లీటర్ల కిరోసిన్, అయిదు కేజీల పప్పుధాన్యాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము. అదే మాదిరిగా బట్టలకు, యుటెన్సిల్స్‌కి అయిదు వందల రూపాయలని చెప్పారు. అది ఏమాత్రం సరిపోదు. కనీసం రెండు వేల రూపాయలు ఇవ్వగలిగితే కొంతవరకైనా ప్రయోజనం ఉంటుందని ఆ విధంగా ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము. వరదల వల్ల మృతి చెందిన గేదెలు, ఆవులు, గొర్రెలు, మేకలపెంపకందార్లకు పూర్తిగా నష్టపరిహారం ఇవ్వాలి. అదే విధంగా వాటికి గడ్డి కూడా సరఫరా చెయ్యవలసిన అవసరం ఉంది. అవసరమైతే వేరే జిల్లాల నుండి గడ్డి తీసుకొచ్చి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాము. మత్స్యకారులు పూర్తిగా నష్టపోయారు. పడవలు, వలలు అన్నీ పోయాయి. పడవలు, వలలు, సైకిల్స్ వారికి ఇస్తే ఈజీగా మార్కెట్‌లో అమ్ముకోవడానికి అవకాశం ఉంటుంది. చిన్నకారు, సన్నకారు రైతులకు, రొయ్యలపెంపకందార్లకు నష్టపరిహారం ఇవ్వాలి. చేనేత కార్మికులు చాలా అవస్థలలో ఉన్నారు. చాలా ఇబ్బంది పడుతున్నారు. వారు మగ్గాలు పోగొట్టుకున్నారు. అయిదు వేల రూపాయలు వారికి ఇచ్చి జీవనోపాధి కల్పించాలని, అదే విధంగా స్పెషల్‌గా ఎత్తు మీద ఇళ్లు కన్స్ట్రక్ట్ చేస్తే నీళ్లు రాకుండా ఉంటాయి కాబట్టి అది కూడా చెయ్యాలని మనవిచేస్తున్నాను. అదే విధంగా చాలా మంది దుకాణాలు పోగొట్టుకున్నారు. పేద వాళ్లు లక్ష రూపాయల వరకు పెట్టుబడి పెట్టారు. వారికి కాంపెన్సేషన్ ఇచ్చి వారిని ఆదుకోవలసిందిగా కోరుతున్నాను. చాలా ఇళ్లలోకి ఒండ్రు మట్టి చేరింది. వారు చాలా బాధపడుతున్నారు. దీనిని స్పెషల్‌గా కన్సిడర్ చేసి వారికి ఆదుకోవాలని, విద్యార్థుల స్కూల్, కాలేజీ ఫీజులను రద్దు చెయ్యాలని, వారికి ఉచితంగా పుస్తకాలు సరఫరా చెయ్యాలని కోరుతున్నాను. పేద వాళ్లు కరెంట్ బకాయిలు కట్టే పరిస్థితులలో లేరు. వైట్ కార్డులున్న వారికి విద్యుత్ బకాయిలు మాఫీ చెయ్యాలని, రోడ్లన్నీ రిపేర్ చేయించాలని, రింగ్ బెల్ట్స్ వేయించాలని ఆ ముందుకు వెళ్లాలని కోరుతున్నాను.

ఉ.11.00

భద్రాచలంలో అత్యంత ధైర్య సాహసాలు కనబరచినటువంటి ఏడుకొండలు అనే వ్యక్తి పూర్తిగా 200 మందిని కాపాడి ఆయన చనిపోయాడు. ఆయన కుటుంబం అయితే రోడ్డు మీద ఉంది. అలాంటి వ్యక్తి కుటుంబానికి 5 లక్షల రూపాయలు, అదే మాదిరిగా గవర్నమెంటు ఆఫ్ ఇండియా నుంచి బ్రేవరీ అవార్డు ఇప్పించడానికి ప్రయత్నించాలి. అలాగే వారి కుటుంబానికి ఉపాధి కూడా కల్పించాలి. అదే మాదిరిగా తూర్పు గోదావరి జిల్లాలో ఇదే మాదిరిగా పిల్లలను కాపాడడానికి వెళ్లి ఇద్దరు చనిపోయారు. పశ్చిమ గోదావరి జిల్లాలో చనిపోయారు. అదే విధంగా అయినవిల్లి మండలం సానిపల్లి లంకలో సత్యనారాయణ గానీ, అదే మాదిరిగా పిల్లలను కాపాడానికి వెళ్లి చనిపోయిన వారందరికీ కూడా బ్రేవరీ అవార్డు ఇప్పించడం, ఒక్కొక్కరికి అయిదు లక్షల రూపాయలు ఇవ్వడంతోబాటు వారి కుటుంబాల్ని ఆదుకోవలసిన అవసరం ఉంది. ఈ రోజు జరిగిన బాధ చూస్తుంటే చాలా పెద్దఎత్తున నష్టం జరిగింది. ప్రజలు చాలా బాధలు పడ్డారు. ప్రభుత్వం ముందు జాగ్రత్తల విషయంలో విఫలం అయింది. కొన్ని అయితే వీరు చేసిన తప్పుల వల్ల ఇబ్బందులు వచ్చాయి. ఇంకొక ప్రక్కన చూసినట్లయితే రిలీఫ్ ఇవ్వడంలో పూర్తిగా నిర్లక్ష్యం కనపడుతోంది. అడుగడుగునా, ఎక్కడ చూసినా నిర్లక్ష్యం వచ్చింది. అదే మాదిరిగా ఇంత పెద్దఎత్తున దెబ్బతిన్నప్పుడు వారిని ఆదుకోవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది . ఈ రోజు నష్టం కూడా చాలా పెద్దఎత్తున ఇరిగింది. ఇవన్నీ ఆదుకోవాలంటే గవర్నమెంటు ఆఫ్ ఇండియా నుంచి ఎక్కువ డబ్బు లు తెప్పించడం, ఆ డబ్బును మనం కూడా లిబరల్‌గా ఖర్చు పెట్టాల్సిన అవసరం ఉంది. దానికి నేను ప్రభుత్వాన్ని కోరేది కనీసం వెయ్యి కోట్ల రూపాయలు అన్ని జిల్లాలకు రిలీజ్ చేసి తక్షణమే సహాయ కార్యక్రమాలు చేయాలి. అదే మాదిరిగా రెస్టోరేషన్ కార్యక్రమాలు చేయాలి. రైతులను ఉదారంగా ఆదుకోవాలి. ఆ విధంగా ఆదుకొని తిరిగి వారిని మామూలు వ్య క్తులుగా వారిని చేయడంకోసం వారికి ఏమేమి చేయాలో అవన్నీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండు చేస్తున్నాను. ఇంకొక ప్రక్క అంటు వ్యాధులు విపరీతంగా పెరిగిపోతున్నాయి. బ్లీచింగ్ కానీ, క్లోరినేషన్ గానీ ఎక్కువగా ఉపయోగించాలి. అన్ని గ్రామాలలో క్యాంపులు పెట్టాలి. ఇప్పటికీ నేను చాలా జిల్లాలో చూశాను. చాలా జిల్లాల్లో క్యాంపుల్లో కూడా జ్వరాలతో బాధపడుతున్నారు. చాలామంది డయేరియా లాంటి వ్యాధులతో బాధపడుతున్నారు. నేను ప్రభుత్వాన్ని కోరేది క్యాంపులు పెట్టడం, ఎక్కడ చూసినా అంటువ్యాధులు రాకుండా చూడవలసిన అవసరం ఉంది. ఆ విధంగా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కోరుకుంటున్నాను. ఒకసారి మీరు కూడా మానవతా దృక్పథంతో ఆలోచించాలి. ఎదురు దాడి కాదు. ఇప్పటికే ఫెయిల్ అయ్యాము. ప్రజలు చాలా బాధలు పడ్డారు. వారి బాధలు నేను చూశాను. కొంత మంది బాధలు మీరు చూశారు. చాలా మంది చూడలేకపోయారు. దయచేసి మానవతా దృ క్పథంతో వారిని ఆదుకొని, వారిని ఏవిధంగా ఆదుకోవాలనో వారిని అన్ని విధాలుగా ఆదుకోవడంకోసం ప్రభుత్వం ముందుకు రావలసిందిగా మరొకసారి కోరుకుంటూ, అలా చేస్తారని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

## ప్రకటన

Mr. Hon'ble Speaker: I am to announce tos the House that today working lunch has been arranged at 1.00 p.m., for the Hon'ble Members in the inner lobbies of Assembly Hall and for the Press behind the Committee Hall No.1 of new Assembly Buildings. All the Hon'ble Members and the Press are invited to participate in the working lunch.

## లఘుచర్చ

## రాష్ట్రంలో ఇటీవల సంభవించిన వరదలు-సహాయ పునరావాస చర్యల గురించి

(కొనసాగింపు)

శ్రీ వి.వసంత కుమార్ (ఉంగటూరు): అధ్యక్షా, ఇంగ్లీష్‌లో ఒక సామెత ఉంది. ఫిషింగ్ ఇన్ ట్రబుల్డ్ వాటర్. నిజంగా కోస్తా ప్రాంతంలోను, కొన్ని తెలంగాణా జిల్లాల్లోనూ ........

మిస్టర్ స్పీకర్: వసంతకుమార్‌గారూ, మీరు ప్రారంభించే ముందు మీ పార్టీకి 90 నిమిషాల టైం ఉంది.

శ్రీ వి.వసంతకుమార్: అదే సార్, సేమ్ ప్రోరేటా బేసిస్. Speaker Sir, It will be on the pro-rata basis. నలభై నిమిషాలకు ఎంత టైం కేటాయించారో, మా గంటన్నరకు అదే ప్రోరేటా బేసిస్ మీద అనుమతించండి.

Mr.Speaker: Just try to be within that time limit.

శ్రీ ఎన్.కిరణ్‌కుమార్ రెడ్డి (వాయల్పాడు): మా రిక్వెస్ట్ ఏమంటే వారికి ఎలాట్ చేసిన టైమెంత. వారెంత ఎక్సీడ్ అయ్యారో అన్ని పార్టీలకు అంత ఎక్సీడ్ ఇవ్వండి. వారిని కట్ చేయమని చెప్పలేదు. I think that he was allotted forty-five minutes time but he spoke for one hour twenty minutes. ఆ ప్రపోర్షన్‌లోనే అన్ని పార్టీలకు ఇన్‌క్రీజ్ చేయండి.

Mr.Speaker: Exceeding the time limit should not be taken as an example. Vasanth Kumar Garu, you try to maintain the time schedule.

శ్రీ వి.వసంతకుమార్: అధ్యక్షా, ఇంగ్లీష్‌లో ఒక సామెత ఉంది. 'Fishing in troubled waters". ఆ సామెతను వాస్తవం చేస్తూ వరదలను ప్రతిపక్ష నాయకుడు రాజకీయం చేస్తున్నారు.

(తెలుగుదేశం సభ్యులనుంచి అంతరాయం)

అధ్యక్షా, మీకు గుర్తుండే ఉంటుంది. అలనాటి ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి, నట సార్వభౌముడు ఎన్‌టీఆర్‌గారు వారు పిల్లను ఇచ్చిన అల్లుడి గురించి ఒక మాట చెప్పారు. నటనలో నా అల్లుడు నన్ను మించి పోయారు.

(తెలుగుదేశం సభ్యులనుంచి అంతరాయం)

మిస్టర్ స్పీకర్ః వసంతకుమార్‌గారూ, Please confine to the subject only.

Sri V.Vasanth Kumar: I am confining myself only to the subject. ఎన్టీ రామారావుగారు చేసిన వ్యాఖ్యలను మరొకసారి చంద్రబాబు నాయుడుగారు నిజం చేస్తున్నారు. అధ్యక్షా, వరద ప్రాంతాలలో ప్రతిపక్ష నాయకుడు చేస్తున్న రాజకీయాలను చూస్తుంటే ఎన్టీ రామారావుగారు అన్న ప్రతి అక్షరం కూడా సత్యమని, అసత్యం చెబితే ప్రజలు నమ్మక మానరని చెబుతున్నాను. ఎన్ని అవాస్తవాలు అధ్యక్షా? నిజంగా వీరి నైజం చూస్తుంటే గతంలో జరిగింది అధ్యక్షా. సునామి వచ్చి ప్రజానీకం మునిగిపోతే, కొట్టుకు పోతే అక్కడకు వెళ్లి విక్టరీ సైన్ చూపిస్తూ, తెలుగుదేశం జెండాలను పెట్టుకొని ఏదో విజయోత్సవం చేసినట్లు చేశారు ఈయన. దానికి మా దగ్గర సాక్ష్యాలు ఉన్నాయి. ఫోటోలు, వీడియోలు కూడా ఉన్నాయి. అదే విధంగా మళ్లీ ఈ సారి ఈ వరద ప్రాంతాలలో వెళుతూ ట్రాక్టర్లమీద, మోటారు సైకిళ్ల మీద, కార్ల మీద పార్టీ జెండాలు కట్టుకొని, కనిపించిన వ్యక్తులందరికీ కూడా విక్టరీ సైన్ చూపిస్తూ, ఏనాడూ నవ్వు ఎరగని మొహంలో పూర్తిగా నవ్వుకుంటూ ఏదో విజయోత్సాహ ర్యాలీ నడిపినట్లు నడిపారు తప్ప, అది ఏవిధంగానూ నిజంగా పరామర్శకు, బాధితులను ఆదుకొనేందుకు వెళ్లలేదని తెలియపరుచుకుంటున్నాను.

(తెలుగుదేశం సభ్యులనుంచి అంతరాయం)

( శ్రీ వేదవ్యాస్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

ఎన్ని అవాస్తవాలు, ఎన్ని అసత్యాలు, అర్థ సత్యాలు మాట్లాడుతున్నారు. వారు దేవీపట్నం మండలం వెళితే దేవీపట్నంలో ప్రజానీకం అందరూ అసలు మాకు ఏరకమైన సహాయం అందలేదు, ఇప్పటిదాకా ఏ అధికారీ రాలేదని, మీరు తొలిసారిగా వస్తున్నారని చెప్పారని చెప్పారు. మీరు దేవీపట్నం వెళ్లి ప్రజానీకానికి మీకేమైనా సహాయం అందుతుందా, లేదా అని అడిగితే మాకు అన్నీ చక్కగా అందుతున్నాయనీ, మీ ప్రభుత్వంలో చేసినదాని కంటే అది అక్కడి కూడా ప్రజలు చెబితే, ఇక్కడకు తీసుకొచ్చి, పూర్తిగా అవాస్తవాలు, అబద్ధాలు చెప్పి, ఈ సభను తప్పుదోవ పట్టించడమే కాకుండా, సభద్వారా మీరు ప్రజానీకాన్ని తప్పుదోవ పట్టించే కార్యక్రమం చేపడుతున్నారు. అధ్యక్షా, ఇది చాలా అన్యాయమైన కార్యక్రమం . కారణమేమంటే ఇందాక చెప్పారు సింగన్నపల్లి గ్రామం పోలవరం మండలంలో గతంలో ఈ తెలుగుదేశం పార్టీకి చెందిన శాసనసభ్యులుగారి ఊరు.

ఉ. 11.10

సింగన్నపల్లిలో పాపం అక్కడున్న అటెండర్ యండివోకో, యంఆర్‌వోకో చెప్పారట. ఎప్పుడు చెప్పారు? వెస్ట్ గోదావరి జిల్లాలో పివో, ఐటిడిఎ , వైర్‌లెస్ సెట్‌లో ఎవరూ పట్టించుకోవడం లేదు అని చెప్పారు. సింగన్నపల్లిలో వైర్‌లెస్ సెట్ పనిచేస్తోందా? పనిచేయడం లేదని నేను ఋజువు చేస్తాను. అక్కడి తెలుగుదేశం కార్యకర్త ఏవో మాటలు చెబితే దాన్ని కూడా రాజకీయం చేస్తున్నారా? ఇది ఎంతవరకు సబబు అని అడుగుతున్నాను. అధ్యక్షా, పోలవరం మండలంలోని తూటిగుంట గ్రామంలో రత్నం అనే అమ్మాయి సిక్ అయితే ప్రెస్ వారి బోట్‌లో ఆమెను ఆసుపత్రికి పంపించినట్లుగా వారు మాట్లాడుతూ చెప్పారు. వారు వాస్తవాలు తెలుసుకోకుండా సభను తప్పుదోవ పట్టించారు.

( ఇంటరప్షన్స్ )

నేవీ బోటులో అనారోగ్యంగా వున్న ఆమెను రాజమండ్రిలోని ఆసుపత్రిలో చేర్చగా సాయంత్రం ఆమె ప్రాణం వదిలింది. ఆమె సాయంత్రం ప్రాణం వదిలితే ఆమెను అక్కడి నుండి ఆమె పుట్టిన ఊరయిన పత్తిలంక గ్రామం తీసుకువెళ్లారు.

( ఇంటరప్షన్స్ )

శ్రీ కె. సుబ్బారాయుడు (నర్సాపురం): అధ్యక్షా, వారేమి మాట్లాడుతున్నారు?

శ్రీ వి.వసంతకుమార్: ఆమె పుట్టినింటికి తీసుకు వెళ్లేటప్పటికి చీకటి పడింది.

( శ్రీ కె. సుబ్బారాయుడు నుండి యింటరప్షన్స్ )

చైర్మన్: కూర్చోండి.

శ్రీ వి. వసంతకుమార్: వీరు అవాస్తవాలు, అర్ధసత్యాలు, అబద్ధాలు చెబుతూ, మేము నిజాలు చెబుతూ వుంటే జీర్ణించుకోలేని పరిస్థితి వుంది.

( శ్రీ కె. సుబ్బారాయుడు నుండి యింటరప్షన్స్ )

శ్రీ యన్. కిరణ్‌కుమార్ రెడ్డి: అధ్యక్షా, లీడర్ ఆఫ్ ది అపోజిషన్ ఎన్ని మాట్లాడినా వారిని మధ్యలో ఎందుకు డిస్టర్బ్ చేయలేదంటే , వారికి అవకాశం యిచ్చినప్పుడు వారిని మాట్లాడనీయాలని. మాకు అవకాశం వచ్చినప్పుడు వినే ఓపిక లేకపోతే ఎలా?

( శ్రీ కె. సుబ్బారాయుడు నుండి యింటరప్షన్స్ )

కూర్చోవయ్యా, ఏమి మాట్లాడుతున్నావు?

( ఇంటరప్షన్స్ )

మేము ఓపికగా వారు ఎన్ని అసత్యాలు మాట్లాడినా విన్నాము. మాకు సమయం వచ్చినప్పుడు వారు యింటరప్ట్ చేస్తున్నారు. ప్రతిపక్ష నాయకుడిని వారి సభ్యులను కంట్రోల్ చేసుకోమనండి. ఇది మంచి పద్ధతి కాదు. వారు మాట్లాడినంత సేపు ఓపికగా వారు ఎన్ని అసత్యాలు చెప్పినా విన్నాము. వారిని పూర్తిగా విన్న తరువాత ఏవయినా వుంటే క్లారిఫై చేసుకోమనండి.

చైర్మన్: వసంత్ కుమార్ గారూ, మాట్లాడండి. సుబ్బారాయుడు గారూ, మీ అవకాశం అయిపోయింది, కూర్చోండి.

శ్రీ వి. వసంత్ కుమార్: ప్రతిపక్ష నాయకుడు ఎన్ని అవాస్తవాలు చెప్పినా, ఎన్ని అసత్యాలు, అర్ధ సత్యాలు చెప్పినా మేము ఓపికగా విన్నాము. మేము నిజాలు చెబుతూ వుంటే వాటిని జీర్ణించుకోలేని పరిస్థితుల్లో అంతరాయాలు కలుగజేయడం సరికాదు. నేను మాట్లాడిన తరువాత, నేను మాట్లాడిన దానిలో తప్పులుంటే చెప్పమనండి. వారు ఎందుకు జీర్ణించుకోలేకపోతున్నారు? ఎందుకు ఈ అజీర్తి?

( ఇంటరప్షన్స్ )

ఇప్పటివరకు మేము చెప్పింది ప్రజలను గురించి కాదా? వారు చెప్పిందే ప్రజలకు సంబంధించిందా? వారు చెప్పిన అబద్ధాలను మేము ఓపికగా విన్నాము. వాస్తవాలు ప్రజలకు తెలియాలి. మీరు ఏ విధంగా వరద రాజకీయం చేస్తున్నారనేది ప్రజలకు తెలియాలి.

( ఇంటరప్షన్స్ )

డాక్టర్ యన్. జనార్ధనరెడ్డి: కిరణ్‌కుమార్ రెడ్డి ఏమి మాట్లాడుతున్నారు? అక్కడికి వెళ్లి ఎదురు దాడి చేయండి అంటున్నారా?

శ్రీ కె. సుబ్బారాయుడు: చీఫ్ విప్ ఏమి చెబుతున్నారు? ఇప్పుడు ఎదురు దాడి చేయండి అని చెబుతున్నారా? ఇదంతా ఏమిటి? మేము వరదలను గురించి, ప్రజలకు చేయవలసిన సహాయం గురించి చెప్పాము. ఏదేదో మాట్లాడితే ఊరుకోము.

చైర్మన్: మీకు అవకాశం యిచ్చినప్పుడు మాట్లాడండి. మీరు కూర్చోండి. వసంత్ కుమార్ గారూ, మాట్లాడండి.

శ్రీ వి. వసంత్ కుమార్: సుబ్బారాయుడు గారూ, మీరు టూరిజం వారి బోట్ వేసుకొని విహార యాత్ర చేశారు. ఇక్కడ ఏమి మాట్లాడతారు? ఆచంట, పెనుగొండ మండలాల్లో ఆనాడు వరద వస్తూ వుంటే రాత్రికి రాత్రి మా ఎంఎల్ఏలం , ప్రజానీకం అందరం .......

శ్రీ కె. సుబ్బారాయుడు: అధ్యక్షా, వారు నాపేరు లేవనెత్తారు. నాకు అవకాశం యివ్వండి.

చైర్మన్: ప్లీజ్, కూర్చోండి.

శ్రీ వట్టి వసంత్ కుమార్: సుబ్బా రాయుడూ, మేము ఇసుక బస్తాలు వేసి ప్రొటెక్ట్ చేస్తూవుంటే, నువ్వు టూరిస్ట్ బోట్‌లో విహార యాత్ర చేశావు. ఈరోజు ఇక్కడ ఏమి మాట్లాడతావు?

( ఇంటరప్షన్స్ )

బోట్స్‌కు పార్టీ జెండాలు కట్టుకొని విహార యాత్ర చేశారే అక్కడ. ఆ విషయాలు ప్రజానీకం మర్చిపోతారా? ఈ విధంగా వీరు చేస్తున్న తప్పుడు ప్రచారం కరెక్ట్ కాదు. ఈ రాష్ట్రంలో వచ్చిన వరదలకు 6509 గ్రామాలు, సుమారు 2 లక్షల 76 వేల కుటుంబాలు ఎఫెక్ట్ అవుతే , ఈరోజు చంద్రబాబు నాయుడు గారు తాము తీసుకు వెళ్లిన పాతిక ముప్పది లారీల బియ్యం, పశుగ్రాసంతో బాధితులకు ఉపశమనం కలిగించారట. ప్రభుత్వం ఏమీ చేయలేదట. ఈ విధంగా తప్పుడు ప్రచారం చేయడం ఎంతవరకు సబబు? ప్రతిపక్ష నాయకునిగా వరద ప్రాంతాలలో పర్యటించేటప్పుడు బాధితులకు ఉపశమనం కలిగే విధంగా వ్యవహారం చేయాలే తప్ప అక్కడికి వెళ్లి మీ స్వార్థ రాజకీయ లబ్ది కోసం అవాస్తవాలతో కూడిన అవాకులు చెవాకులు చెప్పి, ప్రజలను తిరగబడమని చెప్పడం అనేది ప్రతిపక్ష నాయకుని విద్యుక్త ధర్మమా? వరదలు వచ్చిన వెంటనే యావత్ అధికార యంత్రాంగం కదిలివచ్చి వారం రోజులపాటు రాత్రనక, పగలనక, ఇళ్లకు కూడా వెళ్లకుండా తీసుకో వలసిన ప్రతి చర్య

తీసుకునే కార్యక్రమంలో వుంటే, కేవలం గత ఎన్నికల్లో అధికారుల మూలంగానే తాము ఓడిపోయినట్లుగా చెప్పిన ప్రతిపక్షనాయకుడు, అధికారులను డిమోరలైజ్ చేయాలనే ఏకైక వుద్దేశంతో అధికారుల మీద, సిబ్బంది మీద తన ఆగ్రహం తీర్చుకోవడం కోసం అధికారులు పనిచేయడం లేదు అని, సిబ్బంది కనిపించడం లేదని విమర్శలు చేస్తూ వారి ఆత్మస్థైర్యం దెబ్బతినే విధంగా చేయడం ఎంతవరకు సబబు అని ప్రతిపక్ష నాయకుడిని అడుగుతున్నాను. సిబ్బంది తమ ప్రాణాలను పణంగా పెట్టి రాత్రనక , పగలనక కష్టపడి పనిచేస్తూ వుంటే , వరద ప్రాంతాలలో తమ సేవలను అందిస్తూ వుంటే , వారు ఈ విధమైన విమర్శలు చేసి వారిని నిరాశకు గురి చేయడం జరుగుతోంది. తాము ఎంత కష్టపడి పని చేసినా గుర్తింపు లేదని, విమర్శలు చేస్తారు కనుక పని చేయడం ఎందుకని నిరాశపడి సిబ్బంది పక్కకు తప్పుకోవాలనే దుర్బుద్ధితో, కుయుక్తితో వారు ఈ పని చేశారని ఘంటాపథంగా చెబుతున్నాను. వారు యిందాక చెప్పారు. 1998లో ఒరిస్సాలో వరదలు వస్తే పాపం వీరు పంపించిన అధికారులు, సిబ్బంది అక్కడ చేసిన సేవలకు వరద పీడిత ప్రాంతాలలోని ప్రతికుటుంబం చంద్రబాబు నాయుడు గారి ఫోటో పెట్టుకొని రోజూ పూజలు చేసేవారట. ఈ విషయం అప్పటి ఒరిస్సా గవర్నర్ చంద్రబాబు గారికి చెప్పినట్లు చంద్రబాబు నాయుడు గారు స్వయంగా గతంలో పత్రికల్లో చెప్పారు. ఇది ఎంతవరకు సబబు?

అధ్యక్షా, ఆయన 9 సంవత్సరాల పాటు కేంద్రంలో చక్రం తిప్పారు. 9 సంవత్సరాల పాటు నేను చక్రం తిప్పాను అని ఆయన చెప్పారు. ఆ విధంగా చెప్పిన చంద్రబాబు నాయుడు గారు 1996లో వచ్చిన వరదలకు కేంద్రం నుండి ఎంత సహాయం పొందగలిగారు? ఈ ప్రభుత్వంలో మొన్న హోం మినిష్టర్, సోనియా గాంధీ గారు వచ్చినప్పుడు రు. 200 కోట్లు రిలీజ్ చేస్తే మరో రెండు రోజుల తరువాత వచ్చిన ప్రధానమంత్రి మరొక రు. 200 కోట్లు రిలీజ్ చేశారు. ఇది ఫైనల్ ఫిగర్ కాదు. ప్రధాన మంత్రి ఢిల్లీకి వెళ్లిన తరువాత వారు చెప్పినట్లుగానే కేంద్ర బృందాన్ని పంపించారు. కేంద్ర బృందం నిన్న సాయంత్రం హైదరాబాదు చేరింది. ఈ రోజు నుండి వారు వరద ప్రాంతాలను సందర్శించి , నష్టాన్ని అంచనా వేసి ఇంకా ఎంత అదనపు సహాయం కావాలనేది ఒకవైపు వారు అంచనా వేస్తూ వుంటే , మరొక వంక యిచ్చిన డబ్బు అయిపోయిందని, వచ్చే సహాయం మరేమీ లేదని చంద్రబాబు నాయుడు గారు అనడం సబబు కాదని నేను తెలియజేస్తున్నాను.

ఉ.11.20

అధ్యక్షా, తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండగా, గోదావరి వరదలు సంభవించినపుడు, శాశ్వత పరిష్కారం కొరకు సలహాలిచ్చే నిమిత్తం టెక్నికల్ ఎక్స్‌పర్ట్స్ కమిటీలను వేయగా, 480 కి.మీ. పొడవున గోదావరి ఏటి గట్లను పటిష్టపరిచే బృహత్తర కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టాలని రిపోర్టులు ఇచ్చాయని చెప్పుకునే పెద్ద మనిషి, 480 కి.మీ. ల్లో కేవలం 80 కి.మీ. మేరకే గోదావరి గట్లను పటిష్టపరిచి, మిగతా వాటిని వదిలివేయడం వల్లనే కదా ఇప్పుడు గోదావరి వరదలు వల్ల గట్లు తెగిపోయి, గండ్లు పడిపోయి, ఏటి గట్లు తెగిపోయి ఇంత నష్టం వచ్చింది అనేది వాస్తవమా, అవాస్తవమా అనే దానిని ప్రజానీకం గమనించాలని ఈ సభా ముఖంగా కోరుతున్నాను. వరదలు వచ్చిన వెంటనే సహాయ కార్యక్రమాలు చేపట్టడమయింది. పోలవరం ఏజెన్సీ ఏరియాలో ట్రైబల్ తండాలు అక్కడక్కడా చెదురుమదురుగా ఉంటాయి, ప్రజలు కొండలు మీద ఉంటారు కాబట్టి ఆ ప్రాంతాల్ని చేరుకోవడానికి వరదల మూలంగా రహదార్లు లేవు కాబట్టి, లాంచీల ద్వారా వెళ్లే పరిస్థితులు కూడా లేవు కాబట్టి వెంటనే ప్రభుత్వం వారు అక్కడ నాలుగు హెలికాప్టర్లను అందుబాటులో ఉంచడమయింది. 20 బోట్లను సిద్ధంగా ఉంచి, అధికారులు ప్రతి గ్రామానికి వెళ్లే కార్యక్రమాన్ని చేశారు.

పోలవరం ఎమ్ఎల్ఏ నా ప్రక్కనే కూర్చొన్నారు. స్వయంగా వారు కూడా వెళ్లి సహాయ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.....

డా.ఎన్. జనార్ధన రెడ్డి : ఆయన వెళ్లితే ఆయనే చెప్పుకుంటాడు.

శ్రీ వి. వసంత కుమార్ : జనార్ధనరెడ్డిగారూ వినాలి. మాజీ ముఖ్యమంత్రిగారు తూటిగుంట గ్రామానికి వెళ్లానని చెప్పారు. ఈయన వెళ్లేంత వరకు ఆ గ్రామానికి అధికారులు ఎవరూ రాలేదని ప్రజానీకం ఫిర్యాదు చేసినట్లుగా చెపుతున్నారు.....

(శ్రీ కె.సుబ్బారాయుడు నుండి అంతరాయం )

నీకేమిటి ఈ అజీర్తి సుబ్బారాయుడు? మీ నాయకుడు మాట్లాడినపుడు మేమందరం విన్నాం. ఎన్ని అబద్దాలు చెప్పినా విన్నాం...

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

ఛైర్మన్ : దయచేసి కూర్చోండి.

శ్రీ వి. వసంత కుమార్ : మీ నాయకుడు ఎన్ని అవాస్తవాలు చెప్పినా విన్నాము. కాని మేము వాస్తవాలు చెపుతుంటే ఎందుకు మీకు అంత జీర్ణించుకోలేనితనం?

అధ్యక్షా, తూటిగుంట గ్రామంలో పోలవరం శాసనసభ్యుడు ముందుగా హెలికాప్టర్ ద్వారా వెళ్లి అక్కడి ప్రజలకు, పిల్లలకు అందరికీ సహాయ పడటమే కాదు, గతంలో ఎప్పుడూ ఆహారం, మంచి నీరు సరఫరా చేసేవారు, అయితే. ఈ తడవ జరిగిన దాంట్లో తొలిసారిగా తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో వరద బాధితులకు ఆహారపొట్లాట్లతోపాటు, పాలు, బ్రెడ్ ఇవ్వడమే కాకుండా, గాఢాంధకారంలో ఉన్న ప్రజలకు కొవ్వొత్తులు, అగ్గిపెట్టెలు, టార్చిలైట్లు కూడా ఇవ్వడం జరిగిందని ఈ సభా ముఖంగా తెలియపరచుకుంటున్నాను. ఇటువంటి వాస్తవాల్ని ప్రజలకు తెలియవలసి ఉన్నా, వాటిని తుంగలో తొక్కి లేనిపోని అసత్యాలను ప్రచారం చేసే కార్యక్రమాలు చేస్తూ, ఈ వరదల వల్ల రాజకీయ లబ్ది పొందాలనే కార్యక్రమంలో ప్రతిపక్ష నాయకులు ఉన్నారు. ఇది చాలా గర్హనీయమైన విషయని చెప్పేసి నేను మీ ద్వారా ఈ సభకు తెలియపరచుకుంటున్నాను. పైపెచ్చు, సహాయ, పునరావాస కార్యక్రమాలను అమలు చేయడంలో పార్టీ పరంగా ప్రభుత్వం వివక్షత చూపిస్తోందని కూడా వారు చెప్పారు. ఇది ఎంత అన్యాయమంటే, ఒక ప్రక్కన రిలీఫ్ ఆపరేషన్స్ సక్రమంగా సాగుతుంటే, ఈయన వెళ్లిన చోటల్లా పార్టీ కార్యకర్తల్ని రోడ్డు మీద పెట్టి, అక్కడ ఒక నాటకం సృష్టించి, ఆ కార్యకర్తల చేత మాకు ఎటువంటి సహాయం అందటం లేదని చెప్పించి, గలాభా చేయించారు. దానికి కొన్ని ప్రసార మాధ్యమాలు సహాయం ఉండబట్టే వాటన్నింటిని అలా ప్రచారం చేసుకున్నారు. అదే రకంగా ......

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి తీవ్ర అంతరాయం )

అధ్యక్షా, దానికి తార్కాణం నా దగ్గర ఉంది. నేను ఋజువు చేస్తాను...

(చేయమని తెలుగుదేశం పార్టీ సభ్యులు పట్టుబట్టారు )

ఛైర్మన్ : దయచేసి కూర్చోండి.

SRI V. VASANTHA KUMAR: I will stand by my word. నేను దానిని ఋజువు చేస్తాను. I am ready to prove it. అధ్యక్షా, వరద వచ్చి, ఇంట్లో ఉన్న సామగ్రిని అట్లాగే వదిలివేసి, బియ్యం ఉంటే దానిని కూడా అట్లాగే వదిలివేసి ప్రజలు వెళ్లిపోతే, వరదలకు ఇంట్లోని బియ్యం తడిసిపోయి, ముక్కిపోయింది. వరద తగ్గాక తిరిగి ఇళ్లకు చేరుకున్న బాధితులకు ప్రభుత్వ పరంగా అందరికీ 20 కిలోలు బియ్యం, 5 లీటర్ల కిరోసిన్ పంచిపెడితే, చంద్రబాబునాయుడుగారు ఆ వరద ప్రాంతాలకు వెళ్లేసరికి, బాధితుల ఇళ్లల్లో వరదల వల్ల తడిసిపోయి, ముక్కిపోయిన పోయిన బియ్యాన్ని చూసి, ముక్కిపోయిన బియ్యాన్ని ప్రభుత్వం పంచిపెడుతోందని దుష్ప్రచారం చేసే కార్యక్రమం చేశారు. ఇది నూటికి నూరుపాళ్లు నిజం. దానిని ఋజువు చేయడానికి సిద్ధంగా ఉన్నాను. I stand by my word. I stand by my word.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి తీవ్ర అంతరాయం )

I am not yielding. I am not yielding.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు : అధ్యక్షా, ఒక్క నిమిషం.

ఛైర్మన్ : ఏమిటో చెప్పండి. వసంతకుమార్‌గారూ, ఒక్క నిమిషం కూర్చోండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు : సభ్యుడు చూసినట్లుగా లేరు. నేను టూర్ చేసినపుడు, ఒక ఊరిలో బియ్యం డిస్ట్రిబ్యూట్ చేస్తూ ఉంటే, గ్రామస్థులు వచ్చి తడిసిన బియ్యం మాకు డిస్ట్రిబ్యూట్ చేస్తున్నారని చెప్పితే, ఎక్కడయితే లారీల్లో తెచ్చిన బియ్యాన్ని డిస్ట్రిబ్యూట్ చేస్తున్నారో అక్కడకు పోయి, ఆ బియ్యాన్ని చూసినపుడు తడిసిపోయి ఉంది. అటువంటి బియ్యాన్ని ఎందుకు డిస్ట్రిబ్యూట్ చేస్తున్నారని అడిగిన మాట వాస్తవము. దానిని వక్రీకరించి, ఇంట్లో తడిసిన బియ్యాన్ని చూపించి అడిగానని చెప్పడం కరెక్టు కాదు.

శ్రీ వి. వసంతకుమార్ : అధ్యక్షా, ప్రజలు నిజంగా ......

శ్రీ పి. కేశవ్ : వరదలు వల్ల నష్టపోయిన వారి గురించి ఇంతవరకు ఒక్క మాట కూడా మాట్లాడలేదు.

శ్రీ వి. వసంత కుమార్ : కేశవ్‌గారూ, మేము వరద ప్రాంతాల్లో ఉన్న వాళ్లము. మీరు కరవు ప్రాంతాల్లో ఉన్న వాళ్లు . అనంతపురం జిల్లాలో కరవు ఉంది. అటువంటప్పుడు మీరు కూడా వరదలు గురించి చెప్పితే ఎట్లా సార్? దయచేసి అర్థం చేసుకోండి. చేతులు జోడించి మిమ్మల్ని వినయపూర్వకంగా వేడుకుంటున్నాను --దయచేసి వరదల్ని కూడా రాజకీయం చేయవద్దు.

ప్రజలు చాలా అవస్థలో ఉన్నారు. అన్ని పక్షాల వారు సహృదయంతో వరద బాధితులకు ఆపన్న హస్తం అందించవలసిన సమయం ఇది. అంతే తప్ప అవకాశం దొరికింది కాబట్టి, ఎప్పుడూ సీరియస్‌గా ముఖం పెట్టుకునే చంద్రబాబునాయుడుగారు ముఖమంత నవ్వు చేసుకుని, విక్టరీ సింబల్ చూపిస్తూ తిరగడం ఎంతవరకు సహాయ చర్య అవుతుంది? లేకపోతే కేవలం ప్రచార కార్యక్రమమా అది? అది మీరు తెలుసుకోండి.

(శ్రీ కె.సుబ్బారాయుడు నుండి అంతరాయం )

ఛైర్మన్ : సుబ్బారాయుడుగారూ ప్లీజ్ కూర్చోండి.

(ఈ దశలో శ్రీ కె.సుబ్బారాయుడు సోనియా గాంధీ బొమ్మను అతికించిన పేపర్ కటింగ్‌ను సభలో ప్రదర్శించారు )

శ్రీ వి. వసంత కుమార్ : దేవీపట్నం వెళ్లితే, మీ కంటే మేము బాగా సహాయం చేస్తున్నామని అక్కడి ప్రజానీకం చెప్పింది. దానిని కూడా మీరు ఇక్కడకు వచ్చి వక్రీకరించి చెపుతున్నారు అంటే అంతకంటే దురవస్థ ఇంకొకటి ఉండదు. ఇంత దిగజారుడుతనమా? తొమ్మిది సంవత్సరాలుపాటు ఈ రాష్ట్రాన్ని పరిపాలించిన ఒక మాజీ ముఖ్యమంత్రికి ఇంతగా దిగజారుడుతనం పట్టిందంటే, నిజంగా నేను సిగ్గుతో తల దించుకుంటున్నాను.

అధ్యక్షా, దాదాపు 539 రిలీఫ్ సెంటర్స్‌ను, దాదాపు 548 మెడికల్ క్యాంప్స్ ఆర్గనైజ్ చేయడమయింది. వరదల వల్ల 131 మంది చనిపోవడం, 61 మంది గాయపడటమయింది. మానవతా దృక్పథంతో వారందరికీ సహాయపడాలనే దృష్టితో ముఖ్యమంత్రిగారు, మా పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీగారితో సహా వరద ప్రాంతాలను పర్యటిస్తే, దానిని కూడా మీరు తప్పుదోవ పట్టించడం సబబు కాదు. ఈ సహాయ కార్యక్రమాల్లో భాగంగా, 35 లక్షల కిలోల బియ్యాన్ని, 6 లక్షల 50 వేల లీటర్ల కిరోసిన్ ఆయిల్‌ను వరద బాధితులకు పంచిపెడితే, ప్రభుత్వ పరంగా ఏమీ జరగలేదని చెప్పడం ఎంతవరకు సమంజసం? నేను అడుగుతున్నాను -- 30 లారీల బియ్యాన్ని, 40 లారీల పశుగ్రాసాన్ని బాధితులకు పంచిపెట్టేశాము, దాంతో బాధితులంతా చాలా సంతోషపడ్డారని చెప్పేసి మీరు చేస్తున్న ప్రచారంలోని నిజానిజాల్ని గమనించవలసిందని చెప్పేసి నేను ఈ సభా ముఖంగా ప్రజల్ని కోరుతున్నాను.

అధ్యక్షా, దాదాపుగా 24 లక్షల వాటర్ ప్యాకెట్లను, 22 లక్షల 30 వేల ఫుడ్ ప్యాకెట్లను , 7 లక్షల ప్యాకెట్ల పాలను వరద బాధితులకు అందచేయడం జరిగింది.
ఉ.11.30

అది కూడా మీరు చెప్పారు. నాగం జనార్దనరెడ్డి గారూ, దయచేసి గుర్తించండి. కరువు బియ్యాన్ని మీరు తింటే, వరద బియ్యాన్ని కోడెల శివప్రసాద్ గారు, ఆ రోజులలో ఉన్న పులపర్తి నారాయణ గారు అమ్ముకున్న చరిత్ర వాస్తవం కాదా? దయచేసి గుర్తించండి. పనికి ఆహార పథకంలో బియ్యాన్ని ఎన్ని వేల టన్నులు మీరు దోచుకుని తిన్నారు? ఇప్పుడిలా మాట్లాడటం సబబా అని అడుగుతున్నాను. అప్పుడు తిన్న బియ్యం ఇప్పుడు కక్కుతున్నారా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

అధ్యక్షా, అప్పుడు ఒరిస్సా గురించి ప్రచారం చేసుకున్నారు. వరద ప్రాంతాలలో బాధితులని నిజంగా ...

శ్రీ ఇ. దయాకర రావు (వర్ధన్నపేట) : తూర్పు గోదావరి జిల్లాలో మీరు తిన్నట్టు ప్రూవ్ చేస్తాం.

శ్రీ వి. వసంత కుమార్ : మీ వద్ద ఉంటే, ప్రూవ్ చేస్తే మేము వెనక్కి పోము. వెనక్కి పోయే ఆచారం మాకు లేదు. ఈ రోజు ఈ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి గారు చిత్తశుద్ధితో పని చేస్తూ, వరద బాధితులకు భారీగా సహాయం చేయాలనే ధ్యేయంతో పని చేస్తూ ఉంటే, ప్రకృతి వైపరీత్యాల నుంచి రాజకీయ లబ్ధి పొందడానికి చంద్రబాబు నాయుడు గారు చూడటం చాలా దురదృష్టకరం. అవాంఛనీయమూను. శవాలు కనిపించగానే రాబందులకు పీక్కు తినడం అలవాటు. అది వాటికి పండగ లాంటిది. రాజకీయాలను రాబందుల స్థాయికి దయచేసి దిగజార్చవద్దని, వరదలను రాజకీయం చేయకూడదని ప్రతిపక్ష పార్టీలను కోరుకుంటున్నాను.

అధ్యక్షా, వాళ్లు మహరాష్ట్ర గురించి పదే పదే కోట్ చేశారు. మహారాష్ట్ర, గుజరాత్‌లలో ప్రకృతి వైపరీత్యాలు సంభవిస్తున్నాయి. అప్పుడు రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలు ఏకమై ప్రజలలో విశ్వాసం కలగజేయడానికి ముందుకు వచ్చి, నాయకులందరూ పని చేస్తారు. దయచేసి, అదే సేవాదృక్పథాన్ని ఇక్కడ కూడా అలవాటు చేసుకోవాలని, ఈ సభాపూర్వకంగా రాజకీయ పార్టీలను కోరుతున్నాను. కాని చంద్రబాబు నాయుడు గారు మాత్రం అటు అధికారులకు, ఇటు ప్రభుత్వ సిబ్బందికి వారి నైతిక స్థైర్యం దెబ్బతినే విధంగా ప్రయత్నాలు చేస్తున్నారు. దయచేసి, ఇది సబబు కాదని మనవి చేస్తున్నాను. ఇటువంటి కుటిల రాజకీయాలను ప్రజలు ఏవగించుకుంటారని ఇప్పటికైనా గుర్తించాలి. ఈ విపత్కర పరిస్థితులలో ఉడతాభక్తిగా కాంగ్రెసు పార్టీ, దాని అనుబంధ సభ్యులు అందరం రూ.10 వేలు ప్రతి ఎమ్మెల్యే నుంచి, రూ.20 వేలు ప్రతి ఎం.పి., మంత్రి నుంచి విరాళంగా ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండుకు వరద బాధితుల సహాయం నిమిత్తం అందజేయడానికి నిర్ణయించడం జరిగింది. అదే రకంగా ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథంతో తమ వంతు సహాయం చేయాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

డా. ఎన్. జనార్దన రెడ్డి : అధ్యక్షా, వారు నా పేరు తీశారు. నాకు అవకాశం ఇవ్వండి.

ఛైర్మన్ : వారు మీ పేరు తీయలేదు.

డా. ఎన్. జనార్దన రెడ్డి : ప్రస్తావించారు అధ్యక్షా. ఈ ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాల మూడు నెలలు అయింది. ఆ రోజు కరువు బియ్యం విషయంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి గారు, ఫైనాన్సు మినిస్టరు గారు నా పేరు ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఒక కమిటీని వేశారు. దమ్ముంటే, దానిలో నిరూపించాలి గాని, మాటిమాటికీ అంటే నేను సహించేది లేదు. చర్చ వల్ల ఏమైనా ఉపయోగం జరుగుతుందని అనుకుంటే, నిన్న, ఈ రోజు ముఖ్యమంత్రి గారు సిఎల్‌పి పెట్టడానికి కారణం మా మీద ఎదురుదాడి చేయడానికే గాని ఇంకొకటి కాదని మనవి చేస్తున్నాను.

## అనధికార తీర్మానములు

శ్రీ తమ్మినేని వీరభద్రం (ఖమ్మం) :

'' నిర్మాణ రంగంలో పని చేస్తున్న కార్మికుల సంక్షేమాన్ని పెంపొందించుటకు, 1996 భారత ప్రభుత్వ భవన, ఇతర నిర్మాణ కార్మికుల ( రెగ్యులేషన్ ఆఫ్ ఎంప్లాయిమెంటు అండ్ కండిషన్స్ ఆఫ్ సర్వీస్) చట్టం క్రింద బోర్డును ఏర్పాటు చేయుటకు ఒక సమగ్ర శాసనాన్ని చేయాలని ఈ సభ ప్రభుత్వానికి సిఫారసు చేస్తున్నది.''

సభ ముందు ఈ తీర్మానాన్ని మూవ్ చేస్తున్నాను.

శ్రీ చాడా వెంకట రెడ్డి (ఇందుర్తి) :

'' రాష్ట్ర అవతరణ స్వర్ణోత్సవాలను దృష్టిలో వుంచుకుని రెమిషన్ కాలంతో కలుపుకుని 01-11-2006 తేదీ నాటికి ఐదు సంవత్సరాల కారాగార వాస శిక్షను పూర్తి చేసుకున్న జీవిత ఖైదీలకు గత ప్రభుత్వాలు అనుసరించిన విధానాలకు అనుగుణంగా క్షమాభిక్షను ప్రసాదించాలని ఈ సభ తీర్మానిస్తున్నది.''

ఈ తీర్మానాన్ని సభ ముందు పెడుతున్నాను.

శ్రీ కొలక లక్ష్మణ మూర్తి (నాగూరు):

'' పిల్ల లందరికీ నిర్బంధ విద్యను సమర్ధవంతంగా అమలు చేసేందుకు ప్రస్తుతమున్న బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనా చట్టాన్ని అమలు పరచేందుకు తక్షణం చర్యలు తీసుకోవాలని, పిల్లలను పనిలో పెట్టుకోవడంపై ఉన్న నిషేధాన్ని అమలు చేయుటకు ముందస్తు చర్యలు తీసుకోవాలని ఈ సభ ప్రభుత్వానికి సిఫారసు చేస్తున్నది.''

శ్రీ జి. దేముడు (చింతపల్లి) :

'' రాష్ట్రంలో కాంట్రాక్టు పద్ధతిపై పని చేస్తున్న ఉపాధ్యాయుల, ప్రభుత్వ రంగ సంస్థలన్నింటిలోను పని చేస్తున్న కార్మికులు, సిబ్బంది సర్వీసులను క్రమబద్ధీకరించాలని ఈ సభ ప్రభుత్వానికి సిఫారసు చేస్తున్నది.''

శ్రీ సున్నం రాజయ్య (భద్రాచలం):

'' పిల్ల లందరికీ నిర్బంధ విద్యను సమర్ధవంతంగా అమలు చేసేందుకు ప్రస్తుతం ఉన్న బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనా చట్టాన్ని అమలు పరచేందుకు తక్షణం చర్యలు తీసుకోవాలని, పిల్లలను పనిలో పెట్టుకోవడంపై ఉన్న నిషేధాన్ని అమలు చేయుటకు ముం దస్తు చర్యలు తీసుకోవాలని ఈ సభ ప్రభుత్వానికి సిఫారసు చేస్తున్నది.''

ఈ తీర్మానాన్ని ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

CHAIRMAN: Motions moved.

## లఘుచర్చ

## రాష్ట్రంలో ఇటీవల సంభవించిన వరదలు-సహాయ పునరావాస చర్యల గురించి

(కొనసాగింపు)

శ్రీ ఎ. గోవింద నాయక్ (ఖానాపూర్) : స్పీకర్ సార్, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ముందుగా మీకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.

ముందుగా నేను కోరేది, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విపత్తునుంచి ప్రజలను కాపాడవలసిన అవసరం ఉంది. కాబట్టి, నేను సభలో ఉన్న సభ్యులను కోరేది, ముఖ్యమంత్రి గారు వినవలసిన అవసరం ఉంది కాబట్టి, ప్రతి నిముషం ముఖ్యమంత్రి గారి సీటు వద్దకు పోయి, వారిని డిస్టర్బు చేయకుండా నా ఆవేదనను విని, నా గిరిజనులను ఆదుకోవాలని కోరుతున్నాను.

ఆదిలాబాదు జిల్లా గిరిజనులకు సంబంధించిన జిల్లా. గిరిజనులు చాలా బీద వారు. మనం ఈ గిరిజనులకు వరద బాధితులకు సహకరిస్తూ ఇస్తున్న పరిహారాన్ని పెంచవలసిన అవసరం ఉంది. ఆదిలాబాదు జిల్లాలో పంచాయతీ సెక్రటరీలు గాని, అగ్రికల్చర్ ఆఫీసర్సు గాని, అతి తక్కువ సంఖ్యలో ఉన్నారు. గొప్ప అపారమైన నష్టం కలిగింది. వాళ్లు దానిని కరెక్టు చేయలేకపోయారు.

ఉ. 11 . 40

కాబట్టి ఎక్కువ మంది అధికారులను ఇందుకు డెప్యూట్ చేసి నష్టపోయిన, భూములు దెబ్బతిన్న దానికి సంబంధించి పూర్తి సమాచారాన్ని ప్రభుత్వదృష్టికి తేవాలనీ, ప్రభుత్వం ఈ సమస్య నుండి వారిని కాపాడాల్సిన అవసరం ఉందని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను . పెన్‌గంగ ప్రాజెక్టు ద్వారా, దానికి రెండువైపులా వున్న గ్రామాలు, బేలాజినత్, కాటాల, సిరిపూర్ టౌన్, బెజ్జూరు మొదలైన ప్రాంతాలలో రైతులు వేసుకున్న, పంటలు, ఫెర్టిలైజర్స్ మొత్తం కొట్టుకుని పోవడం జరిగింది . వేలాది ఎకరాలలో ఇసుక మేట వేసింది . అపారమైన నష్టం పెన్‌గంగ వలన కలిగింది . వేలాది ఎకరాలలో పంట నష్టం, ఇండ్లు కూలిపోవడం జరిగిన కుటుంబాలను వెంటనే ఆదుకోవాలని కోరుతున్నాను . ముఖ్యంగా పొలాల్లో వేసిన ఇసుక మేట వలన ఆ భూములు ఎన్ని సంవత్సరాలయినా కూడా వ్యవసాయ యోగ్యం కావని తెలియజేస్తున్నాను . ఇటువంటి పరిస్థితిలో ప్రభుత్వ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా వారిని అన్ని విధాలుగా ఆదుకుంటే తప్ప వారికి వేరే మార్గం లేదు . అధికారులు ఎక్కడయితే నీళ్లతో కొట్టుకుని పోయిందో వాటినే ప్రభుత్వ దృష్టికి తెస్తున్నారు . ఇందులో ఒక రహస్యం తెలియజేసేది ఏమిటంటే, సోయాబీన్, జోవర్, కాటన్, వంటి పంటలు అక్కడ వేసుకోవడం జరిగింది . వచ్చిన భారీ నీటి వలన 5 రోజులు పంట పూత వేస్తున్న తరుణంలో మునిగిపోవడం వలన పంటలు పూర్తిగా నష్టపోవడం జరిగింది . మా జిల్లాలో సోయాబీన్ పంట ఎక్కువగా ఉంది . ఇది ఒకసారి పూత పోయిన తరువాత మళ్లీ వచ్చే పరిస్థితి లేదు . పత్తి కూడా 5 రోజులు నీటిలో నానడం వలన చెట్లు మొత్తం కొట్టుకొని పోవడం జరిగింది . అక్కడక్కడా కొన్ని పత్తిచెట్లు, సోయాబీన్ చెట్లు కనిపిస్తున్నాయి కానీ పంట

పండుతుందని ఆశ లేదు . ఇది అధికారులు, ప్రభుత్వం కూడా పరిగణనలోకి తీసుకోవలసిన అవసరం ఉంది . ఆదిలాబాద్ జిల్లాలో వర్షం ఎక్కువగా పడుతూ ఉంటుంది . ఈ సంవత్సరం కూడా విపరీతంగా వర్షాలు పడడం వలన పెద్ద పెద్ద గుట్టల మీద నుండి వాగులు, వంకలు పొర్లి ప్రవహిస్తున్నాయి . మొన్న ఆదిలాబాద్ జిల్లాలో శ్రీ రామచంద్రా రెడ్డిగారి కుమార్తె పెండ్లికి వెళుతుంటే ఒక కిలోమీటరు నుండి ఇంకొక కిలోమీటరు వరకు వెళ్లేప్పటికి వాహనాలు కూడా ముందుకు వెళ్లలేని పరిస్థితి ఉంది . దీనికితోడు కడెం ప్రాజెక్టు గేట్లు తీసివేశారు, శ్రీరాంసాగర్ ప్రాజెక్టు గేట్లు ఎతివేశారు . దీనితో లోతట్టు ప్రాంతాల గ్రామాల ప్రజలు వరదలలో చిక్కుకుని, పూర్తిగా నష్టపోయి, భయభ్రాంతులవుతున్నారు . సాతనాల ప్రాజెక్టు దగ్గరి గ్రామం నుండి మనుషులను తెచ్చి పక్క గ్రామం క్యాంపులో పెడితే ఒక్క గంటలోనే మొత్తం రెండు గ్రామాలు మునిగిపోవడం జరిగింది . ఇవికాక చెరువులు, కుంటలు వందల వేల సంఖ్యలో మా జిల్లాలో ఉన్నాయి . వాటికి మరమ్మతులు లేని పరిస్థితిలో ఈ వాగులు, వంకల నుండి వచ్చి పడుతున్న నీటితో చెరువులకు గండ్లు పడుతూ ఈ విధంగా ఇన్ని కష్టాలలో అక్కడ ప్రజలు ఉన్నారు . గత సంవత్సరం కట్టిన వట్టివాగు ప్రాజెక్టు బ్రీచ్ అయింది . దీనితో 16 వేల ఎకరాలు నీటి మునిగిపోవడం జరిగింది . దీనిని కాపాడడానికి ఆ ప్రాజెక్టుకు మరమ్మతులు చేయడానికి రు . 7 కోట్లు మంజూరు చేయడం జరిగింది . ఇప్పటికి ఒక సంవత్సరం అయినా కూడా కంట్రాక్టరు పనులు చేపట్టకుండా ఆలస్యం చేయడం వలన మొత్తం పంట నష్టం జరిగింది . రైతులకు ఇప్పటివరకు నష్ట పరిహారం ఇప్పించలేదు . మొన్ననే స్థానిక శాసనసభ్యులు పార్టీపరంగా ముమ్మరంగా ప్రయత్నం చేస్తే ప్రభుత్వం హామీ ఇచ్చింది . ఆ హామీని వెంటనే నిలబెట్టుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను . హోసలాపూర్ ప్రాజెక్టు నా నియోజవర్గంలో ఉంది . భారీవర్షాల వలన ఫ్లడ్‌గేట్ల నుండి నీరు పోయి వరి, కాటన్ , జోవర్, సోయాబీన్ పంటలు మొత్తం పూర్తిగా నష్టపోవడం జరిగింది . వెంటనే బాధితులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను . ముఖ్యంగా హస్నాపూర్, లక్కారం, ఆడోని గ్రామాలు పూర్తిగా నష్టపోవడం జరిగింది . అక్కడి బాధితులు వట్టిచేతులతో బయటపడితే వారికి , సకాలంలో అధికారులు అక్కడికి వెళ్లలేని పరిస్థతి ఉంది వారికి భోజనం పెట్టడానికి కూడా వీలు పడలేదు . ఇప్పటికయినా వారికి కావలసిన సహాయం అందించి ప్రభుత్వం ఆదుకోవాలని మిమ్ములను కోరుతున్నాను . బాదంకుర్తి అనే గ్రామం గోదావరినది రెండు కట్టల మధ్య ఉన్నది . అక్కడ గత 10 రోజుల నుండి ఎటువంటి చర్యలు తీసుకోలేని పరిస్థితిలో ఉన్నారు . జ్వరాలతో ఇప్పటికే ముగ్గురు చనిపోయారు . వారికి కనీసం హెలిప్యాడ్ ద్వారా మందులు ఇప్పించి సహాయం చేయాలని కోరుతున్నాను . గత సంవత్సరం కూడా కురిసిన భారీ వర్షాల కారణంగా ఆదిలాబాద్ జిల్లాలో లక్షల పశువులు మరణించడం జరిగింది . ఈ సంవత్సరం కూడా బాగా భారీ వర్షాలు పడ్డాయి . పశువులు చనిపోకుండా తప్పకుండా ముందు జాగ్రత్తచర్యలు తీసుకుని ఆదుకోవాలని భుత్వాన్ని కోరుతున్నాను . నిజామాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం జిల్లాల్లో కూడా గోదావరి వరదల వలన అపారమైన నష్టం జరిగింది . ఇండ్లలోనికి నీళ్లు వచ్చినపుడు ఉండే బాధ అంతా ఇంతా కాదు . ప్రాణాలు కాపాడుకోడానికి ఇల్లు వదిలి వేరే గ్రామాలకు వెళ్లి తలదాచుకోవడం జరుగుతోంది . తరువాత ఇండ్లకు వెళ్లిచూస్తే ప్రతి ఇంట్లో సర్వంపోయి పంటలకు ఫెర్టిలైజర్స్ ఇంట్లో ఉంచితే , బస్తా కట్టు వూడకుండానే ఎరువు నీటిలో కరిగిపోయి, రైతులు కండ్లనీరు నింపుకుంటున్న పరిస్థితి ఉంది . ఇటువంటి ఇబ్బందులలో పడి దుఃఖంలో ఉన్నవారిని కాపాడాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను .

ఉ.11.50

అదే విధంగా ఇంకొక ముఖ్యమైన విషయం ఏమిటంటే, ప్రభుత్వం ఆల్ పార్టీ లీడర్స్‌తో ఒక డెలిగేషన్‌ను ఢిల్లీకి తీసుకెళ్లి మన రాష్ట్రంలో వరదల వల్ల దెబ్బ తిన్న ప్రాంతాలకు ఎక్కువ సహాయం అందేలా చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నట్లుగా పేపర్స్‌లో చూసాము. సోనియా గాంధీ గారు, తరచుగా వరదల వల్ల దెబ్బ తిన్న ప్రాంతాలలోని ప్రజలను ఆదుకొనేందుకు గాను ఇంకా ఎక్కువ ప్రాజక్టులు కట్టాలని భావించినట్లుగాను, మన గౌరవ ప్రధాన మంత్రి గారు కూడా అదే అభిప్రాయాలను కలిగి వున్నట్లుగాను నాకు అనిపించింది. ఇటువంటి మహదావకాశాన్ని మన ప్రభుత్వం సక్రమంగా వినియోగించుకోవాలని నేను మన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

తరువాత, ఆదిలాబాదు జిల్లాలో మొత్తం 52 మండలాలలో 42 మండలాలు ఫ్లడ్ ఎఫెక్టెడ్ మండలాలుగా గుర్తించబడ్డాయి. ఆరుగురు మనుషులు చనిపోయారు, 1216 ఇళ్లు పూర్తిగా కూలిపోయాయి, 13,291 ఇళ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి, 2,130 ఇళ్లలోకి నీరు వచ్చి అపారమైన నష్టం జరిగింది. 32.55 లక్షల హెక్టార్లలో జోవర్, సోయాబీన్, కాటన్ పంటల నష్టం జరిగింది. దాదాపు 3,609 ఎకరాలలో ఇసుక మేటలు వేసి వ్యవసాయానికి అనుకూలంగా లేకపోవడం వల్ల నష్టపోవడం జరిగింది. 900 పశువులు చనిపోయాయి. సుమారు రు.8,835 కోట్ల మేరకు మా జిల్లాలో నష్టం సంభవించింది.

అదే కాకుండా రెవిన్యూ, పంచాయతీ సెక్రటరీలు లేకపోవడం వల్ల, అగ్రికల్చర్ ఆఫీసర్లు లేకపోవడం వల్ల సరియైన లెక్కలు చేయలేకపోయారు కాబట్టి ప్రభుత్వం వెంటనే స్పందించి అధికారులను అక్కడకు పంపి, మా జిల్లాలో వున్న ప్రజానీకానికి ఏ మేరకు నష్టం జరిగిందో అంచనాలు రూపొందించి, ఆ ప్రకారంగా నష్టపరిహారం చెల్లించే ఏర్పాట్లు చేయించాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఇంకొక దురదృష్టకరమైన విషయం ఏమిటంటే, మా జిల్లాలో వున్న ఏజన్సీ ఏరియాలోని అన్ని భూములూ పట్టా భూములు కావు. అవన్నీ అటవీ భూములు. గత 100 సంవత్సరాల నుంచీ కాస్తు చేసుకుంటున్నారు. మరి అధికారులు చెబుతున్నది, కేవలం పట్టా భూములు వున్న వారికి మాత్రమే నష్టపరిహారం చెల్లిస్తామని, పట్టాలు లేని భూముల వారికి నష్ట పరిహారం వుండదని అంటున్నారు. కాని ఆ విధంగా నిర్ణయించడం చాలా దురదృష్టకరమైన విషయం. కాబట్టి పట్టాలు వున్నా, లేకపోయినా వరదల వల్ల నష్టపోయిన పేదలందరికీ నష్టపరిహారాన్ని కల్పించాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ తమ్మినేని వీరభద్రం : అధ్యక్షా, రాష్ట్రంలో ఆగస్టు ప్రారంభంలో సంభవించిన పెను తుఫాను వారం పది రోజుల పాటు మన రాష్ట్రాన్ని అతలాకుతలం చేసిన సంగతి మనకు తెలుసు. ఇంత కంటే పెద్ద వరదలను, వర్షాలను మన రాష్ట్రం చవి చూసినప్పటికి, ఈసారి మాత్రం కలిగిన నష్టాలు చాలా ఎక్కువగా వున్నాయి. సుమారు రు.12,000 కోట్ల మేరకు మన రాష్ట్రంలో నష్టం సంభవించిందని ఒక అంచనా. ప్రభుత్వం కేవలం రు.1400, రు.1500 కోట్ల మేరకు సహాయం కేంద్ర ప్రభుత్వాన్ని అర్థిస్తోంది. కాని నష్టం మన రాష్ట్రంలో చాలా భారీగా వుందనే విషయాన్ని మనం గుర్తించాలి.

వరద విషయం మీద చర్చ జరుగుతున్నప్పటికీ రాజకీయాల ప్రస్తావన రావడం, ఒకరి మీద మరొకరు ఆరోపణలు చేసుకోవడం మంచిది కాదని నా అభిప్రాయం . సభలో చర్చ జరగడమనేది ప్రభుత్వానికి మంచి అవకాశంగా భావించాలి. ఏ రాజకీయ పార్టీ వారు మాట్లాడినా, ఏ సభ్యుడు మాట్లాడినా, అనేక విషయాలు

బయటకు వస్తాయి కాబట్టి, చాలా సమాచారం లభిస్తుంది కాబట్టి, జరిగిన లోపాలు బయటకు వస్తాయి కాబట్టి, శ్రద్ధగా విని, ఆ లోపాలను గమనించి, వాటిని సరి చేయడానికి ఒక చక్కని అవకాశం ప్రభుత్వానికి వచ్చింది కాబట్టి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోకపోతే అది అవివేక ప్రభుత్వమే అవుతుంది తప్ప, విచక్షణ కలిగిన ప్రభుత్వం కాదు కాబట్టి ప్రభుత్వం ఈ అవకాశాన్ని సక్రమంగా వినియోగించుకోవాలని కోరుతున్నాను.

కాని ప్రభుత్వ పెద్దల తీరు చూస్తే తాము చేసిన పని సవ్యమైంది అన్నట్లుగాను, తమను విమర్శించే అవకాశమే వుండదన్నట్లు గాను, అసలు ఎటువంటి లోపమూ దొర్లదన్నట్లుగానూ, వారు వ్యవవహరిస్తున్నారు. ఇది చాలా బాధాకరమైన విషయం . నేను అనుకోవడం, ఈ ప్రభుత్వమే కాదు, ఏ ప్రభుత్వమైనా సరే, ఇటువంటి ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొనేటపుడు సహజంగానే లోపాలు జరుగుతాయి. ఎంత సమర్ధవంతంగా నిర్వహించినప్పటికీ లోపాలు జరగడం అత్యంత సహజమనే స్పృహ వుండాలి. జరిగిన లోపమేమిటో చెబితే మండిపోవడం, ఒంటి కాలి మీద లేవడమనేది విజ్ఞుల లక్షణం కాదు.

కాకపోతే, అనుకోకుండా మన కృషితో నిమిత్తం లేకుండా, మన ప్రయత్నంతో నిమిత్తం లేకుండా జరిగే లోపాలు వేరు. మనం స్పృహలో వుండి, మనం జాగ్రత్త వహించి వుంటే, నివారించడానికి అవకాశం వుండే లోపాలు దొర్లడం రెండో విషయం . దురదృష్టవశాత్తు ప్రభుత్వానికి కోపం రాకపోతే ఈ రెండో రకమైన లోపాలు చాలా ఎక్కువగా వున్నాయని చెప్పదలచుకున్నాను. ఎంత ప్రయత్నించినా నివారించలేని లోపాలు వుండవచ్చు. కాని నివారించగలిగే లోపాలను కూడా నివారించలేకపోయారు. ప్రభుత్వం దీనిని సద్విమర్శగా స్వీకరించాలని కోరుతున్నాను.

ఏ తేదీలో వార్నింగ్స్ వచ్చాయి, ఎప్పుడు వరదలు వచ్చాయి, మనం యంత్రాంగాన్ని ఎప్పుడు సమాయత్తం చేసాము, బోట్స్ ఎప్పుడు వచ్చాయి, లాంచెస్ ఎప్పుడు వచ్చాయి, వాటిలో డీజిల్ వుందా లేదా అనే వివరాలు పత్రికలలో వచ్చాయి. పత్రికలలో రావడమంటే, ఒక మిత్రుడు అన్నారు, మీరు వ్రాయించారని. ఒకవేళ ఒకటి, రెండు పత్రికలకు ప్రభుత్వం మీద కోపం వుండి 1, 2 విషయాలు ఎక్కువగా వ్రాయవచ్చు కాని, ఒకటి, రెండు పత్రికలు కాదు మొత్తం మీడియా అంతా కోడై కూసింది. ఎలక్ట్రానిక్ మీడియా చాలా స్పష్టంగా చిత్రాలను చూపించింది. వీడియో చిత్రాలు అనేక చానల్స్‌లో వచ్చాయి. అవి కూడా కావాలని సృష్టించినట్లుగా భావిస్తారా ?

వార్తా పత్రికలలో కల్పించి వ్రాయవచ్చు కాని వీడియో చిత్రాలలో చూపించినవి మన సినిమాలలో సెట్టింగ్స్ వేసి షూట్ చేసినట్లుగా ఏర్పాట్లు చేసి చిత్రీకరించి చూపించారంటారా ? ఆ విధంగా భావించడం సరియైంది కాదు. బాధ్యతాయుతంగా ఆలోచించాలి. జరిగిన విపత్తు విషయంలో మనం తగినంత ఎలర్ట్‌గా లేమనే వాస్తవాన్ని మన రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించాలి. దాని విషయమై మనం తగినన్ని జాగ్రత్తలు తీసుకోవాలనే విషయాన్ని గుర్తించాలి. అందులో తప్పు లేదు. తప్పు చేయడం సహజం . ఎవరైనా చేస్తారు. కాని తప్పును అంగీకరించకపోవడం చాలా పెద్ద తప్పు, గమనించకపోవడం చాలా పెద్ద తప్పు, దానిని సరి చేసుకోవాలనే విజ్ఞత లేకపోవడమే చాలా పెద్ద తప్పు. అటువంటి విజ్ఞత వుండాలని ఈ ప్రభుత్వానికి నేను సూచించదలచుకున్నాను.

దాదాపు 447 మండలాలు వరదలలో చిక్కుకున్నాయని, 5,680 గ్రామాలు వరదలకు గురయ్యాయని, 2.61 లక్షల మంది వరద బాధిత కుటుంబాలు వున్నాయని గుర్తించడం జరిగింది. కాని కేవలం 1.42 లక్షల

కుటుంబాలను మాత్రమే సురక్షిత ప్రాంతాలకు తరలించగలిగారు. అట్లాగే పంట నష్టం, ఇంకా ఇతర నష్టాలు, దెబ్బ తిన్న గృహాలు, ప్రభుత్వ ఆస్తులు, వీటినన్నిటినీ కలుపుకుంటే, రు.12,000 కోట్ల మేరకు నష్టం జరిగింది. వాటిని నివారించడంలో తగినంత జాగ్రత్త వహించలేదని స్పష్టమైంది. కొన్ని ముఖ్యమైన విషయాలను గమనించడంలో మన ప్రభుత్వాలు విఫలమవుతున్నాయి.

నష్టాల గురించి, ఆ వివరాల గురించి మన పెద్దలు చాలా మంది మాట్లాడారు. మళ్లీ నేను వాటిని పునశ్చరణ చేసి నాకున్న టైమ్‌ను వేస్ట్ చేసుకోదలచుకోలేదు. వారు వ్యక్తపరచిన అభిప్రాయాలతో నేను ఏకీభవిస్తూ, ఆ నష్టాల గురించి సరియైన జాగ్రత్తలు తీసుకోలేదని నేను అభిప్రాయపడుతున్నాను. మన రాష్ట్రం చాలా సుదీర్ఘమైన సముద్ర తీరమున్న రాష్ట్రం . మొత్తం సముద్ర తీరం పొడవునా దాదాపు 10000 ఎకరాల భూమి వరద ముంపుకు గురయ్యే ప్రమాదం వుండగా, అందులో జ్యేష్ట భాగం మన ఆంధ్ర ప్రదేశ్‌ది. ఏదో ఈ ఒక్కసారే మనకు వరదలు రావడం, మునిగిపోవడం కాదు, చాలా సంవత్సరాలుగా పదే పదే వరదలు రావడం జరుగుతోంది. లక్షలాది గ్రామాలు మునిగిపోతున్నాయి. పదే పదే మనకు నష్టాలు సంభవిస్తున్నాయి. అయినప్పటికీ శాశ్వతమైన ఏర్పాట్లు చేయాలి, వరద విపత్తు నుంచి మన రాష్ట్రాన్ని రక్షించాలి, అందుకు మనం చిత్తశుద్ధితో పూనుకోవాలనే ఆలోచన మన నేతలలో కొరవడడం చాలా దురదృష్టకరమైన విషయం .
మ.12.00

నేను ఒకమాట చెప్పాలనుకుంటున్నాను. గోదావరిలో మునిగిన మనిషిని పైకి తీయడంలో ఎవరు ముందున్నారు, ఎవరు వెనకున్నారు, పైకి తీసి ఒక ముద్ద అందించడంలో ఎవరు సకాలంలో చేశారు, చేయలేదు? తెలుగుదేశం అధికారంలో ఉన్నప్పుడు సకాలంలో అప్పుడు వారు సహాయం చేశారా, ఇప్పుడు వారు సహాయం చేశారా, వారు అప్పుడు స్పందించారా, ఇప్పటివారు స్పందించారా అనే చర్చ జరుగుతోంది. సహజంగానే కొన్ని తేడాలు ఉన్నాయి. దానికన్నా మునిగిన వాడికి అన్నం పెట్టడంలో ఎవరు ముందున్నారనేదానికన్నా మునగకుండా చేయడంలో ఎవరు ముందు ఉన్నారనేది ఆలోచించాలని సవినయంగా మనవిచేస్తున్నాను. ఇది అనుకోకుండా వచ్చిన ఆపద కాదు. మనకంతా తెలుసు. ఏటేటా వరదలు వస్తున్నాయనేది తెలుసు. తీర ప్రాంతాలు మనకు ఉన్నాయి. ఆ ప్రాంతాలలో సదరు గ్రామాలు మునుగుతాయని మనకు తెలుసు. అయినాసరే, శాశ్వత నివారణ చర్యలు చేపట్టడంలో మనం విఫలమవుతున్నాము. ప్రాజెక్టులు నిర్మిస్తే శాశ్వత నివారణ జరుగుతుందని చెబుతున్నాము. అయితే ప్రాజెక్టులు నిర్మాణంలో మనం చూపిస్తున్న శ్రద్ధ ఏమిటని ప్రశ్నిస్తున్నాను. గతంలో ఉన్న ప్రభుత్వం ప్రాజెక్టులు చేపట్టలేదని ప్రస్తుత ప్రభుత్వ పాలకులు విమర్శిస్తున్నారు. అవును, వీరిని కూడా విమర్శిస్తున్నారు. గతంలో ఉన్న తెలుగుదేశం ప్రభుత్వం ప్రాజెక్టులను ఎంచుకోవడంలో తగిన ప్రాధాన్యత చూపలేదు. ముఖ్యంగా గోదావరి మీద నిర్మించాలనే ప్రపోజల్స్ ఉన్న ప్రాజెక్టులపై ఏ మాత్రమూ శ్రద్ధ చూపలేదు. ప్రస్తుత ప్రభుత్వం ప్రాజక్టులకు ప్రాధాన్యత ఇవ్వని ఆ ప్రభుత్వంకన్నా మేము చాలా గొప్పగా చేస్తున్నామంటున్నారు. ప్రాజెక్టులకు ప్రాధాన్యం ఇస్తున్నామని జలయజ్ఞంఅని గొప్పగా చెబుతున్నామని అంటున్నారు. గోదావరి ప్రాజెక్టుల మీద ఇప్పుడు ప్రభుత్వం తీసుకుంటున్న శ్రద్ధ ఏమిటి? వరద నివారించాలంటే ఆ ప్రాజెక్ట్ మినహా ఇంకో మార్గం తప్పడం లేదు.పైగా ఇప్పుడు ఉన్న ప్రభుత్వం చేస్తున్న మరొక తప్పిదం ఏమంటే, గోదావరిపైన ఎగువ ప్రాంతాలలో ప్రాజెక్ట్ నిర్మిస్తే వరద నివారించే అవకాశం ఉంది. అలా ఉన్న ఎల్లంపల్లి, ఇచ్చంపల్లి, దేవాదుల, దుమ్ముగూడెం గురించి వీరికి పట్టడం లేదు. కానీ, వరద పెంచే ప్రాజెక్ట్, ఇంకా ముంచే ప్రాజెక్ట్ పోలవరం మీద ఆశక్తి ఎక్కువగా

ఉంది. దానికి అడ్డంకులు వస్తే తొలగించడానికి ఆశక్తి ఎక్కువగా ఉంది. అనుమతులు లేకపోతే త్వరగా తేవాలని సుప్రీం కోర్ట్ అడ్డుపడితే దానిని కూడా తొలగించుకోవాలని దానికి ప్రయత్నాలే కాదు, మేనేజ్‌మెంట్ కూడా నడుస్తోంది. పైగా మంత్రులు ఈ అవకాశాన్ని చూసుకొని ఎలా మాట్లాడుతున్నారో చూస్తే బాధగా ఉంది. నేను ఈ సందర్భంగా ఒక సామెత చెప్పాలని అనుకుంటున్నాను. ఇల్లు కాలుతూ ఉంటే, బొగ్గులు ఏరుతున్నామని అన్నారట ఒకరు. కాలిన తరువాత బొగ్గులు ఉంటాయి. దానికి ఉపయోగం ఉంటుందా, ఉండదా? తప్పకుండా ఉంటుంది. టెక్నికల్‌గా ఆలోచిస్తే, ఇల్లు కాలిన తరువాత మిగిలిన బొగ్గులు వృధాగా ఉన్నవి పనికి వస్తాయి, చాలా సంతోషం. పనికి వచ్చే బొగ్గు అయిందని సంతోషిస్తామా లేక ఇల్లు కాలిందని విచారిస్తామా? దురదృష్టవశాత్తు కొంత మంది మంత్రులు బొగ్గులు మిగిలాయని సంతోషిస్తున్నారు. ఒక మంత్రిగారు వ్యాఖ్య చేసింది ఇందాకే ప్రస్తావించడం జరిగింది. ఈ వరదల వల్ల రైతుకు నష్టంకన్నా లాభమే ఎక్కువగా వచ్చిందని అన్నారు. నిజమే, ఇంత పెద్ద వరద వస్తే, నష్టాలు జరిగే ప్రాంతాలకన్నా, లాభాలు జరిగే ప్రాంతాలు ఉంటాయి. ఉత్తరాంధ్ర మునిగితే తప్ప నల్గొండలో మెట్ట ప్రాంతాలకు నీరు రాదు. ఇంత మునిగినప్పటికీ ఒక ప్రక్క వరద అల్లకల్లోలం చేస్తున్నా అనంతపురం, నెల్లూరు లేక రాయలసీమ మిగతా ప్రాంతాలలో వర్షాలు రాలేదు. వర్షం లేని ప్రాంతాలూ ఉన్నాయి, అనావృష్టి ప్రాంతాలున్నాయి. ఇది దురదృష్టకరమైన పరిస్థితి. బి.ఏ.సి.లోచర్చ వచ్చింది. వరద ప్రాంతాల మీద చర్చ ఒక ఎజెండా, దాని వెంటనే కరువు ప్రాంతాల మీద చర్చ కూడా ఎజెండాలో ఉంది. ఒకే నెలకు సంబంధించి ఒక రోజు జరిగే చర్చలో వరద ప్రాంతాల గురించి కరువు ప్రాంతాల గురించి చర్చించే దుస్థితిలో మనం ఇప్పుడున్నాము. ఈ రెండు ప్రాంతాలలో శాశ్వతంగా సమస్యను నివారించే అవకాశాలు, ప్రణాళికలు మన వద్ద స్పష్టంగా ఉన్నాయి. కానీ దానిని చేపట్టడం లేదు. వరదతో ఏడ్చేవారి కన్నీళ్లు తుడిచేబదులు అక్కడ నీరు వచ్చింది కాబట్టి ఇక్కడ లాభాలు జరుగుతాయని అంటున్నారు. ఆ విధంగా వ్యవసాయ శాఖామాత్యులు అన్నారని పేపర్‌లో వచ్చింది అది నిజం కాకుంటే వారు మరుసటి పేపర్‌లో దానిని ఖండించేవారు. అలా ఖండించలేదు కాబట్టి వారు అన్నట్లే. ఆ విధంగా మాట్లాడవచ్చా? మునిగిన ఎకరాల పంట నష్టంకన్నా వరదల వల్ల వచ్చిన నీటి వల్ల, వర్షాల వల్ల పండిన పంట ఎకరాల లెక్క ఎక్కువైతే కావచ్చునేమో. ఆ లెక్క చూస్తే అది సమర్థిస్తారేమో తెలియదు. వరద అంటే ఎకరాలలో లెక్కా? ఎన్ని ఎకరాల పంట మునిగిందనేది కాదు. ఎన్ని ప్రాణాలు పోయాయనేది కావాలి. ఎంత మంది మనుషులు, ఎన్ని గొర్రెలు, పశువులు, ఎన్ని వంతెనలు పోయాయనేది కావాలి. ఈ ప్రాణ, ఆస్తి నష్టాన్ని ఏ ఎకరాలలో కొలుస్తారు? ఏ రూపంలో అయినాసరే వరద నష్టానికన్నా లాభం ఎక్కువనే మాట రావడం మానవత్వమా? హృదయంలేనివారు జాలి, దయ లేని వారే అంటారు. అటువంటి మాటలు ఎందుకు మాట్లాడతారనేది ఆలోచించాలి. మరొక మంత్రిగారు అన్నది పేపర్లో వచ్చింది. పోలవరం ఎందుకు అవసరమో ఇప్పుడు స్పష్టంగా రుజువయిందని వారన్నారు. అంటే, భద్రాచలం మునిగిపోయింది, నీరు ఏ లెవెల్‌కి ఉందో, ఆ లెవెల్‌కి పోలవరం కడితే సరిపోతుందని పదే పదే వరదలు వస్తున్నాయి, వరదలకు అన్నీ మునగిపోతున్నాయి, వారిని పైకి తీసుకువెళ్లాలి కాబట్టి ఈ పోలవరం తీసుకువస్తే ఇక మునగడం, పైకి, క్రిందికి రావడం ఉండదు. ఒకేసారి పైకి పోవడమే ఉంటుందని ఆ మంత్రిగారు చెప్పడం. వారిని వరద వచ్చే దగ్గర ఒక ఏడాదిపాటు ఒక గుడిసె వేసి ఆగస్టు, సెప్టెంబరు నెలల్లో అక్కడుంచాలి. లేకుంటే ఈ విధంగా బాధ్యత లేకుండా ఎలా మాట్లాడుతున్నారు? పైపెచ్చు కొంత మంది వాదిస్తున్నారు. పోలవరం ఇంతకన్నా ఎక్కువ మునగదు. కాబట్టి పోలవరం కట్టేయచ్చు, ఇవ్వచ్చని అంటున్నారు. సాక్షాత్తూ ముఖ్యమంత్రిగారు ఖమ్మం జిల్లా వచ్చి మా వరద ప్రాంతాలను సందర్శించారు. ఇన్‌ఛార్జ్ మినిస్టర్, ఇతర మంత్రులు రాలేదు. వారంతా రాకపోయినా, ముఖ్యమంత్రిగారు వచ్చారు, నేనూ వారి వెంట వెళ్లాను. తిరిగాను. అక్కడ బాధితులు ఇళ్లు పోయాయని చెప్పారు. పక్కా ఇళ్లు కట్టి ఇస్తామని ముఖ్యమంత్రిగారు చెప్పారు. క్యాటగారికల్‌గా

ముఖ్యమంత్రిగారు ప్రెస్ మీట్‌లో చెప్పారు. 75 అడుగుల నీరు వచ్చినాసరే మునగని ఎత్తులో ఇళ్లు కట్టిస్తామని చెప్పారు. అంటే అర్థం ఏమిటంటే, వరద వచ్చి ఇళ్లు కట్టించే ఛాన్స్ వచ్చి అలా వాగ్దానం ఇచ్చి తరలించడానికి వచ్చిన ఈ విపత్కర పరిస్థితిని పోలవరం ప్లాన్‌కి ఉపయోగించడం కోసం పరోక్షంగా ఆలోచన లేదా? ఉద్దేశ్యం లేదాఅనేదానికి ప్రభుత్వం సమాధానం చెప్పాలి. పోలవరంకి సంబంధించి ఇంజనీర్స్ లెక్కలు చెబుతున్నారు. ముఖ్యమంత్రిగారు ఈ సందర్భంగా పత్రికా విలేఖరుల మీద విరుచుకుపడ్డారు. పోలవరం వస్తే రాముని గుడి మునుగుతుందని అంటే ముఖ్యమంత్రిగారు సదరు విలేఖరుల మీద విరుచుకుపడ్డారు. మీరు విలేఖరులా, ఇంజనీర్లాఅని అడిగారు. విలేఖరులు కూడా ఇంజనీర్లతో తెలుసుకోకుండా టెక్నికల్ విషయాలు నాకు తెలిసినంతవరకూ వ్రాయరు. కొంత అదనంగా వారికి తోచింది వారు వ్రాసేవారు ఉండవచ్చు. మొత్తం మీద విలేఖరుల జాతి విచక్షణ లేకుండా వ్రాసే జాతి కాదు. ఇంజనీర్స్ తరువాత చెప్పారు. సాక్షాత్తూ ఆ గోదావరి , అక్కడి లెవెల్స్ అధ్యయనం చేసిన ఇంజనీర్స్ చెప్పిన విషయాలున్నాయి.పోలవరంలో 150 అడుగుల ఎత్తు ప్రాజెక్టు కడితే 94 అడుగుల ఎత్తులో పోలవరం ఎఫ్.ఆర్.ఎల్., 150 అడుగులు. భద్రాచలం వద్ద గోదావరి బెడ్ లెవెల్ 94 అడుగులు. అంటే 56 అడుగులలో నీరు ఉంటుంది. పోలవరంలో 150 అడుగులు డ్యామ్ కడితే 94 అడుగులు బెడ్ లెవెల్ పోను 56 అడుగుల లెవెల్ నీరు ఉంటుంది మామూలుగా ఆ ప్రాజెక్ట్ లెవెల్ అంటే భద్రాచలంలో ఒకటవ ప్రమాద హెచ్చరిక తరువాత , రెండవ ప్రమాద హెచ్చరిక అయిన తరువాత, 53 అడుగులకు నీరు వస్తే మూడవ ప్రమాద హెచ్చరిక చేస్తారు. అంటే మూడు ప్రమాద హెచ్చరికలు వచ్చిన తరువాత ఇంకా మూడు అడుగుల నీరు పోలవరం 150 అడుగులు కడితే అలా ఉంటుంది. ఇప్పుడు వచ్చిన వరద వస్తే, 36 లక్షల క్యూసెక్కులు వస్తే 150 అడుగులపైన ఇంకా 20 అడుగుల ఎత్తుగా నీరు ప్రవహించే అవకాశం ఉంది.

మ.12.10

హనుమంతరావుగారు, ధర్మారావు, పర్యావరణ శాస్త్రవేత్త శివాజీ రావు గారు చెప్పారు. ఇంకా 20 అడుగులు, అంటే, ఇప్పటికే పోయిన 75 అడుగులు కాక మరో 17అడుగుల ఎత్తుకి భద్రాచలం దగ్గరకు నీరు వస్తుంది. ఈ చర్చపై మంత్రులు సమాధానం చెప్పేటప్పుడు, ఇంజనీర్లనడిగి సమాధానం చెపితే బాగుంటుంది. పోలవరం డ్యామ్ కడితే, ఇప్పుడు వచ్చిన వరద కంటే మరో 17 అడుగుల నీరు వస్తుందన్న మాట వాస్తవం అవునా, కాదా చెప్పండి. ఇప్పుడు వచ్చిన వరద వల్ల రామాలయం గుడి మెట్ల వరకు నీరు వచ్చింది. బహుశా మన ముఖ్యమంత్రి గారు భద్రాచలం పర్యటించినప్పుడు రామాలయంకి వచ్చి చూసి ఉండకపోవచ్చు కానీ, గుడిమెట్లపైకి నీరు వచ్చింది. ఫోటోలు కూడా ఉన్నాయి. పోలవరం ప్రాజెక్టు కడితే, మరో 17 అడుగులు నీరు పెరిగితే రామాలయం పూర్తిగా మునుగుతుందా, మునగదా చెప్పాలి. 'రాముడు' మునుగుతాడా మునగడా. కమ్యూనిస్టులకు రామునిపైన, దేవునిపైనా ఇంత ప్రేమ ఎందుకు వచ్చిందా అని మీరు అనుకొంటున్నారు. కమ్యూనిస్ట్ వాడికి ఆ సెంటిమెంట్‌ని పెట్టి గుడి మునిగితే మునిగిందిలే, ఇప్పుడు ఇళ్లు మునిగిన వారికి ఇచ్చే విధంగానే, రాముని గుడి మునిగితే 5వేలో ఎంతో నష్టపరిహారం ఇవ్వడం అని చెప్పడానికి కాదు. రాముని గుడి మునిగిపోతే రామునికి కూడా పక్కా ఇల్లు కట్టించి ఇవ్వండి. రాముని గురించి కాదు నా బాధ, అక్కడ ఉన్న జనం గురించి. భద్రాచలంలో ......

ఛైర్మన్ :- ముగించండి.

( పాలక పక్ష సభ్యుని నుండి ఐ.ఏ.వై. క్రింద ఇల్లు ఇస్తాము లేండి )

శ్రీ తమ్మినేని వీరభద్రం :- అధికార పక్షం సభ్యుడి నుండి ఐ.ఏ.వై. క్రింద రామునికి ఇల్లు కట్టించి ఇస్తామని అంటున్నారు. చాలా సంతోషం.

(అంతరాయం)

శ్రీ తమ్మినేని వీరభద్రం :-కమ్యూనిస్ట్‌అయి ఉండి రాముని ఎందుకు రక్షిస్తున్నారని అని అంటున్నారు. కమ్యూనిస్ట్ రాముని రక్షించకపోయినా, రాముడు భక్తులను రక్షిస్తాడు. నేను స్పష్టంగా చెపుతోందేమంటే, రామాలయం మునిగే వరకు నీరు వస్తుందని.... ఆ లెవల్ గురించి చెపుతున్నాను. రాముని సెంటిమెంట్‌ని రెచ్చ గొట్టే ఉద్ధేశ్యం నాకు లేదు. రాముని సెంటిమెంట్‌తో రెచ్చ గొట్టే వారు ఆ విధంగా రెచ్చ గొడుతున్నారు. తిరుపతిలో ఏదో జరుగుతోందని, ఆ సెంటిమెంట్ ని రెచ్చ గొట్టే వారు దాన్ని రెచ్చ గొడుతున్నారు. ఏ సెంటిమెంట్ విషయం గురించి నేను మాట్లాడడం లేదు. పోలవరం ప్రాజెక్టు కడితే, భద్రాచలం మునగదు, భధ్రాచలం పట్టణానికి ఇబ్బంది లేదని చాలా తక్కువ ప్రాంతాలే మునుగుతాయని పదే పదే స్టేట్‌మెంట్స్ ఇస్తున్న మంత్రి గారిని అడుగుతున్నాను. పోలవరం డ్యామ్ వల్ల అంత ఎత్తులో ఉన్న రామాలయమే మునుగుతుందని ఇంజనీర్లు చెపుతున్నారు. అదే కాక భద్రాచలం ఏరియాలోని వేలేరుపాడు మండలం , వి.ఆర్.పురం, బూర్గంపహాడ్ మొదలైనవే కాక చింటూరు, దుమ్ముగూడెం, వెంకటాపురం, సారపాక, పాల్వంచ కొత్తగూడెం వరకు నీరు వచ్చేఅవకాశం ఎప్పుడైతే ఈ పోలవరం ప్రాజెక్టు 150 మీటర్ల ఎత్తున కడితే, 36లక్షల క్యూసెక్కుల వరదగానీ వస్తే కొత్తగూడెం పట్టణంలోకి నీరు వచ్చే అవకాశం ఉందని ఇంజనీర్లు చెపుతున్నారు. దీన్ని మీరు పరిశీలించకుండా తొందరపడి, ఆవేశకావేశాలతో స్టేట్‌మెంట్ ఇచ్చి, రెచ్చగొట్టి, లేకపోతే ఎవరో ప్రాజెక్టులను అడ్డుకొంటున్నారని నెపాలను వేసి, వ్యాఖ్యలు చేయడం బాధ్యతారాహిత్యమే అవుతుంది. ఆ రకంగా మీరు పొరపాటు చేస్తే భవిష్యత్ చరిత్ర మనను క్షమించదని తెలియజేస్తున్నాను. పోలవరం ప్రాజెక్టు నిర్మాణ విషయంలో ఈ అంశాలన్నింటిని పరిశీలించాలని కోరుతున్నా ను.

మీరు ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇస్తున్నామని చెపుతున్నారు. దేవాదుల ప్రాజెక్టు కడుతున్నామని అంటున్నారు. గోదావరి వరద ఆగాలంటే పైన ఇచ్చంపల్లి, ఎల్లంపల్లి ప్రాజెక్టులను సక్రమంగా పూర్తిచేయకపోతే ఎట్లా అని ప్రశ్నిస్తున్నాను. ఇప్పుడు మీరు పోలవరం కడతామని అంటున్నారు. పోలవరంలో 70 టి.ఎమ్.సి.ల నీరు నిల్వ ఉంచడానికి ఈ రోజు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇన్ని ప్రాంతాలను ముంచుతున్నారు. అదే ఇచ్చంపల్లి ప్రాజెక్టు కడితే 112 మీటర్ల ఎత్తులో 350 టిఎమ్‌సిల నీరు నిల్వ ఉంచుకొనే అవకాశం ఉంది. గోదావరి వరద కూడా చాలా వరకు తగ్గించుకోడానికి అవకాశం ఉంది. అయితే 112 మీటర్ల ఎత్తులో ఇచ్చంపల్లి కడితే ఇతర రాష్ట్రాలతో గొడవ వస్తుందని చాలా ప్రాంతాలు మునుగుతాయని అంటున్నారు. ఈ వివాదానికి గతంలోనే కేంద్రప్రభుత్వం ఒక సూచన చేసింది. 90 అడుగుల ఎత్తుకి ప్రాజెక్టుని లిమిట్ చేస్తే , ఆ విధంగా ప్రాజెక్టు ని ప్లాన్ చేస్తే వంద టి.ఎమ్.సి.ల నీరు నిల్వ చేసే అవకాశం ఉంది. ఇటువంటి ప్రాజెక్టుల గురించి మీరు ఎందుకు ఆలోచించరని అడుగుతున్నాను. దుమ్ముగూడెం ప్రాజెక్టు ప్రపోజల్స్ ఉన్నాయని అన్నారు. కానీ దాని ఊసే లేదు. ఇంత వరకు రూపాయి కూడా కేటాయించలేదు. ముఖ్యమంత్రి గారు పట్టించుకోవడం లేదు. ఇటువంటి ప్రాజెక్టులను వదిలి మీరు కేవలం పోలవరం ప్రాజెక్టు కడితే, ఈ వరదలు ఎట్లా కంట్రోల్ చేయగల్గుతారు. ఇంజనీర్లు కూడా హెచ్చరిస్తున్నారు. బహుశా, క్రింద ఉన్న గోదావరి జిల్లాల వారు మిమ్మల్ని హెచ్చరిస్తున్నారేమో తెలియదు. కాని, పోలవరం ప్రాజెక్టు కట్టడం వల్ల ఖమ్మం జిల్లాకి మాత్రమే నష్టం కాదు. ఖమ్మం జిల్లాలో మునిగితే కొంత ఏరియా మునుగుతుంది, కొంత ఏరియాకు వరద వస్తుంది. కానీ ఆ డ్యామ్ కే ఏదైన ప్రమాదం జరిగితే, గోదావరి జిల్లాలో క్రింద ఉన్న మొత్తం ప్రాంతమంతా చాలా భయంకరమైన

పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఇంజనీర్లు హెచ్చరిస్తున్నారు. ఈ అంశాన్ని పరిగణలోకి తీసుకోవాలి. ఆవేశకావేశాలతో ఈ సమస్యలు పరిష్కారం కావు. పైన ఉన్న డ్యామ్స్‌ని పూర్తి చేయక పోతే, వేలాది క్యూసెక్కుల నీరు సముద్రం పాలు కాకుండా మనం కాపాడుకోలేము. ఈ విషయంలో ఆలోచించాలి. మంత్రి గారి సమాధానం వరద బాధితులను ఆదుకోడానికి ఏదో ఇళ్లు, బియ్యం, గుడ్డలు, రోడ్లు వ్యాధిగ్రస్తులకు టీకాలు ఇస్తామని చెప్పే సమధానంగా కాకుండా, తాత్కాలికంగా ఇవన్నీ జరగాలి. వీటితోబాటు శాశ్వత వరద నివారణకు అవకాశం ఉన్న ప్రాజెక్టుల పై స్పష్టమైన హామీలు ఇవ్వకపోతే మీ చిత్త శుద్ధిని శంకించాల్సి వస్తుంది.

వరద నివారణకు ప్రభుత్వం తీసుకొంటున్న కొన్ని చర్యల గురించి నిన్న, ఈనాటి పత్రికల్లో చూశాను. కరకట్ల నిర్మాణం గురించి చెప్పారు. వీటివల్ల కొద్దిపాటి నీళ్లను ప్రక్కకు జరగకుండా నదిలో ప్రవహించేట్లు చేస్తుందే తప్ప లక్షల క్యూసెక్కుల నీటిని కంట్రోల్ చేయడం ఈ కరకట్టల వల్ల సాధ్యం కాదు. ఇది కూడా, డబ్బు రాజకీయంగానే కనిపిస్తోంది. గతంలో రూ.25 కోట్లతో కరకట్టలను చేశారు. తరువాత రెండు వేల సంవత్సరంలో 40 కోట్లతో చేశారు. ఇప్పుడు ఏకంగా 450 కి.మీ. కరకట్టలను రూ.650 కోట్ల ప్రతిపాదనతో చేస్తున్నారని తెలుస్తోంది. దీంట్లో వాస్తవంగా జరిగే పని ఎంతో, కైంకర్యం చేసేది ఎంతో తెలియదు. కరకట్టలు బలహీనంగా ఉన్నాయి, వాటిని బాగు చేయండని ఇంజనీర్లు గత సంవత్సరమే చెప్పారు. దాన్ని మాత్రం పట్టించుకోలేదు. చేతులు కాలిన తరువాత ఆకులు పట్టుకొన్న చందంగా నేడు కర కట్టల బాగు నిమిత్తం రూ.650 కోట్లు వెచ్చిస్తామని అంటున్నారు. ఈ విషయంలో సమగ్రమైన ఆలోచన చేయాలని విజ్ఞులైన ప్రభుత్వ పెపద్దలకు విజ్ఞప్తి చేస్తున్నాను.

నేను మా పార్టీ తరఫున కొన్ని డిమాండ్స్ చేయదలచుకొన్నాను.

వరదలు కేవలం మన రాష్ట్రానికి సంబంధించిన సమస్య కాదు. దీనిని జాతీయ విపత్తుగా ప్రకటించాలి. కేంద్ర ప్రభుత్వం తక్షణ సహాయక చర్యలు చేపట్టడంతోబాటు శాశ్వత వరద నివారణ చర్యలు చేపట్టే విధంగా మనం ఒక తీర్మానాన్ని ఏకగ్రీవంగా చేసి, మొత్తం గోదావరి పరీవాహక ప్రాంతంలో ఉన్న వరద నివారణ చర్యల్ని, శాశ్వత ప్రాజక్టుల నిర్మాణాల్ని కేంద్ర ప్రభుత్వం సహాయం చేయాలని దీన్ని టేకప్ చేయు విధంగా ఒక తీర్మానాన్ని ప్రవేశ పెట్టాలని కోరుతున్నాను.

రెండవది, మృతుల కుటుంబాలకు సంబంధించింది. చనిపోయిన వారు హాయిగా ఉంటారు. కానీ వారిపైన ఆధారపడిన వారి కుటుంబాలు , యజమానిని కోల్పోయి, ఆర్జించే కొడుకు చనిపోయి కొన్ని కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు.
మ. 12.20

ఎప్పటి నుంచో మృతుల కుటుంబాలకు లక్షో, యాభై వేల రూపాయలో ఇచ్చే సాంప్రదాయం ఉంది. ఈ రోజు విలువలు పెరిగాయి. లక్ష రూపాయలు ఏ మూలకూ సరిపోవు. కనీసం రూ. 5 లక్షలకు తగ్గకుండా సహాయం ప్రకటించాలని మేము డిమాండు చేస్తున్నాము.

అలాగే వరద బాధితులకు సహాయం చేయడంలో పేదలుగా గుర్తించడంలో ఇబ్బందులు వస్తున్నాయి. ఆదాయం రూ. 11 వేలు లోపు ఉన్న వారినే పేదవారిగా గుర్తిస్తామంటున్నారు. ఈ నాటి పరిస్థితులలో

ఆదాయాన్ని రూ. 24 వేలకు పెంచాల్సిన అవసరం ఉందని రేషను కార్డుల జారీ చేయడంలో అన్ని పార్టీల వారు చెప్పడంతో, దానిని పరిగణనలోకి తీసుకుని వైట్ రేషన్ కార్డులు జారీ చేయడం జరిగింది. మరి ఈ బాధితుల విషయంలో రూ. 11 వేలు ఆదాయాన్ని పరిగణనలోకి తీసుకుంటే చాలా మంది పేదలు ఇబ్బందులు పడవలసి వస్తోంది. కాబట్టి ఇక్కడ కూడా పేదలుగా గుర్తించడంలో రూ. 11 వేల ఆదాయం కాకుండా దానిని రూ. 24 వేలుగా పిపిఎల్ లిమిట్‌గా మనం నిర్ణయించాలి. రేషన్ కార్డులను ఆ విధంగానే ఇష్యూ చేశారు. దానికి పనికి వచ్చిన రూ. 24 వేల లిమిట్ దీనికి కూడా వర్తించేలా చేయాలని కోరుతున్నాను. ఇది ఏదో ఏమరుపాటుగా చేయబడిన మిస్‌స్టేక్ కావచ్చు. దయచేసి ప్రభుత్వం ఈ విషయంలో కూడా ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చి రూ. 24 వేల ఆదాయం గల పేద వరద బాధితులు ప్రభుత్వం నుండి నష్టపరిహారం , సహాయం పొందడానికి అర్హులుగా గుర్తించాలని కోరుతున్నాను.

అలాగే పంటలకు ఈ నాడు తీవ్రంగా నష్టం వచ్చింది. కాబట్టి వాటి పైన గల రుణాలను రీ షెడ్యూల్ చేయాలని, కొత్త రుణాలు ఇవ్వాలని, వడ్డీ మాఫీ చేయాలని కోరుతున్నాను. తర్వాత వేలాది పశువులు నష్ట పోయాయి. చాలా చోట్ల పశువులు లెక్కలోకి రావడం లేదు. దాదాపు 40 నుంచి 50 వేల పశువులు చనిపోయినట్లు ఒక లెక్క. కాబట్టి చాలా తీవ్రమైన నష్టమే జరిగింది. పశువులపై ఆధారపడి జీవించే వారు , అదే జీవనోపాధిగా ఉండే వారికి కొత్త పశువులు కొనుక్కోవడానికి అవసరమైన నష్టపరిహారం ఇవ్వాలి. కొన్ని కుటుంబాలకు నేడు దిక్కు తోచని పరిస్థితి. వ్యవసాయం చేసే ఎద్దులు చనిపోయాయి. మనుషులు మాత్రమే మిగిలారు. విత్తనాలు సబ్సిడీకి ఇస్తాము అంటున్నారు. విత్తనాలు ఇస్తే సబ్సిడీకి ఇచ్చినా ఏ అరకతో వారు వ్యవసాయం చేయాలి? అది సమస్యగా ఉంది. కాబట్టి పశువులు నష్టపోయిన వారి రికార్డులు సక్రమంగా ఎన్యుమరేట్ చేసి వారందరికీ ఉచితంగా పశువులను ఇచ్చి వ్యవసాయం చేసుకునేందుకుగాను ప్రభుత్వం ఏర్పాటు చేయాలి.

అలాగే ట్రైబల్ ఏరియాగా, గిరిజన ప్రాంతంగా అక్కడ నష్టపోయిన వారే ఈ రోజు ఎక్కువ మంది ఉన్నారు. ఐ.టి.డి.ఎ లను యాక్టివేట్ చేసి, వాటి ద్వారా గిరిజన ప్రాంతాలకు నష్ట పరిహారం అందించే ప్రక్రియ చేయాలని మేము డిమాండు చేస్తున్నాము. పూర్తిగా దెబ్బతిన్న ఇళ్లకు రూ.5 వేలు, పాక్షికంగా దెబ్బతిన్న ఇళ్లకు రూ. 3 వేలు నష్ట పరిహారాన్ని కోరుతున్నాము. మత్స్యకారులు, పేద రొయ్యల పెంపకం దారులు, చేనేత కార్మికులు, చిల్లర దుకాణ దారులు, చేతి వృత్తుల వారు చాలా నష్టపోయారు. వారందరినీ గుర్తించి వారందరికీ నష్ట పరిహారంతోబాటు అవసరమైన పనిముట్లు, విస్తృతంగా ఇవ్వాలని , వాటిని ఉచితంగా ఇవ్వాలని మేము డిమాండు చేస్తున్నాము.

భద్రాచలంలో మేము ఇంతకు ముందు చెప్పినట్లుగా 200 మందిని కాపాడి, విద్యుత్ షాకుకు గురై మరణించిన ఏడుకొండ లు కుటుంబానికి రూ. 5 లక్షల నష్టపహారం ఇవ్వాలని, అతనికి అవార్డు కూడా ఇవ్వాలని డిమాండు చేస్తున్నాము. అలాగే, గోదావరి ఎగువ ప్రాజెక్టులను సత్వరం పూర్తి చేసే చర్యలు చేపట్టాలని , ఇచ్చంపలి, ఎల్లంపల్లి, దేవాదుల, దుమ్ముగూడెం ప్రాజెక్టులను సత్వరం పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని మా పార్టీ తరఫున డిమాండు చేస్తున్నాను.

అలాగే పోలవరం నిర్మాణాన్ని ఆపి, దానికి ప్రత్యామ్నాయంగా నిపుణుల కమిటీని ఏర్పాటు చేయాలని మేము డిమాండు చేస్తున్నాము. అలాగే కరకట్టల నిర్మాణం చేపట్టాలి. బలహీనంగా ఉన్న చోట్ల పరిపుష్టం

చేయాలి, కొత్త  కరకట్టల నిర్మాణం చేయాలి.      ఇందులో గోల్‌మాల్ జరుగకుండా  నిర్మాణాన్ని నాణ్యతను సక్రమంగా పర్యవేక్షించాలని మేము డిమాండు చేస్తున్నాము.   అందుకు గాను అవసరం అయిన సహాయాన్ని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండు చేసే  విధంగా మన సభ వ్యవహరించాలని, ప్రభుత్వం కూడా అలాగే వ్యవహరించాలని, ప్రభుత్వం  బాధ్యత ఎరిగి మసలాలని కోరుతూ నాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

ఛైర్మన్  :  విశ్వ రూప్ గారూ 10 నిమిషాలలో ముగించండి.

శ్రీ పి.  విశ్వరూప్ (ముమ్మిడివరం) :  అధ్యక్షా, పది నిమిషాలు సరిపోదండీ.  ఎందుకంటే మా ముమ్మిడివరం ప్రాంతం చాలా తీవ్రంగా నష్టపోయిన, వరదకు గురైన ప్రాంతం .  అందువల్ల 20 నిమిషాలు కనీసం అవకాశం ఇవ్వండి.

అధ్యక్షా, 6 వ తేదీ రాత్రి టివిలో  ఫ్లాష్  న్యూస్‌లో  ఈ ప్రాంతం గురించి  లంక మొత్తం వరదకు గురైందనే వార్త వచ్చింది.  వెంటనే ముమ్మిడి వరం  ప్రాంతంలో  ఉండే లోతట్టు ప్రాంతాలలో వరద నీరు ముంచివేసింది.  మేము  వారిని కళ్యాణ మండపాలలోకి, అదే విధంగా కమ్యూనిటీ హాల్సులోకి చేర్చడం జరిగింది.    అలాగే ముమ్మిడి వరం ప్రాంతంలో వరద వచ్చేప్పటికి  అర్ధరాత్రి  3 లేక 4 గంటలు  అయింది. అప్పుడు అక్కడకు మేము  చేరి  విజిట్ చేసే  టైం లేదు. అయినా,  సాధ్యమైనంత  మంది ఎక్కువ మంది ప్రజలకు  కమ్యూనిటీ హాల్సు ఏర్పాటు చేసి అందరినీ  సురక్షిత ప్రాంతాలకు తరలించడం జరిగింది.   అదే విధంగా 7 వ తేదీ ఉదయం  అన్ని గ్రామాలను పర్యటించే అవకాశం లేలు.  ముమ్మిడివరం టౌన్ చుట్టుప్రక్కల అంతా, ముమ్మిడి వరం టౌను మొత్తంలోనూ  వాటర్ రావడం జరిగింది.  ఇలాంటి పరిస్థితి  నాకు తెలిసి చరిత్రలో ఎప్పుడూ  లేదు.  నేను ఎప్పుడూ ఈ పరిస్థితి చూడలేదు.  తుఫానులు రావడం చూశాను గాని, ఈ విధంగా వరద రావడం ఇదే మొదటి సారి .  అందువల్ల  ఇది అక్కడి ప్రజలందరికీ కొత్త అనుభూతి.  వెంటనే నేను ఈ విషయమై అధికారులతో మాట్లాడి 7 వ తారీకు ఉదయం  గౌరవ ముఖ్యమంత్రి తో  మాట్లాడటం జరిగింది. అప్పుడు  వారు అమలాపురం రావడం జరిగింది.  అక్కడికి వచ్చి  వరదకు సంబంధించి సమీక్షించి వెంటనే  ముమ్మిడి వరం వస్తాను అన్నారు.  కానీ హెలికాప్టర్లు కూడా  అక్కడ ల్యాండ్  అయ్యే పరిస్థితి లేదు. రహదారులు పూర్తిగా కొట్టుకుపోయాయి.   పడవల మీద పర్యటించే పరిస్థితులు ఉన్నాయి.  లారీల మీద అయినా ముఖ్యమంత్రి  గారు ముమ్మిడివరం  రావడానికి ప్రయత్నించారు.   కానీ అక్కడి అధికారులు పరిస్థితులు తెలుసు కనుక ముఖ్యమంత్రి గారు వారిని అడిగితే, పోలీసు అధికారులు కూడా అక్కడకు వెళ్ల వద్దని  వారించడం మూలంగా ముఖ్యమంత్రి గారు , అక్కడకు వెళ్లలేక పోయారు.  అమలాపురం నుంచే సమీక్ష చేయడం జరిగింది.  ఆ విధంగా సమీక్షించి తగిన ఏర్పాట్లు ప్రభుత్వ పరంగా , పార్టీ పరంగా ఏమి చేయాలో అధికారులు  ఆ విధంగా చేయాలని ఆదేశించారు అన్న  సంగతి మీకు చెప్పవలసిన అవసరం ఎంతైనా ఉంది. వెంటనే 7 వ తేదీన అధికారులు పడవల ద్వారా , లారీల ద్వారా  ఆ ప్రాంతాలకు  8 వ తేదీన చేరుకుని ఆ ప్రాంతాలలో  తిరిగి , వెంటనే ఎమర్జెన్సీ రిలీఫ్  కోసం ప్రభుత్వం ఏమి చేయాలో  నిర్ణయించుకుని, ప్రజలను ఏ విధంగా ఆదుకోవాలి  అన్న విషయాలను  మేమంతా ఆలోచించి,  తక్షణ సహాయం కింద, లక్ష వాటర్ ప్యాకెట్సు, ఒక లక్ష ఫుడ్ ప్యాకెట్సు,  20 వేల పాల ప్యాకెట్సు చొప్పున ప్రతి రోజూ  అవసరమని నిర్ణయించాము.  ఆ విధంగా ఇవ్వాల్సి ఉందని  మేము ప్రభుత్వాన్ని  కోరడం జరిగింది.  వెంటనే ప్రభుత్వం దానికి అంగీకరించి

ప్రజలను ఆదుకోవడం కొరకు ఏ విధమైన సహాయం చేయడానికికూడా వెనుకాడవద్దని ఆదేశాలు ఇవ్వడం జరిగింది.

అదే విధంగా రిహెబిలిటేషన్ కేంద్రాలకు ప్రజలను తరలిస్తూ ప్రభుత్వాధికారులను , ప్రతి పంచాయత్‌లో ఇద్దరు సభ్యులను నామినేట్ చేసి వారి ద్వారా , గ్రామ కార్యదర్శి ద్వారా అధికారులు గ్రామాలలోని వారిని ఆదుకునేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందని తమకు తెలియజేస్తున్నాను.

అదే విధంగా 8 వ తేదీ ఉదయం ప్రభుత్వం ఇచ్చిన నూనె డబ్బాలు, వాటర్ ప్యాకెట్లు, పాల ప్యాకెట్లు, ఆర్థిక సహాయం కానీ ఈ విధంగా ప్రభుత్వం నుంచి కావలసిన అన్ని వసతులూ కూడా ముమ్మిడివరం కేంద్రానికి పంపడం జరిగింది. అక్కడ డి.ఎమ్.హెచ్.ఓ. ద్వారా మెడికల్ క్యాంప్స్ ఏర్పాటు చేసి ప్రజలలో వ్యాధులు ప్రబలకుండా అందరికీ మెడికేషన్ చేయించి, ఎమర్జెన్సీ మెడికల్ క్యాంప్స్ ఏర్పాటు చేయడం , అన్ని విధాలుగా ప్రజలను ఆదుకోవడం జరిగింది . పరిస్థితులను చూసిన వెంటనే ప్రభుత్వం తక్షణం స్పందించి ప్రజలను ఆదుకోవాలన్న ఆదేశాలను జారీ చేయడం కూడా జరిగింది. 8 వ తేదీన ప్రతి పంచాపయితీ నుంచి, ప్రభుత్వం నుంచి తెప్పించిన వాటర్ ప్యాకెట్లు, ఆహార ప్యాకెట్లు, పాలప్యాకెట్లు ప్రభుత్వ అధికారుల ద్వారా, ప్రతి పంచాయతీకీ, ఒకే విధంగా ఎటువంటి పక్షపాతం లేకుండా ప్రజలందరికీ పంపిణీకి ఏర్పాటు చేయడం జరిగింది.

అలాగే కమ్యూనిటీ కిచెన్సును ఏర్పాటు చేసి , వాటికి కావలసిన రైస్, నూనె, కాయగూరలు కొనేందుకు డబ్బు రూ. 2 వేల నుంచి 5 వేల వరకూ ఇచ్చి ప్రజలకు తాత్కాలిక భోజనం పెట్టి ఆదుకోవడం జరిగింది. మరొక విషయం పార్టీ యంత్రాంగం , ప్రభుత్వ యంత్రాంగం, రెవిన్యూ యంత్రాంగం అంతా కూడా కలసి ప్రజలకు ప్రాణ నష్టం జరగకుండా కాపాడటం కోసం చర్యలు తీసుకోవడం జరిగింది. ప్రతి పంచాయతీలో దాదాపు 4 లేక 5 కమ్యూనిటీ కిచెన్సు ఏర్పాటు చేసి , వాటికి కావలసిన డబ్బు ఇచ్చి ప్రజలను ఆదుకోవడం కూడా జరిగింది. అయితే, కొంత మంది ప్రతిపక్ష నాయకులు ఆ ప్రాంతం తాత్కాలికంగా పర్యటించి ప్రజలలను ఆదుకోలేదని, ఆహారం ఇవ్వలేదని చెప్పడం జరిగింది. అది చాలా బాధాకరం .

నేను చెప్పేది గౌరవ సభ్యులు ప్రతిపక్షం వారు మాట్లాడుతూ వక్కలంక అనే గ్రామంలో ఆహారం కూడా అందలేదని అన్నారు. వక్కలంక గ్రామం తీవ్రంగా నష్టపోయిన మాట వాస్తవం . పూర్తిగా రహదారులు తెగిపోయాయి. పడవలమీద కూడా ఆ ప్రాంతం చేరుకోలేని పరిస్థితి ఉంది. అయినా ఆ పరిస్థితులలో పడవల మీద అక్కడకు చేరుకుని ముగ్గురు గ్రామాధికారులను అక్కడకు పంపించి 5 వేల ఆహార ప్యాకెట్లు ఇవ్వడం, అదే విధంగా కమ్యూనిటీ కిచెన్సు ఏర్పాటు చేసి 20 వేల బస్తాల రైస్, వారికి కావలసిన ఇతర ఆర్థిక సహాయం, రూ. 5 వేల చొప్పున గ్రామానికి పంపించడం జరిగింది. గ్రామ సర్పంచ్ టిడిపి పార్టీ వ్యక్తి అనే కక్షతో కాంగ్రెస్ పార్టీ వారికి సహాయం అందించడం, టిడిపి వారికి ఇవ్వక పోవడం అనేది ఏమీ చేయలేదు. అందరికీ ఆహారం, సహాయం చేయడం మేము చేశాము.
మ.12.30

కాంగ్రేస్ వారు తెలుగుదేశం పార్టీ వారికి ఆహారం కూడా ఇవ్వలేదని చెప్పడం ఇది అంతా అవాస్తవం .

(అంతరాయం)

నేను చెబుతున్నాను మీరు వినండి, మీరు ప్రజలను కేవలం మీ పార్టీ కార్యకర్తలను తప్పించడం కోసం, లాటి చార్జి చేయించలేదు, పోలీసులను ప్రక్కన పెట్టించాము. అధికార యంత్రాంగానికి సహకరించకుండా రెవెన్యూ యంత్రాగానికి సహకరించకుండా ప్రభుత్వ సహాయాన్ని ప్రజలకు అందకుండా తెలుగుదేశం పార్టి నాయకులు ఎక్కడికక్కడ ప్రజలను రెచ్చగొట్టి తుఫాను కూడా రాజకీయం చేసిన ఘనత తెలుగుదేశం పార్టీ నాయకులకు వుంది.

(అంతరాయం)

ముమ్మిలను చెప్పనీయండి, మాకు మాట్లాడే అవకాశం లేదా? మా ప్రాంతం అంతా నష్టపోయింది దానిని ఏ విధంగా అయినా ఆదుకోవాలని మేము ప్రభుత్వాన్ని అడుగుతావుంటే మీరు ఏమిటి మధ్యలో, మీరు రాజకీయం చేయవద్దు . 7వ తారీఖున ఉదయం వరద వస్తే మధ్యాహ్నానికి ముఖ్యమంత్రిగారు వచ్చి అమలాపురంలో సమీక్షించి ప్రజులకు రిహాబిలిటేషన్ ఏర్పాటు చేసి డబ్బుకు వెనుకాడకుండా ఎంత ఖర్చు అయినా ఫర్వాలేదు ప్రజలను ఆదుకోండి అని చెప్పారు. 7వ తారీఖున ముమ్మిడివరంలో హెలీకాప్టర్ ల్యాండ్అవడానికి లేని పరిస్థితి, స్కూల్ బిల్డింగ్, కాలేజి బిల్డింగ్లో నీటిలో మునిగిపోయిన పరిస్థితి. ముఖ్యమంత్రిగారు రాలేని పరిస్థితి. మేము రాత్రి, పగలు కష్టపడి ప్రజలను ఆదుకుంటే, తెలుగుదేశం పార్టీ వారు జండాలు పట్టుకొని వచ్చి కేవలం విహార యాత్రలగా పర్యటించి ప్రజలను పరామర్శించాము అంటే వాళ్లకి వరద ప్రాంతాల్లో ఎంత ఆసక్తి వుందో ఈ విషయంలో అర్ధం అవుతుంది. ఇది కేవలం తెలుగుదేశం పార్టి వారు రాజకీయం చేసి కొన్ని పత్రికల్లో యాంటీ న్యూస్ రాయించి కార్యకర్తలను రెచ్చగొట్టి రిహాబిలిటేషన్లో కొంతమంది పోలీసులను అడ్డుకున్న మాట వాస్తవమా, కాదా నేను అడుగుతున్నాను. ఈ వరదలువల్ల ముమ్మిడివరం మండలం మొత్తం మండలం నీటి మునిగిపోతే నీట మునిగిన రెండు రోజులకే కాట్రేనికోన మండలం మొత్తం మునిగిపోయింది.

(అంతరాయం)

SRI E.DAYAKAR RAO: Point of order, Sir.

CHAIRMAN:Please sit down,Dayakar Rao Garu.

శ్రీ పి.విశ్వరూప్: అధ్యక్షా, ప్రభుత్వం అన్ని విధాల ప్రజలను ఆదుకొంది. గతంలో ఎన్నడు లేని విధంగా పాలప్యాకెట్లు అడిగిన వెంటనే ముమ్మ డివరం నియోజకవర్గానికి ప్రతిరోజు 25 వేల పాల ప్యాకెట్లు ప్రతి ఒక్కరికి మేము అందచేశాము. కొన్ని ప్రాంతాలలోపడవలు కూడా వెళ్లకపోతే స్వచ్ఛంధంగా అధికారులు రిస్కు తీసుకొని పడవల్లో పంపించి ప్రజలను ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో పనిచేశాము. అయినప్పటికి ప్రత్యక్షంగా మీరు వచ్చి ప్రజలను రెచ్చగొట్టిన తరువాత కొన్ని కొన్ని సంఘటనలు నిజంగా మాకు బాధించాయి. కాట్రేనికోన మండలం మునిగిపోవడం జరిగింది. కాట్రేనికోన మండలం మళ్లీ వెళ్లి ఎమర్జెన్సీగా అధికారులతో మాట్లాడి ప్రజలను కాపాడాలని కావలసిన రైస్, కిరోసిన్, గ్యాస్ అదే విధంగా ఆర్ధిక సహాయన్ని ప్రభుత్వం నుంచి తీసుకొని ఆ ప్రజలను ఆదుకొన్నాము. ఇవాళ ఇంకా 10 శాతం గ్రామాలు నీటిలో ఉన్నాయి. నిన్న కూడా నేను అధికారులతో, జిల్లా కలక్టరు, ఇన్చార్జీ మంత్రిగారితో మాట్లాడి వెంటనే 20 కిలోలు బియ్యం, 5 లీటర్లు కిరోసిన్ ఇచ్చి ప్రజలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. వెంటనే సబితాఇంద్రారెడ్డి ఆదేశాలు ఇచ్చి

ఎంఎల్ఏలు ఎంత చెబితే అంత రైస్ ఇవ్వండి, ప్రజలను ఆదుకోవాలని చెప్పడం జరిగింది. ఆ విధంగా మేము ప్రజలను ఆదుకుంటూవుంటే ...................

(అంతరాయం)

గతంలో తుఫాను వచ్చిన వరదలు వచ్చినప్పుడు ఏ విధంగా తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు తుఫాను బియ్యాన్ని పంచారో తెలియనిది కాదు. ఇవాళ మేము పక్షపాతం లేకుండా

(అంతరాయం)

ఇది రాజకీయం కాదు, నేను ఎప్పుడు మీకు అడ్డుతగలలేదు. మీరు అన్ని అవాస్తవాలు మాట్లాడారు, మేము విన్నాము, ఇవాళ మాకు అవకాశం వచ్చింది మాట్లాడనీయండి. అసలు ఏటి గట్టులు తెగిపోవడానికి కారణం ఎవరు? గత 9 సంవత్సరాలు పరిపాలన చేసిన తెలుగుదేశం ప్రభుత్వం ఈ ఏటిగట్ల మీద మరమత్తులు చేయకపోయిన నిర్లక్ష్యం ఫలితంగానే ఇవాళ వరదలు వచ్చాయి ఇది వాస్తవం కాదా? 9 సంవత్సరాలు పరిపాలనలో తెలుగుదేశం ప్రభుత్వం ఏటిగట్లు గురించి ఏ విధంగా చర్యలు తీసుకున్నారో చెప్పవలసిందిగా కోరుతున్నాను. మీరు ఏమి చేశారు? దానివల్ల ఇవాళ వరదలు వచ్చాయి, ఇవాళ ఏటిగట్లు ఇంత బలహీనంగా ఉన్నాయి అంటే గత 9 సంవత్సరాల కాలంలో ఈ నాడు ఏటి గట్లు కాని గోదావరి కట్టలు కాని ఇంత వీక్‌గా ఉన్నాయి అంటే 9 సంవత్సరాల కాలంలో కరకట్టలు మీరుఅభివృద్ధి చేశారా? నేను అడుగుతున్నాను. గతంలో మీరు చేసిన పాపల ఫలితమే ఈ నాడు వరదలు వచ్చాయి.

(అంతరాయం)

మ.12.40

అధ్యక్షా, వాస్తవాలు చెబుతానంటే వీరికి బాధ ఎందుకు సర్? గతంలో ఎప్పుడైనా మీరు ఈ ఏటిగట్లు పటిష్టపరిచారా? ఇందుకోసం ఎంతమొత్తం కేటాయించారు? ఈ నెల పదవ తేదీన గౌరవ ముఖ్యమంత్రిగారు, సోనియాగాంధీగారు అమలాపురం వచ్చినప్పుడు ఈ ఏటిగట్లమీద సమీక్ష జరిపి, సీతాపతిరావుగారితో మాట్లాడి రూ.350 కోట్లు తక్షణమే ఏటిగట్లు కోసం ఎనౌన్స్ చేసిన విషయం మీకు తెలియదా? గౌరవ ముఖ్యమంత్రి గారు రూ.350 కోట్లు ఎనౌన్స్ చేశారు, మీరు వినండి. ఇంత విపత్తు జరిగితే వెంటనే సోనియాగాంధీగారు, ముఖ్యమంత్రిగారు రాష్ట్రానికి వచ్చి ఏరియల్ సర్వే నిర్వహించి వరదగట్ల మరమ్మత్తుల కోసం రూ.350 కోట్లు కేటాయించిన ఘనత రాజశేఖరరెడ్డిగారి ప్రభుత్వానికి దక్కుతుంది. ఈ వరదల్లో నా నియోజకవర్గం లోని ముమ్మిడివరం మండలం, కాట్రేనికోన మండలాలకు తీవ్రంగా నష్టం వాటిల్లింది. ముమ్మిడివరం మండలానికి గత సంవత్సరం కూడా వరదలవల్ల తీవ్ర నష్టం జరిగింది. నా నియోజకవర్గంలోని మూడు మండలాలకు ఇన్సూరెన్స్ ప్యాకేజ్ ఇవ్వాలి. నేను కోరేదేమంటే తక్షణమే ఇన్సూరెన్స్ అధికారులతో మాట్లాడి వెంటనే ఇన్సూరెన్స్ ఇప్పించి రైతులను ఆదుకోవాలి. నా ప్రాంతంలోని ప్రతి ఇళ్లు నీటమునిగి పూర్తిగా డ్యామేజ్ అయ్యాయి. ఆవిధంగా డ్యామేజ్ అయిన ప్రతి ఇంటికి రూ.2,000, వెస్సల్స్‌కు రూ.1,000, మొత్తం కలిపి రూ.3,000 అందచేయాలి. పెంకుటిళ్లు కూడా వరదలవలన తీవ్రంగా దెబ్బతిన్నాయి. పాక్షిక డ్యామేజ్‌క్రింద వాటికి రూ.1250 మరియు రూ.1,000 మొత్తం కలిపి రూ.2,250 అందచేయాలి. అదేవిధంగా డాబాలలో కూడా పూర్తిగా నీరు నిండిపోవటం జరిగింది.

శ్రీ కె. సుబ్బారాయుడు: ఎమ్.ఎల్.ఎ.గారు ఎంత చెబితే అంత ఇవ్వమని కలెక్టర్‌ను ఆదేశించారని ఇప్పుడే వారు చెప్పారు. మరలా మీరే ఇవ్వమంటారేమిటి? ఒక్కసారి వారేమి చెప్పారో రికార్డ్ చూడండి. వారు సభను తప్పుదోవ పట్టిస్తున్నారు.

ఛైర్మన్: సుబ్బరాయుడుగారూ, మీరు కూర్చోండి.

శ్రీ పి. విశ్వరూప్: అధ్యక్షా, సుబ్బరాయుడుగారికి చెప్పండి. వారు సీనియర్ మెంబర్, గతంలో మంత్రిగా కూడా పనిచేశారు. వారెందుకు మాటమాటకు అడ్డుతగులుతున్నారు? ఆయనకు అవకాశం వచ్చినప్పుడు ఆయన్ను మాట్లాడమనండి. సాధ్యమైనంత ఎక్కువ సహకారం అందించి వరదలవల్ల దెబ్బతిన్న ప్రజలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని రిక్వెస్ట్ చేస్తున్నాను. తక్షణ సాయం క్రింద సి.ఎమ్.గారు కరకట్టల మరమ్మ త్తుల కోసం రూ.350 కోట్లు ఇచ్చినందుకు నా ధన్యవాదాలు. గౌరవనీయులైన శ్రీమతి సోనియాగాంధీగారు అమలాపురం, ముమ్మిడివరం ప్రాంతాల్లో ఏరియల్ సర్వే నిర్వహించినందుకు వారికి నా అభినందనలు తెలియచే స్తున్నాను. వరదలపై మాట్లాడే అవకాశం కల్గించినందుకు తమకు ధన్యవాదాలు తెలియచేస్తూ శెలవుతీసుకుం టున్నాను.

శ్రీ చాడా వెంకటరెడ్డి: అధ్యక్షా, ఆగస్ట్ 2వ తేదీనుండి 6వ తేదీవరకు మన రాష్ట్రాన్ని వరదలు అతలాకు తలం చేశాయి. గతంలో అనేక సందర్భాలలో ఇటువంటి వరదలు, తుఫాన్లు వచ్చినప్పటికీ ఈసారి అకస్మాత్తుగా ఊహించని పద్ధతుల్లో అనూహ్యంగా వచ్చాయి. అధ్యక్షా, సభలో ప్రధాన ప్రతిపక్షం, అధికార పక్షాలు వాదోపవాదాలు చేసుకుంటూపోవటం చాలా అన్యాయంగా ఉన్నది. ఎదురుదాడి పద్ధతిలో పోవటం జరుగు తోంది. వారు గతంలో అధికారంలో ఉన్నారు, వీరు ఇప్పుడు అధికారంలో ఉన్నారు. గతంలో మీరేమి చేశా రు, ఇప్పుడు మీరేమి చేశారు అనే పద్ధతిలో సభ జరుగుతోంది. ఇప్పుడు జరుగుతున్న పని అది. సహాయ చర్యల్లో ఎక్కడ విఫలమయ్యారో విధానపరంగా చెప్పవలసిన బాధ్యత ప్రతిపక్ష పార్టీలందరిపైన ఉన్నది. ప్రజలు నమ్మి అధికారం ఇచ్చారు కాబట్టి ప్రభుత్వం తప్పనిసరిగా బాధలలో, ఆవేదనలో ఉన్న ప్రజలను ఆదుకో వాలి. అందువలన ఈ సమస్యను రాజకీయం చేయవలసిన అవసరం లేదని భావిస్తున్నాను. గతంలో ఎన్నడూ లేనివిధంగా మహారాష్ట్ర, కర్ణాటక, ఒరిస్సాలలో భారీ వర్షాలు కురవటంవలన నదులన్నీ ఒక్కసారిగా ఉప్పొంగే పరి స్థితి వచ్చింది. ఈ రాష్ట్రాన్ని కూడా తుఫాను ముంచెత్తింది. కనీవినీ ఎరుగని రీతిలో, ఊహకు అందని రీతిలో మన రాష్ట్రంలో ఉన్నటువంటి గోదావరి, కృష్ణా, పెన్‌గంగా, వంశధార, నాగావళి తదితర నదులన్నీ పరీవా హక ప్రాంతాలనుదాటి ప్రవహించటంవలన ఆ వరదల్లో ప్రజలు నష్టపడిన విషయాన్ని మనందరం ఈనాడు చర్చించుకుంటున్నాము. మంత్రిగారు నోట్ కూడా ఇచ్చారు. దానిని పూర్తిగా స్టడీచేసే అవకాశం లేన ప్పటికీ దానిని చూసి, మేము తిరిగి చూసినటువంటి మరియు తెలుసుకున్నటువంటి అంశాలను పరిగణనలోకి తీసుకుంటే మొత్తం మీద ఇది జాతీయ విపత్తుగా, మన రాష్ట్రానికి ఊహించని నష్టం జరిగిన పరిస్థి తిగా మేము భావిస్తున్నాము. కేంద్రప్రభుత్వంనుండి సోనియాగాంధీగారు వచ్చినప్పుడు రూ.200 కోట్లు, ప్రధానమంత్రిగారు వచ్చినప్పుడు రూ.200 కోట్లు, మొత్తం రూ.400 కోట్లు ఆర్థికసహాయం ఇస్తున్నట్లుగా ప్రక టించారు. ఇది సరిపోతుందని మేము భావించటంలేదు. కనీసం దీనిని రూ.1000 కోట్లకు పెంచటానికై శాసన సభద్వారా తీర్మానంచేస్తే బాగుంటుంది. దీనిని జాతీయ విపత్తుగా గుర్తించాలని శాసనసభలో ఒక తీర్మానంచేసి కేంద్రప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తే బాగుంటుందని నేను భావిస్తున్నాను. ప్రధానంగా నదీ పరీవాహక ప్రాంతాలైన ఆది

లాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం జిల్లాలు తెలంగాణాలో, అదేవిధంగా కోస్తా జిల్లాలలో పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి, విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలు తీవ్రంగా నష్టపడిన విషయం తెలిసినదే. 467 మండలాలు, 6,509 గ్రామాలు తీవ్రంగా నష్టపోయాయని ప్రభుత్వ లెక్కలే చెబుతున్నాయి. సర్వే పూర్తిచేసిన ఫైనల్ రిపోర్ట్ సబ్‌మిట్‌చేస్తే ఆ సంఖ్య ఇంకా పెరగటానికి అవకాశం ఉన్నది. 2,12,499 హెక్టార్లలో పంట నష్టం జరిగిందనేది ప్రభుత్వ లెక్కలే చెబుతున్నాయి. చెరువులు, కుంటలు, రహదార్లు, పశుసంపద, గొర్రెలు, మేకలు, చేపలు పట్టుకునే మత్స్యకారులు అనేకమంది మృత్యువాత పడ్డట్లు రిపోర్ట్‌లో పొందుపరచారు. పునరావాస కార్యక్రమాల్లో, సహాయక చర్యల్లో ప్రభుత్వం సకాలంలో స్పందించిందా, లేదా అనే మీమాంసపై ప్రధానంగా చర్చ జరుగుతోంది.

మ.12.50

అయితే దీనికి సంబంధించి ప్రధానంగా నేను అభిప్రాయపడేదేమిటంటే, మనం సాంకేతిక పరిజ్ఞానం వెల్లివిరుస్తున్న ప్రపంచంలో ఉన్నాము. తుఫాను హెచ్చరికలు ఉన్నాయి. అన్నీ ఉన్నాయి. నేను ఒకటి, రెండు వరద పునరావాస కేంద్రాలలో స్వయంగా పరిశీలించాను. భద్రాచలం ఇంకా ఇతర ప్రాంతాలలో మా పార్టీకి సంబంధించిన నాయకులు వెళ్లి వచ్చారు. పునరావాస కేంద్రాలలో ఉన్న మహిళలు, పెద్దమనుషులు చెప్పిందేమిటంటే, ఇంత పెద్ద వరద వస్తుందని ఊహించలేదు. ఒకేసారి వరద వచ్చిందిఅని. కొందరు చెప్పిందేమిటంటే, మాకు ముందుగా చెప్పి ఉంటే, మా సామాగ్రిని తీసుకొని పోయేవారము అని. అలా చెప్పలేకపోయారని, దాని వల్ల కొంత కోల్పోయామని వారు ఆవేదన వ్యక్తంచేశారు. అయితే, ప్రభుత్వం వైపు నుండి అధికార యంత్రాంగాన్ని కదిలించడంలో ప్రయత్నం చెయ్యలేదా? చేసినప్పటికీ ప్రభుత్వ యంత్రాంగం కదలలేదా అనేది ప్రధానమైన అంశం. దీనిని బట్టి చూస్తే అధికార యంత్రాంగంలో కొంత మానవతా దృక్పథంతో పనిచేసే ఆలోచన లేదని స్పష్టం అవుతుంది. అలాగే ఖమ్మం జిల్లాకు సంబంధించి మరియు భద్రాచలంకి సంబంధించి ఎక్కువగా ముంపుకు గురయ్యే పరిస్థితి వచ్చింది. బూర్గంపహాడ్, భద్రాచలం నియోజకవర్గాలలో నిజంగా చెప్పాలంటే గోదావరి జలాలను మనం వినియోగించుకుంటే ఇంత నష్టం జరిగేది కాదని నేను అభిప్రాయపడుతున్నాను. గోదావరి జలాలను వినియోగించుకోవడంగురించి, వాటికి తగిన ప్రాజెక్టులను నిర్మాణం చేయడం గురించి గతంలో నుంచీమేము చెబుతూ వస్తున్నాము. ప్రాజెక్టులు కట్టుకొని ఉంటే వాటి నీటిని ఉపయోగించుకొని ఉంటే ఇప్పుడు ఇంత నష్టం జరిగేది కాదని మా అభిప్రాయం. వరదలు కాని తుఫానులు కాని ఇంత పెద్దఎత్తున వచ్చి రాష్ట్రమంతా అతలాకుతలం అయ్యే పరిస్థితి వచ్చింది. అయితే, ఇంకా కొన్ని జిల్లాలలో కరవు ఉంది. అక్కడ మాకు వర్షాలు లేవని, వర్షపాతం తక్కువగా ఉందని చెప్పుకునే పరిస్థితి కూడా ఉంది. ఒకవైపు తుఫానులు వచ్చాయి. మరొకవైపు కరువు పరిస్థితులు ఉన్నాయి. ఒకవైపు తుఫానులతో నష్టం ఉంటే మరొక వైపు కరువుతో నష్టం జరుగుతున్నది.ఈ రెండింటి మధ్య రాష్ట్రం కొట్టుమిట్టాడుతున్న సందర్భంలో తగిన చర్యలు తీసుకోవడం కోసం గోదావరి జలాలకు సంబంధించి సద్వినియోగపరచుకోవడానికి ప్రభుత్వం కొన్ని ప్లాన్స్ వేసుకొని అవన్నీ సకాలంలో కట్టడానికి ప్రయత్నం చెయ్యడం అవసరం. అయితే, భద్రాచలంకి సంబంధించి మేము స్వయంగా చూసింది ఏమింటటే, అసలు శ్రీరాముడు దగ్గర నీళ్లు వచ్చాయా లేదా అనేది స్వయంగా వెళ్లి చూసాము. దానికి ప్రధాన కారణం చూస్తే స్లూయిస్ లూజ్ అయి మొత్తం నీరంతా భద్రాచలం ఊళ్లోకి వెళ్లిపోయింది. దానితో అక్కడ శ్రీరాముని గుడి మెట్టు వరకు నీరు చేరింది. మేము దీనికి సంబంధించి జిల్లా కలెక్టర్ మరియు మున్సిపల్ కమీషనర్‌ను అడిగితే వారు చెప్పిన పరిస్థితి ఏమిటంటే స్లూయిస్ లూజ్ అయినందువల్ల ఈ పరిస్థితి వచ్చిందని తెలియజేశారు. అందువల్ల సమస్య ఏమిటంటే, పోలవరం కడితే మొత్తం మునిగిపోతుందా లేదా అనేది ఏమైనప్పటికీ మొత్తం

మీద నేను చెబుతున్నది ఏమిటంటే, పోలవరం ఎంతవీలైతే అంత ఎత్తు తగ్గించడానికి నిర్ణయం చేయడం సబబుగా ఉంటుందనేది నేను అభిప్రాయపడుతున్నాను. అలాగే, భద్రాచలంలో శ్రీరాముని మెట్టువరకు నీరు వచ్చిన పరిస్థితి చూస్తే అక్కడ స్లూయిస్ లూజ్ అయ్యిందంటే దానికి కారణం వాటికి సంబంధించిన పనిముట్లను ఎవరో ఎత్తుకొనిపోతే అలా జరిగిందని. దొంగతనంఎలా జరిగిందంటే దానికి వారు చెప్పిన కారణం మా వాళ్లు కాపలా ఉన్నారు అయినప్పటికీ రెండు,మూడు పనిముట్లు లేకుండా పోయినందువల్ల ఆ పరిస్థితి వచ్చిందని చెప్పారు. అందువల్ల నేను ఈ సందర్భంగా అభిప్రాయపడేది ఏమిటంటే, ఈ రకమైన పద్ధతులలో గోదావరి జలాలను వినియోగించుకోవడం ద్వారా వరదలను కొంతవరకూ తగ్గించుకునే అవకాశం ఉంది. తద్వారా చాలా మెట్టప్రాంతాలకు నీరు అందించే లక్ష్యంగా మనం కృషి చెయ్యడం సబబుగా ఉంటుందని నాకున్న అభిప్రాయం. అందువల్ల మేము పదేపదే మా సి.పి.ఐ పార్టీ తరపున చెబుతున్నాము. ప్రాధాన్యత క్రమంలో ప్రాజెక్టులను నిర్మించాలని, వీలైనంతవరకూ ప్రజలకు ప్రయోజనాలను చేకూర్చే పద్ధతులలో ప్రాజెక్టుల నిర్మాణం జరగాలని మేము కోరుకుంటున్నాము. అందువల్ల మీరు ఆ దిశలో ప్రయత్నం చెయ్యాలని కోరుతున్నాను. ప్రధానంగా చూస్తే ఈ ఖమ్మం జిల్లాలోని పురుషోత్తమపట్నం కాని సారపాకలో కాని చూస్తే ఈ రెండు మండలాలలో మిర్చినారుకు మొత్తం వరద పట్టుకొని పోవడం వల్ల అది అక్కరకు రాకుండా పోయింది.వాళ్లు అసలే దళితులు, బలహీనవర్గాలకు చెందినవారు. వారు వంద గ్రాములు రు. 2100 పెట్టి కొన్నారు. ఈ మిర్చినారు అక్కరకు రాకుండా పోయినందువవల్ల వారి బ్రతుకులు బజారుపాలైన పరిస్థితి ఉంది. అందువల్ల వారిని ఆదుకోడానికి విత్తనాలను సబ్సిడీ ధరలపై సరఫరా చెయ్యాలి. మరియు వారికి నష్టపరిహారం ఇచ్చే పద్ధతి జరగాలి. వారు కొన్న ధరలకు సంబంధించిన బిల్స్ కూడా చూపించారు. అందువల్ల వారు పూర్తిగా కోలుకోవాలంటే వారికి సంబంధించి తప్పనిసరిగా సబ్సిడీ పై విత్తనాలు సరఫరా చెయ్యాలి. సారపాకలో చూస్తే ప్రతి సంవత్సరం వరదలు రావడం వాళ్ల గుడిసెలు మునిగిపోవడం వారు ఖాళీ చేసి బయటకి వెళ్లడం, ప్రతి సంవత్సరం జరిగే తంతే ఇది. వారికి ప్రతి సంవత్సరం అలవాటే ఇది. కాబట్టి వారికి ఇది ప్రతిసంవత్సరం తప్పని పరిస్థితిగా మారిపోయింది.దీనివల్ల వారు ప్రతి సంవత్సరం ఆవేదన చెందుతున్నారు. రోజు చస్తే ఎవరు ఏడుస్తారు అనే సామెత లాగ వారికి ప్రతి సంవత్సరం ఈ వరద పరిస్థితుల వల్ల ఇబ్బంది పడే పరిస్థితి ఉంది. అందువల్ల వారికి ఎత్తుప్రాంతాలలో ఇళ్ల స్థలాలు ఇచ్చి పక్కా ఇళ్లు నిర్మించాలని వారు కోరుకుంటున్నారు. అలాంటి పద్ధతులలో వారికి తగిన చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నాను. తరువాత, 142 గ్రామాల నుండి అరవై అయిదు వేల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించిన పరిస్థితి ప్రభుత్వమిచ్చిన నోట్ ద్వారా కనబడుతుంది. భద్రాచలం ఏజెన్సీ గ్రామాలలోని ఎనిమిది మండలాలలో రెండు వందల గ్రామాలు నీట మునిగిపోయాయి. పది మండలాలు పాక్షికంగా దెబ్బతిన్న పరిస్థితి ఉంది. ఈ రకమైన పద్ధతిలో గిరిజన జిల్లాలలో కాని, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలలో కాని కోనసీమలో కాని శ్రీకాకుళం జిల్లాలో కాని చూస్తే నాగావళి నది వరదల వల్ల శ్రీకాకుళం పట్టణం అంతా జలమయమై లక్ష మంది నిరాశ్రయులైన పరిస్థితి కూడా ఉంది. అలాగే, అదిలాబాద్ జిల్లాకు సంబంధించి చూస్తే రెండు నెలల పాపతో సహా ఆరుగురు మరణించిన సంఘటన హృదయవిదారకమైనదిగా కనబడుతుంది. ఆసిఫాబాద్ డివిజన్‌లో వట్టివాగు ప్రాజెక్టు రక్షణ కోసం 236 అడుగులతో నిర్మించిన రింగ్‌రోడ్డు కూడా తెగిపోయి ఆ ప్రాంతంలో ఇబ్బందికరమైన పరిస్థితి ఏర్పడింది. అక్కడ ప్రజల ఇబ్బందులు చెప్పనక్కరలేదు. అలాగే, కరీంనగర్ జిల్లాలో మెట్టప్రాంతాలకు సంబంధించి మేము అనేక సంవత్సరాలుగా ప్రాజెక్టుల కోసం ఉద్యమాలు చేస్తున్న పరిస్థితి ఉంది. కరీంనగర్ జిల్లా అంటే శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ఉంది కదా అని అందరూ అనుకుంటారు. కరీంనగర్ జిల్లా అంటే ఎస్ ఆర్ ఎస్‌పి అనే పరిస్థితి వుంది. కాని కరీంనగర్ జిల్లాలో కూడా మెట్టప్రాంతం ఉంది. మా ఇందుర్తి నియోజకవర్గానికి సంబంధించి కొహెడ మండలంలోని సింగరాయ ప్రాజెక్టు ఉంది. దీనికి సంబంధించి గత శాసనసభలో బడ్జెట్ సమావేశాలలో ఒక ప్రశ్న

పై చర్చ కూడా జరిగింది. దానికి సంబంధించి గత సంవత్సరం తెగిపోతే తాత్కాలికంగా రింగ్‌బండ్ వేశారు. పర్మినెంట్‌గా ఎప్పుడు వేస్తారని ఇక్కడ అడిగితే సంబంధిత మంత్రి శత్రుచర్ల విజయరామరాజు గారు జూన్ నెలలో వేయిస్తామని నిండు సభలో హామి ఇచ్చారు. ఆ హామి ఏమయ్యిందని అడుగుతున్నాను. ప్రభుత్వం వైపు నుండి నిండు సభలో హామి ఇస్తే అది ఇంతవరకూ అమలు కాకపోతే టెండర్స్ పేరుతో కాలయాపన జరిగితే అది ఇవ్వాళ మళ్లీ రింగ్‌బండ్ తెగిపోయే పరిస్థితి వచ్చింది. దీనివల్ల అక్కడి ప్రజలు మాకు నీళ్లు రావు. వచ్చినవ ఆ నీళ్లు కూడా ఎండిపోయాయి. అందువల్ల మా పరిస్థితి ఏమిటని అధికారుల నిర్లక్ష్యం గురించి ప్రజాప్రతినిధులను నిలదీసే పరిస్థితి ఉంది. ప్రజాస్వామ్య యుతంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులకు నిండు సభలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడంలో ప్రభుత్వానికి అధికార యంత్రాంగంపై సరైన పట్టు లేదని, ప్రభుత్వ యంత్రాంగాన్ని పనిచేయించడంలో ఈ ప్రభుత్వం విఫలమవుతుందని మమ్మల్ని ప్రభుత్వాన్ని ప్రజలు నిలదీస్తున్న పరిస్థితి ఉంది. ఈ హామీని నిలబెట్టుకోవాలని నేను ఈ సందర్భంగా ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తున్నాను. అలాగేవిశాఖపట్నానికి సంబంధించి మన్యంలో 8 మంది కొండచరియలకు బలైన పరిస్థితి ఉంది. అరకు మండలం కోడిపుంజువలసలో అర్ధరాత్రిపూట కొండచరియలు విరిగి అక్కడున్న ఇళ్లపైబడి బండరాళ్ల క్రింద మొత్తం 35 మంది సజీవ దహనమైన పరిస్థితి చాలా హృదయవిదారకమైనది.

మ. 1.00

అలాగే ఆఖరి దశలో 500 గ్రామాలలో పంచాయితీ ఎన్నికలు వాయిదా పడ్డ పరిస్థితి ఉంది. శ్రీకాకుళంలో గతంలో గండి పడిన వాటిని పూడ్చిన వాటికి గండ్లు పడ్డాయి. దాని వల్ల పదివేల ఎకరాలలో ఇసుక మేటలు వేయడం వల్ల పంట నష్టం జరిగింది. శ్రీకాకుళంలో కరకట్టలు నిర్మించకపోవడం విచారకరము. జి.కె. వీధి మండలంలో గిరిజన బాలికల పాఠశాలలో రూముల నుండి వర్షం నీరు లీకేజ్ అయి కూలిపోయే పరిస్థితి ఉందని పిల్లలు ఆవేదన వ్యక్తం చేశారు. వారికి మానసిక స్థైర్యం నింపడానికి తక్షణమే చర్యలు చేపట్టాలి. వారికి సరైన విద్యను అందించాలి. లంకపాకలవంకలో వంతెన కూలింది. అందువల్ల ఒరిస్సా, ఛత్తీస్‌ఘడ్, భద్రాచలానికి సంబంధాలు తెగిపోయాయి. వెంటనే వంతెన నిర్మించాలి. భద్రాచలానికి సంబంధించి కరకట్ట కొంత ప్రాంతానికి నిర్మించబడింది. దానిని సారపాక నుండి , కిన్నెరసాని బ్రిడ్జి నుండి బూర్గంపాడు వరకు కరకట్ట నిర్మించినట్లయితే ఈ వరద నివారణకు కొంత పరిష్కారం చేయగలిగినట్టు అవుతుంది. దాని గురించి ముఖ్యమంత్రిగారు కరకట్టలు నిర్మాణం చేయాలని ప్రకటన చేశారు. దానికి సంబంధించి అవినీతి ఉంటుందంటే కష్టం . అవినీతి లేకుండా చేయడానికి ప్రయత్నం చేయాలి. ఇంట్లో ఎలుకలున్నాయని ఇల్లు తగులపెట్టవలసిన అవసరం లేదు, ఎలుకలు లేకుండా చూసుకోవాలి. అవినీతిని తగ్గించాలి. గౌరవ ముఖ్యమంత్రిగారు ఇక్కడే ఉన్నారు . కాబట్టి దీనిని జాతీయ విపత్తుగా గుర్తించి అఖిల పక్షం ఢిల్లీకి వెళ్లి కేంద్రానికి నివేదించాలి. వారికోసం కేంద్రం కనీసం రు.1000 కోట్లు ఇచ్చినట్లయితే బాగుంటుందని నా అభిప్రాయం . మరణించిన వారి సంఖ్య 131 అని అన్నారు. మరణించిన వారు ఎంతమంది అనేది కాదు. ముఖ్యమంత్రిగారు మరణించిన వారికి రు.50వేలు ప్రకటించారు. ప్రధానమంత్రిగారు రు.1లక్ష ప్రకటించారు. యాక్సిడెంటల్‌గా జరిగిన పరిస్థితి కాబట్టి ఇటువంటి విపత్తులో మరణించిన వారి కుటుంబాలను మానవతా దృ ష్టితో ఆదుకోవాలని రు. 3 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇస్తే బాగుంటుందని కోరుతున్నాను. ఎముకలు విరిగిన వారికి రు.50 వేలు, మామూలు దెబ్బలు తగిలిన వారికి రు.10 వేలు ఇస్తే బాగుంటుంది. చాలామంది రైతులు అప్పులు తీసుకొని విత్తనాలు కొని పంటలు వేసిన పరిస్థితి ఉంది. వారు ఇసుక మేటల వల్ల చాలా నష్టపోయారు. ఇసుక మేటలు తీయడానికి మా దగ్గర జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఉంది. దాని ద్వారా కూలీలకు పని కల్పించినట్లు అవుతుంది. ఈ పథకం ద్వారా ఇసుకను బయటకు పంపించే కార్యాచరణను రూపొందిస్తే

రైతు బాగుపడే పరిస్థితి ఉంది. వేలాది ఎకరాలలో ఇసుక మేటలు పెట్టిన పరిస్థితి ఉంది. ఈ పథకం లేని చోట్ల ఇబ్బంది అవుతుంది. ఇసుక మేటలు అనేవి 30 సంవత్సరాలుగా చూస్తున్నాను. మనం చెబుతాము. కాని మరల అమలయ్యే పరిస్థితి లేదు. ఇసుక మేటలు పెట్టిన రైతులు కార్యాలయాల చుట్టూ తిరిగి విసిగిపోయే పరిస్థితి ఉంది. రైతుల అప్పులు రీషెడ్యూలు చేయాలని, వడ్డీని రద్దు చేయాలని కోరుతున్నాను. గిరిజనులకు వందశాతం సబ్సిడీ పైన విత్తనాలు ఇవ్వాలని, మిగతా వారికి 50 శాతానికి తగ్గకుండా ఇవ్వాలని మా డిమాండు. పంట నష్టపోయిన వారికి ఎకరానికి రు.2500 ఇవ్వాలని, అరటి, చెరకు పంటకు రు.10 వేలు నష్టపరిహారం ఇవ్వాలని కోరుతున్నాను. పూర్తిగా దెబ్బతిన్న ఇండ్లకు రు.1500, పాక్షికంగా దెబ్బతిన్న వాటికి రు.750లని అన్నారు. మరల మారిన జి.ఒ. ప్రకారం వాటిని రు.2000, రు.1200గా మార్చారు. మొదట ఇచ్చిన వారికి రు.1500 ఇచ్చారు. మరల వారికి పెరిగిన జిఒ ప్రకారం మిగిలిన డబ్బు ఇస్తే బాగుంటుంది. ప్రభుత్వానికి మరల ఇవ్వాలంటే కష్టమే అయినప్పటికీ నష్టపోయిన వారి పరిస్థితి చాలా హృదయవిదారకంగా ఉంది. ఇండ్లు కూలిపోయి బజారుపాలైన వారిని ప్రభుత్వం ఆదుకోవాలి. ఇటువంటి జాతీయ విపత్తు, తుఫానులు ఊహించిన పరిణామాలు జరిగినప్పుడు పూర్తిగా కూలిపోతే రు.5000 ఇచ్చి, పాక్షికంగా కూలిన వారికి రు.2500ల వరకు పెంచే ఆలోచన చేయాలని కోరుతున్నాను. పక్కా ఇళ్లకు రు.25000, రు.40000 సరిపోవు. కనీసం రు.50 వేలు ఇస్తే తప్ప సరిపోవు. ఇందిరమ్మ ఆదర్శ గ్రామాలలో ఇళ్లకు రు.25 వేల నుండి రు.31 వేలకు పెంచడానికి ముఖ్యమంత్రిగారు ఆలోచన చేశారు. ఇండ్లు నిర్మించే కార్యక్రమాలు చేసినట్లయితే ప్రభుత్వానికి మంచిపేరు వస్తుంది. అలాగే సర్వస్వం కోల్పోయి నిరాశ్రయులైన వారికి ఖర్చుల క్రింద రు.500, పది లీటర్ల కిరోసిన్, 50 కేజిల బియ్యం ఇవ్వాలని కోరుతున్నాను. చెరువులు, కుంటలు, రోడ్లు, ప్రభుత్వం బిల్డింగ్సు నష్టపోయిన వాటికి టైమ్ బౌండ్ ప్రోగ్రామ్ పెట్టుకొని యుద్ధప్రాతిపదికన వాటిని నిర్మాణం చేయడానికి చర్యలు తీసుకోవాలి. ఇవన్నీ అమలు చేయడానికి ప్రత్యేకమైన కార్యాచరణ ఏర్పాటు చేసుకొని చేయాలి. నష్టపరిహారం క్రింద చెక్కులు ఇస్తున్నాము. ఇంతకుముందు వడగండ్ల వాన వల్ల నష్టపోయిన వారికి చెక్కులు ఇచ్చినప్పుడు ఎమ్ఆర్ఒ, ఆర్ఐలు ఒక్కో చెక్కుకు రు.100, రు.50లు తీసుకొని ఇచ్చే పరిస్థితి ఉంది. నేను స్వయంగా చూశాను. కాబట్టి వాటిని జెడ్పిటిసిలను, మండల ప్రెసిడెంట్సును కూర్చోపెట్టి పంపిణీ చేయవలసి వచ్చింది. కాబట్టి దీనిలో కూడా ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం ఉంటే సరైన పద్ధతిలో అమలు చేయడానికి వీలుంటుంది. దీనిలో అవినీతికి తావు లేకుండా అధికార యంత్రాంగం అంతా విధిగా, బాధ్యతగా , మానవతా దృక్పధంతో ఒక రెస్పాన్సిబిలిటీగా తీసుకొని నిర్వర్తించవలసిన అవసరం ఉంది. పునరావాస చర్యలలో ప్రభుత్వం విఫలం అయిందా సఫలం అయిందా అనే కంటే ఆత్మవిమర్శ చేసుకొని మరింత సర్వే చేసి ప్రజల ఆవేదనను అర్థం చేసుకోవాలని కోరుతున్నాను.

మ. 1.10

ఏ పార్టీ అనే విషయం కాకుండా ఎవరు బాధితులు, ఎందుకు బాధితులైయ్యారు అనే అంశాలపై ఆలోచించాలని కోరుతున్నాను. అదే విధంగా నష్టపోయిన, ఇబ్బందులకు గురైన, తుఫానులలో చిక్కుకొని మృత్యువాతకు గురైన కుటుంబాలకు నష్టపరిహారం అందించే దశగా, దిశగా ఆలోచన చెయ్యాలని, చేస్తుందని, అవసరమనుకుంటే ఆల్ పార్టీస్‌తో ఒక మీటింగ్ పెట్టి, దీనిపైన చర్చించి అవసరమైతే ఢిల్లీ దాకా ఈ బృందాన్ని తీసుకె ళ్లాలని సి.పి.ఐ పార్టీ తరపున తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతూ ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవుతీసుకుంటున్నాను.

SRI AKBARUDDIN OWAISI (Chandrayanagutta): Hon'ble Panel Speaker, at the outset on behalf of my party and myself, I would like to express condolences to the families of the victims, who died in the recent floods. I also express our sympathies to the lakhs of people who suffered hardships during these floods. It is reported that as many as 131 human lives were lost in these floods. It is true that floods in Godavari river and its tributaries has been worst over the last five decades, it has even exceeded the devastation that caused in the year 1986. The floods in the Krishna River and its tributaries have also been worst in the recent times, exceeding the havoc that caused during the year 1996. Similar floods in Nagavali and Vamsadhara rivers have also caused widespread damages.

We were informed by the Government that the central team is already in the state to make detailed assessment of the damage caused by the week-long floods to the crops, houses and public infrastructure that affected 6509 villages in 467 mandals of 16 districts and paralysed the normal life for several days. I hope that the central team would recommend a massive quantum of assistance to be provided to the state government by the central government. I would like to say that lakhs of flood victims were virtually left to their fate for over a week as their habitations submerged under floodwaters. About 7.42 lakhs persons were lodged in 539 relief camps and many could not get relief in time. Though air-force helicopters were deployed for dropping food pockets, water and milk sachets and medicines, many people stranded in their villages and starved for several days. Even the naval assistance could not bring relief to the villagers and the result is that the victims are angry at the local administration for their callousness in providing timely help.

Sir, the devastation caused by these floods can be known by the fact that the state government sought central assistance of Rs.1435 crores for permanent, temporary relief and restoration works. The total loss was estimated as Rs.1913 crores that includes the damage to the crops worth Rs.525.66 crores. About 1.42 lakh houses were either fully or partially damaged. The people in the effected areas are now exposed to epidemics but it is so sad that health camps were organized only in 548 villages. Sir, if I am wrong, I may be corrected. The flood effected villages are 6509 but the health camps were conducted in only 310 villages and each health camp consisted of only two doctors and four other staff members. And these camps were supposed to be conducted for a period of seven days but it is so unfortunate that most of the districts have conducted these health camps for only two days. The amount sanctioned for each medical camp or for each district was Rs.5.00 lakhs and this amount was insufficient for the medical staff

to carry on the health camps for a week. And this has really given rise to the epidemics in most of the flood effected villages.

There is a popular Roman Proverb, which says that " they came, they saw and they went back". This applies to the visits of Dr. Manmohan Singh, Prime Minister, Mrs. Sonia Gandhi and Sri Shivaraj Patil, Union Home Minister to the flood effected areas in Andhra Pradesh. The central leadership has virtually disappointed the flood victims who have suffered in the last ten days. At the end of the VVIPs' visit, what the state government has got is an announcement from the Union Home Minister and the Prime Minister that the central government would provide immediate assistance of Rs.200 crores under Calamity Relief Fund to take up relief measures in the flood effected areas and another Rs.200 crores under National Calamity Contingency Fund. Sir, after the visits of these VVIPs, Dr. Y.S. Rajasekhara Reddy, Chief Minister has claimed that he had represented to them to provide additional assistance of Rs.1000 crores for flood protection measures to Godavari, Krishna, Nagavali and Vamsadhara rivers. He pointed out that in 1986 and earlier in 1953 Godavari valley and delta had experienced similar floods and for this reason the government wanted to strengthen flood banks along 450 kms, stretch of rivers to avert recurrence of such floods in the future.

Further, there is no mention of this additional assistance being sought by the government for the flood protection work and Rs.3000 crore scheme, which the Hon'ble Chief Minister said would be taken up for modernization of Godavari delta. This means that the state requires Rs.4000 crores for taking up permanent measures besides Rs.1435 crores for immediate relief and restoration works. As against Rs.5435 crores the central government has promised only Rs.400 crores pending report of the central team. According to one estimate 558 people have lost their lives in heavy rains and floods and thirty-eight lakh people rendered homeless temporarily. The devastation caused to crops, houses and public infrastructure runs into thousands of crores of rupees. It is a fact that the state government has taken up "Jala Yagnam" to complete thirty irrigation projects at a cost of Rs.46000 crores by the year 2009. There is an urgent need to expedite works on these projects so that the state is saved from recurring floods.

Sir, through you I would like to bring to the notice of Hon'ble Chief Minister and Hon'ble Leader of Opposition that floods are not in human control but we can avoid floods. Sir, there is a programme viz., "Delta Renovation" to control floods as modernization of revetments for the Godavari canals was built long back in 1953. In the year 1992 an estimate of Rs.226 crores was prepared for the maintenance of these revetments but no work was granted or started in 1992. Again in 1994 an estimate of

Rs.460 crores was prepared but no work was granted and started. In the year 2003 again an estimate of Rs.1100 crores was prepared but no work was granted and started. In the year 2004 also an estimate of Rs.1340 crores was prepared. Now, I believe that the Japan Government came forward to fund the cost of the entire scheme. I would say that the state government should pursue this and start the works immediately. There are nearly 534.84 kms., length of canals and bunds in Godavari and Vasista rivers. In order to control floods, they needed as many as 3,07,385 sandbags but not a single bag of sand was given. Seven thousand nine hundred and eighty five bamboos were needed but not a single bamboo was given and nine thousand five hundred sixty five Sarugudu sticks were needed but they were also not given by the Government. Again, to maintain and protect these canals, they needed a Lushkar team for every five-kilometres' length. As against the required staff of hundred persons for each Lushkar team, only forty people are available and in practice only thirty people are available as few of them went on leave. The Government while taking up the relief measures, they should also take up these things very seriously. Several demands have been made by the Leader of the Opposition and other political parties during their visits to the flood effected areas but these things also needs to be attended immediately.

Sir, under Krishna Drinking Water Supply Scheme, twin cities would get 11 T.M.Cs. of water every year for augmentation of drinking water supply in twin cities. According to the estimates of Central Water Commission the state has to let out over 3500 T.M.Cs. of floodwaters through Godavari and Krishna barrages in the last ten days alone. Now, the state government must take up construction of barrages in the neighbouring districts of Hyderabad for storing floodwaters to meet the drinking water needs of twin cities.

Sir, the floods that caused widespread damage in parts of Andhra Pradesh and other states come as distressing reminder of lack of intelligent Water Management policies as well as disaster preparedness. Thousands of villages in these states have been inundated, resulting in huge loss of life and properties and the government should attend to the relief works immediately in those areas. The safety of the dams is more important and excessive impounding of floodwaters cannot be attempted to. We should also talk to the other states about the releasing of floodwaters. When we talk of rights over water, we should also talk and negotiate with them about the releasing of floodwaters. This is very important. Apart from the heavy rainfall, there are other aspects like over-flowing of dams suggests that forest areas and catchment areas are not able to absorb the excessive rains. Despite, decades of efforts to promote floods in catchment areas, it is evident that there is no improvement in the situation. Conserving catchment

areas is one of the most crucial aspects of water management. When I say that catchment areas should be protected, I am little bit deviating from the issue. All the major rivers are over-flowing in the state but it is so sad that Himayatsagar and Osmansagar have not yet filled. But why? Because we are not able to protect the catchment areas of these two lakes. More dams or inter-linking of rivers will not control the floods. When nature turns violent, generous technology solution cannot work in isolation. It has to go hand-in-hand. The Government should conserve nature by building up forest preparedness to meet the unexpected heavy rains. Without such an approach, I say that India and our state will continue to deal with floods and droughts as an annual disaster that requires relief and rehabilitation.

**{HON'BLE SPEAKER IN THE CHAIR}**

Before concluding my speech, I would like to read out one beautiful article that has come in Indian Express, dated 16th August, 2006. . "State heading for a severe cyclone storm. It is a very nice article and I hope that Hon'ble Chief Minister makes note of this also. The article says that if the assessment of the scientists is to be believed, Andhra Pradesh is heading for a severe cyclone storm in the next few years along with other coastal states. The destruction might be more severe and devastating than what the state has witnessed last week or that was experienced by Gujarat. The intensity of the cyclone may increase upto ten to twenty times. In one of the observations made by the scientists making a study on environmental impact, assessment of tropical science, cyclone and weather resource management, it is said that the rainfall associated with cyclone could be as extreme as 250 c.ms., of rainfall.

According to another observation, we have already entered the forty years' cycle of cyclone, whereas the records are available since 1900. Once they start, the cyclone touches their peak in four decades. Though, the frequency or intensity in tropical cyclone over Bay of Bengal is not available over the past hundred years, we have to see as to what would be its impact on human and other infrastructure. So far the last two cycles since 1900 has proved that situation might become more alarming and the administration needs to pull up its strength to face the situation. Though it might be beyond our control, human efforts should be there.

Sir, in the midst of natural calamity, both the ruling party and the main opposition party are trying to derive political mileage over the other. The Telugudesam Party lambasted at Dr. Y.S. Rajasekhar Reddy, Chief Minister for turning the floods into mandate and criticised the district administration for gross negligence, inefficiency and

for lack of vision. The Congress Party on the other hand blamed the previous T.D.P.'s regime for doing nothing to create irrigation infrastructure and raising river bunds that resulted in the present calamity. It is time for both the ruling party and the main opposition party, including other opposition parties to concentrate on relief and long term measures, rather politicizing the issue. I thank you very much for giving me this opportunity.

మ.1.20

శ్రీ కె.రవిబాబు (ఎస్.కోట) : అధ్యక్షా, ఈ నెలలో రాష్ట్రంలో గత ఇరవై సంవత్సరాలలో ఎప్పుడూ లేనటువంటి వర్షపాతం నమోదయింది. ఒక రకంగా చెప్పాలంటే రాష్ట్రంలో దాదాపు 16 జిల్లాల్లో ప్రకృతి విలయతాండవం చేసింది. జనజీవనం పూర్తిగా అతలాకుతలం అయింది. 8 జిల్లాల్లో ఉన్న గిరిజన ప్రజానీకం ఎంతో ఇబ్బందులు పడిన సంఘటన ఈ వర్షాలవల్ల జరిగింది. చనిపోయినవారిలో ఎక్కువ మంది గిరిజన ప్రాంతాలలోని వారే చనిపోయారు. రాష్ట్ర వ్యాప్తంగా 131 మంది చనిపోయినట్లు ప్రస్తుతం మనకు ఆధారాలు ఉన్నాయి. ముందుగా ఈ వరదల సంఘటనలలో చనిపోయినవారి కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. దీని పూర్వాపరాలు జాగ్రత్తగా పరిశీలించాల్సినటువంటి బాధ్యత ఇక్కడున్న మనందరి మీద ఉంది. ప్రధానంగా చెప్పాలంటే ఎప్పుడూ లేని విధంగా శ్రీకాకుళం జిల్లాలో సాధారణ వర్షపాతం 368.9 మి.మీ. అయితే ఇవాళ దానికి రెట్టింపు స్థాయిలో అనగా 722 మి. మీ వర్షపాతం పడిందంటే బహుశా శ్రీకాకుళం జిల్లా చరిత్రలో అంటే గత 50, 60 సంవత్సరాలలో ఎన్నడూ లేనటువంటి వర్షపాతం నమోదైంది.
మ.1.30

అలాగే శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, నిజమాబాదు, వరంగల్, ఖమ్మం, ఈస్ట్ గోదావరి, వెస్ట్ గోదావరి జిల్లాలలో అత్యధిక వర్షపాతం నమోదైంది. విజయనగరం జిల్లాలో ఏవరేజ్ వర్షపాతం 353.6 మిల్లీమీటర్లు కాగా మొన్న 633.1 మిల్లీ మీటర్లుగా నమోదైంది. విశాఖపట్నం జిల్లాలో ఏవరేజ్ వర్షోపాతం 370.6 మిల్లీమీటర్లు కాగా మొన్న 469.6 మిల్లీమీటర్లుగా నమోదైంది. నిజమాబాదు జిల్లాలో ఏవరేజ్ 517.7 మిల్లీమీటర్లు కాగా మొన్న 553.5 మిల్లీమీటర్లుగా నమోదైంది. అదిలాబాదు జిల్లాలో ఏవరేజ్ 503.2 మిల్లీమీటర్లు కాగా మొన్న 568.2 మిల్లీమీటర్లుగా నమోదైంది. అదేవిధంగా వ రంగల్ జిల్లాలో ఏవరేజ్ వర్షపాతం 487.3 మిల్లీమీటర్లు కాగా మొన్న 500 మిల్లీమీటర్లు, ఖమ్మం జిల్లాలో ఏవరేజ్ వర్షపాతం 513.9 మిల్లీమీటర్లు కాగా మొన్న 526 మిల్లీమీటర్లుగా నమోదైంది.అంటే గత 20 సంవత్సరాలలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలో భారీ వర్షాలు వచ్చి జనజీవనం అతలాకుతలం అయింది. ముఖ్యంగా నేను మూడు జిల్లాలను గురించి ప్రస్తావించదలచాను. శ్రీకాకుళం జిల్లాలో మొన్నటి వర్షాలకు దాదాపు 784 గ్రామాలు ఎఫెక్ట్ అయినాయి. 1 లక్షా 13 వేల 38 కుటుంబాలు అతలాకుతలం అయినాయి. దీనికి సంబంధించి ప్రభుత్వ యంత్రాంగం, ప్రభుత్వం చక్కగా స్పందించడం జరిగింది. మంత్రిగారు స్వయంగా ఆ జిల్లాలో వుండి ఆ జిల్లాలో 78 మెడికల్ క్యాంప్స్, 78 రిలీఫ్ క్యాంప్స్ పెట్టారు. ఆ జిల్లాలో మొత్తం ఏడు మరణాలు నమోదయినాయి. పశువులు అత్యధిక సంఖ్యలో, 11,743 చనిపోయాయి. ఇళ్ల నష్టానికి సంబంధించి 1028 ఇళ్లు పూర్తిగాను, 8,512 ఇళ్లు పాక్షికంగాను దెబ్బతిన్నాయి.

విజయనగరం జిల్లాలో 34 మండలాలలోని 1551 గ్రామాలు ఎఫెక్ట్ కాగా 719కుటుంబాలు తీవ్రంగా ఎఫెక్ట్ అయినాయి. దీనికి సంబంధించి 8 రిలీఫ్ క్యాంప్స్, 30 మెడికల్ క్యాంప్స్ ఆర్గనైజ్ చేసి ప్రజలను ఆదుకోవడం జరిగింది. ఈ జిల్లాలో 136 మంది చనిపోయినట్లుగా రికార్డ్ అయింది. చనిపోయిన 136 మందిలో పార్వతీపురం డివిజన్‌లోని ఒనగబడి గ్రామంలో 11 మంది గిరిజనులు కొండచరియలు విరిగి మీద పడడం వల్ల చనిపోయారు. జియమ్మవలస, కొమరాడ, సాలూరు, భోగాపురం, పూసపాటిరేగ మండలాల్లో మిగిలిన వారు చనిపోవడం జరిగింది. విజయనగరం జిల్లాలో మొత్తం 240 పశువులు చనిపోయాయి. 870 ఇళ్లు పూర్తిగాను, 9,645 ఇళ్లు పాక్షికంగాను దెబ్బతిన్నాయి. ఈ జిల్లాలో కురుపాం, కొమరాడ, గరుగుపల్లి మండలాలు పూర్తిగా వర్ష ప్రభావానికి దెబ్బతిన్నాయి. వరద సహాయక చర్యలను పర్యవేక్షించడం కోసం ముఖ్యమంత్రి స్వయంగా వచ్చారు. వారు స్వయంగా పర్యటించి రిలీఫ్ యాక్టివిటీస్ కోసం రు. 13 కోట్లు వెంటనే విడుదల చేయడం జరిగింది. ఇంకా రు. 40 కోట్లు కావలసి వుంటుందని అంచనా వేయగా దాన్ని కూడా త్వరలో యివ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా వుంది. ఈ కార్యక్రమాలన్నీ మేము విజయనగరం జిల్లాలో చేస్తూ ముందుకు పోతున్నాము.

విశాఖపట్నం జిల్లాలో వున్న 43 మండలాల్లో 11 మండలాలు ఏజన్సీ మండలాలు. 5 లక్షల మంది గిరిజన ప్రజానీకం ఈ మండలాల్లో వున్నారు. ఈ జిల్లాలో 733 గ్రామాలు ఎఫెక్ట్ కాగా , దాదాపు 6,039 కుటుంబాలు తీవ్రంగా ఎఫెక్ట్ అయినాయి. 11 రిలీఫ్ క్యాంప్స్, 24 మెడికల్ క్యాంప్స్ ఆర్గనైజ్ చేశాము. మొత్తం 29 మంది చనిపోగా ఒకే గ్రామంలో 19 మంది చనిపోయినట్లు నమోదైంది. పశువులు 374 చనిపోవడం జరిగింది. 1146 ఇళ్లు పూర్తిగాను, 8,412 ఇళ్లు పాక్షికంగాను దెబ్బతిన్నాయి. ఈ జిల్లాలోని యస్. కోట నా నియోజకవర్గం . నా నియోజకవర్గంలో అరకు వ్యాలీ మండలం వుంటుంది. ఇది పూర్తిగా గిరిజన ఏజన్సీ ప్రాంతం . ఈమండలంలోని కోడిపుంజు వలసక గ్రామంలో బురదతో కూడిన వరద వచ్చి – రాష్ట్రంలోనే కాదు దేశంలో మరెక్కడా జరగని సంఘటన ఇది – సగం గ్రామాన్ని తుడిచి పెట్టడం జరిగింది. రాష్ట్ర చరిత్రలోనే ఈ సంఘటన ప్రప్రథమంగా జరిగింది. ఈ సంఘటనలో దాదాపు 42 ఇళ్లు కూలిపోగా 19 మంది చనిపోయారు. ఈ సంఘటన ఈనెల 3వ తేదీ రాత్రి 10.45 గంటలకు జరిగింది. అందరూ నిద్రపోతూ వుండగా జరిగింది. ఇది చాలా విచిత్రమై న సంఘటన. ఈ కోడిపుంజు వలస గ్రామం కొండకు దిగువన వుంటుంది. ఈ గ్రామం తరువాత ఒరిస్సాకు ప్రవహించేటక వాగు వుంటుంది. గత నాలుగైదు రోజులుగా ఆ ప్రాతంలో విపరీతంగా వర్షాలు రావడం వల్ల కొండ తడిసి, నానిపోయి వర్షం కొండరాళ్లు, మట్టిలోకి పూర్తిగా చొచ్చుకు పోయి, మట్టి, బండరాళ్లతో కూడిన కొండ, ఈ వర్షాలకు తట్టుకోలేక సగం కొండ జాలువారి గ్రామం మీద పడిపోయింది. మొత్తం సంఘటన జరగడానికి 10, 12 నిమిషాలకు మించి పట్టలేదు. 10, 12 నిమిషాల్లో గ్రామం మొత్తం తుడిచిపెట్టుకుపోయి దిగువనే వున్న చెరువులోకి పోయింది. మన ముఖ్యమంత్రిగారు వచ్చి ప్రత్యక్షంగా చూసి చాలా ఆశ్చర్యపోవడం జరిగింది. రాష్ట్రంలో గతంలో ఎప్పుడూ వినని, చూడని సంఘటన అరకు వ్యాలీ మండలంలోని కోడిపుంజు వలస గ్రామంలో జరిగింది. ఈ సయఘటన ప్రత్యక్షంగా చూసిన వారికి ఎంతో హృదయవిదారకంగా కనిపించింది. ఎక్కడా చుక్క నీరు కనబడకుండా కొండ సగభాగం బురదతో కూడుకొని గ్రామంలోని సగభాగాన్ని తుడిచిపెట్టడం ఎప్పుడూ మనం వినని, చూడని సంఘటన. ఇక్కడ రెండు, మూడు గమనించవలసిన అంశాలు వున్నాయి. ప్రతిపక్షనాయకులు చంద్రబాబు నాయుడు గారు మాట్లాడుతూ సంఘటన జరిగిన రెండు, మూడు రోజుల దాకా గ్రామానికి అధికారులు ఎవరూ వెళ్లలేదు అనడం మంచి పద్ధతి కాదు. ప్రజానీకానికి వాస్తవాలను తెలియజేయవకలసిన బాధ్యత నాయకులుగా మనందరిపై వుందని ఈ సందర్భంగా హృదయపూర్వకంగా విజ్ఞప్తి చేస్తున్నాను. ఆ గ్రామంలో రాత్రి 10.45 నిమిషటలకు సంఘటన

జరిగింది. అరకు వ్యాలీ ఆ గ్రామానికి 7 కిలో మీటర్ల దూరంలో వుంది. అరకు వ్యాలీకి ఆ గ్రామస్థులు వచ్చి సంఘటనను గురించి చెప్పడానికి వీలులేని పరిస్థితి . కమ్యూనికేషన్ వ్యవస్థ పూర్తిగా దెబ్బతిన్నది. గ్రామానికి అరకు వ్యాలీకి మధ్యనున్న వాగు పొంగి వంతెన పైన 5 అడుగుల ఎత్తున నీరు ప్రవహించడం వల్ల ఆ రాత్రి గ్రామంలోని ప్రజలు ఎవరూ అరకు వ్యాలీ వచ్చి విషయం గురించి చెప్పే పరిస్థితి లేకుండా పోయింది. మరునాడు ఉదయం 7, 8 గంటల ప్రాంతంలో కొందరు గ్రామ యువకులు అరకు వ్యాలీ వెళ్లి అక్కడి రెవిన్యూ సిబ్బందికి, యితర సిబ్బందికి సమాచారం అందించడం జరిగింది. వెంటనే సహాయ కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. మాకు సమాచారం అందడానికి చాలా ఆలస్యం అయింది. అరకు వ్యాలీకి బైటి ప్రపంచంతో కమ్యూనికేషన్ సిస్టం పూర్తిగా దెబ్బతింది. సెల్ ఫోన్స్, ల్యాండ్ ఫోన్స్, పోలీస్ వైర్‌లెస్ వ్యవస్థ పూర్తిగా దెబ్బతిన్నాయి. విశాఖపట్నంలోని సముద్ర తీరానికి అరకు వ్యాలీ మండలం 4000 అడుగుల ఎత్తులో వుండడం వల్ల తీవ్రమైన గాలులు, వర్షాల వల్ల కమ్యూనికేషన్ వ్యవస్థ పూర్తిగా దెబ్బతిన్నది. సమాచారం ఆలశ్యంగా అందడం వల్ల , సమాచారం అందగానే ఉదయం 10, 11 గంటల ప్రాంతంలో ప్రభుత్వ యంత్రాంగం, మేము తరలి వెళ్లడం జరిగింది. గ్రామంలో వున్న పరిస్థితులను చూసిన వెంటనే గ్రామ ప్రజానీకానికి వైద్య సహాయం అందించాము. ముఖ్యమంత్రిగారి దృష్టికి కూడా తీసుకురావడం జరిగింది.
మ.1.40

గతంలో ఎన్నడూ లేని విధంగా విచిత్రమైన ప్రకృతి విలయతాండవానికి గురైన ఆ గ్రామాన్ని ముఖ్యమంత్రిగారు సందర్శించి, గ్రామస్థులను ఆదుకునే విధంగా అన్ని కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. అక్కడ రిహాబిలిటేషన్ కార్యక్రమాలు ఏ విధంగా జరిగియో, గ్రామానికి చెందిన వారు ఏ విధంగా చనిపోయారో ఈ సభ తెలుసుకోవలసిన అవసరం ఉంది. హాస్పిటల్‌కు మేము వెళ్లి చూసినపుడు, అక్కడ 42 మంది చికిత్స పొందుతున్నారు. 19 మంది కనపడకుండా పోయారు. హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న 42 మందితో మేము మాట్లాడటం జరిగింది. వారు ఆ సంఘటన నుండి ఏ విధంగా బతికి బయటపడ్డారో అడిగి తెలుసుకున్నాము. బురదలో కొట్టుకొనిపోతున్నప్పుడు అడ్డు వచ్చిన చెట్లను రాళ్లను వాటేసుకోవడం వల్ల వాళ్లు బతకగలిగారు. ఏ మాత్రం ఆధారం దొరకని వారు అలా కాలువలోకి కొట్టుకొనిపోయి చనిపోయారు. వీళ్లల్లో ఒక తొమ్మిది సంవత్సరాల పాప కూడా ఈ సంఘటనలో చిక్కుకున్నా, బతకగల్గింది. ఇంతటి దారుణమైన సంఘటన నుండి పాప ఎలా బతికిందో తెలుసుకుందామని హాస్పిటల్‌లో ఆ అమ్మాయిని కలుసుకుని తెలుసుకున్నాము. ఆ పాప కొండ మీద నుండి గ్రామంలోకి కొట్టుకుని వెళ్లిపోయి, కాలువ ఒడ్డున ఉన్న బురదలో కంప్లీట్‌గా కూరుకునిపోయి, తల మాత్రం బయటకు కనిపించిందంట. రాత్రంత కురుస్తున్న వర్షంలో అలాగే బురదలో కూరుకునిపోయి ఉందంట. ఆ పాప తల్లి రాత్రంతా వెతికినా పాప కనపడలేదు. అయితే బురద ఫోర్స్ ఏ మాత్రం ఎక్కువైనా ఆ పాప కింద ఉన్న కాలువలో కొట్టుకొనిపోయి ఉండేది. లేదా ఒక్క అంగుళం బురద మట్టం పెరిగినా చనిపోయి ఉండేది. ఉదయం పాపను గుర్తించిన తల్లిదండ్రులు విశాఖపట్టణంలోని కె.జి.హెచ్. ఆసుపత్రిలో చేర్పించారు. ఈ సంఘటనను మేము ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుని వెళ్లగా, వెంటనే వారు ఆ పాపను పరామర్శించిన సందర్భం ఉందని మీకు తెలియచేస్తున్నాను. కోడిపుంజువలస గ్రామాన్ని చూసిన వెంటనే ముఖ్యమంత్రిగారు స్పందించి, గ్రామంలో చనిపోయిన వారి ప్రతి కుటుంబానికి వెంటనే రిహాబిలిటేషన్ కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. నేను దగ్గర ఉండి 28 మందిని విశాఖలోని కే.జి.హెచ్. ఆసుపత్రిలో చేర్పించడం జరిగింది. బాధితులకు ప్రధానంగా సంపూర్ణ వైద్య సౌకర్యంతోపాటు, భోజన సౌకర్యాలు కూడా కల్పించడమయింది. బట్టలు లేని వారికి బట్టలు కూడా ఇచ్చే కార్యక్రమాన్ని మేము చేశాము.

MR. SPEAKER: Please conclude.

డా.కె. రవిబాబు : ముఖ్యమంత్రిగారు ఆ గ్రామాన్ని అన్ని విధాల ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో అక్కడి ప్రభుత్వ యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి, భవిష్యత్తులో రాబోయే ప్రమాదాల్ని కూడా దృష్టిలో పెట్టుకుని అన్ని కార్యక్రమాల్ని చేయాలని చెప్పి సూచనలు ఇవ్వడం జరిగింది. చనిపోయిన వారి ప్రతి కుటుంబానికి రూ.50 వేలతోపాటు, ప్రైమ్ మినిస్టర్ నిధుల నుండి కూడా లక్ష రూ.ల ఆర్థిక సహాయం ప్రకటించారు. అలాగే ఆ గ్రామంలో ఉన్న 79 కుటుంబాల వారు ఇంకా ఆ గ్రామంలోనే ఉంటే భవిష్యత్తులో మళ్లీ ప్రమాదం జరుగుతుందనే ఉద్దేశ్యంతో , ఆ గ్రామం ప్రక్కనే ఒక చక్కని కాలనీ కూడా కట్టించాలనే ఉద్దేశ్యంతో నాలుగు ఎకరాల భూమిని వెంటనే రెండు రోజుల్లో కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు కూడా జారీ చేసిన విషయాన్ని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. సర్వం కోల్పోయిన గిరిజనుల్ని ఆదుకోవాలనే ప్రధాన ధ్యేయంతో, పశువులు కొనుగోలు నిమిత్తం ఒక్కొక్క కుటుంబానికి రూ.60 వేలు ఇచ్చే కార్యక్రమం ఏర్పాటు చేశారు. అదే విధంగా ముసలివాళ్లను, వికలాంగులను ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో పెన్షన్లు ఇచ్చే కార్యక్రమం ఏర్పాటు చేశారు. అదే విధంగా గ్రామంలో పంటలు నష్టపోయిన రైతుల కొరకు సహాయ కార్యక్రమాలు చేపట్టాము. అదే విధంగా ఇళ్లు కోల్పోయిన ప్రజానీకానికి దాదాపు ఏడు రోజుల పాటు ప్రభుత్వపరంగా భోజన ఏర్పాట్లు చేశాము. టెంపరరీ షెల్టర్స్ ఏర్పాటు చేశాము. దీన్ని కూడా ప్రతిపక్ష నాయకులు రాజకీయానికి వాడుకోవడం చాలా దురదృష్టకరమైన సంఘటన. ఈ సంఘటనలో 19 మంది తెలియకుండా పోతే, 11 మందిని మాత్రం ట్రేస్ అవుట్ చేశాము. సంఘటన ప్రదేశం దగ్గరకు పొక్లెయిన్ తీసుకుని వెళ్లి .....

MR. SPEAKER: Please conclude.

డా.కె.రవిబాబు : బురదలో ఇరుక్కొని పోయిన వారిని బయటకు తీసే కార్యక్రమంలో పగలంతా పోలీసు, రెవిన్యూ సిబ్బంది, మేమూ అంతా కలిసి రిలీఫ్ మెజర్స్ చేపడితే, ప్రతిపక్షనాయకులు మాట్లాడుతూ బాధితులకు అసలు సహాయ కార్యక్రమాలు ఏవీ అందలేదని, రెండు మూడు రోజుల వరకు ఆ ప్రాంతానికి అధికారులు ఎవరూ వెళ్లలేదని చెప్పడం చాలా దురదృష్టకరం. రాజకీయానికి వాడుకోడానికి చాలా అంశాలు ఉన్నాయి. కాని ఇలాంటి వరద బాధితుల్ని, ముఖ్యంగా గిరిజనుల్ని తమ రాజకీయ స్వప్రయోజనాలకు వాడుకుని, సభను ఇలా తప్పుదోవ పట్టిస్తూ, అసత్యపు ప్రచారం చేయడం దయచేసి మానుకోవలసిందిగా ఈ సందర్భంగా సూచిస్తున్నాను.

రాష్ట్రంలో దాదాపు 16 జిల్లాల్లోని 467 మండలాల్లో 6509 గ్రామాలు వరదలు వల్ల దెబ్బతిన్నాయి. ఇందులో 2,76,899 కుటుంబాలు నష్టపోయాయి. అందుకుగాను 539 రిలీఫ్ క్యాంపులను, 548 మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేయడమయింది. చనిపోయిన 131 మంది కుటుంబాలకు రూ.1.50 లక్షల ఎక్స్‌గ్రేషియా, 61 మందికి ఆర్థిక సహాయం అందించడమయింది. అదే విధంగా ఈ వరదల వల్ల 13,756 పశువులు చనిపోగా, 46,954 ఇళ్లు పూర్తిగా దెబ్బతినగా, 95711 ఇళ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి. వీటిపై ప్రభుత్వం వెంటనే స్పందించి ఆపదలో ఉన్న ప్రజానీకాన్ని ఆదుకోవాలనే ప్రధాన ధ్యేయంతో రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి చాలా చక్కటి రిహాబిలిటేషన్ కార్యక్రమాలు చేపట్టడమయింది. అదే విధంగా బాధితులకు 22.30 లక్షల ఆహారపు పొట్లాలను అందచేస్తే, అవి సరిగా అందాయో లేదో అనే విషయం

కూడా చూడకుండా రాజకీయ లబ్ది పొందాలని అనుకోవడం చాలా దురదృష్టకరమైన సంఘటన. 35.15 లక్షల కిలోల బియ్యాన్ని , 6.47 లక్షల లీటర్ల కిరోసిన్ ఆయిల్‌ను తక్ష ణ సహాయంగా అందచేయడం జరుగుతోంది. ఈ విధంగా ప్రభుత్వం చక్కటి రిహాబిలిటేషన్ కార్యక్రమాలు చేస్తుంటే, ప్రతి అంశాన్ని కూడా రాజకీయంగా ఉపయోగించుకోవాలనే ప్రయత్నం చేయడం మంచి పద్ధతి కాదు. పెద్దలు కొంత మంది మాట్లాడుతూ, చనిపోయిన వారి లెక్కలు కూడా, సరిగా తెలియకపోవడం వల్ల, చెప్పలేకపోతున్నారు....

MR. SPEAKER: You have to conclude please.

డా.కె. రవిబాబు : అధ్యక్షా, ఇక్కడ రెండు, మూడు గంటల నుండి జరుగుతున్న చర్చను పూర్తిగా ఫాలో అవుతున్నాను. సభ్యులు సరైన ఆధారాలు లేకుండా మాట్లాడటం జరుగుతోంది. మాలాంటి వారికి వ్యక్తిగతంగా చాలా బాధ వేస్తోంది. ఎందుకంటే నా నియోజకవర్గంలో జరిగిన సంఘటనను ఇక్కడ వక్రీకరించి మాట్లాడుతున్నారు. వెంకటరెడ్డిగారు మాట్లాడుతూ, కోడిపుంజువలస గ్రామ సంఘటనలో 30 మంది చనిపోయారని చెప్పారు. నాలుగు రోజుల పాటు నేను గ్రామంలోనే ఉండి, అక్కడి వారితో మాట్లాడి, చనిపోయిన సభ్యుల వారి వివరాల్ని ఇంటింటికి వెళ్లి రికార్డు చేస్తే చనిపోయిన వారు 19 మంది అని తేలింది. ఈ 19 మందిలో 11 మందిని గుర్తించాము. నల్గురు ఒరిస్సాలో తేలారు. ఇంకా అయిదుగురి వివరాలు తెలుసుకోవలసి ఉంది. అయితే చంద్రబాబునాయుడుగారు మాట్లాడుతూ, శవాల్ని ప్రభుత్వం ఇంకా గుర్తించలేకపోయిందని చెప్పడం చాలా దురదృష్టకరం. ప్రతి విషయం నుండి రాజకీయ లబ్ది పొందాలని అనుకోవడం సరైన ఆలోచన కాదు. ఈరోజు మనం ఏమి మాట్లాడినా గ్రామాల ప్రజలు గమనిస్తున్నారు. వాళ్లు జాగ్రత్తగా ఆలోచిస్తున్నారు. హాస్యాస్పదమైన సంఘటనల్ని, హాస్యాస్పదమైన మాటలు మాట్లాడినా కూడా మన యొక్క ఆలోచనను ప్రజలు సంపూర్ణంగా తెలుసుకుంటారని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను.

(శ్రీ కె. అచ్చన్నాయుడు నుండి అంతరాయం )

MR. SPEAKER: You will be given an opportunity. You will be getting a chance Subbarayudu garu.

మ.1.50

డా.కె. రవిబాబు : నా నియోజకవర్గంలో నా గ్రామాలలో జరిగిన సంఘటనలను వక్రీకరించి, సభలోనూ, రాష్ట్రంలోని ప్రజానీకాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారు బాధ్యత కలిగిన ప్రతిపక్ష నాయకులు. జనం చనిపోయారు. దురదృష్టకరమైన సంఘటనలు జరిగాయి. దీనికి సంబంధించి ప్రభుత్వం అన్ని కార్యక్రమాలూ తీసుకుంటోంది. ఒరిస్సా రాష్ట్రం వెళ్లి అక్కడ చనిపోయిన వ్యక్తులను ట్రేస్ అవుట్ చేసి, వారి శవాలను తీసుకువచ్చే అవకాశం లేని పరిస్థితులలో అక్కడే పోస్టుమార్టం నిర్వహించి, వారి బంధువులను అక్కడకు తీసుకువెళ్లి అన్ని చర్యలూ చేపట్టాము. చంద్రబాబు నాయుడు గారు మాట్లాడుతూ రిహాబిలిటేషను కార్యక్రమాలు జరగలేదని అన్నారు. శవాలను బయటకు కూడా తీయలేదని చెప్పడం చాలా తప్పు ఆలోచన. ఆ విధంగా ప్రకటన చేయడం 9 సంవత్సరాల పాటు ముఖ్యమంత్రిగా పని చేసిన వారికి ఏ మాత్రం తగదని మనవి చేస్తున్నాను.

నా నియోజకవర్గంలో జరిగిన సంఘటనపై వాస్తవాలు తెలియజేయకుండా బురద రాజకీయాలు చేయాలని ప్రయత్నించడం చాలా దురదృష్టకరమైన సంఘటన. ఆ గ్రామాల లోని ప్రజలను కదిలిస్తే చనిపోయిన వారిని ఎలాగూ తీసుకురాలేమని, దురదృష్టకరమైన సంఘటన అని, కాని ముఖ్యమంత్రి గారు

స్వయంగా మా గ్రామాలకు వచ్చి ఇన్ని మంచి కార్యక్రమాలు చేపట్టడం సంతోషంగా ఉన్నదని, ప్రజలు హర్షిస్తున్నారు.

కాని చంద్రబాబు నాయుడు గారు విజయనగరం, విశాఖపట్నం టూరు చేసి, చీపురుపల్లి మీదుగా విజయనగరం వచ్చి మొత్తం రెండు గంటల్లో టూరు పూర్తి చేసుకుని చాలా మంది చనిపోయారని సంతాపం తెలియజేస్తున్నారు. ప్రభుత్వ కార్యక్రమాలు సక్రమంగా చేయడం లేదని చెబుతున్నారు. అరకువేలీలో చాలామంది చనిపోయారని, ఇప్పటికీ శిధిలాలలో చాలా మంది చిక్కుకుపోయారని అంటున్నారు. అటు వనకబడి గాని, కోడిపుంజువలస గాని అక్కడి గిరిజనులు ఏ విధంగా ఉన్నారు, ఏం తింటున్నారు అనేది చూసే తీరిక మీకు లేకుండా మీరు వెళ్లిపోయారు. ఈవేళ ప్రజలను తప్పుదోవ పట్టించడానికి కేవలం వరద రాజకీయాలు చేస్తున్నారు.

( తెలుగుదేశం పక్షానికి చెందిన గౌరవ సభ్యులు గట్టిగా అభ్యంతరాలు తెలిపారు.)

MR. SPEAKER: Please conclude.

డా. కె. రవి బాబు : ప్రభుత్వం తన కార్యక్రమాలన్నీ సక్రమంగా చేస్తోంది. ఇంకా ఏవైనా మంచి కార్యక్రమాలు, సలహాలు ఉంటే స్వీకరించడానికి ప్రభుత్వం ఉంది. కాని రాజకీయ లబ్ధి పొందాలనుకోవడం విరమించుకోవాలని చెబుతున్నాను.

MR. SPEAKER: Please conclude.

డా. కె. రవిబాబు : అధ్యక్షా, ఈ విధంగా ఈ వరదల వల్ల రాష్ట్రంలో ఉన్న ప్రజానీకం అతలాకుతలమై జనజీవన స్రవంతి డిస్టర్బు అయ్యే పరిస్థితులలో మంచి వాతావరణంలోకి రాష్ట్రాన్ని తీసుకురావడానికి మన ప్రియతమ ముఖ్యమంత్రి డాక్టర్ రాజశేఖర రెడ్డి గారు చాలా చక్కగా ప్రయత్నం చేశారు. రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ యంత్రాంగాన్ని అన్ని విధాలా అప్రమత్తం చేసి, రాష్ట్రం నుంచి గాని, కేంద్రం నుంచి గాని, నేవీ నుంచి గాని సహాయం తీసుకుని రిహేబిలిటేషను చేసినందుకు ముఖ్యమంత్రి గారికి ప్రత్యేకమైన అభినందనలు తెలియజేస్తూ, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటూ, ప్రతి విషయంలోనూ, వరదల విషయంలోనూ రాజకీయలబ్ధి పొందాలనుకోవడం దురదృష్టకరం. రాష్ట్రంలో ప్రజలు గమనిస్తున్నారు కాబట్టి ఇటువంటివి దయచేసి విరమించుకోవాలని ప్రతిపక్షనాయకులను కోరుకుంటున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి (హిమాయత్‌నగర్): అధ్యక్షా, సుమారు 31 పేజీల నివేదిక ఇచ్చారు ప్రభుత్వం నుంచి. కాని ఈ యొక్క నివేదిక అంతా వాస్తవంగా ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలకు అద్దం పట్టడం లేదు. రాష్ట్రంలో వరద సహాయక కార్యక్రమాలు చేపట్టడం ఎంత లోపభూయిష్టంగా ఉన్నదో, ఈ నివేదిక కూడా అంతే లోపభూయిష్టంగా తయారు చేసి అసెంబ్లీలో పెట్టారు.

దీనిలో కొన్ని వాక్యాలు చూడండి. ఎవరిని అడుగుతున్నారు? '' గ్రామాలలో నీరు తగ్గేంతవరకూ త్రాగునీటి వనరులను పునరుద్ధరించేంత వరకూ వరదకు గురైన గ్రామాలన్నింటిలో రవాణా చేయడం ద్వారా రక్షిత త్రాగునీటి సరఫరా జరిగే విధంగా చూడాలి'' అన్నారు. '' తాత్కాలిక వసతి, ఆహారం మున్నగువాటి

కేటాయింపుకు సంబంధించి వాస్తవ ఖర్చును సమకూర్చాలి" అన్నారు. " పునరుద్ధరణ పనులు వెంటనే చేపట్టాలి '' అన్నారు. '' రూ.500 పంపిణీ చేయాలి '' అన్నారు. మీరు ఎవరిని ఆదేశిస్తున్నారు? ఎట్లా చేస్తున్నారో చెబుతున్నారా? చేపట్టాలని ఆదేశిస్తున్నారా? కనీసం నివేదికలో వివరంగా చూపించాల్సిన అవసరం ఉంది. నేను నివేదిక డీటెయిల్సులోకి పోవడం లేదు. చేయాలి, చేయాలి, చేపట్టాలి అంటు ఎవరినైనా ఆదేశిస్తున్నారా? చేశారని చెబుతున్నారా? చేయాలని జిల్లాలకు ఆదేశాలు ఇచ్చారా? నివేదికలో '' సహాయ శిబిరాలకు తరలించినట్టి కుటుంబాలన్నింటి విషయంలో ప్రతి కుటుంబానికి ఉచితంగా 20 కిలోగ్రాముల బియ్యం పంపిణీ చేయాలి '' అన్నారు. వరదలు వచ్చి 11 రోజులు అయిపోయింది. బియ్యం పంపిణీ చేశామన్నారు. మేము పోయిన గ్రామాలలో పంపిణీ కాలేదు.

వరదలు వచ్చే అవకాశం ఉందని, ఉపగ్రహ ఛాయాచిత్రాల ద్వారా తెలిసినప్పటికీ నష్టాన్ని తగ్గించడానికి తగు జాగ్రత్తలు ఎందుకు తీసుకోలేదని ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. ఇసుక బస్తాలు గాని, కర్రలు గాని ప్రతి 6 నెలల కొకసారి రీలోడ్ చేయాలి. కాని వీటికి సంబంధించిన తుఫాను స్టోర్సు నిర్వీర్యం అయిపోయినది కాదంటారా? తుఫాను స్టోర్సును ప్రతి 6 నెలలకు రెవ్యూ చేయాలి. ఇసుక బస్తాలు, కర్రలు, పని సామగ్రి సమకూర్చాలి. ఆ పని కలెక్టర్లు చేశారా? నేను కూడా అక్కడకు వెళ్లి వచ్చాను. ఈ రోజు అక్కడ గండ్లు పడి, వరద నీరు గ్రామాలలో ప్రవేశించి, ప్రజలు గగ్గోలు పెడుతూ ఉంటే, ఇసుక బస్తాల కోసం, ఇసుక కోసం అధికారులు పరుగెత్తుతున్నారు. ఇసుకు బస్తాల కొరత వచ్చిందంటే సిగ్గుపడాల్సిన విషయమని ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. ప్రతి సంవత్సరం వరదల నివారణకు సమగ్రమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించి, వరద నష్టాన్ని తగ్గిస్తామని, సమగ్రమైన ప్లాను వేస్తామని ఇదే అసెంబ్లీలో రెవెన్యూ మంత్రి గారు గౌరవనీయులైన ధర్మాన ప్రసాదరావు గారు గత సంవత్సరం చెప్పారు. ఎక్కడికి పోయింది ఈ సమగ్రమైన ప్రణాళిక? దానికి అతీగతీ లేదు. 1986 వరదలతో పోలిస్తే ఇది తీవ్రంగా ఉంది. అనేక గ్రామాలలో మోకాళ్ల వరకూ ఇసుకు పేరుకుపోయింది. లక్షలాది మంది ప్రజలు పునరావాసం లేక రోజుల తరబడి నీళ్ల కోసం, త్రాగునీళ్ల కోసం, తినడానికి తిండి కోసం నానా ఇబ్బందులకు గురి అవుతున్నారు. కనీస అవసరాలైన త్రాగునీరు, ఆహార పొట్లాలు, దుప్పట్లు అందించడంలో ఈ ప్రభుత్వం దారుణంగా విఫలమైందన్న విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. వరద తాకిడికి గురైన ప్రాంతాలలో పారిశుధ్య లోపం ఏర్పడి, మురుగునీరు పెరిగి, దోమలు పెరిగిపోయాయి. అంటు వ్యాధులు ప్రబలుతున్నాయి. ఆస్తినష్టం, ప్రాణనష్టం బాగా ఉంది. ప్రభుత్వం వీటి గురించి ఆలోచించాలి.

మహారాష్ట్రలో వర్షాలు పడితే ఆదిలాబాదుకు నీరు వస్తుంది. ఆదిలాబాదులో వర్షాలు పడితే భద్రాచలంకు నీరు వస్తుంది. అలాగే భద్రాచలంలో వర్షాలు పడితే రాజమండ్రికి, తర్వాత కోనసీమకు, తర్వాత ఉత్తరాంధ్రకు ప్రయాణమవుతాయి. దీనికి సంబంధించి ఈ రోజు జాగ్రత్తలు తీసుకోవలసిన అవసరం ఉంది.

( శ్రీ నాదెండ్ల మనోహర్ అధ్యక్ష స్థానం వహించారు)

( గౌ. మంత్రి శ్రీ బొత్సా సత్యనారాయణ నుంచి అంతరాయం)

శ్రీ జి. కిషన్ రెడ్డి : మీరు మంత్రి. నన్ను మాట్లాడనివ్వండి.

CHAIRMAN: Please address the chair.

శ్రీ జి. కిషన్ రెడ్డి : ముందు జాగ్రత్త చర్యలు లోపించడం వల్ల భారీ నష్టం కలుగుతుందని నేను ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

మ . 2 00

ఈ రోజు ప్రభుత్వం యొక్క ఆర్థిక సహాయం ఏ విధంగా ప్రజలకు అందుతున్నది ? బియ్యం గానీ ఇతర వస్తువులు గానీ, వరదబాధితులకు సంబంధించిన సలహా విషయంలో ఏ రకంగా జరుగుతున్నది అనేది రాజకీయాలకు అతీతంగా చేయాలి . చెప్పాల్సిన బాధ్యత కూడా మీకుందని కోరుతున్నాను . ఈ రోజు ప్రతిపక్ష పార్టీలు గానీ, పత్రికలు గానీ ఎవరికి వారు తమ బాధ్యతను నిర్వర్తించాలి . ప్రజలు అధికారం మీకు ఇచ్చారు . పరిపాలన సమర్థవంతంగా చేయండి . మీ పాలనలో వైఫల్యాలు, అవకతవకలు ప్రజల ఇబ్బందులు ఎత్తిచూపడం ప్రతిపక్షాల వంతు . వాటిని రాయాల్సిన బాధ్యత ప్రచార సాధనాల మీద ఉంది . వాళ్లు రాసి చూపిస్తున్నారు . ప్రకృతి వైపరీత్యాలు వచ్చినపుడు రాజకీయాలకు అతీతంగా రిలీఫ్ గానీ, రీ సెటిల్‌మెంట్ విషయంలో ప్రతిపక్షాలను భాగస్వాములను చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది . ఇప్పటికి 11 రోజులు అయింది . ఎప్పుడు ఈ రాష్ట్రంలో వరదలు వచ్చినా, తుఫానులు వచ్చినా ప్రతిపక్షాలను కాన్ఫిడెన్స్‌లోకి తీసుకుని జిల్లాల వారీ రాష్ట్రస్థాయిలో సమావేశాలు నిర్వహించాలి . మీరు అది ఎందుకు చేయడంలేదు ? ఎన్నిమార్లు అడుగుతున్నా రిలీఫ్ యాక్టివిటీ ఎందుకు చేపట్టడం లేదు ? ప్రతిపక్షం సలహా ఎందుకు తీసుకోవడం లేదు ? ఎందుకు రాజకీయాలు చేస్తున్నారో ఆలోచన చేయాల్సిన అవసరం ఉంది . అనేక గ్రామాలు తిరిగాము . టివిలలో చూస్తున్నాము, పత్రికలలో వాస్తవాలు వస్తున్నాయి . పాలకపక్ష శాసనసభ్యుల ఉపన్యాసాలు విన్న తరువాత మాకు అనుమానం వస్తున్నది . పత్రికలలో వస్తున్నది, ఈ నాడు పేపర్లో గానీ ఇంకొక పేపర్లో గానీ వాళ్లు ఇతర రాష్ట్రాల నుండి తెచ్చి వేస్తున్నారా ? మన రాష్ట్రం ఫోటోలా అని అనుమానం వస్తున్నది . వాస్తవాలను అంగీకరించాల్సిన బాధ్యత ఈ రోజు మీకు ఉంది . వైపల్యం ఉంటే చెప్పండి . ఇది వైఫల్యం జరిగింది, అధికారులు సరిగా చేయలేకపోయారు, సరిగా జరపలేకపోయాము . ప్రతిపక్షాలు కలిసిరండి అని అసెంబ్లీలో చెప్పాలి తప్ప రాజకీయాలు మీరు చేస్తున్నారు . ప్రతిపక్షాలు, అసెంబ్లీలో మీ వైఫల్యాలను ఎత్తి చూపాల్సిన బాధ్యత మాకుంది . అది మేము చేస్తున్నాము . అధికార యంత్రాంగం రిలీఫ్ యాక్టివిటీస్ చేయడంలో వైఫల్యం చెందింది . చాలారోజుల వరకు రిలీఫ్ గురించి పట్టించుకోలేదు . ప్రభుత్వ యంత్రాంగం మీద పాలకపార్టీకి అజమాయిషీ ఉందా ? ప్రభుత్వ యంత్రాంగం మీద పాలకపార్టీ అజమాయిషీ లేదనే విషయం , పట్టు లేదనే విషయం రిలీఫ్ యాక్టివిటీ ద్వారా చాలా స్పష్టంగా కనిపిస్తుంది . ఆ విషయం ఆలోచన చేయండి . అది చేయకుండా రిలీఫ్ యాక్టివిటీ ఎందుకు జరగడంలేదనే విషయం ఆత్మపరిశీలన చేసుకోండి, గుండెల మీద చేయి వేసుకుని ఆలోచన చేయండి తప్ప , మీరు విమర్శించినంత మాత్రాన పేద ప్రజలు మర్చిపోరు . నేను 11 వ తేదీన తూర్పు గోదావరి జిల్లాలోని ఐనవల్లి అనే మండలంలోని ఒక గ్రామం తిరిగాను . అక్కడ సగం నేసిన మగ్గాలు, చీరలు అన్ని మగ్గాలు సగం నేసి వదిలివేశారు . యారన్ కూడా నష్టపోయారు.. మొత్తం 150 మంది చేనేత కుటుంబాలు, సంఘటన 6 వ తేదీన

జరిగితే 11వ తేదీ వరకు ఒక్క అధికారి కూడా ఆ గ్రామానికి రాలేదు . నేను ఆ గ్రామస్థులతో కలిసి చౌరాస్తాలో మూడు గంటల పాటు ధర్నా చేసిన తరువాత ఎం ఆర్ వో వస్తారు . పొరబాటు జరిగింది, పక్క గ్రామాలకు వచ్చాము గాని ఈ గ్రామానికి రాలేకపోయాము, ఇంత నష్టం జరిగిందని తెలియదు అని అన్నారు, మంత్రిగారు అదే జిల్లాలో వున్నారు . వాస్తవ పరిస్థితులు ఈ విధంగా వుంటే అసెంబ్లీని తప్పుదారి పట్టించే విధంగా ఇక్కడ జరుగుతున్నది . రాజకీయాలు ఎవరు మాట్లాడుతున్నారు, ఎవరు చేస్తున్నారు ఆలోచన చేయాలి . చేనేత కార్మికుల గురించి ఈ నివేదికలో ఏమన్నా ఉందా అంటే లేదు . అనేక గ్రామాలలో చేనేత కార్మికులు, మగ్గాలు నష్టపోయి, సర్వస్వం కోల్పోయి, కట్టుబట్టలతో మిగిలి పోయిన పరిస్థితి చూచిన పరిస్థితి ఉంది . వాస్తవ పరిస్థితులు ఈ విధంగా ఉంటే, యుద్ధ ప్రాతిపదికన యాక్టివిటీస్ నిర్వహించారా ? యుద్ధ ప్రాతి పదిక మీద నిర్వహించవలసిన అధికారులు నిర్లిప్తంగా, జాలీగా వ్యవహరిస్తున్నారు . మెడికల్ క్యాంపులు అంటున్నారు, మంత్రిగారు నివేదికలో రాశారు . గ్రామంలోకి వెళ్లిన డాక్టరు మందులు పెట్టుకుని ఒక చోట కూర్చుంటారు . గ్రామం లోపలకు వెళితే 80, 85, 70 సంవత్సరాల వృద్ధులు మంచాల మీద పడివుంటే, వాళ్లు ఏ విధంగా మెడికల్ క్యాంపుల దగ్గరకు వస్తారు ? వాళ్లను చూచే వాళ్లు ఉన్నారా ? వాళ్లు జ్వరం, మలేరియా వంటి రోగాలతో ఇబ్బంది పడుతున్నారు . డాక్టర్లు గ్రామం మొత్తం తిరిగి చూడాలి, వాస్తవ పరిస్థితులు ఈ విధంగా ఉన్నాయి . ఈ రోజు అందరం కలిసి గ్రామాలకు వెళ్లాలని అంటే వెళ్లి చేద్దాము, ముఖ్యమంత్రిగారితో చెబుతున్నాను, మంత్రులకు చెబుతున్నాను, ఆల్‌పార్టీ మీటింగ్‌లో ఒక నిర్ణయం తీసుకోండి . అక్కడ నిజంగా జరుగుతుందా లేదా చూడాల్సిన అవసరం ఉంది . గ్రామాలలో అంటురోగాలు ప్రబలుతున్నాయి, బియ్యం, కిరోసిన్ ఇంతవరకు వారికి చేరలేదు . పత్రికలలో స్టేట్‌మెంట్స్ ఇస్తున్నారు తప్ప, రిలీఫ్‌కు సంబంధించి ప్రజలకు మేము ఇంత చేస్తున్నాము అనే కాన్ఫిడెన్స్, ఆత్మవిశ్వాసం ప్రజలలో తీసుకుని రావాలి . దానికి యాక్టివిటీ బిల్డప్ చేయండి . వరదలను రాజకీయం చేయాలని ఏ పార్టీ ఉండకూడదు, ఉంటే అది తప్పు . బాధిత గ్రామాలలో జాతీయ ఉపాధి పథకం అమలుచే యాలి . అన్ని పంటలు దాదాపుగా రాష్ట్రంలో నష్టపోవడం జరిగింది . తమల పాకు, కాయగూరలు, మొదలైన పంటలు తిరిగి రావడానికి మరొక 6, 8 నెలలు పడుతుంది . మొదట నష్ట పరిహారం ప్రకటించాలి . రైతులలో కాన్ఫిడెన్స్ క్రియేట్ చేయడానికి అప్పటివరకు పనికి ఆహార పథకం అన్ని గ్రామాలలో కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మనవి చేస్తున్నాను . వరదలు వస్తే ఇప్పటికైనా ఆలోచన చేయండి . చాలా సంవత్సరాల నుండి బిజెపి నుండి చెబుతూ వస్తున్నాము ఇచ్చంపల్లి కట్టకుండా పోలవరం కడితే సమస్య పరిష్కారం కాదు . ఇచ్చంపల్లి, ఎల్లంపల్లి, దుమ్ముగూడెం, దేవాదుల ముందు కట్టి, ఎందుకంటే గోదావరికి సంబంధించి ప్రమాదం ప్రతి సంవత్సరం చూస్తున్నాము . వరదల వలన ప్రతి సంవత్సరం వేల కోట్ల ఆస్థి నష్టం, ప్రాణనష్టం కూడా జరుగుతున్నది . వీటివలన అనేక రకాలుగా నష్టపోతున్నాము, వచ్చిన డబ్బు వీటికి ఖర్చు చేయాల్సిన పరిస్థితి వస్తున్నది . సాగునీటి ప్రాజెక్టులు కట్టాలంటే పైనుండి కట్టండి, పైన కట్టకుండా క్రింద కడితే సమస్య పరిష్కారం కాదు . తెలంగాణా ప్రజలకు సంబంధించిన, ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న ఇచ్చంపల్లి, శ్రీరాంసాగర్ చేపట్టకపోతే గోదావరి నది వరద సమస్య పరిష్కారం కాదని ఈ సందర్భంగా ప్రభుత్వానికి చెబుతున్నాను . శాశ్వత పరిష్కారం మార్గం , గోదావరి నదీజలాలను అందించే ఇచ్చంపల్లి, ఎల్లంపల్లి, దుమ్ముగూడెం, దేవాదుల ప్రాజెక్టులు పూర్తయితే తప్ప, పోలవరం ఒక పరిష్కారం కాదని ఈ సందర్భంగా ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను . అనేక వేల ఎకరాలలో పంట నష్టపోతున్నాము . ఎలక్ట్రిసిటీ మోటార్లు కొట్టుకుపోతున్నాయి, అనేక పనిముట్లు నష్టపోతున్నాము . ప్రభుత్వానికి ప్రజల పట్ల సానుభూతి ఉండాల్సిన అవసరం ఉంది . దీనికి

సమగ్రమైన యాక్షన్ ప్లాన్ రూపొందించాల్సిన అవసరం . రైతులను ఆదుకోడానికి ప్రస్తుతం పంట రుణాలన్నీ పూర్తిగా రద్దు చేయాలి . లోన్లు రీ షెడ్యూల్ చేయాలి . మొత్తం వడ్డీని ఎత్తివేసి బాధితులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతూ, జిల్లాల వారీ అఖిలపక్ష సమావేశాలు మొత్తం 11 జిలాల్లో పెట్టి మండలాల వారీగా రిలీఫ్ యాక్టివిటీస్ పర్యవేక్షించడం కోసం, సరైన గైడెన్స్ ఇవ్వడానికి అఖిల పక్ష కమిటీ వేసి అందరినీ భాగస్వాములను చేస్తే తప్పకుండా ప్రజలకు న్యాయం జరుగుతుంది తప్ప విమర్శించినంత మాత్రాన, అసెంబ్లీని తప్పుదోవ పట్టించి నంత మాత్రాన సమస్య సమస్యగానే ఉంటుంది తప్ప పరిష్కారం కాదని కోరుతూ, వరద బాధితుల సమస్యకు శాశ్వత పరిష్కారం గైకొనడానికి , తక్షణమే సహాయక చర్యలు , పునరావాసం, నిర్మాణాత్మక కార్యక్రమాలు చేపట్టాలనీ, ఆ విధంగా చేపట్టడానికి ప్రతిపక్షాల నుండి అన్ని రకాలుగా నిర్మాణాత్మకమైన సలహాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని మీద్వారా తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను .

మ. 2 .10

SRI KOMIREDDY RAMULU : Hon'ble Speaker Sir, I am thankful for giving me this opportunity. We are debating on the cyclonic waves and human tragedy. At the outset, let me congratulate the Hon'ble Chief Minister, Dr. Y.S. Rajasekhara Reddy and his Government for taking up relief measures on war footing. Absolutely, there was so much of criticism in newspapers and other places. I also appreciate equally Mr. Chandrababu Naidu. Really, he has not criticized anywhere on the relief measures taken by the Government.

(Laughter from the Treasury Benches.)

Absolutely, there was no severe criticism at all. I also complement Dr.Y.S. Rajasekhara Reddy and his Government for inviting UPA Chairperson, Smt. Sonia Gandhi and the Prime Minister, Dr. Manmohan Singh and Sri Shivraj Patel. Also, the Central Team is visiting Andhra Pradesh today. Perhaps, the team is here in Andhra Pradesh. Most of the leaders who spoke, including Mr.Chada Venkat Reddy stated that we should get more aid from the Centre. Speaker Sir, whenever there is a national calamity, funds have to come only from the Central Government and not from the State. The aid has to come only from the Centre.

(Interruptions)

Metpalli also will come in the Debate.

CHAIRMAN : Thank God, we have no floods in Metpalli.

SRI KOMIREDDY RAMULU : I have seen a Debate in the Rajya Sabha wherein all the political parties are seeking more relief. Sri Kesava Rao, from our State has been asking all the Parliamentary Members to contribute from their MPLAD Programme irrespective of the States. I do not remember her name. But a lady Member in the Rajya Sabha made an appeal stating that this is the national calamity and Andhra Pradesh has to be rescued and more funds should be given to the State.

Sir, as far as the relief measures are concerned, the package which has been announced by the Government, according to some Members is inadequate. I am not from a place which is hit by the cyclone. But as far as my place is also concerned, as Mr. Ratnakar Rao was telling that as the gates of the SRSP were opened, cultivable lands, current motors and oil engines were damaged. Most of the crops are damaged. One

village has been washed away. I appreciate the District Collector and the MROs for their commendable job. But the money has to flow from the Government here. Sri Ponnala Laxmaiah, Minister for Major Irrigation also personally visited all those projects. He is trying to save the crops. But still, most of the canals have been breached. Minor irrigation sources are very badly effected in Telangana areas. Now as far as the Municipalities are concerned, I would like to know as to any team has visited Karimnagar, Jagtial, Metpalli and Korutla. Most of the roads have been breached. The intensity of the rains was so high that we need more funds to get the roads repaired. The coastal area is the worst affected area. They should be immediately rescued. Equally all those areas where the damage has occurred also have to be looked into.

Speaker Sir, Mr. Govind Naik was telling that Badamkurti in Adilabad District is a sort of island. There is a bridge to be constructed. It was named as Badamkurti Bridge. The bridge was under construction and it was not completed. Sri Rammohan Rao has to give some more funds. He has also to visit Badamkurti. One village was under submergence for ten days. Mr. Govind Naik was asking for helicopter aid. If the bridge was completed, this damage could have been averted to a maximum extent. Mr. Chada Venkat Reddy was requesting for an All Party Delegation to go to Delhi to seek more aid from the Centre. I vehemently plead and appeal that projects like Ichampalli, Sripadsagar and Dummugudem have to be completed. Had these projects been taken up 10-15 years ago, we would have averted this sort of floods. Since we have not taken up those projects, we are facing such a grave situation.

Before concluding, let the House become one. Cutting across the party lines, let us seek more aid from the Centre and see that all the flood affected areas are improved first and those who have been suffering and suffered be given top priority in giving assistance. Once again, I thank you for giving me this opportunity.

శ్రీ ఎల్ రాజారావు (పాడేరు) ః అధ్యక్షా, తుఫాను మూలంగా రాష్ట్రంలో కొన్ని ప్రాంతాలలో మంచి మేలు జరిగితే పేదవారు, నిరుపేదలు నివసిస్తున్న ప్రాంతాలలో విపరీతమైన నష్టాన్ని కలుగజేసింది . ఆ విధంగా నష్టం జరిగిన ప్రాంతాలలో నదీ పరీవాహక ప్రాంతాలు, తీరప్రాంతాలు ఎక్కువగా ~~ఈ~~ తుఫాను మూలంగా నష్టపోవడం జరిగింది . ఇది నష్టం కూడా వూహించనంత జరిగింది . దీనికి సంబంధించి ప్రభుత్వం ఏ విధంగా స్పందిస్తుంది అనుకున్న నాకు తెలిసినంతవరకు , ప్రభుత్వం సందించాల్సిన పద్ధతిలో స్పందించలేదని నా తాలూకు ఉద్దేశ్యం . నేను రాజకీయంగా మాట్లాడడం లేదు . తుఫాను మూలంగా నష్టపోయిన ప్రజలు ఎవరైతే నష్టపోయారో, వారికి సంబంధించి ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలు, వారిని ఆదుకోవలసిని పద్ధతులు ఉన్నాయి కాబట్టి ఆ మేరకు ప్రభుత్వం స్పందించాల్సిన అవసరం ఉంది . (కం)

మ.2.20

అదే విధంగా తుఫాను మూలంగా అరకువేలు మండలంలోని కోడిపుంజువలస గ్రామంలో కొండ చరియలు విరిగి పడడం, 21 మంది గిరిజనులు చనిపోవడం జరిగింది. ఆ సందర్భంలో ముఖ్యమంత్రి గారు ఆ ప్రాంతానికి రావడం జరిగింది. వారు అక్కడకు వచ్చినందుకు నా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. కాని ముఖ్యమంత్రి గారు ప్రకటించిన ప్యాకేజ్ అక్కడి ప్రజల అవసరాలకు తగిన విధంగా లేదు. ఎందుకంటే ఐ.ఎ.వై. పథకం క్రింద గృహ నిర్మాణానికి అయ్యే యూనిట్ కాస్ట్ రు.25000 కాగా ముఖ్యమంత్రి గారు మరొక రు.10,000 కలిపి రు.35,000 ప్రకటించారు. అయితే రు.35,000 మొత్తం ఒక ఇల్లు కట్టుకోవడానికి సరిపోతుందా ?

సిమెంట్ ధర పెరిగింది, స్టీల్ ధర పెరిగింది, లేబర్ ఛార్జెస్ పెరిగాయి. తరువాత మారుమూల గ్రామాలకు ట్రాన్స్‌పోర్ట్ ఫెసిలిటీస్ లేవు. ఆ విధంగా కట్టుకున్న ఇంట్లో ఏ విధంగా బ్రతుకుతారు ? కాబట్టి ఇటువంటి ఇన్‌సిడెంట్స్ జరిగినపుడు, అక్కడ వుండేది ఎక్కువగా గిరిజనులే కాబట్టి, వారు మట్టితో తమ ఇళ్లను కట్టుకుంటారు కాబట్టి, ఏ మాత్రం పెద్ద వర్షం వచ్చినా, వరదలు వచ్చినా, తుఫాన్లు వచ్చినా, ఆ ఇళ్లు కూలిపోవడం జరుగుతోంది. నష్టం సంభవించిన తరువాత తాత్కాలికంగా సహాయం చేయడం కాకుండా, ఈ సమస్యల శాశ్వతమైన పరిష్కారాన్ని గురించి ఆలోచించాలి.

ఆ విధంగా శాశ్వతమైన పరిష్కారాన్ని కనుగొనాలంటే, అసలు మట్టితో కట్టుకున్న ఇళ్లు ఎన్ని వున్నాయి, మొత్తం రాష్ట్రంలో ట్రైబల్ ప్రాంతాలు ఎన్ని వున్నాయి, అక్కడ గిరిజనులు ఏ విధంగా ఇళ్లను కట్టుకుంటున్నారు, ఏ విధంగా నివసిస్తున్నారు, నదీ పరీవాహక ప్రాంతాలలో ఎన్ని ఇళ్లు వున్నాయి అనే సమగ్రమైన సమాచారం, వివరాలూ తెప్పించుకుని, అటువంటి ప్రాంతాలలో సురక్షితమైన ప్రాంతాలు వున్నట్లయితే ముంపుకు గురైన ప్రాంతాలలో వుండే ప్రజలను ఆ సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, వారికి చేపట్టే గృహాల యూనిట్ కాస్ట్‌ను రు.1.00 లక్షకు పెంచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఎందుకంటే, రు.25000, రు.35000 మొత్తాలతో ఇళ్లు కట్టడం సాధ్యం కాదు, కట్టినా అవి నివసించడానికి ఉపయోగపడవు. పైగా మళ్లీ తుఫాను వస్తే కొట్టుకుపోతాయి.

తుఫాను, వరదలు వంటి ప్రకృతి వైపరీత్యాలు జరిగినపుడు 3 రోజులలో మాకు నివేదిక ఇవ్వమని ప్రభుత్వం అధికారులను ఆదేశిస్తుంది. వాస్తవంగా కేవలం 3 రోజులలో ఒక పూర్తి నివేదిక ఇవ్వడం సాధ్యం కాదు. ఈ రోజు వరకూ చాలా గ్రామాలలో రహదారి సౌకర్యాలు లేవు. అసలే అంతంత మాత్రం . ఆ వున్న రహదారులు కూడా తుఫానులో చాలా దెబ్బతిన్నాయి. కమ్యూనికేషన్ వ్యవస్థ చాలా దెబ్బ తింది. అనేక కిలో మీటర్ల దూరం కాలి నడకన పోవాలి. ఒక గ్రామానికీ మరొక గ్రామానికీ వున్న రోడ్లు కొట్టుకుపోయాయి. ఈ పరిస్థితుల్లో అధికారులు అన్ని గ్రామాలూ తిరిగి ఒక సమగ్రమైన నివేదిక ఇవ్వాలంటే కనీసం ఒక నెల రోజులైనా టైమ్ పడుతుంది.

అందువల్ల సరియైన సమయం తీసుకుని సమగ్రమైన సమాచారాన్ని ఇవ్వాల్సిందిగా జిల్లా కలెక్టర్లను ఆదేశించాలని తమరి ద్వారా ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను. నా నియోజకవర్గంలో ఒక గ్రామంలో వరదల వల్ల ఇద్దరు చనిపోయారు. ఆ చనిపోయిన వారికి కనీసం పోస్ట్‌మార్టమ్ కూడా చేయలేకపోయారు. ప్రధాన మంత్రి గారు రు.1.00 లక్ష ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. ఆపద్బంధు పథకం క్రింద రు.50,000 ఇవ్వాల్సి వుండగా, పోస్ట్‌మార్టమ్ చేయకపోవడం వల్ల వారికి ఆ మొత్తమూ రాదు, ప్రధాన మంత్రి గారు ప్రకటించే మొత్తమూ రాదు. ఇది అధికారుల వైఫల్యం వల్ల జరిగిందీ కాదు, మరొక వైఫల్యం వల్ల జరిగిందీ కాదు. కేవలం ట్రాన్స్‌పోర్ట్ ఫెసిలిటీస్ లేకపోవడం వల్ల మాత్రమే జరిగింది. గడ్డలు పొంగాయి, వాగులు పొంగాయి, రహదారులు పోయాయి. పోలీసులు, డాక్టర్లు, వెళ్లలేని పరిస్థితి వుంది.

శ్రీ జక్కంపూడి రామమోహన రావు : మొన్ననే సి.ఎం .గారు ప్రత్యేకమైన ఆర్డర్ ఇచ్చారు. పోస్ట్‌మార్టమ్ రిపోర్ట్ అనుకూలంగా లేకపోయినా వెంటనే కంపెన్సేషన్ ఇవ్వమని అన్నారు. బాండ్ తీసుకోమని అన్నారు. సునామీకి కూడా అట్లానే చేసారు.

శ్రీ ఎల్.రాజారావు : అధ్యక్షా, ఇప్పుడు దీనికి సంబంధించి ఖచ్చితమైన ఆదేశాలను ఇవ్వవలసిన అవసరం వుంది. పోస్ట్‌మార్టమ్ చేయలేదు కాబట్టి ఆపద్బంధు స్కీమ్ వర్తింపచేయడానికి అవకాశం లేదు.

చైర్మన్ : మినిస్టర్‌గారు క్లారిఫై చేసారు కదా, పోస్ట్‌మార్టమ్ రిపోర్ట్‌తో సంబంధం లేకుండా కంపెన్సేషన్ పే చేయమని కలెక్టర్లందరికీ ఆదేశాలు ఇవ్వడం జరిగిందని చెప్పారు.

శ్రీ ఎల్.రాజారావు : అధ్యక్షా, వారు క్లారిఫై చేసిన విధంగా నష్టపరిహారం అందితే చాలా సంతోషం . అలా జరగకపోయినపుడు, కొత్త వివాదాలు తలెత్తితే, చనిపోయిన వారికి న్యాయం జరిగే అవకాశం వుండదు. అందువల్ల ఖచ్చితమైన ఆదేశాలను ఇవ్వాలని ప్రభుత్వాన్ని తమరి ద్వారా కోరుతున్నాను. ఆపద్బంధు పథకం క్రింద రు.50,000, ప్రధాన మంత్రి గారు ప్రకటించిన రు.1.00 ఎక్స్‌గ్రేషియా, మొత్తం రు.1.5 లక్షల నష్ట పరిహారం వారికి వస్తుందా లేదా ? దానికి సంబంధించిన ఆదేశాలను ఇవ్వాలని కోరుతున్నాను. గిరిజన ప్రాంతాలలో ఎక్కువ గ్రామాలలో కొండవాలు ప్రదేశాలు వున్నాయి. ఇంతకు ముందు చాలా సార్లు తుఫాను వచ్చింది, గత సంవత్సరం కూడా తుఫాను వచ్చింది. ఇళ్లు కూలిపోయాయి. ఈ ఏడు కూడా కూలిపోయాయి. ఆ విధంగా వరదలు వచ్చిన సందర్భంలో సిమెంట్ గోడలతో కట్టుకున్న ఇళ్లు బాగున్నాయి, మట్టితో కట్టుకున్న ఇళ్లు మాత్రమే దెబ్బ తిన్నాయి. కోడిపుంజు వలసలో కూడా అట్లానే జరిగింది. అందువల్ల, ఈ పరిస్థితులను దృ ష్టిలో పొట్టుకుని, గృహ నిర్మాణానికి ప్రస్తుతం కేటాయిస్తున్న నిధులను ఒక్కొక్క రు.1.00 లక్షకు పెంచాలని కోరుతున్నాను.

అట్లాగే కొండవాలు ప్రాంతాలలో వున్న గ్రామాలలో కొండ చరియలు పడిపోవడానికి అవకాశం వుంది. జంగిడి వలస, నిమ్మగడ్డ, పాలకొండ, పోరంకిగడ్డ మొదలైన గ్రామాలున్నాయి. ఇంకా వాటికి సంబంధించిన సమాచారం రాలేదు. మారుమూల ప్రాంతాలు చాలా వున్నాయి. నెల రోజుల వ్యవధి తీసుకుని, పరిస్థితులను అధ్యయనం చేసి మొత్తం సమాచారంతో మీకు ఒక నివేదికను ఇవ్వగలరు కాబట్టి, నివేదికను ఇచ్చేందుకు గాను అధికారులకు నెల రోజుల సమయాన్ని ఇవ్వాల్సిందిగా కోరుతున్నాను. అదే విధంగా శాశ్వతమైన ప్రాతిపాదిక మీద సమస్య పరిష్కారానికి ప్రభుత్వం ఆలోచన చేస్తే బాగుంటుందని కోరుతున్నాను.

ఇంక భూమి నష్టానికి సంబంధించి కూడా చెప్పాలి. ప్రభుత్వం అధికారులకు ఇచ్చిన ఆదేశాలలో కేవలం పంట నష్టం, ఇంటి నష్టానికి సంబంధించి పరిశీలిన చేస్తున్నారు. కార్యదర్శులు మాత్రం పంచాయతీలకు పోతున్నారు. మా భూములు కూడా పోయాయి కాబట్టి దీనికి ఏమైనా ఆర్థిక సహాయం చేస్తారా అని పేద గిరిజనులు మమ్మల్ని అడుగుతున్నారు. వారు భూమిని బాగు చేసుకుంటే తప్ప రబీ పంట వేసుకునే అవకాశం లేదు కాబట్టి ఆర్థిక సహాయం కావాలని అడుగుతున్నారు. కాబట్టి నష్టపోయిన భూములు వున్న వారిని గుర్తించి వారికి రు.25000 చొప్పున ఆర్థిక సహాయం చేస్తే ఆ భూమిని సాగులోకి తీసుకురావడానికి అవకాశం వుంటుంది.

మ.2.30

భవిష్యత్తులో ఆకలి, ఆహార సమస్య కాకుండా చూడడానికి వీలు పడుతుంది కాబట్టి తుఫాను మూలంగా నష్టపడిన భూములలో పంటలు పండించుకోవడానికి వీలుగా వారికి ఆర్థిక సహాయం అందచేయాలని

ప్రభుత్వాన్ని కోరుతున్నాను. తుఫాను బాధిత బంధువులకు ప్రధాన మంత్రి ప్రకటించిన ఒక లక్ష రూపాయలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం మరొక లక్ష రూపాయలు ప్రకటించినట్లయితే వారికి మొత్తంగా రు. 2 లక్షలు ఆర్థిక సహాయం చెల్లించేటట్లు ఏర్పాట్లు చేయాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఇదివరలో ఆత్మహత్య చేసుకున్న రైతులకు ప్రభుత్వం రెండు లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించారు. దానితో పోల్చుకుంటే ఈ తుఫానులో సర్వస్వం వారంతా కోల్పోయారు కాబట్టి వారి మీద ఆధారపడిన వారికి రెండు లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా చెల్లించవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. ఆ విధంగా ఈ బాధితులను ఆదుకోవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అదే విధంగా చాలా గ్రామాలకు సంబంధించి లింక్ రోడ్లు, మట్టి రోడ్లు, ప్రధాన రహదార్లు, కల్వర్ట్స్, పంట భూములు, పశువులు అన్నీ కూడా నష్టపోవడం జరిగింది. ఈ దెబ్బతిన్న వాటికి సంబంధించి తిరిగి యధాస్థితిలో వాటిని పునరుద్ధరించడానికి స్పెషల్ ప్యాకేజ్ ప్రోగ్రామ్ చేయకపోతే వాటిని యధాతథంగా చూసే అవకాశం ఉండదు. గతంలో తుఫాను వచ్చినప్పుడు త్రాగునీటికి సంబంధించి చాలా గ్రామాల్లో, విశాఖ ఏజెన్సీ ప్రాంతాలలో చేశారు. అక్కడ 11 మండలాలు ఉన్నాయి. అందులో ఈనాటి వరకూ త్రాగునీరు సదుపాయం లేని గ్రామాలూ ఉన్నాయి. వాటికి సంబంధించి పాడేరు ఐ.టి.డి.ఏ., పి.ఓ., రు.11.7 కోట్లకు ప్రతిపాదనలు పంపించారు. మేజర్ రోడ్లకు , త్రాగునీటికి అవకాశం ఉన్న చోట్ల , బి.టి రోడ్లకు రు.130 కోట్ల కు ప్రతిపాదనలు పంపించారు. లింక్ రోడ్లకు రు.170 కోట్లు మొత్తం రు.300 కోట్లకు ప్రతిపాదనలు పంపించడం జరిగింది. గ్రావిటేషన్‌కి సంబంధించిన స్కీమ్ త్రాగునీటి సరఫరాకు రు.6.9 కోట్లకు ప్రతిపాదనలు పంపించడం జరిగింది. మైనర్ ఇరిగేషన్‌కి సంబంధించి రు.11.9 కోట్లు, మలేరియా జ్వరాల సమయంలో ముఖ్యమంత్రిగారు స్పందించి అందుకు గురైన వారి ప్రాణాలు కాపాడాలనే, ఆకలి తీర్చాలనే ఉద్దేశ్యంతో 6,000 టన్నుల బియ్యాన్ని సరఫరా చేయించారు. దాని వల్ల కూడా వారి జ్వరాలు తగ్గుముఖం పట్టాయి. నేడు మళ్లీ ఫుడ్ సెక్యూరిటి స్కీమ్ రావడానికి అవకాశం ఉంది. ఫుడ్ సెక్యూరిటి స్కీమ్ పెట్టారు. దానికి సంబంధించి రు.2.50 కోట్లు ప్రభుత్వం చెల్లించవలసి ఉంది. ఈ విధంగా మొత్తం రు.335 కోట్లు ఐటిడిఏలకు చెల్లించవలసిన అవసరం ఉంది. ప్రభుత్వం నిధులు ఎప్పుడు విడుదల చేస్తుంది. తుఫాను మూలంగా ఎంత నష్టం వాటిల్లింది, ఏ విధంగా వారిని ప్రభుత్వం ఆదుకుంటుందో తెలపవలసిందిగా కోరుతున్నాను. నిధులు కేటాయించకుండా ఆ నష్టాన్ని భర్తీ చేయడం కష్టం. ప్రజలను ఆకలితో ఇబ్బందులతో, కూడు, గూడు లేకుండా ఉన్న వారిని ఆదుకోవడానికి గతంలో అక్కడ ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఏ ప్రతిపాదనలు పంపారో వాటితోబాటు తుఫాను మూలంగా జరిగిన నష్టాన్ని భర్తీచేసేందుకుగాను నిధులు తక్షణమే కేటాయించి ప్రజలను ఆదుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె. అచ్చన్నాయుడు (హరిశ్చంద్రాపురం) : వరదలు, తుఫాను రావడానికి మనం ఎవరమూ కారణం కాదు. ప్రకృతి వైపరీత్యాలు జరిగినప్పుడు వరదలు, తుఫానులు సంభవిస్తాయి. రాష్ట్రంలో ఇంత భారీగా వరదలు వచ్చినా, ఇంత ఎక్కువగా ఈ రాష్ట్రంలో ప్రాణ నష్టం జరగడానికి ప్రధానమైన కారణం ప్రభుత్వంయొక్క వైఫల్యం అనేది అందరు కూడా అంగీకరించవలసిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. వర్షం మనకు చెప్పి రాదు. అయినా కూడా ప్రభుత్వం ఎలర్ట్‌గా ఉండవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఈనాడు చాలా మంది మాట్లాడుతున్నారు. విమర్శలు చేస్తున్నారు. మా నాయకులు చంద్రబాబునాయుడుగారు రాజకీయాలు చేయదలచుకుంటే, ఈ రాష్ట్రంలో ఎక్కడా కూడా వరద ప్రాంతాలకు మంత్రులుగానీ, ఎం.ఎల్.ఏలుగానీ తిరగకుండా చేయగలిగేవారు, కానీ ఇటువంటి వైపరీత్యం వచ్చినప్పుడు .....

( ఈ సందర్భంలో కాంగ్రెస్ పార్టీ నుండి కొందరు సభ్యులు లేచి మాట్లాడసాగారు )

(Interruptions)

CHAIRMAN: You exercise more restrainat. Atchannaidu garu, you should observe more restrainat. The Government will give reply.

శ్రీ కె. అచ్చన్నాయుడుః రాజకీయాలు చేయదలచుకుంటే, ఎప్పుడూ జరిగే పరిస్థితి ఉండదు. ఈనాడు సామాన్య మానవుడు మొన్న జరిగిన వర్షాలవల్ల వారు పడిన బాధలు చూసిన తరువాత ఒక ఆలోచనకు వచ్చారు. ఈ రాష్ట్రంలో ప్రభుత్వం ఉందా లేదా అనేది ప్రతి ఒక్కరూ ఆలోచన చేస్తున్నారు. ఇటువంటి పరిస్థితిలో ఈ రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ రాజకీయాలకు అతీతంగా ఉండాలి. సమైక్య కార్యక్రమాలకుగాను రాజకీయాలతో సంబంధం లేకుండా మా నాయకుడు మంచి సలహాలు ఇచ్చి ఎవరు బాధలో ఉన్నారో వారిని ఆదుకోవాలని సలహా ఇస్తే చాలా మంది అందుకు విమర్శిస్తున్నారు. ఒక్క విషయం ఆలోచన చేయాలి. సోదరుడు వసంతకుమార్‌గారు మాట్లాడుతూ చంద్రబాబునాయుడుగారు షిప్‌లో తిరిగారు, నాటు పడవల్లో తిరిగారు, ట్రాక్టర్స్‌లో తిరిగారని అన్నారు. ఒప్పుకుంటున్నాము. తిరిగాము. ప్రజలు బాధలలో ఉన్నప్పుడు వెళ్లి వారి బాధలు తీర్చే అవకాశం మనకు వెంటనే కలిగితే, ఈ రాష్ట్రంలో ప్రభుత్వంలో ఉన్న పెద్దలు, నాయకత్వం వహించే వారు కనిపిస్తే వారి బాధలు కొంతవరకూ తీరే అవకాశం ఉంటుంది. మేము అక్కడంతా రెండు రోజులు చూసాము. రాష్ట్ర మంత్రులు, ఎం.ఎల్.ఏలు, ముఖ్యమంత్రిగారు వరద ప్రాంతాలకు వెళ్లకుండా ఉంటే, ప్రతిపక్ష నాయకులయిన మా నాయకుడు మేము వెళ్లిన తరువాత అయినా ప్రభుత్వం కదులుతుందని కష్టాలుపడి అన్నింటికి తెగించి మేము వెళితే ఎగతాళి చేస్తున్నారు. ఈనాడు చాలా సందర్భాలలో హెలికాప్టర్ దిగడం లేదని అంటున్నారు, 1996లో రాజమండ్రిలో వరద వస్తే హెలికాప్టర్ దిగని పరిస్థితిలో వరదల్లో వెళ్లి సహాయాన్ని అందించిన రోజులు ఉన్నాయి. ఆ సంఘటనను ఒకసారి గుర్తుకు తెచ్చుకోవాలి. ఈనాడు వరదలు వచ్చాయి. మా చేతిలో హెలికాప్టర్ లేదు. ప్రతిపక్షంలో ఉన్నా మేము అష్టకష్టాలుపడి వెళ్లాము. ముఖ్యమంత్రిగారికి హెలికాప్టర్ ఉంది. వరదలు వచ్చాయని వారు మా జిల్లాకు వచ్చారు. అక్కడే ముఖ్యమంత్రి దిగారు. అక్కడే అధికారులతో మాట్లాడి వెళ్లిన పరిస్థితి ఉంది.

మ.2.40

అధికారులతోనే మాట్లాడాలని అనుకొంటే, జిల్లాల్లో పర్యటించాల్సిన అవసరం లేదు. హైదరాబాద్‌లోనే ఉండి టెలీకాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలో ఏమి జరుగుతోందో చర్చించడానికి అవకాశం ఉంది. ముఖ్యమంత్రి గారు హెలిక్యాప్టర్ దగ్గర మాట్లాడడం కాక, వాస్తవ పరిస్థితులను తెలుసుకొని, యంత్రాంగాన్ని అప్రామత్తం చేయాలి. కానీ ముఖ్యమంత్రి గారు బాధితులను పలకరించలేదు.

ఇది ప్రకృతి వైపరీత్యాల వల్ల వచ్చిన విపత్తు. కాదని ఎవరూ అనడం లేదు. భారీ స్థాయిలో నష్టం జరిగింది. దీనికి కారణం ప్రభుత్వ వైఫల్యమని అంగీకరించాల్సిందే. ఇప్పటికైనా లోపాలు సరిదిద్ది చర్యలు తీసుకోండి. ప్రతిపక్షాలపైన, మా పైన మేమేదో రాజకీయం చేస్తున్నామని మాట్లాడడం సబబుకాదు. రాష్ట్రంలోని ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వారికి సహాయం చేయండని చెప్పడమే రాజకీయమౌతుందా. మీకు దమ్ము, ధైర్యం ఉంటే గ్రామాల్లోకి వెళ్లండని తెలియజేస్తున్నాను. ఆఫీసులో కూర్చొని మాట్లాడితే సహాయక చర్యలు అందుతున్నాయని అంటే ఎవరు నమ్ముతారని అడుగుతున్నాను.

సోదరుడు వసంతకుమార్ మాట్లాడుతూ, అధికారులను డీ మోరలైజ్ చేస్తున్నారని, అధికారులను భయపెడుతున్నారని అన్నారు. ఎక్కడైనా అధికారులు పని చేయాలంటే, ప్రభుత్వంలో ఉన్న ముఖ్యమంత్రి ఏ డైరెక్షన్‌లో పనిచేస్తే అధికారులు అదే డైరెక్షన్‌లో పనిచేస్తారు. ముఖ్యమంత్రిగారు ఆఫీసులో కూర్చొంటే, క్రింది స్థాయి అధికారులు కూడా అక్కడే కూర్చొంటారు. ఫీల్డ్ లెవల్లోకి ఎమ్.ఆర్.ఓ. వెళ్లే పరిస్థితి ఉందా అని అడుగుతున్నాను.

మా శ్రీకాకుళం జిల్లాకి వరద వచ్చింది. ప్రకృతి వైపరీత్యం అని మీరు అనుకొంటున్నారు, కానీ అది ప్రభుత్వ వైఫల్యం అని తెలియజేస్తున్నాను. మా జిల్లాలోని 38 మండలాల్లోని ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాలి. ఎందుకంటే మా జిల్లాలో జూలై మూడవ తేదీన కురిసిన వర్షాల వల్ల వంశధార, నాగావళి నదుల కరకట్టలు కొట్టుకు పోయాయి. జూలై మూడున కొట్టుకుపోతే తాత్కాలిక మరమ్మత్తులు కూడా చేయలేదు. ఆ మరమ్మత్తులు చేసి ఉంటే మొన్న ఆగస్టు మూడవ తేదీన కురిసిన వర్షాల వల్ల ఇంత నష్టం వాటిల్లేది కాదని తెలియజేస్తున్నాను.

మా జిల్లాకి సంబంధించిన వారే రిలీఫ్ మంత్రిగా ఉన్నారు. కానీ మా జిల్లాకే సహాయ సహకారాలు అందలేదంటే పరిస్థితి గురించి మీరు ఒక పర్యాయం ఆలోచించాలి. గతంలో వర్షాలు కురిసి, వరదలు వస్తే ఆ నాడు ఉన్న మా ప్రభుత్వం, అధికార యంత్రాంగం ఏ విధంగా స్పందించి సహాయక చర్యలు చేపట్టిందో మీకందరకు తెలుసు. ఆ రోజు ముఖ్యమంత్రి గారు ఏ డైరెక్షన్‌లో రాష్ట్రాన్ని నడిపించారో ప్రజలు అర్థం చేసుకొంటున్న పరిస్థితి నేడు ఉంది. ఇంత జరిగినా, ఈ ప్రభుత్వం తన తప్పులు తెలుసుకోలేని పరిస్థితిలో ఉంది. ఇప్పటికైనా ప్రభత్వం తన తప్పులను తెలుసుకొని, సహాయాన్ని అందించాల్సింది పోయి ఎదురుదాడి చేయడం భావ్యం కాదు. ఇప్పటికైనా మీరు చేసిన తప్పిదనాలను అంగీకరించి సహాయ సహకారాలు వరదబాధిత ప్రజలకు వెంటనే అందించాలని కోరుతున్నాను.

శ్రీకాకుళం జిల్లా ప్రజానీకం మొన్న వచ్చిన వరదల వల్ల ఏడు రోజులపాటు నిద్రాహారాలు, తిండి లేక ఇబ్బంది పడింది. వంశధార, నాగావళి నదుల కరకట్టలు కొట్టుకొని పోయాయి. ముఖ్యమంత్రి గారు జిల్లాకి వచ్చి, అధికారులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. మేము ముఖ్యమంత్రి గార్ని కొన్ని విషయాలను అడిగాము. గత నెలలో సంభవించిన వర్షాల వల్ల కరకట్లు కొట్టుకొని పోతే, అధికారులు ఇసుక బస్తాలను వేసి కట్టాలన్నా, చర్యలు గైకొనలేదని చెపితే ముఖ్యమంత్రి గారు 'ఏమి అచ్చన్నాయుడు, ఎర్రన్నాయుడు మీరు రాజకీయాలు చేస్తున్నారని' మాట్లాడడం బాధగా అనిపించింది. ఈ రోజు ప్రతిపక్షాలు ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తెస్తుంటే ఆ విధంగా వారు మాట్లాడితే ఏమనుకోవాలి.

ఛైర్మన్ :- దయచేసి ముగించండి.

శ్రీ కె. అచ్చన్నాయుడు :- మా ప్రాంతంలో ఆ రోజు ఒక్క చెరువుకట్ట కానీ, కరకట్ట కానీ రిపేర్ చేయలేదు. నీటి మీద నేటివరకు ఒక్క పైసా కూడా ఖర్చు చేయలేదు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరవాల్సిన అవసరం ఉంది. వాస్తవాలు గ్రహించాల్సిన అవసరం ఉంది. ప్రజలు పడుతున్న ఇబ్బందులను తెలుసుకోవాలి. కరువు సహాయక పనుల్లో కూడా రాజకీయాలు చేస్తున్నారు. నీవు తెలుగుదేశం వాడివి, నీవు కాంగ్రెస్ పార్టీ

వాడివి అన్న వివక్షత చూపుతున్నారు. నేను కోరేది ఏమంటే ఇప్పటికైనా సహాయ కార్యక్రమాలను ముమ్మరం చేయాలని కోరుతున్నాను.

శ్రీ జక్కంపూడి రామ్మోహనరావు :- అధ్యక్షా, వరద ప్రాంతాల నుండి వచ్చిన వాడిని రెండు ముక్కలు చెప్పుకోడానికి నాక్కూడా అవకాశం ఇవ్వాలి. వరద సహాయక కార్యక్రమాల్లో ఏ మంత్రులు ఏ ప్రాంతాలకు వెళ్లారో, ఏమేమి సహాయ సహకారాలు అందించారో మీరు చూడాలి. అడపా దడపా వర్షాలు పడుతుంటే రోడ్లు రెస్టోర్ చేసే కార్యక్రమాలు, గళ్లు పూడ్చే కార్యక్రమాలు రోడ్లు పూర్తి చేసే కార్యక్రమాలు టెంపరరీగా పూర్తి చేయగల్గుతాము. కానీ, వెంటనే పర్మనెంట్‌గా చేసే కార్యక్రమాలు ఎట్లా చేయగల్గుతాము. ప్రభుత్వం ఎట్లా నడపాలో అనుభవం ఉండి కూడా ఈ విధంగా వారు మాట్లాడితే ఎట్లా. దమ్ము, ధైర్యం అని అంటే ఎట్లా. అటువంటి మాటలను విత్‌డ్రా చేసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ కె. అచ్చన్నాయుడు :- మేము పర్మనెంట్‌గా చేయాలని చెప్పడం లేదు. మా జిల్లాలోని ప్రజలు సర్వస్వం కోల్పోయారు. జూలై మాసంలో వరదలు వచ్చాయి. వంశధార, నాగవళి నదుల కరకట్టలు కొట్టుకు పోయాయి. ఆగస్టు మాసంలో మళ్లీ వరదలు వచ్చే వరకు ఆ బ్రీచ్‌లను గోనె సంచులు వేసి కట్టలేదంటే అది ప్రభుత్వం యొక్క వైఫల్యం కాదా అని అడుగుతున్నాను. జూలై నెలలోనే రిపేర్స్ చేసి ఉంటే, ఆగస్టులో వచ్చిన వరదల వల్ల ఇంత నష్టం సంభవించేది కాదు. ఈ విషయాన్ని ఈ రోజు ప్రభుత్వం అంగీకరించాలి. వరదలపై ఈ రోజు శాసనసభలో చర్చ వస్తుందన్న ఉద్దేశ్యంతోనే, నిన్న ముఖ్యమంత్రి గారు ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసుకొని రూ. 250 కోట్లు రిలీజ్ చేస్తున్నట్లు చెప్పారు. వరదలు వచ్చి 15 రోజులైనా నిన్నటి వరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని అడుగుతున్నాను. ఎక్కడైతే ఇబ్బందులు ఉన్నాయో వాటిని తెలుసుకోవాలి. మేము రాజకీయాలకు అతీతంగా సహకరిస్తాము. మా పార్టీ అధ్యక్షులు కూడా రాష్ట్రంలో పర్యటిస్తూ, వాస్తవ పరిస్థితులను ప్రభుత్వం దృష్టికి తెస్తున్నారు. మీరు రాజకీయాలకు అతీతంగా, జరిగిన పొరపాట్లను సరిదిద్దుకొని సహకరించాలని కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య :- అధ్యక్షా, ఇప్పటి వరకు వారు ప్రస్తావించిన అంశాలపై కొన్ని క్లారిఫికేషన్ ఇస్తే మంచిదని అనుకొంటున్నాను. మీ ద్వారా సభ దృష్టికి, ప్రజల దృష్టికి కొన్ని విషయాలు తీసుకువస్తాను. ప్రతిపక్ష సభ్యులు మాట్లాడుతూ, వరద పీడిత ప్రాంతాల్లో మంత్రులు తిరగలేదని ఈ సభ ద్వారా ఆరోపిస్తున్నారు.

(అంతరాయం)

శ్రీ ఇ.దయాకరరావు :- మంత్రి గారు జిల్లా పర్యటనకు వెళ్లినప్పుడు ప్రజలు ఎదురు తిరిగారు.

(అంతరాయం)

మ. 2.50

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : గౌరవ సభ్యులు మాట్లాడుతున్నప్పుడు చెప్పినవి అన్నీ అవాస్తవాలేనని అర్థం అవుతున్నది. అందులో అనుమానం లేదు. పాపాలు వరదలలో కొట్టుకుపోయిన సంగతి మీరు బాగా తెలుసుకున్నట్లున్నారు. అయితే సభ్యులు మాట్లాడేది ఏదైనా కానీ దానిని నేను ప్రస్తావించడంలేదు. కానీ

సభ్యులు కూడా వారి నాయకునిలాగా అవాస్తవాలు ఈ సభలో చెబుతున్నారు అది పెద్ద తప్పు తప్ప ఇంకోటి కాదు.

ఉదాహరణకు అక్కడ ఉన్న పరిస్థితులలో నేను అమలాపురంలో 7 రోజులు నేను ఉన్నాను. కానీ అమలాపురం పరిసర గ్రామాలకు ఆ మండలాలలో 7వ తేదీ ఉదయం నుంచి ఎన్ని గంటలు ప్రయత్నం చేసినా రెండు గ్రామాలకు కూడా చేరి విజిట్ చేయలేని పరిస్థితి ఉంది. ఒక్కొక్క మండలానికి ఒక్కొక్క స్పెషల్ ఆఫీసరును, ఒక ఎమ్ఆర్ఓను, ఒక ఎండివోను , ఇంకా జిల్లా స్థాయి అధికారులను నలుగురు లేక ఐదు మందిని ( 4 లేక 5 మందిని) ఇన్‌చార్జీలుగా పెట్టి ప్రతి గ్రామంలో తిరగాలని నేను చెప్పడం జరిగింది. ఆ విధంగా తిరుగలేని సందర్భంలో ఇంతమంది అధికారులూ కలసికట్టుగా అన్ని గ్రామాలలోనూ తిరగడం, పరిస్థితులను సమీక్ష చేయడం జరిగింది. ఆ విధంగా మేము కార్యక్రమాలు చేయడం జరిగింది. నిజానికి ప్రజాప్రతినిధులు 4 రోజులలో అక్కడ ఉన్న పరిస్థితులలో అన్ని ప్రాంతాలలోని గ్రామాలను ఎక్కడా సందర్శించలేదని అంటున్నారు. ఇప్పటికీ అక్కడ అన్ని గ్రామాలలోనూ తిరుగ లేని పరిస్థితులే ఉన్నాయి. మామూలు పరిస్థితుల్లో కూడా ఒక శాసన సభా నియోజక వర్గంలోని అన్ని గ్రామాలనూ తిరిగి చూసే పరిస్థితి లేదని నేను చెబుతున్నాను. ఇప్పుడు వారు దీనిని రాజకీయం చేయడానికి, ప్రజా ప్రతి నిధులం అని చెప్పి వారు ఈ విధంగా ప్రచారం కోసం సందర్శన పేరుతో వెళ్లి ఆ విధంగా చెబుతున్నారు.

గౌరవ సభ్యులు శ్రీమతి సబితా ఇంద్రా రెడ్డి గారు 4 రోజులు ఈస్టు గోదావరి జిల్లాలో గ్రామాలను చూశారు. వాస్తవాలని నూటికి నూరుపాళ్లు గౌరవ మంత్రి వర్యులు అక్కడికి వెళ్లలేని పరిస్థితులే ఉన్నాయని అన్నారు. 4 రోజులు ముమ్మిడివరం ప్రాంత గ్రామాలకు ఎవరూ పోలేదని ప్రతిపక్ష సభ్యులు అంటున్నారు. నేను పోయాను. ఊరికే అనడం కాదు అది కార్డులలో ఉంది. ఎవరూ కూడా అక్కడకు పోలేదనే మాట వారు చెబుతున్నారు. వారు చెప్పే మాటలు నూటికి నూరు పాళ్లూ అబద్ధం .

నేను ప్రజల వద్దకు పోవడం జరిగిందనే మాట తమరు రికార్డులో చూశారు. మేము అక్కడ కు వెళ్లాము వచ్చాము. అక్కడకు వెళ్లి కమ్యూనిటీ కిచెన్సు ప్రారంభం చేసి, వంటలకు ఏర్పాటు చేసి, వార్డు వైజ్ ఏర్పాట్లు చేసి, అందుకు కావాలసిన సరకులన్నీ అందిన తర్వాత కూడా , ఈ విధంగా వచ్చి అవాస్తవాలను ఈ సభ్యులు హౌస్‌లో చెబుతున్నారు.

రాజకీయ ప్రచారం కోసం ఏ విధంగా చెబుతున్నారో చూడండి. కేంద్ర ప్రభుత్వం మన రాష్ట్రానికి రూ. 200 కోట్లు , మహారాష్ట్రకు రూ. 1000 కోట్లు, కర్ణాటకకు రూ. 500 కోట్లు ఇచ్చిందనే మాట వారు చెబుతున్నారు. ఇది శుద్ధ తప్పు . అవాస్తవం . ఈ ప్రభుత్వం అన్ని రకాలుగా పరిస్థితులను చెక్ చేసిందని నేను చెబుతున్నాను. వాటిని ఇక్కడ కోట్ చేస్తున్నాను. నేను బాధితులను పరామర్శించిన చోట ఒక మాట అన్నారు. అయ్యా , మీ ఇంటికి నలుగురు బంధువులు వస్తే ఒక అరగంట సేపు వారితో ఉండటం, వారికి భోజనం పెట్టే పరిస్థితి లేదు అంటున్నారు. .......

(అంతరాయం )

CHAIRMAN : I will give you an opportunity.

శ్రీ సిహెచ్. జగ్గి రెడ్డి (కొత్తపేట) : అధ్యక్షా, నాగావళి, వంశధార కరకట్టల గురించి తెలియజేస్తాను. మొన్న ప్రకృతి వైపరీత్యాల వల్ల ఏర్పడిన వరదలలో మా తూర్పు గోదావరి జిల్లాలో సుమారు 150 కి.మీ. .....

ఛైర్మన్ : జగ్గిరెడ్డి గారూ ఒక్క నిమిషం . చంద్ర బాబు నాయుడు గారూ మీరు మాట్లాడండి.

శ్రీ ఎన్. చంద్ర బాబు నాయుడు : అధ్యక్షా, ఉదయం నేను మాట్లాడినప్పుడు చాలా వరకూ ఫ్యాక్ట్స్‌కే వెళ్లాను. అదే చెప్పాను. ఏదయితే మేము చెప్పామో దానికి వారు ఇప్పుడు ఎదురు దాడికి వస్తున్నారు. నేను మంత్రులను ఒక మాట మీ ద్వారా అడుగుతున్నాను. మంత్రి గారు మేము అడిగినవి తప్ప కడమవన్నీ మాట్లాడారు. నేను ఒకటే చెప్పాను. ధవళేశ్వరం వద్ద 167 గేట్లు ఉంటే , 37 గేట్లు వేయలేదు. మీరు మైయిన్టెయిన్ చేయలేదు. అది వాస్తవం అవునా కాదా? అదే విధంగా ఎస్.ఆర్.ఎస్.పి వద్ద ఏదైతే ఫ్లడ్ ఫ్లో వస్తున్నదో మీరు దాని గురించి ముందు జాగ్రత్త తీసుకుంటే బాగుండేది. నీరు ఎంత వచ్చింది అనేది ఆతర్వాత. అక్కడ ఒక్కటే సారి ఆ నీరు రాగానే మీరు గేట్లు తెరిచారు. ఒకచోట గేట్లు వేయలేదు. ఇక్కడ గేట్లు ఎత్తారు. ఈ రెండింటి వల్ల ఆ నీళ్లు అన్నీ ఇవతలికి రావడంతో గండ్లు పడిన మాట వాస్తవమా కాదా?

మంత్రి చేయవలసిన పని ముందుగా జాగ్రత్తలు తీసుకోవడం . వారు ముందుగా అక్కడ గట్లు ఎలా ఉన్నాయో ఒకసారి చెక్ చేసుకోవడం . అలా చూసి, వీక్‌గా ఉన్న చోట్ల ప్రిపరేటరీ వర్క్ చేసుకుని, శాండ్ బ్యా గ్స్ ఏర్పాటు చేసుకోవలసిన అవసరం ఉంది. కొత్తపేట వద్ద గ్రామస్తులు శాండ్ బ్యాగ్స్ పెట్టుకుని, వాళ్లే , అక్కడ వారికి వారే గండి పడకుండా ప్రొటెక్టు చేసుకున్నారు. మరి మీ డిపార్టుమెంట్ వారు ఆ పని ఎందుకు చేయ లేక పోయారు? మేము ఒకటే అడుగుతున్నాము. మీరు అక్కడికి ఎప్పుడు వెళ్లారు? మీ రెవెన్యూ మినిష్టరు, మీ అగ్రికల్చర్ మినిష్టరు, మీ ఇన్‌చార్జ్ మినిష్టరు ఎక్కడ ఉన్నారు? ఏమి చేశారు? జిల్లా మంత్రులు , మీ ముఖ్యమంత్రి ఆ గ్రామానికి వెళ్లారా? మీరు ఏ గ్రామానికీ పోకుండా మాటలు చెబుతున్నారు. అలా మాటలు చెబుతూ ఇక్కడ ఎదురు దాడి చేస్తే సరిపోతుంది అనుకుంటున్నారా? అందుకే మీరు ఎక్కడకు పోయినా అక్కడ ప్రజలు మీ మీద తిరగబడ్డారు. అదే మరి పోలీసులను ప్రక్కన పెట్టుకుని మీరు గ్రామాలకు పోయే పరిస్థితులు వచ్చాయి అంటే, ప్రభుత్వం ఎక్కడ ఉందో, మీ పరిస్థితి ఏమిటో ఒకసారి ఆలోచించుకోవాలి. ప్రజలు మీ ప్రభుత్వం పట్ల వ్యతిరేకంగా ఉన్నారని మీరు తెలుసుకోవాలి.

ఈ రోజు నేను ఒక్కటే అడుగుతున్నాను. కనీసం ఆహార పొట్లాలలో కూడా అవినీతి జరిగే పరిస్థితి వచ్చిందంటే మీరు ఎక్కడ ఉన్నారని అడుగుతున్నాను. మీకు ముందు జాగ్రత్త ఎలాగూ లేదు. ఆ తర్వాత అయినా రిలీఫ్ , ఎక్స్‌గ్రేషియా, రిహెబిలిటేంషన్‌లు కూడా సరిగా చేయలేదు. అన్నిటిలో మీరు ఫెయిల్ అయ్యారు. అయినా, ఇప్పుడు మా మీద ఎదురు దాడి చేయడం సరి కాదు. మీలో ఇకనైనా మార్పు రావాలి. జరిగిన తప్పును ఒప్పుకుని మీరు ఏమిచేయాలో ఒకసారి ఆలోచించుకోవాలి. అక్కడ ప్రజలకు పునరావాస కార్యక్రమాలు కల్పించాలని నేను కోరుతున్నాను. మీరు అలా కాకుండా ఎదురు దాడితో తప్పించుకోవడానికి ప్రయత్నించినా , తప్పించుకోలేరని తెలియ జేసుకుంటున్నాను.

(అంతరాయం )

SRI PONNALA LAXMAIAH : I want to clarify. What he has said is totally wrong. I have come prepared. You must give me a chance.

ఛైర్మన్ : దాని గురించి ఇప్పుడు అచ్చన్నాయుడు సభ్యుల గురించి, మినిష్టరు గురించి మాట్లాడినప్పుడు దానికి మీరు, you wanted to give a reply. The discussion ended with that.

SRI PONNALA LAXMAIAH : He has raised some more issues which are totally wrong. I want to clarify.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, I pointed out the half truths in his statement made on the Floor of this august House. I will send this Report through you to the Leader of the Opoosition and to every Member of this House. అంతే గానీ వేరే చెప్పలేదు. This has gone upto 4,57,000 cusecs on 6th August. The releases were 48,000 cusecs. అంటే 7 లేక 8 వ తేదీ మధ్యాహ్ననికి గానీ సాయంకాలం గానీ నీరు రావాలి. మీరు ఒకసారి ధవళేశ్వరం వద్ద హైయ్యెస్ట్ రికార్డ్ ఫ్లో 28.46 lakh cusecs was recorded on 7th August at 6.00 a.m. That means this meagre flows of 48,000 cusecs did not even reach Dhowleswaram. As a matter of fact, 4,72,000 cusecs recorded on 7th morning has reached on 11th day. So, you cannot confuse the people.

(అంతరాయం)

మ.3.00

ప్రతిసారి, ప్రతి అంశంలో ప్రభుత్వానిదే తప్పు అనే విధంగా ప్రజలకు తప్పుడు సమాచారం అందిస్తున్నారు, ఇది వాస్తవం కాదని నేను చెబుతున్నాను. నాకో బలహీనత వున్నది నిజాన్ని దాచలేని నిజాయితీ నాకు వున్నది. కాని సత్యదూరం చెప్పే ధైర్యం కాని సాహసం కాని భగవంతుడు ఈయలేదు. అందుకే కొద్దిగా ఆవేశంగా మాట్లాడుతున్నాను. ఆవేశమైన వాస్తవాలు చెప్పడానికి ప్రయత్నం చేస్తున్నాను.

చైర్మన్: మంత్రిగారు మీరు స్టేట్‌మెంటు నాకు పంపిస్తే, , please listen to what I am saying. Please send the document.

శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి: అధ్యక్షా, రాష్ట్రం అంతా కూడా చాలా జిల్లాల్లో వరదలతో చాలామంది ప్రజలు ఇబ్బంది పడ్డారు. విధాన నిర్ణేతలు, ఈ అసెంబ్లీలో మంచి చర్చ జరిగి వరదల్లో ఇరుకున్న ప్రజలకు మేలు చేయాలనే ఆలోచనతో చర్చ మొదలు పెట్టాము. గౌరవ ప్రతిపక్షనాయకులు, తూర్పుగోదావరి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రిగారు వారు వచ్చిన 4 రోజుల తరువాత నేను వచ్చాను అని చెబుతున్నారు. ఇది తూర్పుగోదావరి జిల్లా ప్రజలందరికి చాలా స్పష్టంగా అర్థం అవుతుంది. గండ్లు పడక ముందే 6వ తారీఖునే నేను అక్కడ ఉన్నాను. కొత్తపేటలో లోకల్‌గా ప్రజలు ఇసుక బస్తాలు వేసుకుంటామన్నారు. నేను, రామమోహనరావుగారు, స్థానిక ఎం.ఎల్.ఏ, వాళ్లతో కొద్దిసేపు అక్కడే వుండి అక్కడ బస్తాలు అన్ని ఏర్పాటు చాశాము. కల్కట్టరుగారు అందరం కూడా అక్కడే వుండే అక్కడ గండిపడక ముందే 6వ తారీఖునే అక్కడ ఉన్నాము. 6వ తారీఖు నుంచి 13 తారీఖు వరకు అక్కడే ఉన్నాము. రామమోహనరావుగారు, సూర్యారావుగారు, పొన్నాల లక్ష్మయ్యగారు జిల్లాకు సంబంధించిన ఎం.ఎల్.ఏలు, అందరం కూడా అక్కడ వుండి ఈ వరద సహాయక చర్యల్లో పాల్గొన్నాము. గౌరవ ప్రతిపక్ష నాయకులు ఎన్ని గ్రామాలకు వరద సహాయం

అందలేదని మీరు అనుకుంటున్నారు. అందలేదు, అందలేదు అని చెబుతున్నారు. మేము ప్రతి గ్రామాన్ని విజిట్ చేశాము. మీరు తిరిగి చూశారు కాబట్టి వాస్తవాలు చెప్పండి ఒకసారి. ముమ్మడివరం మండలంలో చంద్రబాబునాయుడుగారు పోయినప్పుడు మేము తప్ప ఎవ్వరు వెళ్లలేదని చెప్పారు. నేను, పొన్నాల లక్ష్మయ్యగారు పెద్దలారీ తీసుకొని దాంట్లో వెయిట్ ఉండాలని బియ్యం బస్తాలు వేసుకొని చంద్రబాబునాయుడుగారు కంటే రెండు రోజులు ముందుగానే అక్కడకు వెళ్లాము. వెళ్లడమే కాదు అక్కడ హాస్టలు పిల్లలకు ఇబ్బంది అవుతుందని చెప్పి వాళ్లను ఎంఆర్ఒ ఆఫీసులో పెట్టి వాళ్లకు బట్టలు తీసుకొని వెళ్లి మేము స్వయంగా చిన్నారి పిల్లలకు ఇచ్చి వచ్చాము. ఇంతకన్నా సాక్ష్యం అక్కరలేదు. సాధ్యమైనంతవరకు ప్రతి గ్రామానికి రీచ్ కావాలని అక్కడ ఉన్న ప్రజలను ఆదుకోవాలి, ప్రభుత్వం సహాయం అందాలి అనే ఉద్దేశ్యంతో చిత్తశుద్ధితో పనిచేశాము. కాని వీళ్ల లాగా జండాలు కట్టుకొని మైల్‌లు కట్టుకొని ప్రచారం మాత్రం చేయలేదు. తూర్పు గోదావరి జిల్లాలో జరిగింది ఏమిటో అక్కడ ప్రజలందరికి తెలుసు. 9 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసి ప్రతిపక్షనాయకుడు హోదాలో వుండి, నేను మహిళగా ఉండి కూడా వారం రోజులు తిరిగివస్తావుంటే 2 సార్లు ఇప్పటికే ఇన్‌చార్జ్ మంత్రి వెళ్లలేదు, వెళ్లలేదని చెప్పడం భావ్యం కాదు. ఇక్కడ రాజకీయం చేయాలని ప్రయత్నం చేస్తున్నారు మాత్రం స్పష్టంగా అర్ధం అవుతోంది.

డా. వై.ఎస్.రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, పాపం, ప్రతిపక్షనాయకులకు ప్రాజెక్ట్సు నుంచి నదిలోకి నీరు ఎప్పుడు వెళ్లాలి అనే సంగతి తెలియదు. ఆయన 9 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్నాడు. శ్రీశైలం ప్రాజెక్టు ఫుల్ రిజర్వాయర్ కెపాసిటి 885 అడుగులు, ఈ 885 అడుగులు నీరు వచ్చేంతవరకు కూడా ఒక్క చుక్క నీరు వదిలి పెట్టవద్దని ఆ రోజు ముఖ్యమంత్రిగా ఉండి చెప్పారు. 1998లో ముఖ్యమంత్రిగా వుండి ఈయన అప్పుడు ఎక్కడకో వెళ్లారు అనుకుంటా నాకు తెలిసి డిల్లీకి పోయారు. డిల్లీకి పోయినప్పుడు వారు క్యాబినెట్ మంత్రి దేవేందర్‌గౌడ్‌గారినో ఇంకా ఎవరినో ఇన్‌చార్జీగా పెట్టారు. I think I was the PCC President and Sri P. Janardhana Reddy was the CLP Leader.

(అంతరాయం)

ఈయన ముఖ్యమంత్రిగా వుండి ఢిల్లీ పోయినప్పుడు

(స్పీకర్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

1998లో వీరు ముఖ్యమంత్రిగావుండి '' నాకు చెప్పేంతవరకు ఎక్కడ వాటర్ రిలీజ్ చేయవద్దు'' అన్నారు. ఈయన ఏమో పోయి ఢిల్లీలో కూర్చొంటారు, వీరికి సంబందించిన ఇంకో మంత్రిని ఇన్‌చార్జీగా పెట్టారు, ఆ మంత్రిపేరు నాకు తెలియదు. ఢిల్లీకి పోయినప్పుడు అనుకుంటా ఇరిగేషన్ సెక్రటరీ కాని సి.ఇ. వాటర్ రిలీజ్ చేయవద్దు అంటే ఆ మంత్రిగారి ఇంట్లో ఆ మధ్య...................................

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: కొన్ని కొన్ని ఆరోపణలు వచ్చాయి, మీరు కూర్చొండి, దయచేసి గమనించాలి మీరు మాట్లాడేటప్పుడు మీరు కొన్ని సూచనలు, కొన్ని విమర్శలు చేశారు జరిగిన సంఘటనలు చర్చ ద్వారా సభ దృష్టికి తీసుకొచ్చారు. ముఖ్యమంత్రిగారు, he is quoting an incident. అంతే కాకుండా వాటర్ మేనేజ్‌మెంటుపైన మీరు సరిగా చేయలేదని మీరు అన్నారు, ఈ విధంగా జరిగాయి, వారు ఇన్సిడెంట్సు చెప్పారు. I will give you an opportunity. Let the Chief Minister complete. You please listen. If you have anything more to add on that, you will be given an opportunity. The

Government while defending its action has been quoting certain incidents. If you have anything more to add, I will give you an opportunity. But this is not the way.

(Interruptions from Sri P.Keshav, TDP)

Keshav, you cannot dictate the Chair. You have to understand. You cannot get into an argument with the Chair.

ము.3.10

You cannot dictate to the Chair, Mr. Keshav. You have to understand that you cannot get into an argument with the Chair. Nobody can help you this way. When I am trying to convince the House, please listen to what I am trying to say. ఇటువైపునుండి గాని, అటువైపునుండి గాని మాట్లాడేప్పుడు long term strategies, earlier incidents-all these things will definitely come up in the discussion. At the end of the day we have to conclude that such things do not recur. You have quoted an incident. They are trying to quote an incident. You have every right to criticize them. They have every right to defend themselves. This is how the House should go on, not by what you like or what they like. Definitely at the end of the day we have to bring in justice. Please sit down. Let the Hon'ble Chief Minister complete.

శ్రీ పి. కేశవ్: ఆగస్ట్ 2006లో వచ్చిన ఫ్లడ్స్‌పైన మనం మాట్లాడుతున్నాము.

SRI D. NARENDRA KUMAR (Ponnur) : What is in the Note supplied by the Government?

మిస్టర్ స్పీకర్: ఆ నోట్‌లో అన్ని వివరాలు ఇచ్చారు. సభలో చర్చ జరుగుతున్నప్పుడు గతంలోని ప్రొసీసెస్‌గురించి చెప్పారు, ఇప్పటి ప్రభుత్వం ఫెయిల్యూర్ అని చెప్పారు. గవర్నమెంట్ తీసుకున్న చర్యలను వారు చెబుతున్నారు. These are the things that definitely tend to come. They are trying to quote a certain incident.

SRI P. KESAV: We are talking of relief.

మిస్టర్ స్పీకర్: చర్చ ఇంకా ఎండ్ కాలేదు. After Hon'ble Chief Minister completes, I will get back to you. If you have anything to say, yes, you will be given an opportunity. Please take your seat. No more on this. Let us get serious with the subject.

శ్రీ పి. కేశవ్: 2006 ఫ్లడ్స్‌గురించి మాట్లాడండి. ప్రభుత్వం వైఫల్యం చెందిందని అంగీకరించితే 1998కి వెళ్లండి.

MR. SPEAKER: This is not proper. Please resume your seat. There cannot be challenges and counter-challenges. Kindly resume your seats. Keshav Garu, you will also be given a chance if you have any objection. I am not closing the discussion.

(Continued interruptions)

(Hon’ble Speaker on his legs)

I am once again appealing to the Hon’ble Members that this is not the end of the debate. At least when the Speaker is speaking you have to listen. I am on my legs and trying to appeal to all of you that the debate is not ended. Kindly understand.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, ఏ ఒక్కరినీ కించపరచటం నా ఉద్దేశ్యం కానే కాదు. కాని water releases from projects, ముఖ్యంగా రిజర్వాయర్స్‌నుండి వాటర్ రిలీజెస్ ఏవిధంగా, ఎట్లా చేయాలనే దానిపై క్లియర్‌గా మానిటరింగ్ సిస్టమ్స్ ఉంటాయి. ఆ సిస్టమ్స్‌ను సక్రమంగా పనిచేయించటానికి అవకాశం ఇస్తే సమస్య ఉండదు. ఇక్కడ జరిగింది ఏమిటి? శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్‌నుండి మొన్న వరదల్లో వచ్చిన కేవలం 48,000 క్యూసెక్కుల నీరు గోదావరి కరకట్టలు తెగిపోవటానికి కారణం అనే పద్ధతుల్లో మాట్లాడుతున్నారు. ఇక్కడ నీరు బాగా వచ్చినప్పుడు other tributaries of Godavari, down of Sriram Sagar, ఈ ట్రిబ్యుటరీస్‌నుండి నీరు బాగా వచ్చిందని, ఆలోచన లేకుండా నీరు వదలటంవలన గోదావరి కరకట్టలు తెగి పోయాయనే పద్ధతుల్లో మాట్లాడటానికి ప్రయత్నం చేశారు. దానికి మా మంత్రిగారు సమాధానమిస్తూ చాలా క్లియర్‌గా ఆ రోజు ఎంత వాటర్ రిలీజ్ చేశారో చెప్పారు. కేవలం 48 క్యూసెక్కుల నీరు రిలీజ్ చేశారు. కరకట్టలు తెగిపోయే సమయానికి అక్కడకు నీరు ఇంకా చేరలేదు. ఆ టైమ్‌లో వాటర్ రిలీజెస్ చాలా బాగాచేశాము. ఏ ఒక్క రోజు కూడా పొరపాట్లు మా సమయంలో జరగలేదు. కాని వారు అధికారంలో ఉన్నప్పుడు ఈవిధమైన పొరపాట్లుచేసే అలవాటు వారికి ఉన్నది. 1998వ సంవత్సరం అక్టోబర్ 15వ తేదీన శ్రీశైలం రిజర్వాయర్‌క్రింద ఉన్న కాఫర్ డ్యామ్, which was acting as a protection wall to the Power House got breached just because, శ్రీశైలం రిజర్వాయర్‌లోకి 885 అడుగుల లెవెల్‌కు నీరు వచ్చేంతవరకు చుక్క నీటిని కూడా వదలకూడదని ఆనాడు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబునాయుడు చెప్పి ఢిల్లీకి వెళ్లారు. ఒకవేళ కాంటాక్ట్ చేయవలసి వస్తే మంత్రిగారిని కాంటాక్ట్ చేయమన్నారట. ఆ టైమ్‌లో ఇంటర్‌నెట్ ఫోన్‌లు క్రొత్తగా వచ్చాయట. మంత్రిగారి ఇంట్లో ఉన్న ఫోన్‌కు ఇంటర్‌నెట్ పెట్టి పిల్లలు ఇంటర్‌నెట్ చూస్తుండటంవలన ఫోన్‌చేస్తే ఎంగేజ్‌లో ఉండేదట. ఫోన్‌లో చెప్పటానికి కూడా అవకాశం లేదు. రాత్రంతా ఇంజనీర్స్, అధికారులు ఆ మంత్రిగారిని కాంటాక్ట్‌చేయటానికి శ్రీశైలంనుండో లేక మరోచోటనుండో ప్రయత్నంచేస్తే వీలుకాక, ఉదయం ఎప్పుడో వారు కాంటాక్ట్‌లోకి వచ్చిన తరువాత వారికి చెప్పి నీరు రిలీజ్ చేసేప్పటికి కాఫర్ డ్యామ్ డ్యామేజ్ కావటం, ఒకేసారి 9 లక్షల క్యూసెక్కుల నీరు వదలటంవలన 770 మెగావాట్ల పవర్ ప్రాజెక్ట్ నీటమునగటం, దానిని రెక్టిఫై చేయటానికి కనీసం 4 మాసాలు పట్టటం జరిగింది. రోజుకు కనీసం రూ.2 కోట్లు నష్టం వచ్చింది. 4 మాసాలకు కలిపి కనీసం రూ.240 కోట్లు నష్టానికి కారణం వీరైతే వీరికి మమ్మల్నిగురించి మాట్లాడటానికి ఎక్కడ మొహం చెల్లిందని అడుగుతున్నాను. మీ మొహం ఎక్కడ ఉంది? మీ నిర్వాకాలన్నీ, మీరు చేసిన పనులన్నీ తెలుసు. శ్రీశైలం జలవిద్యుత్ ప్రాజెక్ట్ దుస్థితికి మానవ వైఫల్యమే ప్రధాన కారణం. I am just quoting EENADU report.

డా. ఎన్. జనార్దనరెడ్డి: మీరు ఈనాడు పేపర్ చదవరు కదా?

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: ఈనాడు పేపర్ చదువుతాను, ఆంధ్రజ్యోతి చదవను. మంచికో, ఖర్మకో that happened to be a largest circulated daily.

ను.3.20

" ఆ ప్రాజెక్టు చరిత్రలో ఎన్నడూలేనివిధంగా 186 మీటర్ల మేర లోపలికి నీరు ప్రవేశించింది. ఈ నెల పదహైదవ తారీఖున ఒక్కసారిగా 8 నుంచి 10లక్షల క్యూసెక్కుల నీరు దిగువన వెళ్లే వరకు కేంద్ర జల సంఘం అంటే CWC నుండి ఇక్కడి అధికారులకు ఆరు సార్లు వరద హెచ్చరికలు అందాయి. శ్రీశైలం దిగువన జూరాల ప్రాజెక్టు నుంచే వరద హెచ్చరికలు అందుకోవలసిన పరిస్థితుల్లో తక్షణ చర్యలకు కొంత అవరోధం అయినప్పటికీ సరియైన సమయంలో తగిన నిర్ణయాలు తీసుకోవటంలో అధికారుల వైఫల్యం స్పష్టమౌతోంది." I will also quote another report by late R.J.Rajendra Prasad in Hindu. "The Srisailam Power House would not have submerged if the water level of the reservoir was reduced to 880' above mean sea level 5' below the full reservoir level when the reports of upstream showed there was a discharge of 3 lakh cusecs in Krishna River almost daily from September, 29 onwards. The cofferdam of Srisailam reservoir which functions at the retention wall to the pump house collapsed at 1.30 a.m. on October, 15, when the inflow was 5,93,000 cusecs and the spillway discharge was 6,27,000 cusecs. At the time of the collapse only ten out of 12 crest gates were opened to a height of 28' etc., etc.," అధ్యక్షా, మీరు దయచేసి ఒకటి గమనిస్తే ........ ఈవెన్ పోయినసారి కూడా క్రిష్ణాకు వరదలు వచ్చాయి. అలా వరదలు వచ్చినప్పుడు ఎంతెంత వరదలు వస్తున్నాయనేది ఎప్పటికప్పుడు డీటెయిల్డ్‌గా మానిటర్ చేసుకున్నాం కాబట్టే క్రిష్ణాలో వరదలు వచ్చినప్పుడు ఆ నీటిని నాగార్జునసాగర్, శ్రీశైలం డ్యాంలకు సంబంధించిన స్టోరేజ్ రిజర్వాయర్లకు బాగా వాడుకున్నాం కాబట్టే అంత పెద్ద వరదలు వచ్చినా కూడా ఏ మాత్రం ఇబ్బంది లేని పరిస్థితుల్లో క్రిష్ణా నది వరదలను అన్ని విధాలుగా కాపాడుకోగలిగాం. ఈసారి కూడా శ్రీరాంసాగర్ నుండి మాకు ఏదైనా కంట్రోల్ చేయడానికి అవకాశముంటే తప్పకుండా వాడుకునేవాళ్లం. కాని that was beyond us. శ్రీరాంసాగర్‌కు దిగువున ఉన్న ట్రిబ్యుటరీస్ నుండి జనరల్‌గా ఒకొక్క ట్రిబ్యుటరీకి ఒకేసారి బాగా వరదలు వస్తూ ఉంటాయి. కాని, ఈసారి మాత్రం ఒకేసారి రెండు,మూడు ట్రిబ్యుటరీస్‌కు వరదలు రావడం వల్ల ఇప్పుడు 28 లక్షలకు పైగా డిస్చార్జెస్ దవళేశ్వరం దగ్గర వచ్చాయి. బేసిక్‌గా మరొకటి కూడా జరిగింది. అన్నిటికంటే కూడాప్రధానమైన కారణం గోదావరిలో ఇంత పెద్ద ఎత్తున బ్రీచెస్ కావడానికి, ఇంత పెద్ద ఎత్తున కరకట్టలు కోసుకుపోవడానికి కారణం గోదావరి డెల్టాలో ఇంత పెద్ద ఎత్తున సబ్‌మెర్షన్ మొదలవడానికి కారణం1986వ సంవత్సరంలో అంతే పెద్ద ఎత్తున వరదలు వచ్చాయి. ఇప్పుడేమో 28 లక్షల క్యూసెక్కులైతే అప్పుడు 33 లక్షల క్యూసెక్కులు. Whatever it is, గత 50, 60 సంవత్సరాల కాంలో అంతకంటే ఎక్కువ వరద ఎప్పుడూ రాలేదు.1986వ సంవత్సరంలో వచ్చింది. అంత పెద్దఎత్తున వరద వస్తే జనరల్‌గా ఎవరైనా ఏమి చేస్తాము అధ్యక్షా? ఎక్కడైనా ఎక్కువ డ్యామేజ్ జరిగినప్పుడు మళ్లీ మళ్లీ ఇటువంటివి జరగకుండా చేస్తారు. చేస్తామా లేదా? 1986 వ సంవత్సరంలో ఇంత పెద్ద ఎత్తున వరద వచ్చినప్పుడు అప్పుడు కూడా ఆలోచన చేశారు. వారు చేయలేదని అనడం లేదు. 480 కిలోమీటర్ల మేరకు గోదావరి బ్రాంచెస్‌ను ఈస్ట్‌గోదావరి అండ్ వెస్ట్ గోదావరి డిస్ట్రిక్ట్స్‌లో దాని బ్రాంచెస్‌కు సంబంధించి కరకట్టలు 480 కిలోమీటర్లు స్ట్రెంగ్తెన్ చెయ్యాలని నిర్ణయించుకొని కూడా ఎనభై కిలోమీటర్ల మేరకే పనిచేసి మిగిలినది పనిచెయ్యకుండా ఆపేశారు. దానితోబాటు ఈ ఇరవై సంవత్సరాలలో చాలా పెద్ద ఎత్తున ఇసుక మేటలు వేసింది. ఈ ఇరవై సంవత్సరాల్లో ఈ విధంగా జరగడం వల్ల అయితేనేమి, లేకపోతే నదీ గర్భంలో జరుగుతున్న వ్యవసాయం వల్ల అయితేనేమి ....... లంక గ్రామాలంటారు .... అక్కడ జరుగుతున్న వ్యవసాయం వల్ల ఈ 28 లక్షల క్యూసెక్కుల నీరు వచ్చినప్పుడు కరకట్టలు తెగిపోయిన విషయం వాస్తవం. ఆ కరకట్టల విషయంలో ఎప్పుడైనా కూడా ఈ వరదల సమయంలో

మనం తీసుకోవలసిన చర్యల్లో ప్రధానమైన అంశం ఏమిటి అధ్యక్షా? ఆ కరకట్టలకు సంబంధించిఎగ్జిస్టింగ్ 36 లక్షల క్యూసెక్కులకుమించి నాలుగైదు లక్షల క్యూసెక్కులు ఎక్కువ వచ్చినా ఇబ్బందులు లేని విధంగా కరకట్టలు స్ట్రెంగ్తెన్ చేసుచేసుకోవలసిన అవసరం వుంది. దాని గురించి ఒక్కరూ మాట్లాడలేదు.చంద్రబాబు నాయుడు గారు గంటన్నర సేపు మాట్లాడి కరకట్టలను స్ట్రెంగ్తెన్ చేసుకోవలసిన అవసరముందనే మాట అన్నారా అధ్యక్షా? మా సభ్యులు వసంత్‌కుమార్ గారు మాట్లాడారు కాని. ఆయనకు ఎంతసేపున్నా ఇది కూడా వరద రాజకీయానికి వాడుకోవాలనే. అధ్యక్షా, ఈసారే కాదు పోయినసారి సునామి వచ్చినప్పుడు కూడా ఇదే పద్ధతి చేశారు ఆయన. సునామి వచ్చినప్పుడు కృష్ణా జిల్లాకు పోయి సునామి బాధితులను పరామర్శించడానికి పోయి అక్కడ కూడా ఇట్లాగే విక్టరీ స్టైన్ చూపించారు. ఇదేమి పద్ధతి అధ్యక్షా. ఆయనకు మామూలుగానే నవ్వు రాదు. ఆయనకు నవ్వు జనరల్‌గా రాదు. కాని ఇటువంటి వరదలు వచ్చినప్పుడు, సునామి వచ్చినప్పుడు నవ్వు వస్తుంది. ప్రజలకు ఎంత ఇబ్బంది వస్తే అంత ఎక్కువగా నవ్వుతారుమరి. ప్రజలు బాగున్నప్పుడు నవ్వరు. వర్షాలు వస్తే బాధపడతారువీళ్లు.పంటలు బాగా పండితే బాధపడతారు వీళ్లు. రైతులు సుభిక్షంగా వుంటే బాధపడతారు వీళ్లు. కాని ఏదైనా వరదలు వచ్చినప్పుడు, సునామీలు వచ్చినప్పుడు పార్టీ జెండాలు, బ్యానర్లతో అక్కడికి పోయి విక్టరీ సైన్ చూపిస్తారు. ఇదేమంటే నవ్వుతారు. ఇది ఏమి ఆనందమయ్యా. ఇంత అన్యాయంగా పొలిటిసైజ్ చేస్తున్నారు మీరు. గంటన్నర సేపు మాట్లాడారు. తొమ్మిది సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్నారే కరకట్టలు స్ట్రెంగ్తెన్ చేయవలసిన అవసరం ఉందని ఒక మాట చెప్పరే?మరి ఎందుకు మాట్లాడుతారు మీరు? గంటన్నర సేపు మాట్లాడి ఏమి చేస్తారు?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, మేము మాట్లాడినప్పుడే చెప్పాను. మేమంతా కూడా గ్రామాలు తిరిగి ఎవరైనా పేదవారుంటే వారిని, బాధితులను ఓదారుస్తూ తిరిగితే ముఖ్యమంత్రి గారు హైదరాబాదులో కూర్చొని ఎదురుదాడికి సిద్ధం చేస్తున్నారని ఆ రోజేపేపర్లలో వచ్చింది. ఈరోజు 98 నుండి ప్రిపేర్ అయ్యారంటే ఏవిధంగా ఎదురుదాడి చేయాలో ప్రిపేర్ కావడానికి ఐదు నిమిషాల్లో పాపం ముఖ్యమంత్రి గారికి 1998లో జరిగిన స్టేట్‌మెంట్ వచ్చిందంటే ఎంత పర్‌ఫెక్ట్‌గా ఎదురుదాడికి ప్రిపేర్ అయ్యారో దీనిని బట్టి అర్థం అవుతుంది. దీనిలో 25 శాతం మీరు వరదలు వచ్చినప్పుడు ప్రికాషనరీ మెజర్స్ తీసుకున్నా రిలీఫ్‌లో ముందుకుపోయినా ప్రజలకు ఉపయోగపడేది. కాని, మీరు ఎదురుదాడి చేసి ఇవన్నీ సాధించుకుంటున్నారు. ముఖ్యమంత్రి గారు చెప్పారు కాని నేను ఆ రోజు ఢిల్లీలో లేను. హైదరాబాదులోనే వున్నాను. ఆరోజు ఇవన్నీ జరిగినప్పుడు కూడా నేను మానిటర్ చేసాను. నేను1998 సంఘటనను ఇప్పుడు మాట్లాడడం లేదు. దీనిపై చాలా చర్చ జరిగింది. ఆరోజు కూడా డిబేట్ జరిగింది. కాంగ్రెస్ పార్టీ కూడా ఇక్కడ హౌస్‌లో రెయిజ్ చేశారు.మేము కూడా మాట్లాడాము. నేను ఒకటే అడుగుతున్నాను. ఈరోజు నేను చెప్పింది గోదావరి ఎస్.ఆర్.ఎస్.పి గురించి చెప్పాను. అదేవిధంగా ధవళేశ్వరం వుంది. గోదావరి నదికి సంబంధించి చాలా క్లియర్‌గా మాన్యువల్స్ ఉన్నాయి. ఎక్కడెక్కడ ఎంతెంత వాటర్ రిలీజ్ అవుతుంది ఎట్లా చెయ్యాలి అనేదానికి సంబంధించి. ఎస్ ఆర్ ఎస్ పి నుంచి 28 లక్షల క్యూసెక్కులు రిలీజ్ చేశామన్నారు. ఎస్.ఆర్.ఎస్.పి నుండి 33 లక్షల క్యూసెక్కుల వాటర్ రిలీజ్ అయ్యింది. మొత్తం ధవళేశ్వరం నుంచి అని పేపర్లలో వచ్చాయి. అంత వస్తే 1986లో ముప్పై ఆరు లక్షల క్యూసెక్కులు వచ్చింది. ఇప్పుడు వచ్చింది ముప్పై మూడు లక్షలే. అప్పుడు వచ్చింది ముప్పై ఆరు లక్షలే. అంటే మూడు లక్షల క్యూసెక్స్ ఎక్కువ వచ్చింది. మూడు లక్షల క్యూసెక్స్ ఆరోజు ఎక్కువ వచ్చినా ఇప్పుడు 28 లక్షల క్యూసెక్స్ అని కొందరు చెబుతున్నారు. కొందరు ముప్పై మూడు లక్షల క్యూసెక్స్ అని అంటున్నారు. ఎంత అనేది వారే క్లారిఫై చెయ్యాలి. నేను అడిగే టెక్నికల్ పాయింట్ ఏమిటంటే, మీరు ధవళేశ్వరంలో వాటర్ లెవల్స్ మెయిన్‌టెయిన్ చెయ్యలేదు. మెయింటనెన్స్ పక్కకు వదిలిపెట్టారు. 37

గేట్స్ పనిచెయ్యలేదు. రెండవది, ఎస్.ఆర్.ఎస్.పి నుండి ఒకేసారి పైన క్యాచ్‌మెంట్‌లో ఛార్జ్ వచ్చినప్పుడు ఎక్కువ వాటర్ రిలీజ్ చెయ్యవలసినా మీరు రిలీజ్ చెయ్యకుండా at a time 5 lakhs cusecs of water release చేశారు. ఆ వాటర్ అక్కడ పోలేదు. ఈ వాటర్ రిలీజ్ అయ్యింది. దీనివల్ల వరదలు వచ్చాయి. మీరు చెక్ చెయ్యలేదు. మీ డిపార్ట్‌మెంట్ అంతా నిద్రపోతుంది. మీరు కూడా ఎవరికీ చెప్పలేదు. మీరు మెయిన్‌టెయిన్ చెయ్యలేదు. దాని పర్యవసానమే అప్పటికప్పుడు గండ్లు పడ్డాయి. గండ్లు పడినప్పుడు సాండ్ బ్యాగ్స్ అయినా పెట్టుకోవాలి. మీరు పెట్టుకోలేదు. ఇవన్నీ జరిగాయి. అదే విధంగా ఇంతకు ముందు మా సభ్యులు అచ్చన్నాయుడు గారు ఒక మాట చెప్పారు. నేను ముఖ్యమంత్రి గారిని అడుగుతున్నాను. వంశధారకు జూలై మూడవ తేదీన వరదలు వచ్చాయి. అప్పుడు వంశధారకు గండి పడింది. ఆగస్టు మూడున మళ్లీ వరదలు వచ్చాయి. అప్పుడు మళ్లీ అదే గండిలో నీళ్లు వచ్చాయి. ఆ విధంగా అక్కడ వరదలు వచ్చాయి. ఇది మానవ తప్పిదం తప్ప మరొకటి కాదు. గవర్నమెంట్ టోటల్‌గా ఫెయిల్ అయ్యారు. మీరు చెప్పింది వాస్తవమా అని అడుగుతున్నాను. ముఖ్యమంత్రి గారు కూడా దీనికి సమాధానం చెప్పాలి. వరద దొంగలు..... మీ వాళ్లు ఈరోజు పేపర్లో చూస్తే ఇళ్లు కూలకున్నా పరిహారం.... కూలితే పరిహాసం.... నాయకుల కనుసన్నల్లో జాబితాలు... వరద దొంగలు.... అని ఆ పేపర్‌లో రాస్తే ఆ పేపర్‌ను అప్పుడు కోట్ చేస్తారు. ఇప్పుడు మాత్రం ఆ పేపరు మంచి పేపరు అయ్యింది మీకు. నేను అడిగేది అధ్యక్షా. ముఖ్యమంత్రి గారు ఎక్కడికీ పోలేదు. డైరెక్షన్ ఇవ్వలేదు. ఆయన డైరెక్షన్ ఇవ్వలేదు కాబట్టి వారి మంత్రులు పోలేదు. అందరు మినిస్టర్స్, అదే మాదిరిగా జిల్లా మినిస్టర్స్, రెవెన్యూ మినిస్టర్ అదే మాదిరిగా ఇరిగేషన్ మినిస్టర్ కాని ఇంకొక పక్క అగ్రికల్చర్ మినిస్టర్ కాని ఎవరూ కూడా ప్రజల దగ్గరకు పోకుండా ప్రజలు ఇబ్బందులలో ఉంటే.... మీరు వారిని హెచ్చరించి ఉంటే..... ఈరోజు రిలీఫ్ కొరకు నానా యాతనలు పడే పరిస్థితి ఉండేది కాదు. అటువంటి దానిని మళ్లీ మీరు సమర్థించుకుంటున్నారు.

మ.3.30

ముఖ్యమంత్రిగారూ ఎదురుదాడి మంచిది కాదు. ఇప్పటికైనా మీలో మార్పు రావాలి. ప్రజలకు ఉపయోగపడేట్టుగా సమాధానం చెప్పండి. వారు బాధలలో ఉన్నారు. ముఖ్యమంత్రిగారికి పేదవారి మీద అభిమానం ఉంటే ఇళ్లకు సంబంధించి ఇచ్చే డబ్బు అంతకుముందు రు.1500 ఇస్తే దానిని రు.1200కు తగ్గించరు. పార్షియల్‌గా డ్యామేజి అయిన వాటికి రు.1000 నుండి రు.750 చేశారు. వస్తువులకు, బట్టలకు రు.350 పైన ఇస్తే దానిని ఇప్పుడు రు.150లకు తగ్గించే ప్రయత్నం చేశారు. మేము నిర్దిష్టంగా డిమాండ్సు అడిగాము. కృష్ణ వరదలు, 1986 వరదలు, 1996 తుఫాను గురించి కాని మాట్లాడడానికి మేము సిద్ధంగా ఉన్నాము. వరదలలో, తుఫానులలో తెలుగుదేశం పార్టీ ఎలా చేసిందో, మీరెలా చేశారో చర్చకు సిద్ధంగా ఉన్నాము. నేను వరదల గురించి, కరకట్టల గురించి మాట్లాడాను. డిమాండ్ చేశాను. కేంద్రం నుండి డబ్బులు తెమ్మని ప్రధానమైన డిమాండ్ చేశాను. మీరు ఎదురుదాడి మాని ప్రజలు ఇబ్బందులలో ఉన్నారు వారిని కాపాడండి. మీరు ఫెయిల్ అయ్యారు. ఇప్పటికే 16 రోజులైంది. మరల ఎదురుదాడి చేసి కాలయాపన చేయకండి. ఏమి చేస్తారో చెప్పండి. సమస్య పరిష్కారం కోసం ముందుకురండి. ప్రజలు బాధలలో ఉన్నప్పుడు ఎదురుదాడి చేయడం, రాజకీయాలు చేయడం మంచిది కాదని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణః అధ్యక్షా, దురదృష్టమండీ, గౌరవ ప్రతిపక్ష నాయకులు 8 సంవత్సరాల 8 నెలలు ముఖ్యమంత్రిగా చేశారు. ఇప్పుడు ప్రభుత్వం ప్రతిపక్ష నాయకుడిగా ఒక హోదా ఇచ్చింది. దానికి

ప్రోటోకాల్ ఇచ్చారు. ఆ ప్రోటోకాల్ ఉంది కాబట్టి అక్కడికి వెళ్లి వచ్చారు. పని ఏమి లేదు కాబట్టి వెళ్లి వచ్చారు. తప్పు లేదు. వెళ్లి వచ్చిన తరువాత ఈ హౌస్‌లో కనీసం వాస్తవాలు చెప్పి ఉంటే ఎదురుదాడితో పని లేదు. ప్రభుత్వం నిన్ననే మొదటి రోజునే ఈ కెలామిటీ గురించి మాట్లాడాలని, మేము చేసిన పనిని పత్రికలు ఎలా వ్రాస్తున్నాయి? ప్రజలను ఎలా తప్పుదోవ పట్టిస్తున్నాయి? ప్రతిపక్ష నాయకుడు ఎలా దుష్ప్రచారం చేస్తున్నాడనే వాటి గురించి మాట్లాడాలని అనుకున్నాము. ప్రతిపక్ష నాయకుడుగారు నిన్న వాయిదా వేయించేట్టు మీరు ఇచ్చిన బ్రేక్‌ఫాస్ట్‌లో ఆయన ఇంటెన్షన్ చెప్పారు. ముఖ్యమంత్రిగారికి ఉ.11.30కు మీటింగ్ ఉందని, ఉ.11.00లకు ప్రీపోన్ చేయాలని అన్నారు. అప్పుడు వారు *అసలు జరిగితే కదా* అని అన్నారు. అది ఆయన ఇంటెన్షన్. ఈ హౌస్‌లో...............

(అంతరాయం)

డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డిః శ్రీశైలం గేట్సు ఎత్తడంలో జాప్యం చేయడం వల్ల శ్రీశైలం పవర్ హౌస్ ముంపుకు 1998లో వారు కారకులయ్యారనే విషయం చెప్పిన తరువాత కూడా, ఆయన మాట్లాడుతూ 98 గురించి మాట్లాడదలచుకోలేదని అన్నారు. పాపం దానికి ఒప్పుకున్నారు. దానికి సంబంధించి ............

(అంతరాయం )

వదలి వేద్దామని చెప్పాను కదయ్యా. 98 సంవత్సరం గురించి ఇప్పుడు మాట్లాడవద్దు, వదలి వేద్దామని అంటున్నాడు, వదలివేద్దాము. పోనీ ఆ తప్పు సరే అనుకుందాము. దాని తరువాత మాట్లాడుతూ ఎస్ఆర్ఎస్‌పికి సంబంధించిన ఫ్లోస్ 48 వేల క్యూసెక్కు మటుకు ఆ రోజు రిలీజ్ చేశాము. అది ఇక్కడికి రాకుండానే బ్రీచెస్ జరిగాయి అని చెప్పిన తరువాత ప్రతిపక్ష నాయకుడు అలా మాట్లాడడం ఏమిటండీ? శ్రీశైలంలో రిలీజ్ చేశారు. ధవళేశ్వరంలో గేట్సు వేయలేదు కాబట్టి బ్రీచ్ అయ్యాయి. శ్రీశైలం రిలీజ్ చేసి ధవళేశ్వరంలో గేట్సు వేయకుండా ఉంటే ఎక్కడ బ్రీచ్ కావాలి? ధవళేశ్వరం పైన బ్రీచ్ అవుతుందా? ధవళేశ్వరం క్రింద బ్రీచ్ అవుతుందా? ఏమైనా అర్థం ఉండేట్టు మాట్లాడండి. కాసేపు ముఖ్యమంత్రిగా పది సంవత్సరాలని, కాసేపు తొమ్మిది సంవత్సరాలు పనిచేశానని అంటారు. లెక్కలు చూస్తే 8 సంవత్సరాల 8 నెలలు ముఖ్యమంత్రిగా పని చేశాడని కన్నా లక్ష్మీనారాయణ చెప్పాడు. Kanna is vouch saying. నేనైతే ఆ రోజు హౌస్‌లో లేను. At that time, I am P.C.C. President. ఎందుకండీ, నోరు తెరిస్తే అబద్ధాలు తప్ప ఇంకొకటి రావా మీకు? ..........

(అంతరాయం )

శ్రీ సిహెచ్. జగ్గిరెడ్డిః అధ్యక్షా, ఈ మధ్య కాలంలో ఏర్పడిన వరదల గురించి ప్రతిపక్ష నాయకులు మాట్లాడడం జరిగింది. ఈ రోజు ధవళేశ్వరం వద్ద ఉన్న బ్యారేజి కేవలం రెగ్యులేటరే కాని అది నీటిని స్టోరేజి చేసే ట్యాంకు కాదని ప్రతిపక్ష నాయకులకు మనవి చేస్తున్నాను. అక్కడ మొత్తం గేట్లు వేయకుండా ఆపితే మొత్తం రాజమండ్రి ప్రాంతం నుండి కోనసీమ అంతా మునిగిపోయే ప్రమాదం వచ్చి ఉండేది. దీనిని గమనించి ప్రతిపక్ష నాయకులు మాట్లాడితే బాగుంటుంది. కోనసీమ ముఖద్వారమైన కొత్తపేట గురించి అది ఎక్కడ ఉందో కూడా తెలియని వారు ఈ రోజు మాట్లాడుతున్నారు. 1986లో గోదావరిలో ఇదే రకంగా వచ్చినప్పుడు 36వేల క్యూసెక్కు వాటర్ వచ్చినప్పుడు చాలావరకు నాలుగైదు చోట్ల గండ్లు పడిన సంగతి తెలిసినదే. తరువాత తొమ్మిది సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు ఈ ప్రేమ ఏమైంది? వారే దానికి సంబందించి సరైన చర్యలు తీసుకున్నట్లయితే ఈ ప్రమాదం వచ్చేది కాదు. రాజశేఖర్ రెడ్డిగారు ముఖ్యమంత్రి అయిన తరువాత

తీసుకున్న చర్యలు, వారు ముందే తీసుకున్నట్లయితే ఒక్కచోట కూడా గండిపడకుండా ఉండేది. 33 క్యూసెక్కు నీరు వచ్చినప్పుడు అనేక చోట్ల స్థానికంగా ఉన్న ప్రజలు , ప్రజాప్రతినిధులు అందరూ వెళ్లి గోదావరి గట్ల మీద నిలబడి కరకట్టలు వేసి కాపాడడం జరిగింది. 16 మండలాలలో అధికారులంతా కరకట్టల వద్దకు వచ్చి మెటీరియల్ ప్రొవైడ్ చేయడం వల్ల ఈ రోజు కొంతవరకు అయినా కాపాడగలిగాము. కొత్తపేట 80 కి.మీ.ల వరకు రెండు వైపుల కరకట్టలు వేయడం జరిగింది. బలహీనమైన ప్రాంతాలను అక్కడి ప్రజలు, అధికారులు ఇసుక సంచులు ప్రొవైడ్ చేయడం వల్ల ఒకటిన్నర కి.మీ. గోదావరి నుండి ప్రవహిస్తున్నప్పటికీ అంత పెద్ద ప్రమాదం జరగకుండా కాపాడగలిగాము. స్థానికంగా ఉన్న మంత్రివర్యులు రామమోహన్‌రావుగారు, ఇన్‌ఛార్జ్ మంత్రివర్యులు పొన్నాల లక్ష్మయ్యగారు అమలాపురంలో ఉండి అక్కడి నుండి అన్ని ప్రాంతాలు వచ్చి చూసి అధికారులకు తగిన ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చి దీనిని కాపాడడం జరిగింది.

మ. 3.40

ముఖ్యంగా గతంలో లాగా వదిలిపెట్టి ఉంటే ఉంటే కోనసీమ అంతా జలమయమై ఉండేది. రెండు వైపులా కరకట్లు ఉండి, మధ్యలో ఉన్నటువంటి ప్రాంతం అంతా పచ్చగా ఉందని చాలా మంది అనుకుంటుంటారు. వరద సమయంలో కోనసీమ ప్రజలంతా ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని ఉన్నారనేది యదార్థం. 86 సంవత్సరం తరువాత వారు ఎంత మంజూరు చేశారో చెప్పమనండి. రాజశేఖర రెడ్డి గారు మా నియోజకవర్గానికి వచ్చినప్పుడు అక్కడ ఉన్నటువంటి రైతాంగంతో మాట్లాడారు. ఇక్కడ ఉన్నటువంటి లంకలన్నీ మునిగిపోతున్నాయి, చర్యలు తీసుకోండని చెప్పగానే తక్షణమే ఆయన స్పందించి అడ్డుకట్టలు కట్టడానికి నలభై కోట్ల రూపాయలు ప్రొవైడ్ చేశారు. దానివల్ల ముఖద్వారమైన కోనసీమకు వరద పారకుండా ఉందని మనవిచేస్తున్నాను. అధ్యక్షా, అనౌన్స్ చేయడానికి గట్స్ ఉండాలి. మేము అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు అయ్యింది, ఇంకా రెండున్నర సంవత్సరాలు ఉంది. ఉన్న సమయంలో ఈ కరకట్లను పూర్తి స్థాయిలో బలపరుస్తామని రాజశేఖర రెడ్డి గారు చెప్పారు. ఎప్పుడైనా ఆ తొమ్మిది సంవత్సరాలలో వారు అనౌన్స్ చేసిన గట్స్ ఉన్నాయా అని అడుగుతున్నాను. అదే విధంగా ఎం.ఎల్.ఏలు తిరగడం లేదని అంటున్నారు. ఒక్కసారి వార్తపత్రికలను తిరగేసి చూడమని చెప్పండి. కోనసీమలో ఉన్నటువంటి ప్రతి ఏ ఎం.ఎల్.ఏ నిద్రపోకుండా వరద ప్రాంతాలలో ఇంటింటికి తిరిగాము. బోస్ గారు, చిట్టబ్బాయి గారు, నేను ఇంటింటికి వెళ్లాము. వరదలలో చిక్కుకున్న వారిని బయటకి లాగిన పరిస్థితులు ఉన్నాయి. వారు మాత్రమే తిరిగారు అనుకుంటే అది తప్పిదమని మనవిచేస్తున్నాను. అదే విధంగా మంత్రుల గురించి మాట్లాడారు. రెవెన్యూ మంత్రి గారు అన్ని ప్రాంతాలు తిరిగారు. అగ్రికల్చర్ మినిస్టర్ గారు జరిగిన పంట నష్టాన్ని అంచనా వేసి, అనేక ప్రాంతాలలోని రైతులను కలిసి రెవ్యూ మీటింగ్ ఏర్పాటు చేసి ఎక్కడ ఇబ్బంది పడే పరిస్థితులు రానివ్వమని చెప్పడం జరిగింది. నాయకులందరూ ప్రకృతి విపత్తులను ఎదుర్కునే కార్యక్రమం చెయ్యాలి తప్ప కష్టపడి పనిచేస్తున్నటువంటి నాయకులను డీమోరలైజ్ చేయడం సబబు కాదని మనవిచేస్తున్నాను. ముమ్మిడివరం శాసనసభ్యులు అనేక ప్రాంతాలు తిరిగి కలెక్టర్‌తో గొడవపడిన సందర్భాలున్నాయి. ఆ శాసనసభ్యుడిని ఎక్కడా తిరగలేదు, నువ్వు ఇంట్లో కూర్చున్నావు అని అనడం సబబు కాదని మనవిచేస్తున్నాను. ముమ్మిడివరం ఎక్కడ ఉందో తెలియని వారు ఇక్కడ చాలా మంది ఉన్నారని తెలియజేస్తున్నాను. ఎటువంటి రిలీఫ్ రాలేదని వారు చెబుతున్నారు. తూర్పుగోదావరి జిల్లాలో అయిదు లక్షల ఎనభై నాలుగు వేల మంది ఉంటే సుమారు లక్షా యాభై వేల మంది ఆశ్రయాన్ని కోల్పోయారు. మూడు వేల రెండు వందల టన్నుల బియ్యాన్ని, ఇరవై కేజీల చొప్పున ప్రతి కుటుంబానికి ఇవ్వడం జరిగింది. అదే విధంగా లంక గ్రామాలలో

వెలిగించుకోడానికి కిరోసిన్ లేకపోతే అయిదు లీటర్ల చొప్పున ఎనిమిది లక్షల లీటర్ల కిరోసిన్‌ని ప్రొవైడ్ చెయ్యడం జరిగిందని మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, కొంతమంది చంటిపాపాలను ఎత్తుకొని ఫోటోలు దిగి, ఫోటో అయిపోగానే వారిని దించేసి వెళ్లిపోయే రాజకీయం మేము చెయ్యడం లేదు. చంటి పాపలు ఎవరైతే పాలకు ఇబ్బంది పడుతున్నారో, అటువంటి వారికి పాల ప్యాకెట్లు అందించే నిమిత్తం లక్షా ఇరవై ఆరు వేల లీటర్లు పాల ప్యాకెట్లను మా జిల్లాలో మంత్రి గారి చేతుల మీద ఇప్పించడం జరిగిందని, ఇది యదార్థమని, వారిని కూడా వచ్చి వెరిఫై చెయ్యమని అడుగుతున్నాను. అదే విధంగా 250 బస్తాల మిల్క్ పౌడర్‌ను ఇవ్వడం జరిగింది. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫుడ్ ప్యాకెట్స్ పాడవకుండా అధికారులను నియమించి, జిల్లా అధికారి పంపించినటువంటి ఫుడ్ ప్యాకెట్స్‌ను వెరిఫై చేసి పంచిపెట్టడం జరిగిందని, ఎక్కడా కూడా పాడవని ఫుడ్ ఇవ్వలేదని, వారు కావాలని ఏదో ప్రిపేర్ చేసి తీసుకొస్తున్నారని మనవిచేస్తున్నాను. దీనికి ప్రభుత్వం బాధ్యత వహించదని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.

అధ్యక్షా, ఇంక రామ్మోహనరావు గారి గురించి మాట్లాడారు. హడావుడిలో ప్రభుత్వం చెయ్యలేకపోయిన ఒకటి, రెండు పనులను విమర్శ రూపంలోనో, సూచన రూపంలోనో తెలియజేస్తే, దానికి చర్యలు తీసుకోగలుగుతాము అంతేకాని ప్రతీది రాజకీయం చెయ్యడం మంచిది కాదని నేను మనవిచేస్తున్నాను. జక్కంపూడి రామ్మోహన రావు గారు ఆరోగ్యరీత్యా ఇబ్బందిపడుతున్నారని మనందరికి తెలుసు. ఆయన కొంత డైట్ ఫుడ్ తీసుకోవలసిన సందర్భంలో రాజమండ్రి నుండి బాయిల్డ్ కూరగాయలు తెప్పించుకొని తింటుంటే దానికి రాజమండ్రి నుండి ప్యాకెట్లు తెచ్చుకొని అమలాపురం గెస్ట్‌హౌస్‌లో కూర్చొని తింటున్నారు అనడం ఎంతవరకు సబబని వారిని అడుగుతున్నాము.

అధ్యక్షా, తెలుగుదేశం నాయకులు లాంచి పై దేవీపట్నంకి వెళ్లినప్పుడు, రాజమండ్రి నుండి బిర్యాని ప్యాకెట్లు పట్టుకొని వెళ్లి అక్కడున్నటువంటి ప్రెస్ వాళ్లకి కూడా కనీసం ఇవ్వలేదు. అటువంటి వారు రామ్మోహనరావు గారిని క్రిటిసైజ్ చెయ్యడం ఎంతవరకు సబబని అడుగుతున్నాను. అదే విధంగా ఆరోగ్యాన్ని లెక్క చెయ్యకుండా ముఖ్యంగా సబితా ఇంద్రా రెడ్డి గారు లక్ష్మయ్య గారు ఈ విధంగా ఎంతోమంది మంత్రులు వరద ప్రాంతాలను సందర్శించారు. ఎవరు ఎప్పుడు ఫోన్ చేసినా స్వయంగా వెళ్లి .....

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

ప్రకృతి వల్ల వచ్చినటువంటి దానికి ఎవరింట్లోనో ట్యాప్ కట్టేస్తే ఆగిపోయేది కాదు. పొన్నాల లక్ష్మయ్య గారింట్లో ట్యాప్ కట్టేస్తే వరద ఆగిపోయే పరిస్థితి లేదు. గతంలో వరదలు వచ్చినప్పుడు, మళ్లీ అటువంటివి పునరావృతం కాకుండా తొమ్మిది సంవత్సరాలలో వారు ఏవిధమైన చర్యలు తీసుకున్నారో వాళ్లకే తెలుసు. కరకట్లను బాగుచెయ్యడానికి 350 కోట్ల రూపాయలు కేటాయించాలని దమ్ముగా నిర్ణయం తీసుకున్న నాయకుడు రాజశేఖర రెడ్డి గారని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. తూర్పుగోదావరి జిల్లాలో ముప్పై అయిదు మంది చనిపోయారు. పెదపూడిలంక అనే చోట పడవలు వెళ్లే పరిస్థితిలో గోదావరి ప్రవహిస్తున్న సందర్భంలో, చంద్రయ్య అనే వ్యక్తి చనిపోతే అక్కడికి సంబంధిత అధికారులను పంపించి పోస్ట్‌మార్టం కూడా అక్కడే చేయించే ఏర్పాటు చేశాము. ఇవన్నీ వారికి తెలుసో తెలియదో? వరద వచ్చిన ప్రాంతాలలో వ్యాధులు ప్రబలకుండా, మెడికల్ క్యాంప్స్ అదే విధంగా బ్లీచింగ్ పౌడర్ ఇవ్వడం, మంచినీళ్లు, మొబైల్ మెడికల్ క్యాంప్స్

ఏర్పాటుచెయ్యడం జరిగిందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. రోగాల బారిన పడిన ప్రజల దగ్గరకు డైరెక్ట్‌గా వెళ్లి ట్రీట్‌మెంట్ ఇప్పించి, మెడిసిన్స్ ఇచ్చే కార్యక్రమాన్ని చేపట్టాము. తూర్పుగోదావరి జిల్లాలో పదిహేను వందల అరవై రెండు పశువులు చనిపోవడం జరిగింది. వెటర్నరీ సంస్థలకు 35 లక్షల రూపాయల నష్టం వచ్చింది. ఎంతమందికి పునారాసం కావాలో అంతమందికి పునారావాసం కల్పించడానికి అధికారులు సిద్ధంగా ఉన్నారని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. నాలుగు లక్షల డెబ్బై ఆరు వేల మూడు వందల ముప్పై నాలుగు మందిని సురక్షిత ప్రాంతాలను తరలించడమే కాకుండా 203 రిలీఫ్ క్యాంపులను, కమ్యూనిటీ కిచెన్ సెంటర్స్ ఏర్పాటు చేసి అందిరికీ రిహాబిలిటేషన్ కల్పించడం జరిగిందని మనవిచేస్తున్నాను. ఒకటి రెండు ప్రాంతాలలో ఎక్కడైనా ఇబ్బంది ఉంటే, ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లినట్లయితే, గతంలో లాగ కాకుండా వెంటనే చర్యలు తీసుకోవడానికి ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉందని మనవిచేస్తున్నాను.

మ..3.50

అదే విధంగా ఆఖరుగా మనవి చేసేదేమంటే ముఖ్యంగా ఈ కోనసీమలో ఉన్నటువంటి అన్ని నియోజక వర్గాలలో ప్రాణనష్టం జరిగింది. మిగిలిన అన్ని నియోజకవర్గాలలోని ప్రజలంతా కూడా ముఖ్యంగా లంక ప్రాంతాల మీద ఆధారపడి బ్రతుకుతుంటారు. అటువంటి చోట తమలపాకు, కంద, అరటి తదితర పంటలన్నీ తీవ్రమైన నష్టానికి గురైనాయి. గతంలో సంభవించిన తుపానువల్ల ఇదేరకమైన పరిస్థితి సంభవిస్తే కొత్తపేట నియోజకవర్గానికి మూడు కోట్ల రూపాయల సబ్సిడీగా ప్రభుత్వం సహాయం చేయడం జరిగింది. అయినప్పటికీ కూడా ఈ ఇబ్బంది మరలా రావడం జరిగింది . ముఖ్యంగా కొన్ని లంక గ్రామాలలో సాగుచేస్తున్న భూములలో ఇసుకమేటలు వేయడం జరిగింది. దానికి కూడా సంబంధిత అధికారులు ముఖ్యంగా మంత్రి రఘువీరారెడ్డిగారు మా జిల్లాకు వచ్చినపుడు ఆయన కూడా బ్యాంకువారితో మాట్లాడడం జరిగింది. వారికి లోన్‌లు ప్రొవైడ్ చేసి ఇసుకమేటలు వేసినటువంటి లంక గ్రామాలలోని పొలాల్లో ఇసుక మేటలు తొలగించడానికి లోన్‌లు కల్పించవలసిందిగా మాట్లాడడం జరిగింది ఈ విషయాలన్నీ దృష్టిలో పెట్టుకొని ముఖ్యంగా ఏ ప్రతిపక్ష నాయకుడైనా, ఎవరైనా చేసే విమర్శ అధికార పార్టీవారికి ఒక సూచనలా ఉండాలి తప్ప కేవలం రాజకీయంగానే మాట్లాడడం సరికాదు. నేనే వెళ్లి వరదల్లో ఉన్నవారిని చూశాను తప్ప అధికార పార్టీ వారు ఇంకెవరూ వచ్చి చూడలేదని అనడం భావ్యం కాదు. వారు కోనసీమలో ఉన్నది రెండు రోజులు మాత్రమే. ఈరోజు కోనసీమకు చెందిన శాసనసభ్యులందరు కూడా అక్కడ అన్ని ప్రాంతాలను వదలిపెట్టకుండా తిరుగుతున్నారన్న సంగతి ఇక్కడున్న అందరికీ తెలుసు. అదే విధంగా తొమ్మిది సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు వారు ఎన్నిసార్లు కోనసీమకు వచ్చారు. వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారు ఎన్నికైన తరువాత ఎన్నిసార్లు పర్యటించారో తెలుసుకొని ఆత్మవిమర్శ చేసుకోవాలని వారికి కూడా మనవిచేస్తూ నాకు ఈ అవకాశం కల్పించినందుకు పెద్దలందరికీ ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ డి.శ్రీధరబాబు (మంథని): అధ్యక్షా, కేంద్ర నుంచి రిలీఫ్ టీమ్స్ వచ్చాయి. Tomorrow they will be visiting. We can continue discussion on Monday.

(ప్రతిపక్ష సభ్యులనుంచి అంతరాయం)

శ్రీ నోముల నర్సింహయ్య (నకిరేకల్): ఏదో ఒకటి చెబితే సరిపోతుంది. మళ్లీ సోమవారానికి ఎందుకు సార్.

Mr.Speaker: They are requesting for Monday. Central Team has already come. Some of the Ministers and Legislators have to accompany the Team. కేంద్రం నుంచి సెంట్రల్ టీమ్స్ వచ్చాయండీ. వరదల ప్రాంతానికి సంబంధించిన సభ్యులందరూ వెళ్లాలి. వారు ఈరోజు అడిగేదేమంటే ఈ రోజు సభ్యులందరూ మాట్లాడవలసింది క్లోజ్ చేద్దాం . Reply will be given on Monday. Reply and Clarifications will take long time. రిప్లై క్లారిఫికేషన్స్ పది, పదిహేను నిమిషాలలో అయ్యేది కాదు కదా.

(టిడిపి, సిపిఐ, సిపిఎం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం)

అవునండీ, మీరు వినండి. మీరు ఈ రోజు చర్చ పూర్తి కానివ్వండి. సెంట్రల్ టీమ్స్ వస్తున్నాయి. I called Subbarayudu garu. Let Subbarayudu complete. రఘువీరారెడ్డిగారూ మీరు చెప్పండి. మంత్రిగారు ఏమి చెబుతారో మీరు వినండి.

(టిడిపి, సిపిఐ, సిపిఎం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం)

శ్రీ ఎన్.రఘువీరారెడ్డిః నిన్న అందరం కలిసి బి.ఏ.సి.లో నిర్ణయం తీసుకున్నాం . కొశ్చన్ అవర్ అయిన తరువాత మూడు గంటలైనా గానీ, నాలుగు గంటలైనా గానీ కావాలన్నారు. మేమైతే రెండు గంటలు చాలంటే వారు నాలుగు గంటలైనా కావాలన్నారు. సరే మేము ఓ.కే అన్నాం . మీరు ఉదయం చాలా క్లియర్‌గా చెప్పారు. నలభై అయిదు నిమిషాలు తెలుగుదేశం పార్టీవారు మాట్లాడతారు. మిగతా ఇరవై నిమిషాలు మమ్మల్ని మాట్లాడమన్నారు.

(అంతరాయం)

ఒకటిన్నరకు రెవిన్యూ మినిష్టర్ రిప్లై ఇస్తారు. తరువాత నన్ను రిప్లై ఇవ్వమన్నారు. ఆ రిప్లై ఇచ్చి, క్లారిఫికేషన్స్ అయితే మూడు గంటలకు అయిపోయేది. నలభై అయిదు నిమిషాలని చెప్పి గంటన్నర సేపు ప్రతిపక్ష నాయకులు మాట్లాడారు. ఇప్పుడు నాలుగు గంటలు అవుతుంది. మాకు ఇబ్బంది ఏమీలేదు. కాకపోతే సెంట్రల్ టీమ్స్ వచ్చాయి. ఆ టీమ్స్ వచ్చినపుడు ఆ ప్రాంతానికి చెందిన శాసనసభ్యులు వెళ్లవలసిన అవసరం ఉంది . వారితోబాటు మంత్రులు కూడా వెళ్లవలసిన అవసరం ఉంది. అందువల్ల ఇప్పుడు రిప్లై స్టార్ట్ చేస్తే బాగా ఆలస్యమవుతుంది. ఆ టీమ్స్‌తో పోలేము. ప్రభుత్వంలో మాకు మిగిలిన బాధ్యతలు కూడా ఉన్నాయి. దయచేసి గుర్తెరగాలి. అందుకోసం చెబుతున్నాము. మేము రెడీగా ఉన్నాం . మీరు ఒకటిన్నర, రెండు, మూడు గంటలకు ఇచ్చినా కూడా రిప్లై ఇచ్చేవారం . అందుకోసమే మేము కోరేదేమంటే రిప్లై కూడా ఎలాబరేట్‌గా ఉంటుంది. మళ్లీ క్లారిఫికేషన్స్ ఉంటాయి. ఇంకా వారి వారి నియోజకవర్గాలలో అక్కడ ఇబ్బంది ఉండి చెప్పవలసినవారు కూడా చాలా మంది ఉన్నారు. వారు కూడా మాట్లాడవలసిన అవసరముంది. ఎవరి నోరు నొక్కవలసిన అవసరం లేదు. ఇప్పుడు మీరు రిప్లై కావాలంటున్నారు. అందుకోసం మీరు మీ టైంకు confine కావలసి ఉంది. నాలుగు గంటలవరకు ఊకదంపుడు ఉపన్యాసాలిచ్చి ఇప్పుడు మళ్లీ రిప్లై కావాలి, మేము చెప్పినదే కావాలనడం భావ్యం కాదు. సెంట్రల్ టీమ్స్ వచ్చాయి. మంత్రులుగా, శాసనసభ్యులుగా వెళ్లవలసినవారు ఉన్నారు. మేము వెళ్లి సెంట్రల్ నుంచి ఎక్కువ ఫండ్స్ తీసుకరావడానికి అక్కడి వాస్తవాలు సెంట్రల్ టీమ్‌కు చెప్పవలసిన బాధ్యత మాకు ఉంది. అందువల్ల ఇలా కంటిన్యూ చేస్తే కాదు. దయచేసి ఒకరిద్దరు సభ్యులు మాట్లాడాల్సి ఉంటే మాట్లాడించండి. మేము ఎల్లుండి రిప్లై ఇస్తాం . మీరిచ్చిన సూచనలను దృష్టిలో పెట్టుకొని మేము చెబుతాం .

మిస్టర్ స్పీకర్: ఒక్క నిమిషం ఆగండి. మీరు మాట్లాడుదురు గానీ. Kindly take your seats. మినిస్టర్‌గారు చెప్పిన ప్రకారం గవర్నమెంటు వైపునుంచి సెంట్రల్ టీమ్స్ వచ్చాయి. ఇప్పుడు రిప్లై స్టార్ట్ చేస్తే కనీసం ఒకటి, రెండు గంటలు పడుతుంది. They have to go. My suggesion is that the entire discussion can be completed now. Reply will be on Monday.

(అంతరాయం)

మనం ఉదయం టైం ఫిక్స్ చేశాం . టైం ప్రకారం నడవలేదు. Everybody took his own time. అవునండీ, చెప్పేది వినండి. మనం టైం నిర్ణయం చేశాం . ఆ టైం ప్రకారం జరిగిందా? Central Team has come. నర్సింహయ్యగారూ మీరు చూడాలి. ఇంకా సభ్యులు మాట్లాడేవారున్నారు. Let us complete discussion today. On Monday Reply will be there. మీరంతా సహకరిస్తే అందరు సభ్యులు మాట్లాడతారు. ఈ రోజు పూర్తి చేస్తాం . ఇం .

సా. 400

( ప్రతి పక్షాల సభ్యులు వెంటనే ప్రభుత్వం రిప్లయ్ యివ్వాలని పట్టుపట్టసాగారు )

ఈ రోజు మాట్లాడవలసిన సభ్యులు మాట్లాడడం పూర్తి కానీయండి.

శ్రీ వై. రామకృష్ణుడు (తుని) : అధ్యక్షా, ఈ డిబేట్ మొదలయ్యే ముందు తమరు కేటగారికల్‌గా ఈరోజే రిప్లయ్ కంప్లీట్ చేద్దాము అని చెప్పారు. ఈ రోజు రిప్లయ్ అయిపోయిన తరువాత సోమవారం నుండి వేరే బిజినెస్ తీసుకోవచ్చునని మీరు చెప్పిన మాటకు మేము కట్టుబడి వున్నాము. మా తరపున యిక మాట్లాడేది లేదు. తమరు రిప్లయ్ యిప్పించండి. రఘువీరా రెడ్డి గారు మాట్లాడుతూ రెండింటికి, మూడింటికి మాట్లాడడం పూర్తయితే బాగుండేదని చెప్పారు. ఇది శాసనసభ అధ్యక్షా. ఇది సియల్‌పి కాదు, గాంధీ భవన్ కాదు గంట ముందో లేక గంట తరువాతో మాట్లాడడానికి. తమరు కేటాయించిన సమయానికి అనుగుణంగా సభ్యులం మాట్లాడుతున్నాము. మాకు డైరెక్ట్‌గా ఈరోజు రిప్లయ్ యివ్వండి. సోమవారం రోజు మరొక అంశం చర్చించవలసిన అవసరం వుంది. ఈ రోజే మంత్రిగారు రిప్లయ్ యివ్వాలని మేము డిమాండ్ చేస్తున్నాము.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, తమరిని చేతులు జోడించి ప్రార్థిస్తున్నాను. గతంలో జరిగిన రెండు మూడుట సెషన్స్ ఒక్క అంశం డిస్కషన్‌తో ముగిశాయి. అది మా అప్రహెన్షన్. బిఎసి జరిగినప్పుడు మొదటి నుండి చెబుతూనే వున్నాము. తమరు కేటగారికల్‌గా బయట ఎస్యూరెన్సు యిచ్చారు. ఇప్పుడు నాలుగు గంటలు అయింది. మరొక రెండు గంటలు పట్టినా సరే పూర్తి వివరాలతో సమాధానం చెప్పమనండి. ఈ అంశం ఈ రోజు ముగియకపోతే సోమవారం పూర్తి చేయరు. తమరు ప్రతిపక్షంలో వున్నప్పుడు చూశాము కదా సర్. రాత్రి ఎనిమిది, తొమ్మిది గంటల దాకా స భ నడిచిన సందర్భాలు వున్నాయి. సెంట్రల్ టీమ్ వచ్చిందని, ప్రభుత్వానికి రెస్పాన్సిబిలిటీ వుందని అన్నారు. నేను కాదనను. మన సెక్రటరీస్, ఛీఫ్ సెక్రటరీ దగ్గర ఆల్‌రెడీ డీటెయిల్స్ వున్నాయి. ఇప్పుడు ఫ్లడ్ ఎఫెక్టెడ్ ఏరియాస్‌కు పోయేది లేదు. వారు చేసేది రికార్డు చూడడమే. ఇది సోమవారానికి పొడిగిస్తే సగం సెషన్ ఇదే సరిపోతుంది. ఇంతకంటే అదనంగా వెంకటరావు గారు చెప్పేది ఏముంది? మేము కోరేది ఒకటే. మీరు చెప్పిన మాటకు మీరు కట్టుబడి వుంటారా, లేదా? మేము మిమ్ములను నమ్మాము.

మిస్టర్ స్పీకర్: మనం టైమ్ ఏమి అనుకున్నాము? ఒక్కొక్క పార్టీకి యింత టైమ్ అని అనుకున్న దాన్ని మనం డీవియేట్ అయినాము. పార్టీల వారీగా యింత టైమ్ తీసుకోవాలని అనుకున్నాము. దాని ప్రకారం నడిచిందా? అందువల్ల మాట్లాడవలసిన వారిని కంప్లీ ట్ చేయనిద్దాము. జలగం వెంకటరావు గారూ, మాట్లాడండి.

( ఇంటరప్షన్స్ )

వారిని మాట్లాడనీయండి. ఇంకా మాట్లాడవలసిన సభ్యులు వున్నారండీ.

( ఇంటరప్షన్స్ )

ఆయనను మాట్లాడనీయండి. Some more members have to speak. నర్సింహయ్యగారూ, మీరు చెప్పవలసింది చెప్పారు. ఇంకా మాట్లాడవలసిన సభ్యులు వున్నారు. వారిని మాట్లాడవద్దని చెప్పడం బాగుండదు. లెట్ దెం కంప్లీట్. జలగం వెంకటరావు గారూ, మాట్లాడండి.

(INTERRUPTIONS)

విజయరామారావు గారూ, చాడా వెంకటరెడ్డి గారూ, ఈ సబ్జెక్ట్ పైన మాట్లాడవలసిన వారు మాట్లాడిన తరువాత మీకు యిస్తాను. We have not yet completed.

( ఇంటరప్షన్స్ )

Let the Members complete.

( We want reply , ఇప్పుడే జవాబు కావాలి అంటూ టిడిపి సభ్యుల నినాదాలు )

Let the member complete.

శ్రీ చాడా వెంకటరెడ్డి: అధ్యక్షా, నిన్న బిఎసిలో సుదీర్ఘంగా చర్చించాము. టిడిపి, సిపియం పార్టీల వారు ప్రశ్నోత్తరాలు అవసరం లేకుండా చర్చ జరగాలని తెలిపారు. సభ సజావుగా నడపవలసిన అవసరం వుంది. ప్రశ్నావళి , జీరో అవర్ జరగాలి. వరదపై చర్చ జరగాలి. రోజూ ఒక అంశం చర్చించబడాలనే అవగాహనకు వచ్చాము. ఈ రోజు వరదలకు సంబంధించిన అంశం పూర్తి కావాలి. ఒకరిద్దరు సభ్యులు మాట్లాడిన తరువాత అయినా రిప్లయ్ యిప్పిస్తారా?ఆ రకమైన ఎస్యూరెన్స్ యివ్వండి. ఈ అంశాన్ని మరలా డ్రాగ్ ఆన్ చేసి సోమవారానికి, ఆ తరువాతకి వాయిదా వేయడం వల్ల ఒకే సబ్జెక్ట్ కంటిన్యూ అవుతూ మిగతా సబ్జెక్ట్స్‌కు న్యాయం జరగదు. ఈ రోజే ఈ సబ్జెక్ట్ పూర్తి చేయడానికి ప్రయత్నించండి. ఈ రోజే జవాబు యిస్తామనే ఎస్యూరెన్సు యిప్పించి సభ నడపవలసిందిగా కోరుతున్నాను.

డాక్టర్ జి. విజయరామారావు: ఉదయం సభ ఎడ్జర్న్ అయిన సందర్భంగా మీరు చాలా స్పష్టంగా చెప్పారు. వచ్చే సోమవారం తరువాత జీవో నం . 610 మీద, గిర్‌గ్లానీ కమిషన్ రిపోర్టు యింప్లిమెంటేషన్ పైన చర్చ టేకప్ చేద్దామని ప్రామిస్ చేశారు అధ్యక్షా. హైదరాబాదు పరిసర ప్రాంతాలలోని భూసేకరణ, రింగ్ రోడ్డు కొరకు భూసేకరణ అంశం సోమవారం నాడు చర్చకు వుంది. అధ్యక్షా, ఈ రోజు ఈ అంశంపై చర్చకు సంబంధించి తమరు అన్ని పార్టీలకు సమయం కేటాయించారు. మీరు టిడిపికి 45 నిముషాలు, మాకు 20

నిముషాలు, వేరే వారికి పది నిముషాలు, ఈ విధంగా సమయం కేటాయించారు. తమరు టిడిపికి ఎక్కువ సమయం వాడుకునే అవకాశం కల్పించారు. కాంగ్రెస్ పార్టీ సభ్యులు కూడా దాన్ని ఆక్షేపించి అభ్యంతరం తెలుపలేదు. మీ ఆదేశానికి కట్టుబడి వున్నది టిఆర్‌యస్ వారం మాత్రమే. అటు కాంగ్రెస్ వారు, ఇటు టిడిపి వారు కావాలని 610 జీవోపై చర్చ రాకుండా, హైదరాబాదు పరిసర ప్రాంతాలలో భూసేకరణపై చర్చ రాకుండా వుండడం కోసం యిదే చర్చ కొనసాగిస్తున్నారు. అధ్యక్షా, ఈరోజు ఈ అంశం పూర్తి చేయాలి. సమాధానం యిప్పించి, పూర్తి చేయించవలసిందిగా కోరుతున్నాను.

సా.4.10

SRI AKBARUDDIN OWAISI: Mr. Speaker, Sir, I would like to bring to your kind notice that when the House commenced its proceedings at 8.30 a.m., we were told that under any circumstances, the discussion as well as the reply by the Government would be concluded today itself. During the course of the meeting of the Business Advisory Committee, it was also decided that the said issue would be taken-up for discussion and that the Government's reply would also be completed today itself. During the last Budget Session, continuously for twenty two days, this august House had discussed the issue of Yellempally Irrigation Project. Again, in the same way, the issue of Floods is being discussed. If we go on discuss the same issue for days together, the other important issues like, land acquisition, rising prices, minorities' welfare may not be listed in the agenda. It is a well known fact that majority of the major Demands could not be discussed during the last Budget Session. Sir, it is more than one and half a year that the issue of minorities' welfare has not come up for discussion on the Floor of this august House. In yesterday's BAC meeting, it was unanimously decided to discuss the issue of welfare of minorities. Out of eleven working days for the on-going Monsoon Session, already we have last the first working day without transacting any important business. Again, today we have already lost the important Question Hour. Every Political Party representing in this august House is equally responsible for this sorry state of affairs. We the smaller political parties are very much confined to the time which was allotted to us by the Hon'ble Speaker. Only the major political parties i.e. the Ruling Party and the main Opposition Party have wasted the valuable time of this House by going on dragging the same issue without arriving at any positive and favourable decisions in connection with initiating the relief and rehabilitation measures in the wake of the recent floods which caused havoc in various parts of the state. The entire State is looking at us for this purpose. We all have been elected by the public at large for the purpose of discussing the peoples' grievances and for their redressal, but not for making allegations and counter-allegations against each other. It is not the time to politicise every issue. It is a constitutional obligation on the part of everybody to find a solution to the peoples' burning problems. Therefore, I request the Hon'ble Speaker to kindly conclude the issue of Floods today itself and that it should not be continued for days together. We don't mind sitting for late hours. Just because the Central Team is visiting the flood affected areas, let this House not postpone the today's listed agenda. The entire House is in very much mood of discussing the said issue and if we can complete this issue today itself, some other issue can be taken-up for discussion on Monday. Therefore, I once again, request the Hon'ble Speaker to kindly conclude the issue of Floods today itself at any cost. Thank you for giving me this opportunity.

MR. SPEAKER: You are all well versed with the rules of procedures of this august House. ఇప్పుడు అనేక ఇష్యూలు వచ్చాయి. The MIM Party has mentioned about Welfare of Minorities and the TRS Party has talked about implementation of G.O.Ms.No. 610. రోజూ అసెంబ్లీలో ఒకే సబ్జెక్టు ఉండదు కదా! మీరు లేవనెత్తిన అంశాలను టేకప్ చేయాలంటే రూల్స్ ఉన్నాయి. ఆ రూల్స్ కింద ప్రొవిజన్స్ ఉంటాయి. ప్రతి పార్టీకి సమయం ఉంటుంది. దాని ప్రకారం

మాట్లాడుకోవాలి. ఇప్పుడు మనకు ఇదొక్కటే సబ్జెక్టు కాదు various other important subjects are needed to be discussed. మనం టైమ్ నిర్ణయించుకుంటే, ఆ టైమ్‌ను పాటించవలసిన బాధ్యత మనందరి మీద ఉంది. రెగ్యులేట్ చేసే బాధ్యత నా మీద ఉంటుంది. It is not proper to discuss every issue in the form of Short Discussion. There are various options which you have to utilise. I want that more than one issue has to be discussed every day. ఈ రోజుతో అయిపోతుందని కాదు. సోమవారం కూడా హౌజ్ ఉంటుంది. క్వశ్చన్ అవర్ ఉంటుంది, 304 ఉంటుంది, మిగతా సబ్జెక్టులుంటాయి. The primary duty of the BAC is to allot time to discuss the issues in proportionate to the strength of each Political Party representing in the House. I am very much confident that all of you would definitely facilitate for the discussion.

శ్రీ జి. కిషన్ రెడ్డి : బిఏసి మీటింగ్‌లో మీరు కూడా చాలా స్పష్టంగా చెప్పారు. రూలింగ్‌పార్టీతో సహా అందరూ కూడా చెప్పింది ఒక్కటే మనం ప్రతి రోజూ ఒక ఇష్యూను టేకప్ చేసుకోవాలని. 11 రోజుల శాసనసభ సమావేశాల్లో రెండు రోజులు పూర్తయిపోయింది. మిగిలింది 9 రోజులు మాత్రమే. మనం గత రెండున్నర సంవత్సరాలుగా చూస్తున్నాము. ఇప్పటికి ఆరు సెషన్స్ పూర్తయ్యాయి. మా పార్టీకి సంబంధించి ఒక్క త్రీనాట్‌ఫోర్ రాలేదు, రూల్ 74 రాలేదు. ప్రతిపక్షాలకు ఈ ఆప్షన్స్ తప్ప మరొక అవకాశం లేదు. ఈరోజు రాష్ట్రంలో అనేక సమస్యలు ఉన్నాయని భారతీయ జనతా పార్టీ చెప్పడం జరిగింది. దళితుల సమస్య ఉంది. దళితులకు సంబంధించిన ఆర్థిక పరిస్థితి, వారి హక్కులకు సంబంధించిన ఇష్యూ ఉంది. వాటి మీట చర్చ జరగాలని చెప్పడం జరిగింది. ఈ రకంగా మౌలికమైన అంశాలు అనేకం ఉన్నాయి. కాబట్టి దయచేసి ఈ రోజు ప్రభుత్వం దగ్గర పస ఉంటే, జవాబు చెప్పమనండి, సరిపోతుంది.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, నేను మొదటి నుండి చూస్తున్నాను. మొదటి రోజు సమావేశం అయినప్పుడు వరదలు చాలా ఇంపార్టెంట్ ఇష్యూ అని వాదించారు. సాంప్రదాయం ప్రకారం బిఏసి పోదాము, కార్యక్రమాల ప్రాధాన్యతను ఫిక్స్ అప్ చేసుకుందామనుకున్నాము. అయితే నిన్న పోడియం దగ్గరకు వచ్చి సభా సమయాన్ని వృధా చేశారు......

(ప్రతిపక్ష సభ్యుల నుండి అంతరాయం )

నిన్న అంత ప్రాధాన్యత గల్గిన అంశమని చెప్పిన వారు, ఈ రోజు ప్రాధాన్యత లేదు, ముగించాలంటూ చెప్పడం ఎంతవరకు సమంజసమని అడుగుతున్నాను. ఇంత ప్రాధాన్యత గల్గిన అంశం మీద సమాధానం చెప్పవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది. నేను మాట్లాడుతాను, రఘువీరారెడ్డిగారు మాట్లాడవలసి ఉంది. అదే విధంగా ముఖ్యమంత్రిగారు చెప్పవలసి ఉంది. మీ ద్వారా రాష్ట్ర ప్రజానీకానికి చెప్పవలసి ఉంది. మేము మాట్లాడేశాము, మీరు చెప్పింది వినడానికి సిద్ధంగా లేమని ప్రతిపక్షాలు చెప్పడం సరైంది కాదు. మేము పూర్తిగా చెప్పాలని అనుకుంటున్నాము. మమ్మల్ని ఏదో అరగంట చెప్పమంటే చెప్పేది కాదు. మేము మీకు ఏ విధంగా జవాబుదారో, ప్రజలకు కూడా మేము జవాబుదార్లమే. కాబట్టి పూర్తి సమాచారం ఇవ్వడానికి మాకు సమయం కావాలి. అవసరమయితే రెండు రోజులు జవాబు చెప్పుతాము. దానిని ప్రతిపక్షపార్టీ వాళ్లు నిర్దేశించడానికి వీల్లేదు. మీరు చెప్పవలసిందంతా చెప్పారు. మేము విన్నాము. కాబట్టి మేము చెప్పేది కూడా మీరు వినాలి. ప్రజలూ వినాలి. నిన్న ప్రాధాన్యత ఉంది, నేడు లేదా? ఇది కరెక్టు కాదు. దీనికి తప్పనిసరిగా పూర్తి సమయం కేటాయించాలి. ప్రభుత్వం తరఫున సమగ్రమైన జవాబును గౌరవ ప్రతిపక్షాలకే కాకుండా, ప్రజలకూ చెప్పవలసిన అవసరం, బాధ్యత మా మీద ఉంది. వరదలకు సంబంధించి సహాయ కార్యక్రమాలు గురించి

చెప్పడమే కాకుండా, రాబోయే మూడు సంవత్సరాల్లో ఏమేమి కార్యక్రమాల్లో చేయబోతున్నామో మా దగ్గర కార్యచరణ ప్రణాళిక ఉంది. దాని గురించి కూడా చెప్పవలసిన అవసరం ఉంది. కాబట్టి తగిన సమయం కేటాయించాలి.

మిస్టర్ స్పీకర్ : జలగం వెంకట్రావు......

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : అధ్యక్షా, స్పీకర్‌గా మీరు ఏమి ఆదేశించినా, మీరేమి నిర్ణయం చేసినా దానికి మేము కట్టుబడి ఉంటాము. మీ నిర్ణయం ప్రకారంగా ఉదయం మీరు ఏదైతే టైమ్ నిర్దేశించారో, time and again మీరు గుర్తు చేస్తున్నారు. ప్రధాన ప్రతిపక్షానికి మీరు 45 నిమిషాలు కేటాయించినా, వారు గంటన్నర పాటు మాట్లాడారు. గౌ.ప్రతిపక్ష నాయకులు మా మీద విమర్శలు చేస్తుంటే, దానికి మేము అబ్జెక్షన్ చెప్పి, మాట్లాడేందుకు మాకు అవకాశం ఇవ్వమని అడిగితే, మీరేమన్నారంటే, రిప్లయ్ చెప్పేటప్పుడు మీరు చెప్పండి, ఇప్పుడు వద్దు అన్నారు. అందుకే సమయం వృధా చేయవద్దని మేము మట్టసంగా ఉన్నాము. టైమ అంతా వేస్ట్ చేసి, ఊకదంపుడు ఉపన్యాసాలు చేశారు. మిగిలిన పార్టీలను నేను అప్రిషియేట్ చేస్తున్నాను. మీరు ఇచ్చిన టైమ్ లోపలే టిఆర్ఎస్ పార్టీ వాళ్లు గాని, ఎంఐఎం, కమ్యూనిస్టు పార్టీలు గాని కట్టుబడి మాట్లాడారు. అదే విధంగా కాంగ్రెస్ పార్టీకి మీరు 1 గం .20 ని.లు ఇస్తే, మేము 1గంట 18 నిమిషాలే మాట్లాడాము. ఇంకా మాకు టైమ్ మిగిలి ఉంది కూడా. ఈరోజున వారు ఏదో మొండి వాదన చేయడం సరైంది కాదు. ఇప్పటికే నాలుగున్నర అవుతోంది. ఇంకా మాట్లాడవలసిన సభ్యులు ఉన్నారు. మంత్రిగారు మాట్లాడాలి. నేను కూడా రిప్లయ్ ఇవ్వవలసిన అవసరం ఉంది. అదే విధంగా గౌ.ముఖ్యమంత్రిగారు చాలా విషయాలు చెప్పాలి. కాబట్టి అలిగేషన్స్, కౌంటర్ అలిగేషన్స్ చేసుకోకుండా, చర్చించుకొందాము.

**సా.**4.20

రేపటి రోజు మళ్లీ ఏ విధంగా నిస్సారమైన రైతులను రివైవ్ చేయాలనేది ఉంది కాబట్టి ఇక్కడ నుంచి మెసేజ్ పంపించాలి. రేపూ ఎల్లుండీ సెలవులు. ఎమ్మెల్యేలు వాళ్ల నియోజక వర్గాలకు వెళ్లి రిలీఫ్ మెజర్స్ చూడవలసిన అవసరం ఉంది. సెంట్రల్ టీం కూడా ఉంది. ఇప్పుడు రిప్లై రావాలంటే రాత్రి 10 లేక 12 గంటలు అయినా మాకు ఇబ్బంది లేదు. కాకపోతే వాళ్లు వెళ్లవలసిన అవసరం ఉంది. దీనికి రిప్లై రాకుండా చేయడానికి కారకులు తెలుగు దేశం పార్టీ వాళ్లు. ప్రతిపక్ష నాయకులు మాట్లాడేటప్పుడు గంటన్నర మాట్లాడితే మేము ఒక్కరమూ అడ్డు తగలలేదు. మేము ఇప్పుడు ఎవరు మాట్లాడినా, సాక్షాత్తూ గౌరవ ముఖ్యమంత్రి గారు మాట్లాడినా లేచి నిలబడి నిండా ముగ్గురు లే రు, స్తంభింప జేయడానికి చూస్తున్నారు. ఏమిటిది?

వాళ్లు వెళ్లవలసిన అవసరం ఉంది. ఇందాక వాళ్లే అన్నారు, ఎమ్మెల్యేలు మినిస్టర్లు పోలేదని.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, ఈ సమావేశాలు నిన్న మొదలయ్యాయి. నిన్నటి నుంచి గమనించండి. ఏ విధంగా సభా సమయం వృధా అవుతోందో గమనించండి. నిన్న ఉదయం మీరు ఇచ్చిన బ్రేక్‌ఫాస్ట్‌లో ఉదయం 11.30 గంటలకి 10 నిమిషాల పని ఉందని బయటకు పోయి రావాలని అన్నాను. 11.30 గంటలకు బి.ఎ.సి. ఉంది కాబట్టి దానిని ప్రీ పోన్ చేసి 11.00 గంటలకు పెట్టమని మీతోబాటు ప్రతిపక్ష

నాయకులను అడిగాను. ఇటుపక్క మిగిలిన ప్రతిపక్ష నాయకులున్నారు. వారిలో దేవేందర్ గౌడ్ గారు కూడా ఉన్నారు. చంద్రబాబు నాయుడు గారున్నారు. ఆయనను కూడా అడిగాను, 11.30 గంటలకు చిన్న పని ఉందని, 11.00 గంటలకు బి.ఎ.సి. పెట్టుకుందామంటే ఆయన వెంటనే అంటాడు, ' అసెంబ్లీ జరిగితే కదా ' అని. అప్పుడు నా పక్కన దివాకర రెడ్డి గారున్నారు. అంటే ' మీరు జరిపిస్తే జరుగుతుంది ' అన్నాడు. అసెంబ్లీ జరగాలంటే మీరు జరిపిస్తేనే జరుగుతుంది. అయ్యా, మేము ఏమి చేస్తాం? మీరు జరిపిస్తే జరుగుతుందని అన్నాము. గమనించండి. తర్వాత బి.ఎ.సి. జరిగింది. అందులో చాలా క్లియర్‌గా మీరు సెలవిచ్చింది ఏమంటే ఎట్టి పరిస్థితుల్లో 3-4 గంటలలోపల అయిపోవాలని. As a special case , ఈ ఒక్క రోజుకూ ఒప్పుకోవడం జరిగింది. ఇంతకు ముందు కూడా గడచిన రెండు సమావేశాలలో చూస్తున్నాము. అంతకు ముందు 9 సంవత్సరాలు వాళ్లు అధికారంలో ఉన్నప్పుడు ఒక్కసారి కూడా 50 రోజులు దాటి ఒక్క రోజు కూడా సమావేశాలు పెట్టమంటే మాకు వీలు కాదని, పొడిగించే సమస్యే లేదని అన్నారు. 50 రోజులు కూడా దయాదాక్షిణ్యాలుగా ఇస్తున్నామని, 50 రోజులు దాటి ఒక్కరోజు ఇచ్చినా మాకు బోల్డెన్ని పరిపాలనకు సంబంధించిన సమస్యలుంటాయని, 50 రోజుల తర్వాత ఒక్క రోజు కూడా అసెంబ్లీ పెట్టే సమస్య లేదని అన్నారు. అప్పుడు మీరు కూడా on behalf of Congress Party అడిగేరు. ఆ రోజు రామకృష్ణుడు గారు ఫైనాన్సు మినిష్టరుగా ఉన్నారు. 50 రోజులకు పైన ఒక్కరోజుకైనా ఒప్పుకున్నారా? మా పరిస్థితి ఏమంటే మేము 52 రోజులు చేయడానికి ఒప్పుకున్నాము. 52 రోజులు చేస్తున్నాము. మాకున్న సమస్యల్లా ఏ రోజు పని ఆ రోజు పూర్తి చేసుకోవాలని అనుకున్నాము. అసెంబ్లీ 8.30 నుంచి 1.30 గంటల వరకూ జరగాలి. 1.30 గంటల తర్వాత మాకు కూడా పరిపాలనకు సంబంధించి పనులు ఉంటాయి. వాళ్లు ఏ విధంగా పరిపాలనకు సంబంధించి పనులు చేశారో అదే విధంగా మాకు కూడా అంతో ఇంతో పనులు ఉంటాయన్నది వారు తెలుసుకోవాలి. ఈవేళ 1.30 గంటలు మాత్రమే కాదు 3-4 గంటల వరకూ కూడా ఒప్పుకుంటామని, కారణం ఏమంటే అప్పుడప్పుడు ఎక్సెప్షనల్‌గా గవర్నర్ అడ్రెస్ వంటి దానికో దీనికో తప్పదు కాబట్టి. కానీ ఇది రెగ్యులర్‌గా కాదు. ప్రతి రోజు ఎఫైర్ కాకూడదు. ఈవేళ పరిస్థితి ఏమిటంటే 4 గంటల తర్వాత ఎమ్మెల్యేలు ఊళ్లకి పోకపోతే, రేపు సెంట్రల్ టీం వాళ్ల ఏరియాలలో తిరుగుతుంది. ఆ ఏరియాలకు సంబంధించి నష్టాలను చూపించవలసిన అవసరం ఉంది. అలా చూపించవలసిన కార్యక్రమం చేయాలా వద్దా? పరిపాలనకు సంబంధించి పనులు మాకు కూడా ఉంటాయా ఉండవా? దయచేసి గమనించండి.

ప్రతి రోజు ఏదో ఒక చిన్న కారణం వల్ల టైం వృధా అవుతోంది. నిన్న క్వశ్చనవర్ పోవడానికి ప్రధాన కారణం ప్రధాన ప్రతిపక్షం. చంద్రబాబు నాయుడు గారు వచ్చేముందే బాగా ప్రిపేర్ అయి వచ్చాడు. ఈవేళ క్వశ్చనవర్ జరుగుతుందనుకున్నాము. కాని ఈవేళ క్వశ్చనవర్ జరగకపోవడానికి కారణం మా విజయ రామారావు గారు, వాళ్ల కంపెనీ, వాళ్ల పార్టీను. బ్యానర్లు తీసుకు వచ్చి కూర్చుంటారు. క్వశ్చనవర్ పాయె. ఎవరు దీనికి కారణం ? క్వశ్చనవర్ జరగనివ్వరు. ఇదేమంటే మా ఇష్టం అంటారు. మేము చెప్పినట్టల్లా జరగాలంటారు.

ఇంకొకటి ఏమిటంటే, మీరు ఈవేళ 3-4 గంటలకు పూర్తి చేయమంటే ఈవేళ ఉదయం ప్రధాన ప్రతిపక్ష నాయకునికి 45 నిమిషాల టైం ఇచ్చినపుడు 40 నిమిషాలు కాగానే రిమైండ్ చేసి,' చంద్రబాబు నాయుడు గారూ, 40 నిమిషాలు అవుతోంది, పూర్తి చేయండి ' అంటే ఆయన కోపానికి వచ్చి ' మీరు కూర్చోమంటే కూర్చుంటాను, 8 రోజులు తిరిగి వచ్చాను, మాట్లాడకపోతే ఎట్లా ' అన్నారు. లేకపోతే బయటకు పోయి ప్రజలకు చెప్పుకుంటానన్నారు. ఎవడు వద్దన్నాడు? అసెంబ్లీలో సమయాన్ని పాటించవలసిన అవసరం

ఉందని 8 సంవత్సరాల 8 నెలల 13 రోజులు ముఖ్యమంత్రి గా పని చేసిన పెద్ద మనిషికి తెలియకపోతే ఎట్లా? దయచేసి ఆలోచించండి. ఈవేళ కూడా వారికి 45 నిమిషాల సమయం ఇస్తే 1.30 గంటలు మాట్లాడారు. ఆ 1.30 గంటలలో మోస్ట్ ఇంపార్టెంట్ అంటూ కరకట్టలను భద్రపరచ వలసిన అవసరం ఉందని ఒక్క మాట కూడా ఆయన చెప్పలేక పోయారు. కేవలం రాజకీయాలు చేశారు. మాకు అభ్యంతరం లేదు. వారు 4-5 గంటలు అన్ని రకాలుగా విమర్శించారు. ప్రభుత్వానికి జవాబు చెప్పవలసిన అవసరం లేదా? మేము కూడా జవాబు చెప్పుకోవాలి. ఇరిగేషన్ మినిష్టరు గారు, వ్యవసాయ శాఖా మంత్రి , పశు సంవర్ధక శాఖా మంత్రి, రెవెన్యూ మంత్రి, పంచాయతీ రాజ్ మంత్రి, ఆర్ అండ్ బి మంత్రి మాట్లాడాలి. నేను కూడా అంతో ఇంతో ఇంటర్వీన్ కావలసిన అవసరం ఉంది. సెంట్రల్ టీం వస్తోంది కాబట్టి వారికి వరద నష్టాల గురించి చెప్పవలసిన అవసరం ఉంది. అందువల్ల ఈవేళ దయచేసి హౌస్‌ను అడ్జర్న్ చేయండి. మళ్లీ సోమవారం నాడు తీసుకోండి. నాకు అభ్యంతరం లేదు.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, పోయిన అసెంబ్లీలో కూడా రెండు సార్లు ఇదేమాదిరిగా ఒకటే సబ్జెక్టు తీసుకోవడం,10 రోజులు కాలయాపన చేయడం జరిగి మా మీద బురదజల్లే కార్యక్రమం చేశారు. చాలా సార్లు బయట ప్రెస్‌కు చెప్పాము. మీతో చెప్పాము. నిన్న కూడా చాలా సీరియస్‌గా అబ్జెక్షన్ చేశాము. 45 నిమిషాలు, 50 నిమిషాలు క్వశ్చనవర్‌కు తీసుకుని అడ్జర్న్ చేయడం కరెక్టు కాదని. అధ్యక్షా, మీరూ ఉన్నారు. ముఖ్యమంత్రి గారు హుందాతనంతో ఉండాలి. వారికి 11.30, 11.40 గంటలకి వేరే పని ఉందని అంటే , ఫ్లడ్స్ మేజర్ ఇష్యూ, కాబట్టి చర్చ జరగాలని క్వశ్చనవర్‌కి ముందే కావాలని పట్టుపడతామని చెప్పాము. అది వాస్తవమే. సబ్జెక్టు మీద చాలా సీరియస్‌గా ఉన్నామని చెప్పడం జరిగింది.
సా.4.30

ముఖ్యమంత్రిగారి ప్రయారిటీస్ వాళ్ల ఆఫీసు ఓపెన్ చేసుకోవాలి . పెండ్లిండ్లకు వెళ్లాలి . మా ప్రయారిటీస్ ప్రజల సమస్యలు మాట్లాడాలి . ఆ విధంగా నేను ఇంకొకటి కూడా అబ్జక్ట్ చేశాను . నిన్న కాకుండా ఈ రోజు అసెంబ్లీ పెట్టుకుంటే అసెంబ్లీకి ఒక రోజు వేస్ట్ కాకుండా ఉండేదని చాలా స్పష్టంగా చెప్పాము . ప్రతిరోజూ ముఖ్యమంత్రిగారికి 1. 30కి ఆకలి వేస్తుంది . అదే ఇక్కడ కూర్చున్నపుడు రాత్రి 12 .00 గంటల వరకు కూర్చున్నాము . ఆ రోజు మైక్‌లు విరగ్గొట్టాము . ఈ రోజు 45 నిముషాల టైం నాకు ఇచ్చారు . అదే ఆయన అపోజిషన్ లీడర్‌గా ఉన్నపుడు .........

( కాంగ్రెస్‌పార్టీ సభ్యుల నుండి అభ్యంతరం )

ఇదే హౌస్‌లో రికార్డులన్నీ మీ దగ్గర వున్నాయి . మీరు కూడా అపోజిషన్‌లో ఉన్నారు . ఒకసారి రికార్డు చూడండి . ఆ రోజు ప్రతిపక్ష నాయకుడు ఎంత టైం తీసుకున్నారు, నేను ఎంత టైం తీసుకున్నానో చూస్తే మీకే అర్థం అవుతుంది . ఆ రోజు 100 రోజులు కావాలని అన్నారు . ఇప్పుడు 52 రోజులు పెట్టామని అన్నారు . అప్పుడు ఎన్ని గంటల చర్చ జరిగింది, ఇప్పుడు ఎన్ని గంటల చర్చ జరిగింది, ఎన్ని ఇస్యూల మీద మాట్లాడాము చూస్తే, షార్ట్ నోటీసు, కాల్ ఎటెన్షన్ 304 ఎన్ని జరిగాయి ? అసెంబ్లీకి వస్తున్నామంటే ఎదురు దాడి చేయాలని అనుకుంటున్నారు . మేము ఒకటి అడిగాము . అర్థం చేసుకోవాలి . ఉదయం కమిట్‌మెంట్ తీసుకున్నాము, నిన్న కమిట్‌మెంట్ తీసుకున్నాము . నేను 15 నిముషాలు ఎక్కువ తీసుకున్నాను అంటే 15 నిముషాలు రెండవసారి ఎందుకు ఇచ్చారు ? మాకు అవకాశం ఇచ్చి, మళ్లీ అక్కడ ఇచ్చి కాలయాపన తప్ప ఇంకొకటి కనిపించడంలేదు . మేము సీరియస్‌గా

అబ్జక్ట్ చేస్తున్నాము . ఏ సబ్జక్టుకు ఆ సబ్జక్టు అదేరోజు పూర్తి కావాలి . మేము మొన్న డిమాండ్ పెట్టాము . కరకట్టల విషయం చాలా స్పష్టంగా చెప్పాను . ముఖ్యమంత్రిగారు వెంటనే రెజ్యూమ్ చేయించాలని అన్నాను . చెప్పినా కూడా ముఖ్యమంత్రిగారు పదేపదే వక్రీకరించి మాట్లాడుతున్నారు . ముఖ్యమంత్రిగా వున్న వ్యక్తి ఈ విధంగా మాట్లాడడం ఆయన హోదాకు తగింది కాదు . చెప్పానో లేదో రికార్డు చూడండి, కరకట్టలపైన పెట్రోలింగ్ను పెట్టలేదు, బ్రీచెస్ వచ్చాయంటే మీరే కారణం, మీరు ఎక్కడ కూడా స్యాండ్‌బ్యాగ్స్ పెట్టలేదు . ప్రిపరేటరీ వర్క్ లేదు . కరకట్టలు రిపేర్ చేయాలని పదేపదే చెబితే మేము అడగలేదని ముఖ్యమంత్రిగారు చెబుతుంటే ఇది ప్రజలను మభ్యపెట్టడమే అవుతుంది . ఈ రోజు ఇంకొక మంత్రి మాట్లాడుతూ మేము పది మంది మాట్లాడాలని అంటున్నారు . మీరు మాట్లాడండి, సమాధానం చెప్పండి . మీరు కూడా ఒక మాట అన్నారు అధ్యక్షా, రెండు గంటలలో రెవిన్యూ మినిస్టరుతో కలిపి కాంగ్రెస్‌పార్టీకి రెండు గంటల టైం చెప్పారు . 30 నిముషాలు రిప్లయి ఇస్తారని చెప్పారు . ఇప్పుడు ఆయన అంటారు మేము అవర్స్ టుగెదర్ మాట్లాడాలి, అని అంటున్నారు . వారు మాత్రం ప్రజలకు చెప్పాలి, మేము మాత్రం ప్రజలకు చెప్పనవసరం లేదా ? ఇదేమిటి అధ్యక్షా, ప్రతిపక్షానికి ఎంత వాయిస్ ఉంటుందో, అధికార పక్షానికి కూడా అంత వాయిస్ ఉంటుంది . హౌస్‌లో సమస్యలు రెయిజ్ చేయవలసింది మేము, సమాధానం చెప్పవలసిన బాధ్యత మీమీద ఉంటుంది . అది మర్చిపోయి, ఎదురుదాడి చేయాలని అనుకోవడం ఇది మంచిది కాదు . మేము చాలా స్పష్టంగా అడుగుతున్నాను . మీరు సమాధానం చెప్పించండి . మేము రాత్రి 12 .00 గంటలయినా కూర్చుంటాము . సమాధానం చెప్పాల్సిన బాధ్యత మీకుంటుంది . ఈ విషయం మర్చిపోయి మా నోరు నొక్కాలనో, లేక ఎదురుదాడి చేయాలనో ప్రయత్నం చేయడం ఇది మంచిది కాదు . మేము స్పష్టంగా అడుగుతున్నాము . మేము రాత్రి 12 . 00కాదు, 2 . 00 గంటలయినా కూర్చుంటాము . సెంట్రల్ టీం వస్తే , మంత్రులు సెంట్రల్ టీం దగ్గరకు పోరు, అధికారులు వెళతారు, అన్నీ చూసుకుని వస్తారు . సి . ఎం దగ్గరకు వస్తే అక్కడ బ్రీఫ్ చేస్తారు తప్ప వీళ్ళు సెంట్రల్ టీం దగ్గరకు పోయే పనిలేదు . కావాలంటే సెంట్రల్ టీం మళ్లీ ఇక్కడకు వస్తారు, సి . ఎం ను ఇక్కడ కలుస్తారు, ఈ విధంగా జరుగుతుంది, ప్రొసీజర్ మాకు తెలియదు, వాళ్లకే ఎక్కువ తెలిసినట్లు మాట్లాడడం కరక్టు కాదు . 12 . 00 గంటల వరకు కూర్చుంటాము, చెప్పమనండి, మేము అడుగుతాము, సమాధానం చెప్పాలని కోరుతున్నాను .

శ్రీ ఎన్ . రఘువీరా రెడ్డి : అధ్యక్షా, అపోజిషన్‌లో మేము కూడా ఉన్నాము సార్, అపోజిషన్‌లో ఉన్నపుడు రోజుకు కనీసం రెండు మూడు ఇష్యూలు ఏ విధంగా తెచ్చుకుని టైం లిమిటేషన్ చేసుకుని, ఏ విధంగా మా లిమిట్స్‌లో మేము పనిచేశాము . ఇష్యూస్ రావాలని ఉంటే కదా మీకు ? బయట వూరూరా తిరిగి చెబుతారు, ఈ ఫ్లడ్స్ మీద అసెంబ్లీలో దున్నేస్తాం, తన్నేస్తా, పొడిచేస్తాం అని చెప్పారు . గంటన్నర నుండి ఏమి మాట్లాడారు సార్ ? బయటకు వెళితే ప్రెస్ వాళ్లు వాళ్లందరూ చెప్పారు . గంటన్నర మాట్లాడితే ఏమీ మాట్లాడలేకుండా పోయినారు, అతను కేవలం ఒక న్యూస్‌రీడరు మాదిరిగా , పేపర్లో ఉన్నది చదవడం తప్ప ఏమీ చేయకుండా పోయారని, అంటున్నారు, వాళ్ల ఫ్లోర్ లీడర్స్ అంటున్నారు, మంత్రులు మాట్లాడవలసిన అవసరం లేదని అంటున్నారు . మంత్రులు రేపు, ఎల్లుండి మేము వెళ్లి రిలీఫ్ మెజర్స్ చూడవద్దా, అది కూడా మీరు చెప్పాలా ? మంత్రులు పోలేదు, ఎంఎల్ఏలు పోలేదు, అంతా వీళ్లేవెళ్లి దున్నేసి వచ్చారా ? మేము రిలీఫ్ మెజర్స్ చూడడానికి వెళ్లవద్దా, అంతా ఐపోయిందా ? అంటే ఇక్కడ చర్చ చేస్తే ఫ్లడ్స్ సమస్యలు ఉండవా, ప్రభుత్వానికి చాలా బాధ్యతలు ఉన్నాయి, మేము చేయవలసిన పనులు చాలా ఉన్నాయి . మీ డైరెక్షన్‌కు కట్టుబడి ఉన్నాము, 3 .00

గంటలు అన్నారు, 4 .00 గంటలు అన్నారు , ఇప్పుడు 4 . 30 అయింది . 6 .00 గంటలకు ట్రైన్స్ ఉన్నాయి సార్, మేము పోవాలి . I request the Chair, సోమవారం రిప్లయి ఇస్తాము .

శ్రీ జలగం వెంకటరావు (సత్తుపల్లి) ః అధ్యక్షా, ...........

( తెలుగుదేశం పార్టీ నుండి అంతరాయం )

MR. SPEAKER : Let us leave it there. మిగతా సభ్యులను మాట్లాడనివ్వండి . Let the other Members complete.

శ్రీ నోముల నర్సింహయ్య ః రిప్లయి చెప్పనివ్వండి సార్ . ఇదేమిటి ?

సా.4.40

MR. SPEAKER : Let the Members complete. వారిని మాట్లాడనివ్వండి, మిగతా సభ్యులను మాట్లాడనివ్వండి As far as the reply is concerned, the Government have expressed their views. Kindly understand. We have some other Members who want to speak. Let the other Members complete. ఇంకా ఇద్దరు గౌరవ సభ్యులు మాట్లాడవలసి ఉంది . చెప్పనివ్వండి .

డా . జి . విజయ రామా రావు ః సార్, సమాధానం చెప్పకుండా ఎట్లా సార్ ? చెప్పమనండి .

మిస్టర్ స్పీకర్ ః విజయ రామారావుగారూ , మీరు ఇంత మాట్లాడుతున్నారు, ఉదయం ఏమి జరిగింది ?

( అన్ని ప్రతిపక్షాల నుండి తీవ్ర అభ్యంతరం )

ఈ రోజు మిగతా సభ్యులది కూడా పూర్తిచేసి, లెట్ ....... వెంకట రావుగారూ, మీరు మాట్లాడండి .

శ్రీ జలగం వెంకట రావు ః అధ్యక్షా, ఖమ్మం జిల్లాలో దాదాపు 14 మండలాల్లో ......

( అన్ని ప్రతిపక్షాల నుండి తీవ్ర అభ్యంతరం )

MR. SPEAKER : Let the Member complete. It is not good. When a Member is speaking, let him complete. It is not proper. Let the Member say as to what he has to say. I am sorry. If this is the way, I cannot help you.

(INTERRUPTIONS)

There are one or two Members who have to complete. Let them complete first. This is not proper. Reply will be given on Monday. Let the Members complete.

(INTERRUPTIONS FROM DR. G. VIJAYA RAMA RAO)

Vijayarama Rao Garu, what happened in the morning ? I have made it abundantly clear. Reply will be on Monday. Let the Members complete first.

SRI P. KESHAV : You can direct the Government.

MR. SPEAKER : Let the Members first complete.

(AT THAT STAGE, MEMBERS FROM TDP STARTED RAISING SLOGANS... "WE WANT REPLY")

SRI AKBARUDDIN OWAISI : You can direct the Government to give reply today.

MR. SPEAKER : I have made it abundantly clear. Because of the reasons stated, the reply will be on Monday. Let him complete.

(SLOGANS CONTINUED)

I have said that reply will be on Monday.

(INTERRUPTIONS FROM ALL THE OPPOSITION PARTIES CONTINUED)

MR. SPEAKER : The House is adjourned to meet again at 8.30 a.m. on Monday, the 21st August, 2006.

(Then, the House adjourned at 4.42 p.m. to meet again at 8.30 a.m. on Monday, the 21st August, 2006.)